اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ

# శాంతిబాట

సంతోషమయ జీవనానికి మార్గదర్శి

సంపుటి 2 సంచిక 7 - 10 ఫిబ్రవరి - మే, 2011 రూ. 34/-

ఆలిమ్

హిజాబ్/బురఖాపై
మీడియా డబుల్‌గేమ్

విద్వేషాన్ని వెళ్ళగక్కుతున్న
మేధావులు

అతిచిన్న వైరస్ నుండి అతి పెద్ద గెలాక్సీ వరకూ
ఈ విశ్వంలో కామన్‌గా ఓ విషయం ఉంది!

అసలు టెర్రరిస్టులు ఎవరు?
అల్-ఖైదాకు అమెరికాకు ఉన్న
లింకేమిటి?

10 సంవత్సరాల క్రితమే ఒసామాబిన్ లాడెన్ మరణించాడా?
ప్రజలను తప్పుదారి పట్టించిన మీడియా

తొలి పేజిలోని వివరణ చూడండి

يَاأَيُّهَا الْإِنسَانُ مَا غَرَّكَ بِرَبِّكَ الْكَرِيمِ

ఓ మానవుడా! పరమదాత అయిన నీ ప్రభువును గురించి, ఏ విషయం నిన్ను ఏమరపాటుకు గురిచేసింది? (ఖుర్'ఆన్ 82:6)

**O mankind, what has deceived you concerning your Lord, THE MOST GENEROUS**

అల్-వదూద్

الْوَدُود

అమిత ప్రేమ గలవాడు

**THE MOST AFFECTIONATE**

اللّٰه

అల్లాహ్

అల్-కరీమ్

الْكَرِيم

పరమదాత

**THE MOST GENEROUS**

మరియు ఆయన క్షమాశీలుడు, అమిత వాత్సల్యుడు.

(ఖుర్'ఆన్ 85:14)

وَهُوَ الْغَفُورُ الْوَدُودُ

**And He is the Forgiving, THE MOST AFFECTIONATE**

ఈ సంచికను 2నెలలకు బదులుగా 4నెలల సంచికగా అందిస్తున్నాము. కాబట్టి పాఠకులకు ఎటువంటి నష్టం కలుగకుండా చందా కట్టినవారికి మరో రెండు నెలలు వారి చందాను పొడిగిస్తున్నాము. వచ్చే నెలలో ఇన్షాఅల్లాహ్ జూన్-జూలై సంచికను అందించగలిగితే, ఆగష్టు,11 నుండి ప్రతీ నెలా ఒక సంచికను అందించడం సాధ్యమౌతుంది, ఇన్షా అల్లాహ్!

# శాంతిబాట

మాసపత్రిక రూ. 34/-

సంపుటి 2 సంచికలు 7 - 10 ఫిబ్రవరి-మే'2011

2-8-31, కోటబజార్, సామర్లకోట 533 440

Email:velugubaata@gmail.com

Cell : 9491103017

ఫిబ్రవరి - మే 2011

సఫర్ - జుమాద అస్సానీ 1432

ఎడిటర్:

**ఎమ్‌డి. అతహరుల్లా**

ఎడ్వాయిజరీ బోర్డ్:

డా॥ సలీమ్ పాషా

డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు

ఎమ్‌డి. అఫ్ఫాన్ ఉమ్రీ

**Printed by**
Md. Athaharullah

**Published by**
Md. Athaharullah

**Owned by**
Velugubaata Educational Society
(R.No. 569/2008), Samalkot-533440
and

**Printed at**
'*Akash Industries*',G-14, Industrial Estate, Samalkot - 533440
and

**Published at**
2-8-31, Kota Bazar,
Samalkot - 533440,

**Editor:** Md. Athaharullah
Phone : 9347046090,
Email: velugubaata@gmail.com
RNI Regd. No. APTEL/2009/29650

**Production Incharge**
T. Srinivasa Rao
(Zakir)

**4 అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం :** ఖుర్'ఆన్ గ్రంథ అధ్యయనానికి ప్రోత్సాహం - సూరహ్ అల్-బఖరా తఫ్సీర్ ప్రారంభం : 8 - 20 ఆయత్‌ల వివరణ ...

**9 హదీస్ విజ్ఞానం :** హదీస్ యొక్క సనద్ మరియు మతన్ లోని దోషాన్ని బట్టి వర్గీకరణ ...

**13 రెండవ ఖలీఫా ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) వారి జీవిత చరిత్ర**

**17 ముహమ్మద్(స) వారి జీవిత చరిత్ర :** కాబా పునర్నిర్మాణం ...

**22 ఇంటర్‌నెట్‌లో ఇస్లాం కబుర్లు :** గోల్డెన్ రేషియో ...

**29 జ్ఞానం - అజ్ఞానం :** ఓ మేధావి వెళ్ళగక్కిన విద్వేషంపై విశ్లేషణ ...

**36 ముస్లిం యువత ఆలోచించండి! :** చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా మంచిని బోధించడం మరియు చెడును నిరోధించడం - ప్రతీ ముస్లిమ్‌పైనున్న బాధ్యత ...

**39 హిజాబ్ :** అమ్మాయిల తల్లిదండ్రులు ఆలోచించాలి!

**44 ఖుర్'ఆన్‌ను అర్థం చేసుకుంటూ చదువుదాం :** నెలకు 24 అరబీ పదాల చొప్పున 30 నెలలలో ఖుర్'ఆన్‌లోని 80 శాతం పదాలను నేర్పించాలని...

**45 బాలబాలికలకు ప్రత్యేకం :** దైవ ప్రవక్త ఇద్రీస్(అ) ...

**48 ధర్మసందేశ ప్రచారం :** ప్రస్తుతం సమాజంలో అనుసరిస్తున్న కొత్త పోకడల గురించి .... ఖుర్'ఆన్ మరియు సున్నత్ వెలుగులో సందేశాన్ని అందించే విధానాల పరిచయం. ఆలిమ్ ...

**50 రమదాన్ :** జకాత్‌పై ...

**53 టెర్రరిజం :** శీర్షిక ముగింపు వ్యాసం

**71 పాఠకుల అభిప్రాయాలు**

**సంవత్సర చందా:**

**రూ. 200/-**

*For online payments, Please contact Dr. N. Srinivasa Rao (Cell: 9491103017)*

M.O. చేయవలసిన చిరునామా:

**వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ**
2-8-31, కోట బజార్,
సామర్లకోట-533440

**మీ ఫోన్ నంబర్ తప్పనిసరిగా వ్రాయండి**

మీ పూర్తి ఎడ్రస్‌ను, ఫోన్ నెంబర్లతో సహా **M.O.** ఫారమ్‌పై వ్రాయండి.
లేదా
క్రింది నెంబర్‌కు
మీ వివరాలను **SMS** చేయండి.
**Cell : 9491103017**

ఈ పత్రికలో ప్రచురించిన వ్యాసాల గురించిగాని, లేదా ఇతర వివరాలకుగాని సంప్రదించండి

**డా॥ నాగిరెడ్డి శ్రీనివాసరావు,** *M.Sc.,Ph.D.* **Cell : 9491103017**

M.O. పంపినా లేక బ్యాంక్ ఎకౌంట్‌లో డిపాజిట్ చేసినా, వెంటనే ఫోన్ చేసి చెప్పవలసిందిగా కోరుతున్నాము

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్ (అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో)

# అబద్ధం

నిజం చాలా శక్తివంతమైనది. సకల లోకాలకు కారుణ్యంగా పంపబడిన ముహమ్మద్(స)వారు ఏనాడూ అబద్ధం చెప్పలేదు. ఆయన(స) చేసిన బోధన బట్టి '**అబద్ధం దుర్మార్గానికి దారి తీస్తే, దుర్మార్గం నరకానికి దారి తీస్తుంది**'. అబద్ధాలు మాట్లాడటం కపట విశ్వాసి యొక్క ఓ లక్షణం కూడా. ఇస్లామ్‌లో అబద్ధానికి తావు లేదు. చెప్పిన ఓ అబద్ధాన్ని కప్పి పుచ్చడానికి, తరువాత ఎన్నో అబద్ధాలు చెప్పవలసి వస్తుంది.

రాజకీయ నాయకులు అబద్ధాలు చెబుతారనడంలో అతిశయోక్తి లేదు. ఇక అమెరికాను పాలించే నాయకుల గురించి అయితే ప్రత్యేకంగా చెప్ప నవసరమే లేదు. పచ్చి అబద్ధాలు చెప్పడంలో దిట్టలు వారు. వారు చెప్పే అబద్ధాల వలన వేలల్లో మరియు లక్షల్లో ప్రజలు రక్తం చిందించ వలసి వస్తుంది. ఆ రక్తం అమెరికన్లది కాదు. ఇతరులది. ఒకప్పటి జర్మన్ నాయకుడు హిట్లర్ 60 లక్షల మంది యూదులను మత దురభిమానంతో చంపించాడు. బహుశా అదే మత దురభిమానంతో 60 లక్షల కంటే ఎక్కువమంది ముస్లిములను చంపి హిట్లర్ రికార్డును బద్దలు గొట్టాలను కుంటున్నారేమోనని అనిపిస్తుంది. మానవుల రక్తంతో అంతటి పైశాచిక ఆనందం పొందే దేశాలు ప్రపంచంలో చాలా తక్కువ. అవి కూడా అమెరికా మిత్ర దేశాలే!

ఇరాక్ దేశంలో విధ్వంసకర ఆయుధాలు లేవని నిపుణుల కమిటీ ధృవీకరించినా సరే, ఓ ఇరాఖీ టాక్సీ డ్రైవర్‌గారు చెప్పారని, జార్జ్ బుష్‌గారు మరియు టోనీ బ్లెయిర్‌గారు ఓ అబద్ధంతో ప్రజలను నమ్మించి 12 లక్షల మందికి పైగా ఇరాఖీయులను పొట్టన పెట్టుకున్నారు. వారు చెప్పిన అబద్ధం 12 లక్షల మందికి పైగా ప్రజల రక్తాన్ని త్రాగేసింది.

అమెరికాలో ట్విన్ టవర్స్ కూల్చబడ్డాయి. దానికి కారణం 'అల్-ఖైదా' అని అమెరికా చెప్పింది. అల్-ఖైదా (అంటే Database) అని నామకరణం చేసి దానిని తన గూఢచార సంస్థ CIA పర్యవేక్షణలో నడిపింది కూడా అమెరికాయే! టవర్స్‌ని కూల్చివేసింది కూడా అమెరికా ప్రభుత్వమేనని చెప్పే చాలా సాక్ష్యాలు వెలుగులోకి వచ్చాయి. కాని చీకటిలో మ్రగ్గిపోయే మన గుడ్డి మీడియాకు అవి కనిపించలేదు. అమెరికా చెప్పింది కూడా ఒక విధంగా నిజమేనని కొందరు వాదించవచ్చు - ఎందుకంటే 'అల్-ఖైదా' అమెరికా సంస్థే కనుక, ఆ సంస్థ చేస్తే అమెరికా చేసినట్లేనని.

'అల్-ఖైదా'యే కూల్చివేసిందని నిరూపించడానికి జార్జ్ బుష్‌గారు తన దగ్గర సాక్ష్యాలు ఉన్నాయన్నారు. కాని వారి FBI మాత్రం తమ దగ్గర సాక్ష్యాలు లేవన్నారు. అమెరికా FBI తమ అధ్యక్షుని దగ్గరున్న సాక్ష్యాన్ని ఎందుకు స్వీకరించలేదు? అంటే **అది అబద్ధపు సాక్ష్యమా?** అది అబద్ధపు సాక్ష్యం అయితే, ప్రపంచాన్ని అమెరికా అధ్యక్షుడు మోసగించినట్లే కదా! FBI తమ వెబ్‌సైట్‌లో మోస్ట్ వాంటెడ్ పోస్టర్‌ల నుంచారు. అందులో ఒసామా బిన్ లాడెన్ పోస్టర్ క్రింద, ట్విన్ టవర్స్ విషయం గురించి ఎటువంటి ప్రస్తావన లేనే లేదు. కనీసం ట్విన్ టవర్స్ కూల్చివేతలో అతనిని అనుమానిస్తున్నారని కూడా ప్రకటించ లేదు. బిన్ లాడెన్ పోస్టర్‌తో పాటు ముఖ్యమైన కొన్ని విషయాలను శాంతిబాట సంచికలో అందించాము. చూడండి. ట్విన్ టవర్స్ కూలిపోయిన రెండు నెలల తరువాత, ఈ వెబ్‌సైట్‌లోని పోస్టర్‌ను అప్‌డేట్ చేశారు. అప్పటి నుండి క్రిందటి సంవత్సరం మేము శాంతిబాటలో వివరాలు అందించే వరకూ వారి సైట్‌లో అలాగే ఉంది. మీడియా వారికి ఇటువంటివి సేకరించాలని ఎందుకు అనిపించలేదు.

దీనిని బట్టి ట్విన్ టవర్స్‌ను అల్-ఖైదా కూల్చివేసిందని అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెప్పాడు. అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబితే ఏమవుతుంది? ఆ అబద్ధం ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్‌పై బాంబుల వర్షం కురిసింది. ఆ దేశాన్ని ఒకప్పుడు 'రష్యా' ఆక్రమిస్తే, ఆ 'రష్యా'ను అక్కడి నుండి పారద్రోలడానికి ప్రజలు చేసిన పోరాటంలో రష్యాకు శత్రువైన అమెరికా, అల్-ఖైదా అనే సంస్థను ప్రారంభించి సాయం చేసింది. కౄరమృగాన్ని తమకు రక్షణగా ఉంచుకున్నారు. కాని అది కౄరమృగం కనుక, తిరిగి అది తమపైనే దాడి చేస్తుందని వారు అర్థం చేసుకునేసరికి ఎందరో ప్రాణాలు కోల్పోయారు.

అమెరికాకు ఆదర్శం మరెవరో కాదు బహుశా బ్రిటిష్‌వారు అయివుంటారు. ఎందుకంటే వ్యాపారం పేరుతో మనదేశాన్ని మోసగించి ఆక్రమించారు. అదే విధంగా ఆశియాలోని ఆయిల్‌పై అమెరికా కన్ను పడింది. ఆయిల్‌ని డేగలా తన్నుకు పోవడానికి అమెరికా చేస్తున్న మోసమే ట్విన్ టవర్స్ కూల్చివేత కావచ్చు. ట్విన్ టవర్స్ కూలిపోవడం వలన దాదాపు 3000 మంది మరణిస్తే, అమెరికా ఇప్పటికే 15 లక్షలమందికి పైగా ప్రజలను చంపింది. ఇంకా ఎంతమందిని చంపుతుందో?

ప్రతీ 5 సంవత్సరాల కొకసారి అమెరికాలో కూడా ఎన్నికలు జరుగుతాయి. మనదేశంలో రాజకీయ నాయకులు ప్రకటించినట్లు, 'మీకు టి.వి.లు ఇస్తాం, ఉచిత కరెంట్ ఇస్తాం, నగదు బహుమతులిస్తాం' అంటే వారు ఓట్లు వెయ్యరు. కనీసం కొన్నివేలమంది ముస్లిములనైనా చంపితేగాని అక్కడి నాయకులకు ప్రజాదరణ లభించదు.

మామూలుగా చంపితే ప్రపంచ దేశాలు ఒప్పుకుంటాయా? అందుకని ఓ అబద్ధం చెబుతారు. (వాస్తవానికి అబద్ధం చెప్పకుండా, వారికి ఇష్టమొచ్చినట్లు ఏ దేశం మీద అనుకుంటే ఆ దేశం మీద యుద్ధం చేసినా, నిలదీసే ధైర్యం ప్రస్తుతం ఏ దేశానికి లేదు)

బుష్ రెండవసారి ఎలక్షన్లో గెలుపొందడానికి చెప్పిన అబద్ధం - 'ఇరాఖ్‌లో విధ్వంసకర ఆయుధాలున్నాయి'. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు 'ఒబామా'గారు రెండవసారి ఎలక్షన్లో నెగ్గాలను కుంటున్నారు. పనికిమాలిన దద్దమ్మ అని బిరుదుపొంది ప్రజాదరణ కోల్పోయిన ఈ అధ్యక్షునికి ప్రస్తుతం ప్రజాదరణ కావాలి. కాబట్టి దానికోసం ఓ అబద్ధం చెప్పాలి. అదే 'ఒసామా బిన్ లాడెన్'ని చంపేసామని చెప్పడం. **ఒక్కసారిగా అమెరికాలో**

**ఆయనపై ప్రజాదరణ 63శాతం వరకూ పెరిగిందట.**

'ఒసామా బిన్ లాడెన్ ఇలా మాట్లాడాడు, అలా మాట్లాడాడు' అని అమెరికన్ ప్రభుత్వం చూపించే వీడియోలు నకిలీవని ప్రపంచ ప్రజలలో అనుమానాలు పెరుగుతున్న నేపథ్యంలో, ఇక ప్రజలను మోసం చేయడం కష్టమని తెలిసిపోయి, ఒసామా బిన్ లాడెన్‌ను చంపినట్లు ఓ డ్రామా ఆడినట్లు స్పష్టమౌతుంది. ప్రపంచ మీడియా ఎలా ఉన్నా సరే, మనదేశ మీడియా రెచ్చిపోయింది. ఒక నేషనల్ ఛానల్ వారైతే ఏకంగా conspiracy theories తప్పు అని తేలిపోయింది అని చెప్పడం జరిగింది. మన దేశంలో ఏదైనా సంఘటన గురించి మీడియా వారు చెప్పే థీరీలను ఏమంటారో?

దాదాపు 10 సంవత్సరాల క్రితమే డిశంబర్ 13, 2001న ఒసామా బిన్ లాడెన్ చనిపోయాడని కొన్ని పత్రికలు ప్రచురించాయి.

2009 నవంబర్ నెలలో ప్రచురించబడిన వార్తలను బట్టి, అమెరికా సైన్యాధికారి సెనేట్‌కి సమర్పించిన నివేదికలో, తమ సైనికాధికారులు బిన్‌లాడెన్‌ను చుట్టిముట్టి కూడా, అతనిని చంపకుండా వదిలేసి వచ్చేసారని, వారిని నిందించడం జరిగింది. **ఒసామా బిన్ లాడెన్‌ని ఎందుకు వదిలేశారు?** కొండను తవ్వి ఎలుకను పట్టాలని యుద్ధాన్ని చేపట్టారు. కొండంతా తవ్వేశాక ఎలుక దొరికితే ఎలా వదిలేస్తారు? మరి ఆఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం ఎందుకు చేసినట్లు? తాలిబన్లు ఒసామా బిన్ లాడెన్‌ను అప్పగించ నందువల్లనే యుద్ధం చేస్తే, కావలిసిన వ్యక్తి దొరికితే ఎందుకు వదిలేసారు?

**వదిలేశారని చెప్పడం అబద్ధమా?** దీనిని బట్టి బిన్ లాడెన్ 10 సంవత్సరాల క్రితమే అంటే 2001లోనే మరణించాడన్న విషయం నిజమే అయి వుండాలి. నిజంగా బ్రతికి ఉంటే, అతనిని పట్టుకుని ప్రజలకు, మీడియాకు చూపించిన తరువాత వదిలేసేవారు. లేదా చంపేసి, ఆ శవాన్ని చూపేవారు. అప్పుడే చంపేసి ఉంటే, ఇప్పుడు పాకిస్తాన్ వెళ్ళి చంపవలసిన అవసరం ఉండదు కదా! కాని ఇప్పుడు 10 సంవత్సరాల తరువాత, బిన్ లాడెన్‌ని చంపామని చెబుతున్నారు. **ఏది నిజం?**

ఇంగిత జ్ఞానం ఉన్నవాడెవడూ అమెరికాను నమ్మడు. ఆ విషయం అమెరికాకు కూడా బాగా తెలుసు. అందుకనే ఒసామా శరీరాన్ని చూపకుండా, అతనిపై డి.ఎన్.యే. పరీక్షలు చేసి నిర్ధారించుకున్నామని చెప్పడం ప్రజల చెవుల్లో పెద్ద పువ్వు పెట్టడమే! త్వరలో వీడియో రిలీజ్ చేస్తారట. బహుశా ఏ హాలీవుడ్ స్టుడియోలోనో షూటింగ్ జరుగుతూ ఉండవచ్చు.

పాకిస్తాన్‌కు తెలియకుండా పాకిస్తాన్‌లో దాడి జరపడమంటే, అంది మంచా? చెడా? అనేది కాస్సేపు ప్రక్కన పెడదాం. భవిష్యత్తులో ఒసామా అనుచరుడెవరో మన దేశంలో ఉన్నాడని అబద్ధం పలికి, అమెరికా మన దేశంపై అటువంటి దాడిచేస్తే?

మనదేశం రష్యాతో స్నేహం చేస్తుందని, ఆ దేశానికి శతృవైన అమెరికా పాకిస్తాన్‌తో స్నేహం చేసింది. రష్యాను ప్రత్యక్షంగా ఎదుర్కోలేని అమెరికా, పాకిస్తాన్ ద్వారా మన దేశానికి ఇబ్బందులు కలిగించి శునకానందాన్ని పొందుతుంది. అమెరికా కోరల్లో చిక్కుకు పోయిన పాకిస్తాన్ ఎప్పటికీ బయటపడలేదు. అమెరికా ఆడమన్నట్లు ఆడాలి. వారికి అమెరికా నుండి తప్పించుకునే అవకాశం లేదు. పాకిస్తాన్ నాయకులకు ఖుర్'ఆన్ జ్ఞానం ఉండి ఉంటే, అమెరికాతో స్నేహం చేసి ఉండేవారు కాదు. ఆ స్నేహానికి ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నారు.

అమెరికా ఏజెంట్ - డేవిడ్ హెడ్లీ ద్వారా ముంబైలో జరిగిన దాడికి సూత్రధారి కూడా అమెరికాయే కావచ్చు. తాలిబన్లు ఒసామా బిన్ లాడెన్‌ను అప్పగించడానికి ఒప్పుకోకపోవడంతో, ఒక వ్యక్తి కోసం ఒక దేశాన్ని సర్వ నాశనం చేసింది అమెరికా. మన భారతదేశంలో ముంబై దాడికి కారకుడని చెబుతున్న హెడ్లీని అమెరికా అప్పగించడానికి ఇష్టపడటం లేదు. మరి మనం అమెరికాపై యుద్ధం చేయవచ్చా? ఒక వ్యక్తి తప్పు చేస్తే, అందుకు ఆధారాన్ని చూపించి అతనిపై కక్ష తీర్చుకుంటే అర్థముందిగాని, ఆ ఒక్కడి కోసం ఎన్నో ప్రాణాలను బలిదీయడం మానవత్వం అనిపించుకుంటుందా?

> "....హత్యకు బదులుగా గాని లేదా కల్లోలాన్ని వ్యాపింప జేసి నందుకుగాని కాక, మరే కారణం వల్లనైనా ఒక **మానవుణ్ణి చంపినవాడు సమస్త మానవులను చంపినట్లే. ఒక మానవుడి ప్రాణాన్ని కాపాడినవాడు మొత్తం మానవుల ప్రాణాలను కాపాడినట్లే** ...." (ఖుర్'ఆన్ 5:32)
>
> "ఒకవేళ మీరు ప్రతీకారం చేస్తే కేవలం మీపై దౌర్జన్యం జరిగిన మేరకే ప్రతీకారం చెయ్యండి. కాని **మీరు సహనం చూపితే, అది నిశ్చయంగా సహనం చూపేవారికే మంచిది.**" (ఖుర్'ఆన్ 16:126)

భారతదేశం మరియు చైనాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ, ఒబామాను కలవరపెడుతున్నాయి. ఒక దేశ అభివృద్ధికి గట్టి పోటీ ఇవ్వాలంటే, అమెరికా ఇంకా త్వరితంగా ముందుకు సాగాలి లేదా ఈ ఎదుగుతున్న దేశాలలో అశాంతిని రేకెత్తించి, అక్కడి అభివృద్ధిని ఆపాలి. పాశ్చాత్యుల నీచమైన బుద్ధి గురించి మన భారతీయులకి కొత్తగా తెలుసుకునేది ఏముంది? ఈ రెండవదే కనుక అమెరికా ఆలోచనైతే, మనం చాలా జాగ్రత్తగా ఉండాలి.

అమెరికా వాని రాక్షసనీతికి, గత కొంతకాలంగా మత దురభిమానం కూడా తోడయ్యింది.

**శాంతిని బోధించే ఖుర్'ఆన్ ఆదేశాలకు దూరమైన నేటి ముస్లిములు వీరిని ఎంతమాత్రం ఎదుర్కోలేరు.**

"..... నిశ్చయంగా, విశ్వసించిన వారి సంరక్షకుడు అల్లాహ్! ..."

**- శాంతిబాట టీమ్**



# అరబీ భాషలో సర్వమానవాళికి అల్లాహ్ యొక్క సందేశం

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

అనంత కరుణామయుడు, అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

**16**

## ఖుర్'ఆన్ తఫ్సీర్

**2. సూరహ్ అల్-బఖరా**

8 – 20 ఆయత్‌లకు వివరణ
(గత సంచిక తరువాయి)

**మరియు విశ్వాసులను కలిసినప్పుడు, వారు : "మేము విశ్వసించాము." అని అంటారు. కానీ తమ షైతానుల (దుష్ట నాయకుల) దగ్గర ఏకాంతంలో ఉన్నప్పుడు వారు: "నిశ్చయంగా, మేము మీతోనే ఉన్నాము కేవలం (వారిని) ఎగతాళి చేస్తున్నాము" అని అంటారు.** (ఖుర్'ఆన్ 2:14)

కపట విశ్వాసుల ముఖ్య లక్షణం ఇస్లామ్‌ను రూపుమాపడం. అప్పుడూ, ఇప్పుడూ వారి ధ్యేయం అదే! వాస్తవానికి వారి జీవితంలో నిజం ఉండదు. వారి జీవితమంతా మోసమే! పై ఆయత్‌లో వారు **'తమ షైతానుల దగ్గర ఏకాంతంలో'** అని చదివిన వారికి 'మనుష్యులలో కూడా షైతాన్‌లు ఉంటారా?'' అని సందేహం సాధారణంగా కలుగు తుంది.

ఇది అర్థం కావడానికి ఖుర్'ఆన్‌లోని 6వ సూరహ్‌లోని 112వ ఆయత్‌ను దిగువన అందిస్తున్నాము.

''మరియు ఈ విధంగా మేము **మానవుల నుండి మరియు జిన్నాతుల నుండి షైతానులను** ప్రతి ప్రవక్తకు శత్రువులుగా చేశాము. వారు ఒకరి నొకరు మోసపుచ్చుకోవడానికి ఇంపైన మాటలు చెప్పుకుంటారు. మరియు నీ ప్రభువు తలచుకుంటే వారిలా చేసేవారు కాదు. వారిని వారి కల్పనలలో వదలిపెట్టు (ఖుర్'ఆన్ 6:112)

ప్రస్తుతం మనం వివరణ తెలుసుకుంటున్న ఆయత్(14)లో, 'షైతాన్'లు అంటే విద్వాంసుల ప్రకారం, 'వారి దుష్టనాయకులు'. వారు ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నారో గత సంచికలో 'మునాఫిఖ్' వ్యాసంలో చర్చించడం జరిగింది. 1. స్వలాభం కోసం 2. ఇస్లామ్‌ని నాశనం చెయ్యాలనే కోరిక. ప్రతీ కపట విశ్వాసిలో ఈ లక్ష్యాలు రెండూ ఉండవచ్చు లేదా ఏదో ఒకటే ఉండవచ్చు.

కాఫిర్లు (సత్య తిరస్కారులు) బహిరంగంగా విరోధం ప్రకటిస్తారు. శత్రువులతో ముఖాముఖి పోరాడవచ్చు గాని మనలో ఒకరిగా ఉంటూనే మనస్సులో మాత్రం విరోధం ఉన్న కపటి, శత్రువు కంటే చాలా ప్రమాదకారి.

ఒక వ్యక్తిని విరోధిగా పడగొట్టే కంటే, మిత్రుడిగా నటిస్తూ పడగొట్టడం సులభం. అదే మునాఫిక్‌లు చేసేపని.

అందుకనే కపటవిశ్వాసుల స్థానం కాఫిర్ల కంటే చాలా దిగువన ఉంటుంది. నరకంలో వారు అట్టడుగు స్థాయిలో పడి ఉంటారు. కాబట్టి ముస్లిములు కపట విశ్వాసుల విషయంలో చాలా జాగ్రత్త వహించాలి. వారితో ఎలా వ్యవహరించాలో 'మునాఫిక్' వ్యాసంలో ఖుర్'ఆన్ ఆదేశాలను ఇదివరకే అందించాము.

వారు చెప్పిన మాటలను నమ్మేసే మూర్ఖులుగా విశ్వాసుల నందరినీ వారు పరిగణిస్తున్నారు. అల్లాహ్‌పై పూర్తి విశ్వాసం ఉన్నవానికి మునాఫిక్‌లను గుర్తు పట్టడం, ఇన్షా అల్లాహ్, సులభమే! అల్లాహ్ విశ్వాసులకు రక్షణ కల్పిస్తారు. అన్నిరకాల శత్రువులనుండి విశ్వాసులు జాగ్రత్త పడేలా మార్గదర్శకత్వం చేస్తారు.

ముస్లిములతో పాటు కపట విశ్వాసులు మస్‌జిద్‌లలో నమాజ్‌లు చేస్తారు. 'షైతాన్' అనే పదం ఉపయోగించబడిందంటే వారి నాయకులు ఎంత ఘోరమైనవారో ఆలోచించాలి. షైతాన్ పని కేవలం మానవుడిని తప్పు దారి పట్టించడమే! వీరు చేసేపని కూడా అదే!

మీతోనే ఉన్నాము విశ్వాసులతో కాదని, వారి నాయకులకు కపట విశ్వాసులు చెబుతారు. విశ్వాసులతో ఉంటూనే విశ్వాసులను ఆవేదనకు గురిచేయడమే వారి లక్ష్యం. విశ్వాసులు ఆవేదనకు గురి కావడానికి, ఈ లోకంలో అన్నిటి కంటే ఎక్కువగా విశ్వాసులు ప్రేమించేది ముహమ్మద్(స)వారినే గనుక, ఆయనపై నిందలు వేస్తారు. అగౌరవంగా మాట్లాడతారు.

**అల్లాహ్ వారిని ఎగతాళి చేస్తున్నాడు మరియు వారి తల బిరుసుతనాన్ని అధికం చేస్తున్నాడు (అందులో వారు) గుడ్డి వారై తిరుగుతున్నారు.** (2:15)

తమను 'విశ్వాసులుగా' నమ్మేశారని భావిస్తారు. మునాఫిక్‌లు విశ్వాసులను ఎగతాళి చేస్తారు.

వాస్తవానికి అల్లాహ్‌యే వారిని ఎగతాళి చేస్తున్నారు. ఎలా?

అల్లాహ్ వారిని వారి తలబిరుసుతనంలో వదిలేసారు. వారు అందులో గుడ్డివారుగా తిరుగుతున్నారు. 'గుడ్డివారుగా' అంటే ఇక్కడ భాషాపరమైన అర్థం కాదు. గుడ్డివాడు తన చుట్టూ జరుగుచున్నది ఎలా చూడలేడో, కపట విశ్వాసంతో వారు చేస్తున్న వికృత చేష్టల ఫలితాన్ని కూడా అదే విధంగా వారు చూడలేరని అర్థం చేసుకోవాలి.

వారిపై వెంటనే అల్లాహ్ శిక్షను పంపడం లేదు. అందువల్లనే వారు తమ కుట్రలను ఇంకా కొనసాగిస్తున్నారు. తాము చేసేపని అల్లాహ్‌కు ఆగ్రహాన్ని కలిగిస్తుందని వారు గ్రహించడం లేదు.

ఇస్లామీయ సందేశానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ముహమ్మద్(స)వారిని ద్వేషిస్తున్నారు. దాని ఫలితంగా, వారిపై పడబోయే శిక్ష తీవ్రత కూడా పెరుగుతూ పోతుంది. అది వారు గ్రహించడం లేదు. ఆ విధంగా వారిని గ్రహించకుండా చేయడమే వారిని ఎగతాళి చేయడమంటే.

వారికి శిక్ష ఈ లోకంలో లేదా? ఈ లోకంలో ఆ శిక్ష ఎంత స్థాయిలో ఉన్నప్పటికీ, పరలోకంలో వారికి ఇతరలందరికంటే చాలా ఘోరమైన శిక్ష ఉంటుంది.

**అల్లాహ్ మనల్ని అటువంటి శిక్షల నుండి రక్షించుగాక! (ఆమీన్)**

ఎవరైనా తమ నోటితో ముస్లిములమని చెప్పుకున్నారంటే, ఆ వ్యక్తి ఎంతో బాధ్యతను స్వీకరించినట్లే! ఎందుకంటే అతడు గౌరవనీయమైన ముహమ్మద్(స)వారి ఉమ్మత్‌లో చేరాడు. ప్రతీ ముస్లిమ్‌పైనున్న 'మంచిని బోధించే మరియు చెడును నిరోధించే' బాధ్యతను స్వీకరించాడు. ప్రతీ ముస్లిమ్‌పై అల్లాహ్ యొక్క సందేశాన్ని ఇతరులకు అందించే బాధ్యత ఉంది. కాబట్టి ఈ బాధ్యతను కూడా తన భుజాలపై వేసుకుంటాడు. ఇక్కడ ఓ విషయాన్ని గమనించాలి. అల్లాహ్ తన దాసుడు మోయలేనంత బరువును అతనిపై మోపడు. తన దాసుని మార్గాన్ని సులభతరం చేసి, బాధ్యతను అవలీలగా నిర్వర్తించేలా సహాయం చేసేది కూడా అల్లాహ్‌యే!

కపట విశ్వాసంలో మునిగిపోయి విశ్వాసులకు వ్యతిరేకంగా పనిచేసే వారికి, వారు తమ తప్పును స్వయంగా గ్రహించలేని పరిస్థితిలో వారిని పడవేసి అల్లాహ్ ఎగతాళి చేస్తున్నారని స్పష్టమైంది.

మరి విశ్వాసుల విషయంలో అల్లాహ్ ఏం చేస్తున్నారు?

ఈ ఆయత్ నుండి మనం గమనించ వలసిన అతి ముఖ్యమైన మరో విషయం ఉంది. విశ్వాసులపై ఏదైనా కష్టంగాని, ఉపద్రవంగాని పడవచ్చు. అది కూడా నిజానికి అల్లాహ్ యొక్క కరుణే! ఆ విధంగా అల్లాహ్ మనకు ఓ సందేశం పంపారని తెలుసుకోవాలి. మనం చేసే పని ఏదో అల్లాహ్‌కు ఆగ్రహం తెప్పించి ఉండవచ్చు లేదా నచ్చకపోవచ్చు. మనం వెంటనే ఆ విషయాన్ని గ్రహించి జాగ్రత్త పడటం వలన మనకు మేలు కలుగుతుంది. దాని వలన చేసిన పాపాలలోని కొన్ని తొలగిపోతాయి. ఒకవేళ పాపాలు చేసి ఉండకపోతే ఆ కష్టాల వలన వారి పుణ్యాలు పెరుగుతాయి.

ఈ వివరాలు మరింత స్పష్టం కావడానికి మూడు హదీస్‌లను ఇక్కడ అందిస్తున్నాము.

---

ముహమ్మద్(స)వారి బోధనను ఇబ్నె ముబారక్(రజి) ఉల్లేఖించారు: 'తన దాసుల్లోని ఒక దాసుని బిడ్డ మరణించి నప్పుడల్లా అల్లాహ్ తన దూతల్ని అడుగుతాడు - 'మీరు నా దాసుని బిడ్డ ప్రాణం తీశారా?' దానికి వారు 'అవును' అని సమాధాన మిస్తారు. తిరిగివారితో 'మీరు నా దాసుని గుండెలో భాగమైన వాని ప్రాణం తీశారా?' అని ప్రశ్నిస్తాడు. వారు 'అవును' అని బదులిస్తారు. అప్పుడు ఆయన అడుగుతాడు. 'అయితే నా దాసుడు ఏమన్నాడు?' వారు ఇలా అంటారు, 'దీనిపై అతడు నీకు అభివందనాలు అర్పించుకున్నాడు, 'మేమంతా అల్లాహ్ కొరకే ఆయన వైపునకు మరలిపోవలసిన వారమే' అని పలికాడు'. 'నా ఈ దాసుని కొరకు స్వర్గంలో ఒక గృహం నిర్మించండి, దానికి కృతజ్ఞతా గృహమని పేరు పెట్టండి'' అని వారిని అల్లాహ్ ఆదేశిస్తాడు (అహ్మద్, నెం. 415, సంపుటి 4)

---

''అబ్దుల్లా(రజి) ఉల్లేఖనం : ముహమ్మద్(స)వారు అనారోగ్యంగా ఉన్నప్పుడు నేను ఆయన దగ్గరికి వెళ్ళాను. ఆయన(స) తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్నారు. నేను చెప్పాను : 'మీ జ్వరం చాలా తీవ్రంగా ఉంది. ఇది మీకు రెట్టింపు ప్రతిఫలాన్ని ఇవ్వడం కోసమా?' ఆయన చెప్పారు, 'ఔను, **ఏ ముస్లిమ్ కూడా ఏ కష్టంతోనూ బాధించబడడు** కాని దాని వలన చెట్టునుండి ఆకులు రాలిపడినట్లుగా అల్లాహ్ అతని పాపాలను కొట్టివేయడం జరుగుతుంది.'' (సహీహ్ బుఖారీ, నెం. 5647, సంపుటి 7, అధ్యా.1)

**సుహైబ్(రజి) ఉల్లేఖనం : అల్లాహ్ యొక్క సందేశహరులు చెప్పారు: "మోమిన్ (విశ్వాసి) వ్యవహారం కూడా వింతైనది. అతను ఏ స్థితిలో ఉన్నా తద్వారా శుభాన్నే సేకరిస్తాడు. ఈ మహాభాగ్యం మోమిన్‌కి తప్ప మరెవ్వరికీ ప్రాప్తం కాదు. అతను కష్టాలకు, వ్యాధి బాధలకు గురయినప్పుడు వాటిని 'సహనం'తో ఎదుర్కొంటాడు. అది అతనికి శుభాన్ని చేకూర్చుతుంది. అలాగే సుఖం, ఐశ్వర్యం లభించినప్పుడూ 'కృతజ్ఞత'తో మెలుగుతాడు. అదీ అతనికి శుభప్రదమవుతుంది"** (ముస్లిమ్)

అల్లాహ్ తన దాసులపై వారు భరించలేనంత కష్టాన్ని కలిగించడు.

**అందువలననే, కష్టాలలోనూ సుఖాలలోనూ 'విశ్వాసి' సంతోషంగా బ్రతకగలుగుతాడు.**

సమాజంలో విశ్వాసులకు కష్టాలు కలిగినప్పుడు వారిని చూసి కొందరు ఇలా అంటూ ఉంటారు : **'అల్లాహ్‌పై ఎంతో విశ్వాసం ఉండి ధర్మంగా బ్రతికేవారికి చూడండి ఎన్ని కష్టాలో! మనకు ఏ విశ్వాసం లేదు, మనమెంత గొప్ప స్థితిలో ఉన్నామో!'** వారు చెప్పే మాటలలో పరోక్షంగా వెటకారం కన్పిస్తుంది.

కాని విశ్వాసి తనపై పడే ప్రతీ కష్టాన్ని అల్లాహ్ వైపు నుండి అందిన ఓ కరుణగానే భావించి, తన స్థాయిని పెంచుకుని ఈ కష్టాలను

అవలీలగా దాటి ఇహ లోకంలోనూ పరలోకం లోనూ మంచి ఫలితాన్ని పొందుతాడు. కాని గొప్ప స్థితిలో ఉన్నామనుకునే వారికి కాస్త కష్టం కలిగేసరికే కూలిపోతారు. చివరికి ఇహలోకంలోనూ పరలోకంలోనూ నష్టపోయేది వారే!

కపట విశ్వాసులు సన్మార్గానికి బదులుగా దుర్మార్గాన్ని కొనుక్కున్నారు!

**వారి ఉపమానం ఇలా ఉంది : ఒక వ్యక్తి అగ్నిని వెలిగించగా, అది పరిసరాలను ప్రకాశింపజేసిన తరువాత అల్లాహ్ వారి వెలుగును తీసుకొని వారిని అంధకారంలో విడిచిపెట్టడం వల్ల వారు ఏమీ చూడలేక పోతారు. (17)**

పై ఉపమానం ద్వారా అల్లాహుతాలా కపట విశ్వాసుల పరిస్థితిని తెలియజేశారు. ఇటువంటి ఎన్నో ఉదాహరణలు ఖుర్ఆన్‌లో ఉన్నాయి. వాటిద్వారా ఖుర్ఆన్ అవగాహన సులభమౌతుంది.

ఇస్లామ్‌పై జ్ఞానాన్ని కలిగి ఉన్న విద్వాంసులు సామాన్యులకు చాలా స్పష్టంగా అర్థం కావడానికి ఈ ఉదాహరణలను విపులంగా వివరించారు.

'అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్(రజి) ఉల్లేఖనం (ఫత్హ్ అల్-ఖదీర్) : రసూలుల్లాహ్(స) మదీనాకు వచ్చిన తరువాత విశ్వసించిన వారిలో కొందరు కాపట్యానికి లోనవుతారు. అంటే వారు ఇస్లామ్ వెలుగును పొందిన తనువాత దానిని విడిచి మరల అంధకారంలో చిక్కుకుపోతారు. ఆ విషయం ఈ విధంగా బోధించబడింది. ఒక వ్యక్తి రాత్రిలో ఎడారిలో మంట వెలిగించి కాపుకుంటాడు. అది వారి పరిసరాలను వెలిగిస్తుంది. కాని ఆ అగ్ని ఆరిపోగానే వారు మళ్ళీ అంధకారంలో చిక్కుకుంటారు. ఏమీ చూడలేకపోతారు. అదే విధంగా బాహ్యంగా మాత్రమే ఇస్లామ్ స్వీకరించిన వారి హృదయాలు అంధకారంలో ఉండిపోతాయి. వారు ఇస్లామ్ వెలుగును పొందిన తరువాత కూడా అంధకారంలోనే ఉండిపోతారు. (దివ్య ఖుర్ఆన్ సందేశం, పేజీ 8)

ఖుర్తుబీ వంటి విద్వాంసులు ఈ ఉదాహరణపై ఇచ్చిన వివరణను ఇక్కడ అందిస్తున్నాము.

ఈ ఆయత్‌లో చెప్పబడిన ప్రజలు కపట విశ్వాసులు. అగ్నిని వెలిగించిన వ్యక్తి ముహమ్మద్(స)వారు. ప్రజలు అంధకారంలో ఉన్నప్పుడు ఆయన(స) అగ్ని వెలిగించారు. ఆ అగ్ని 'ఇస్లామ్'. దాని ద్వారా లభించిన ఆ వెలుగే 'మార్గదర్శకత్వం'. ఈ మార్గ దర్వకత్వం మనం అల్లాహ్‌ను ఏ విధంగా ఆరాధించాలో, ఏ విధంగా సేవించుకోవాలో తెలియజేస్తుంది. అంతేకాకుండా మనకు వెచ్చదనాన్ని ఇస్తుంది.

ఈ వెచ్చదనం ముహమ్మద్(స)వారు స్థాపించిన ఇస్లామీయ ప్రభుత్వం ద్వారా లభించే రక్షణ మరియు సంపద. కపట విశ్వాసులు ఆ వెచ్చదనాన్ని అనుభవించారు. రక్షణ పొందారు మరియు దాని ద్వారా లభించిన ఐశ్వర్యాన్ని పొందారు. కాని వారు తమకు లభించిన వెలుగును ఉపయోగించుకోలేదు. వారు మార్గదర్శకత్వాన్ని ఉపయోగించుకోలేదు. అల్లాహ్ వారి నుండి ఆ వెలుగును తీసేసారు.

ఇక ఉపమానంలోని రెండవ భాగం **"వారిని అంధకారంలో విడిచిపెట్టడం వల్ల వారు ఏమీ చూడలేక పోతారు"**. ఇది వారి మరణాలను సూచిస్తుంది. వారు మరణించాక ఇస్లామ్ వెలుగు వారికి కనిపించదు. వారు తమ చేతిని చూచుకున్నా సరే అది కనిపించనంత అంధకారంలో ఉంటారు. అస్-సిరాత్ అనే నరకాగ్ని పైనుండి స్వర్గానికి తీసుకుపోయే అతి సన్నని వంతెనని ఆ అంధకారంలో వారు ఎలా దాటగలరు? ఇస్లామ్ వెలుగు లేకుండా ఎలా దాటగలరు?

**అల్లాహ్ మనందరినీ ఈ అంధకారం నుండి రక్షించుగాక!** (ఆమీన్)

ఇది విద్వాంసులు అర్థం చేసుకున్న వివరణ. ఉత్తమమైన అర్థం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు.

దీనిని బట్టి మనం జాగ్రత్త పడవలసిన ఓ విషయం ఉందని తెలుస్తుంది. ఇస్లామ్ వెలుగును ఈ ప్రపంచంలో ఉండగానే మనం ఉపయోగించుకోవాలి. ఆనాడే కాదు, ఈనాడు కూడా ఇస్లామ్ చూపే వెలుగును వదిలేసి, కొందరు ఇస్లామ్ వలన కలిగే కొన్ని ప్రయోజనాలను మాత్రమే ఉపయోగించు కుంటున్నారు. వారు ఇస్లామ్‌ను పాటించకుండానే, నాలుగు వివాహాల వరకూ ఖుర్ఆన్ అనుమతి ఇచ్చిందని, విడాకులు తీసుకోవడానికి అనుమతి నిచ్చిందని వారికి అవసరమైన కొన్ని వాక్యాలను మాత్రమే చూపి లాభపడాలని ప్రయత్నించేవారేగాని, ఆ విషయంలో ఖుర్ఆన్ చేసిన ఇతర ఆదేశాలను పట్టించుకోరు.

**(వారు) చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు, ఇక వారు (ఋజుమార్గానికి) మరలి రాలేరు. (18)**

ఇక్కడ కూడా భాషాపరమైన అర్థం కాదు. వారి ఇంద్రియాలు సత్యాన్ని స్వీకరించే శక్తిని కోల్పోయాయి. అందుకే వారు ఇస్లామ్ వైపు మరలరు.

**లేక, (మరొక ఉపమానం): ఆకాశం నుండి ఘోరంగా వర్షం కురుస్తున్నది, చిమ్మచీకట్లలో ఉరుములు, మెరుపులు మెరుస్తున్నాయి. ఆ ఉరుముల భీకరధ్వని విని, మృత్యు భయం చేత వారు తమ వ్రేళ్ళను చెవులలో దూర్చు కుంటున్నారు. మరియు అల్లాహ్ సత్య తిరస్కారులను అన్ని వైపుల నుండి ఆవరించి ఉన్నాడు. (19)**

ఈ ఆయత్‌లో చెప్పబడిన కపట విశ్వాసులు మరో రకం. వీరి విశ్వాసం చాలా బలహీనంగా ఉంటుంది. ఇందులో 'అంధకారం' అర్థాన్నిచ్చే పదం బహువచన పదం. అంటే అంధకారంపై అంధకారం.

**ఆ మెరుపు వారి దృష్టిని ఇంచుమించు ఎగురవేసుకు పోయి నట్లుంటుంది. ప్రతిసారి అది మెరిసినప్పుడు, వారు ముందుకు**

**నడుస్తారు మరియు వారిపై చీకటి క్రమ్ము కొనగానే వారు ఆగిపోతారు. మరియు అల్లాహ్ కోరితే వారి వినికిడినీ మరియు వారి చూపునూ తొలగించేవాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు. (20)**

పై నుండి కురిసే వర్షం ప్రజలకు ఏ విధంగా మేలు చేస్తుందో, అదే విధంగా అల్లాహ్‌చే అవతరించబడిన ఖుర్'ఆన్ కూడా ప్రజలకు మేలు చేస్తుంది. దీని నుండి ప్రజలు మేలు పొందుతారు. ఇందులో చెప్పబడిన మెరుపులు - అల్లాహ్ చూపించిన స్పష్టమైన సూచనలు, ఆధారాలు. వాటిని ఎవరూ ఖండించలేరు. వారు ఈ స్పష్టమైన సూచనలను చూసాక నమ్ముతారు.

ఇక్కడ ఆ మెరుపుల గురించి అల్లాహ్ ఏమి చెప్పారో చూడండి. వారి చూపును ఇంచుమించు ఎగరేసుకుపోయేలా ఉంటుంది ఆ మెరుపు. అంటే అల్లాహ్ చూపించే సూచనలు అంత శక్తివంతంగా ఉంటాయి.

ఆ మెరుపు తరువాత వచ్చే ఉరుము మరేమిటో కాదు అల్లాహ్ యొక్క ఆదేశం. ఆ ఆదేశాలను పాటించడం వారికి కష్టంగా ఉంటుంది. రోజూ 5 సార్లు సలాత్ (నమాజ్) చేయడం, రమదాన్ నెలలో సౌమ్ (రోజా) ఉండడం, జకాత్ చెల్లించడం వారికి చాలా కష్టంగా తోస్తాయి.

వ్యభిచారానికి దూరంగా ఉండాలి. మద్యపానం నిషేధం. వడ్డీ నిషేధం. అన్ని అధర్మ కార్యాలకి దూరంగా ఉండాలి. అటువంటి ఆదేశాలను వినలేరు. చెవులలో వ్రేళ్ళుంచుకుంటారు. ఈ ఆదేశాలు వారికి మృత్యువులాగే కనిపిస్తాయి.

ఖుర్'ఆన్ ద్వారా వారికి విజయం లభించబోతుందని వాగ్దానం తెలియగానే, వారు ముందుకు నడుస్తారు. అటువంటి మెరుపు ఆగిపోయి, ఉరుము శబ్దం వినగానే అంటే కష్టమైన ఆదేశం వినగానే ఆగిపోతారు.

సూరహ్ అల్-బఖరాలో 20వ ఆయత్ వరకూ, మూడు రకాల వ్యక్తులు, 1. విశ్వాసులు 2. సత్య తిరస్కారులు 3. కపట విశ్వాసుల గురించి చెప్పడం జరిగింది. వీటిలో 13 ఆయత్‌లు పూర్తిగా మునాఫిక్‌ల గురించే చెప్పడం జరిగింది. దీని వలన వారి గురించి తెలుసుకోవడం ఎంత ముఖ్యమో, వారి నుండి జాగ్రత్త పడటం ఎంత అవసరమో తెలుసుకోవాలి.

**కపటత్వం అనేది ముస్లిమ్ సమాజంపై పడిన అతి పెద్ద ఉపద్రవం.**

'కుఫ్ర్' (సత్య తిరస్కారాని)కి మరియు 'నిఫాఖ్' (కపటత్వాని)కి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించడం : ఆ కాలంలో రెండు రకాలుగా కపట విశ్వాసిని గుర్తించడం మరియు ప్రకటన చేయడం జరిగేది.

- అల్లాహ్ తన ప్రవక్తకు తెలియజేయడం ద్వారా లేదా ఓ ఆయత్‌ను అవతరింప జేయడం ద్వారా ఫలానా వ్యక్తి హృదయంలో విశ్వాసం లేదని, అతను కపట విశ్వాసి అని చెప్పడం జరిగేది.
- ఎవరైనా ఓ వ్యక్తి అతని మాటలు లేదా చేతల ద్వారా ఇస్లామీయ ఆచరణకు విరుద్ధంగా అతనిలో ఉన్న కపటత్వం ఆధారాలతో బయటపడినప్పుడు ఆ వ్యక్తి కపట విశ్వాసిగా స్పష్టంగా తెలుస్తాడు.

ముహమ్మద్(స)వారు మరణించిన తరువాత మొదటి విధానం ప్రకారం ఓ వ్యక్తి కపట విశ్వాసి అని తెలుసుకునే అవకాశం లేదు. కాని రెండవ విధానం ఇప్పుడు కూడా సరియైనదే!

ఖుర్'ఆన్ ద్వారా చెప్పబడిన ఇస్లామీయ విశ్వాసాలను, హదీస్‌లను మరియు ఇజ్మా (ఏకాభిప్రాయాన్ని) తిరస్కరించడం, వ్యతిరేకించడం లేదా వక్రీకరించడం మొదలైన విధాలుగా ఓ వ్యక్తి తన చేతలద్వారా లేదా మాటల ద్వారా నేరం చేసినట్లు స్పష్టమైన ఆధారాలుంటే అతనిని మునాఫిక్‌గా పరిగణిస్తారు, అతడు తనను తాను నిజమైన ముస్లిముగా ప్రకటించినప్పటికీ కూడా.

ఖుర్'ఆన్ అటువంటి మునాఫిక్‌లకు పెట్టిన పేరు '**ముల్‌హిద్**' (ఖుర్'ఆన్ 41:40 చూడండి) మరియు హదీస్ అతనిని **జిన్‌దీఖ్** అని పిలుస్తుంది.

> నిశ్చయంగా, మా సూచనలకు **వికృత అర్థం అంటగట్టేవారు** మాకు కనిపించకుండా ఉండలేరు. అయితే పునరుత్థాన దినమున నరకాగ్నిలో పడవేయబడేవాడు ఉత్తముడా? లేక శాంతియుతంగా వచ్చేవాడా? మీరు కోరేది మీరు చేయండి. నిశ్చయంగా, మీరు చేసేదంతా ఆయన చూస్తున్నాడు. (ఖుర్'ఆన్ 41:40)

మరియు ప్రజలలో కొందరు : ''మేము అల్లాహ్‌నూ మరియు అంతిమ దినాన్నీ విశ్వసించాము.'' అని అనే వారున్నారు. కానీ (వాస్తవానికి) వారు విశ్వసించేవారు కారు.

పై ఆయత్‌ను స్పష్టంగా అర్థం చేసుకోవాలంటే, ఇందులో చెప్పబడిన కపట విశ్వాసులు 'యూదులు' అని దృష్టిలో ఉంచుకోవాలి. యూదుల ధర్మంలో కూడా అల్లాహ్‌ను విశ్వసించడం మరియు పరలోకంపై విశ్వాసం కలిగి ఉండటమనేది తప్పనిసరి. అందులో ఎటువంటి సందేహమూ లేదు. కాని స్వార్థంతో వారి విద్వాంసులు ముహమ్మద్(స) వారిని ప్రవక్తగా స్వీకరించడ మనేది తమ ధర్మంలో లేదని ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఆయన(స)ను స్వీకరించకపోవడమనేది వారి వాస్తవ ధర్మం ప్రకారం కాదు. కేవలం వారి స్వార్థపరులైన విద్వాంసుల ప్రకారం మాత్రమే!

ఎందుకంటే యూదులు వాస్తవంగా మదీనా వచ్చి స్థిరపడింది కేవలం ముహమ్మద్(స)వారి రాక కొరకే! ఆయన(స) కొరకు ఎన్నో తరాల నుండి యూదులు అక్కడ ఎదురుచూస్తున్నారు. తీరా ఆయన వచ్చాక విముఖులయ్యారు. ఈ విషయాలు ముహమ్మద్(స)వారి జీవితచరిత్రలో ఇన్షాఅల్లాహ్ వివరిస్తాము.

యూదులు తెలివిగా తప్పించుకోవడానికి, తాము అల్లాహ్‌ను మరియు పరలోకాన్ని విశ్వసించామని ప్రకటించేవారు. కేవలం ఈ ఒక్క ప్రకటనను బట్టి వారిని అసత్యవాదులని చెప్పలేము. అయినప్పటికీ ఖుర్‌ఆన్ ముస్లిములమని చెప్పుకుంటున్న వారి ప్రకటనను ఖండిస్తుంది. చేస్తుంది. వారిని అబద్ధాలు చెప్పేవారిగా పరిగణిస్తుంది. ఎందుకని?

వాస్తవానికి, ఒకరు ముస్లిమ్ కావడానికి కేవలం అల్లాహ్‌పై మరియు పరలోకంపై విశ్వాసముందని ఏదో రూపంలో గాని లేదా ఏదో పద్ధతిలో గాని తన వ్యక్తిగత లేదా సామూహిక ఊహలకు సరిపోయేటట్లుగా ప్రకటిస్తే సరిపోదు.

అల్లాహ్‌ను సర్వశక్తివంతుడుగా విశ్వసించామని చెప్పేస్తే సరిపోదు. అల్లాహ్ యొక్క గుణాలను తెలిపే పేర్లు ఖుర్‌ఆన్ వివరించింది. అదే విధంగా పరలోకం గురించి వివరించింది. ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లకు అనుగుణంగా ఎవరి విశ్వాసమైతే ఉంటుందో వారికే నిజమైన విశ్వాసం ఉన్నట్లు. ముహమ్మద్(స)పై విశ్వాసం కూడా అతి ముఖ్యమైన అంశం.

యూదులు తీర్పుదినం నాడు తమకు పెద్దగా శిక్ష ఏమీ ఉండదని భావిస్తారు. వారి విశ్వాసాలకి సంబంధించి చాలా విషయాలు ఇన్షా అల్లాహ్ రాబోవు సూరహ్‌లలో వివరిస్తాము. అటువంటి ఊహలతో నిండియున్న యూదుల విశ్వాసాలను ఖుర్‌ఆన్ ఖండించింది. అటువంటి విశ్వాసాలతో ఉన్న యూదులు అల్లాహ్‌పై మరియు పరలోకంపై చేస్తున్న విశ్వాస ప్రకటనను కూడా తిరస్కరించడం జరిగింది.

> మరియు "ప్రజలు విశ్వసించినట్లు మీరూ విశ్వసించండి."అని వారితో అన్నప్పుడు, వారు: "మూర్ఖులు విశ్వసించినట్లు మేమూ విశ్వసించాలా?" అని జవాబిస్తారు. జాగ్రత్త! వాస్తవానికి వారే మూర్ఖులు. కాని వారికది తెలియదు. (ఖుర్‌ఆన్ 2:13)

ఖుర్‌ఆన్ మరియు హదీస్‌లకు వ్యతిరేకంగా ఉండే ఏ వ్యక్తిగత అభిప్రాయాలకు ఇస్లామ్‌లో ఎటువంటి విలువ ఉండదు. ముహమ్మద్(స)వారు చివరి ప్రవక్త అని ఖుర్‌ఆన్ స్పష్టం చేసింది. హదీస్‌లలో స్పష్టమైన వివరణలున్నాయి. అయినా సరే ముహమ్మద్(స) తరువాత కొందరు వ్యక్తులు స్వయంగా తమను ప్రవక్తలుగా ప్రకటించుకున్నారు. ఆ ప్రకటనలు ఇస్లామ్‌కి వ్యతిరేకం. వాటికి ఎటువంటి విలువ లేదు.

ఖుర్‌ఆన్‌ను అనుసరించమని సర్వమానవాళికి ప్రవక్త(స)వారు చెబితే, ఆ విధంగా కాకుండా ఇతర గ్రంథాలను అనుసరించమని ప్రవక్త(స)వారు చెప్పినట్లు ఖుర్‌ఆన్ వాక్యాలను వక్రీకరణ చేయడం ఈ మునాఫిక్‌లకు అలవాటు. ఇటువంటి వక్రీకరణలను విశ్వసించేవారు 'అల్లాహ్‌ని విశ్వసించనట్లే!".

అంటే ఏ విధంగా సహాబాలు విశ్వసించారో ఆ విధంగా వీరు విశ్వసించడం లేదు.

ఖిబ్లా దిశను కాబా వైపునకు మార్చినప్పుడు, అది కపట విశ్వాసులకు నచ్చలేదు. ఖిబ్లా దిశను ఒప్పుకోకుండా వారు కపట విశ్వాసులుగా తేలిపోయారు. కాని నేడు ఖిబ్లా వైపుకు తిరిగి సలాత్ చేసినా సరే, వారు ఎంతమాత్రం విశ్వాసులు కారు.

పై ఆయత్‌ల ద్వారా మరో విషయం స్పష్టమౌతుంది.

వారికి విశ్వాసం లేకపోయినా సరే, ముస్లిములమని ప్రకటిస్తూ ముహమ్మద్(స)వారిని మరియు ముస్లిములను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే అల్లాహ్ ఇలా అంటున్నారు "**కానీ వారు తమను తాము తప్ప మరెవ్వరినీ మోసగించడం లేదు. కాని వారది గ్రహించటం లేదు!**" దీనిని బట్టి తెలిసేది ఏమిటంటే, ప్రవక్త(స)వారిని గాని లేదా అల్లాహ్ యొక్క దాసుడిని మోసం చేయాలని ప్రయత్నించేవాడు అల్లాహ్‌ను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లే!

కాని అల్లాహ్‌ను ఎవరూ మోసం చేయలేరు. తమను తామే మోసం చేసుకుంటున్నారు.

కపట విశ్వాసులు సంస్కర్తలం అంటారు. కాని కల్లోలానికి కారకులు వీరే. స్త్రీకి రక్షణ కొరకు మరియు గౌరవం కొరకు ఏర్పాటు చేయబడిన హిజాబ్ వద్దంటారు. అవసరమైతే అబద్ధం చెప్పవచ్చు అంటారు. ఇది ఖుర్‌ఆన్‌కు వ్యతిరేకం. క్రింది ఖుర్‌ఆన్ వాక్యం చూడండి:

> ఇక మీరు విగ్రహారాధన వంటి మాలిన్యం నుండి దూరంగా ఉండండి మరియు అబద్ధపు మాటల నుండి కూడా దూరంగా ఉండండి. (ఖుర్‌ఆన్ 22:30)

కపట విశ్వాసులు హరామ్, హలాల్ విషయాలను మారుస్తుంటారు. అల్లాహ్ అని అనవలసిన అవసరం లేదంటారు. అల్లాహ్ స్మరణ నుండి తప్పించడానికి ప్రయత్నిస్తారు.

మన రాష్ట్రంలో ఈ కపట విశ్వాసుల వర్గం చాపకింద నీరులా, ఎవరికీ అనుమానం కలగని విధంగా అన్ని మస్జిద్‌లలో చేరిపోతారు. వారితో పాటు నమాజ్ చేస్తుంటారు. ఇంపైన మాటలు మాట్లాడుతుంటారు. అబద్ధాలతో ప్రజలను ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తుంటారు.

స్లో పాయిజన్‌లా ముస్లిముల విశ్వాసాలలోకి దూరి, వారి విశ్వాసాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ విధంగా వీరు చేసేది సంస్కరణ కాదు. కల్లోలాన్ని రేకెత్తించడమే!

సంస్కర్తలు ఎవరో సమాజాన్ని చెడగొట్టే వాడెవడో అల్లాహ్‌కు తెలుసు.

> "... మరియు చెరచేవాడెవడో, సవరించే వాడెవడో అల్లాహ్‌కు బాగా తెలుసు ..." (ఖుర్‌ఆన్ 2:220)

**(తఫ్సీర్‌లో మరికొంత భాగం ఇన్షాఅల్లాహ్ వచ్చే సంచికలో ...)**

Science of Hadith

# హదీస్ విజ్ఞానం

(గత సంచిక తరువాయి)

6

**సనద్ మరియు మతన్ లోని దోషాన్ని బట్టి వర్గీకరణ**

**మ'లూల్ లేక ము'అల్లల్ - ముజ్‌తరిబ్ - మఖ్‌లూబ్**

**ఈ శీర్షికలోని వ్యాసాలను మీరు బాగా అధ్యయనం చేయగలిగితే, హదీస్‌లను వక్రీకరించి ప్రసంగించేవారిని మీరు సులభంగా గుర్తుపట్ట గలుగుతారు, ఇన్షాఅల్లాహ్!**

## ముజ్‌తరిబ్ (مضطرب)

*(హదీస్‌లో ఉండే 'బోధన' లేదా వచన భాగం (text) - మతన్ అని, ఆ హదీస్‌ను ఉల్లేఖించిన ఉల్లేఖకుల వివరాలను తెలిపే హదీస్ భాగాన్ని 'సనద్' అని అంటారని పాఠకులకు తెలిసిన విషయమే)*

'**మతన్**'లోగాని, '**సనద్**'లోగాని ఏదైనా దోషం ఉంటే, దానిని **మ'లూల్** అంటారు. అయితే ఈ దోషపూరిత హదీస్‌లను చర్చించే ముందు, ముజ్‌తరిబ్ మరియు మఖ్‌లూబ్ హదీస్‌లను గురించి తెలుసుకుంటే, మ'లూల్ హదీస్‌లను అర్థం చేసుకోవడం సులభం అవుతుంది.

ఇబ్నె కసీర్‌గారు నిర్వచించిన ప్రకారం ఓ ఫలానా షేక్ (గురువు)గారి గురించి ఉల్లేఖకులు అంగీకరించకపోతే లేక ఇస్నాద్‌లోగాని లేదా మతన్‌లోగాని కొన్ని అభిప్రాయాలు ఇతర వాటిపై ప్రాధాన్యత కలిగి ఉండనప్పుడు మరియు ఇస్నాద్ గురించిగాని మతన్ గురించి గాని అస్పష్టత ఉంటే, అటువంటి హదీస్‌ను ముజ్‌తరిబ్ హదీస్ అంటారు.

ముజ్‌తరిబ్ హదీస్ స్థిరత్వం లేకుండా అంటే shakyగా ఉంటుంది. అయితే ఒక్కొక్కసారి ఒక హదీస్ స్థిరంగా ఉన్నపటికీ కూడా ఆ హదీస్‌ను ముజ్‌తరిబ్ అనుకునే అవకాశం ఉంది. అందువలన ముహద్దిస్‌లు చాలా శ్రద్ధ తీసుకున్నారు.

ముజ్‌తరిబ్ హదీస్‌ల వంటి హదీస్‌లు **సహీహ్ బుఖారీ** గ్రంథంలో ఉండవు. ఆ గ్రంథంలో కేవలం సహీహ్ హదీస్‌లే ఉంటాయి.

ఏదైనా ఒక హదీస్‌ను ముజ్‌తరిబ్‌గా భావించినప్పుడు, ఆ విషయానికి సంబంధించి ఉల్లేఖించబడిన ఇతర హదీస్‌లను జాగ్రత్తగా అధ్యయనం చేసినప్పుడు, మనం ముజ్‌తరిబ్‌గా భావించిన హదీస్ 'సహీహ్' హదీస్‌గా స్పష్టం కావచ్చు.

క్రిందటి సంచికలో వ్యవసాయ భూమిని కౌలుకు (అద్దెకు) ఇచ్చే విషయంలో, రాఫి'అ బిన్ ఖదీజ్(రజి)వారి ఉల్లేఖనాన్ని అందించాము. ఈ విషయంలో ఈయన నుండి ఉల్లేఖించిన హదీస్‌లను పరిశీలించి, అహ్‌మద్ బిన్ హంబల్ (ర)గారు రాఫి'అ బిన్ ఖదీజ్ గారి ఉల్లేఖనాలను ముజ్‌తరిబ్ హదీస్‌లుగా నిర్ధారించారు. కాని అవి ముజ్‌తరిబ్ హదీస్‌లు కావు. అవి 'సహీహ్' హదీస్‌లే! ఈయన ఉల్లేఖించిన హదీస్‌లు సహీహ్ బుఖారీ గ్రంథంలో ఉన్నాయి. అబూదావూద్ మరియు నసాయీ గ్రంథాలలో కూడా స్పష్టంగా ఉన్నాయి.

క్రింది 6 హదీస్‌లను బట్టి **అహ్‌మద్ బిన్ హంబల్(ర)**గారు రాఫి'అ బిన్ ఖదీజ్‌గారి ఉల్లేఖనాలను ముజ్‌తరిబ్ అన్నారు.

---

రాఫి'అ బిన్ ఖదీజ్(రజి) ఉల్లేఖనం. మేము పొలాలలో మదీనాలో వేరెవరికంటే కూడా ఎక్కువగా పనిచేసేవారము. **పొలంలోని ఓ నిర్ణీతభాగంలో వచ్చే దిగుబడిని భూమి యజమానికి ఇచ్చే విధంగా భూమిని అద్దెకు తీసుకునేవారము.** కొన్నిసార్లు ఆ భాగం పంట నాశనమయ్యేది పీడ మొదలైన వాటివలన, మిగిలిన భాగం క్షేమంగా ఉండగా ఒకొక్కసారి ఈ భూభాగానికి పీడ కలిగి నాశనమై, ఆ భూభాగం క్షేమంగా ఉండేది. కాబట్టి **ప్రవక్త(స)వారు ఈ ఆచరణను నిరోధించారు.** ఆ సమయంలో బంగారం మరియు వెండి ఉపయోగించ లేదు (భూమి అద్దె కొరకు).

**(సహీహ్ బుఖారీ, 2327, పుస్తకం 41, అధ్యా.7, సంపుటి 3)**

---

ముజాహిద్ నుండి మన్సూర్ ఉల్లేఖించారు. ఉసైద్ బిన్ జుహైర్ చెప్పారు : రాఫి'అ బిన్ ఖదీజ్ మా దగ్గరికి వచ్చి చెప్పారు : రసూలుల్లాహ్(స) మీకు మేలు కలిగించే దాని నుండి మిమ్మల్ని నిరోధించారు. కాని అల్లాహ్‌కు విధేయత మరియు అల్లాహ్ యొక్క సందేశహరునికి విధేయత చూపడం మీకు ఇంకా ఎక్కువ మేలైనది. రసూలుల్లాహ్(స)వారు పంట దిగుబడిలోని భాగం కొరకు భూమిని అద్దెకివ్వడాన్ని నిరోధించారు. ఆయన అన్నారు : **ఎవరికైతే తన భూమి అవసరం లేదో, దానిని అతని సోదరునికి ఇవ్వనీయండి లేకపోతే దానిని అలాగే వదిలెయ్యాలి.** (అబూదావూద్ - సహీహ్, 3398, పుస్త. 22, అధ్యా.31, సంపుటి 4)

---

ఇబ్నె షిహాబ్ చెప్పారు : సాలిమ్ బిన్ అబ్దుల్లాహ్ నాకు ఇలా తెలియ జేశారు, ఇబ్నె ఉమర్(రజి) తన భూమిని అద్దెకు ఇస్తూ ఉండేవారు, "రాఫి'అ బిన్ ఖదీజ్ అల్ అన్సారీ(రజి) ఉల్లేఖనం : అల్లాహ్ యొక్క సందేశహరులు(స) భూమిని అద్దెకివ్వడాన్ని నిరోధించార"ని ఆయన విన్నంత వరకూ. అబ్దుల్లాహ్ ఆయనని కలిసి అడిగారు : 'ఓ ఇబ్నె ఖదీజ్, భూమిని అద్దెకివ్వడం గురించి రసూలుల్లాహ్(స)వారి నుండి మీరు ఏమి ఉల్లేఖిస్తున్నారు?

రాఫి'అ, అబ్దుల్లాహ్ బిన్ ఉమర్(రజి)కి చెప్పారు : "నా ఇద్దరు బాబాయిలు, బదర్ యుద్ధంలో పాల్గొన్నవారు, ఇంట్లో ప్రజలకు చెబుతుండగా నేను విన్నాను, అల్లాహ్ యొక్క సందేశహరులు(స) **భూమిని అద్దెకివ్వడం నిరోధించారని.**

అబ్దుల్లాహ్(రజి) చెప్పారు : "అల్లాహ్ సాక్షి! ముహమ్మద్(స)వారి కాలంలో భూమిని అద్దెకిచ్చేవారని నాకు తెలుసు. కాని తరువాయి కాలంలో తనకు తెలియని విషయానికి సంబంధించి రసూలుల్లాహ్ (స)వారు కొత్తగా చెప్పి ఉంటారని భయపడి, ఆయన భూమిని అద్దెకివ్వడం మానుకున్నారు **(అబూదావూద్, సహీహ్, 3394, పుస్తకం 22, అధ్యా. 31, సంపుటి 4).**

---

ఉమర్ బిన్ దర్ర్ ఉల్లేఖనం. "అబూ రాఫి'అ, రసూలుల్లాహ్(స) వారి నుండి మా దగ్గరికి వచ్చి చెప్పారు : **అల్లాహ్ యొక్క సందేశహరులు(స) మనకు మేలు కలిగించే ఒకదానిని నిరోధించారు.** కాని అల్లాహ్‌కు విధేయత చూపడం మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపడం మనకు చాలా ఎక్కువ మేలు. ఆయన(స) మనలోని ఎవరినైనా భూమిని సాగు చేయడానికి నిరోధించారు, అతని స్వంత భూమిని లేక ఓ వ్యక్తికి (సాగు చేయడం కొరకు) ఇవ్వబడినది తప్ప. **(అబూదావూద్, సహీహ్, 3397, పుస్తకం 22, అధ్యా. 31, సంపుటి 4).**

---

సులైమాన్ బిన్ యసార్ ఉల్లేఖనం. రాఫి'అ బిన్ ఖదీజ్ చెప్పారు: మేము ముహమ్మద్(స)వారి కాలంలో పంట భాగస్వామ్యం కొరకు ఒప్పందం చేసుకునేవాళ్ళము. తరువాత ఆయన తన బాబాయిలలో ఒకరు తన దగ్గరకు వచ్చి చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు: "రసూలుల్లాహ్(స)వారు మనకు మేలు చేసే ఒక దానిని నిరోధించారు. కాని అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపడం మనకు ఇంకా ఎక్కువ మేలు." మేము అడిగాము : "ఏమిటది?" ఆయన చెప్పారు : "రసూలుల్లాహ్ (స) చెప్పారు : **ఎవరికైతే భూమి ఉందో దానిని అతడు సాగు చేసుకోనివ్వండి, లేక అతని సోదరుడిని సాగు చేసుకోనివ్వండి. అతడు దానిని (పంటలో) మూడవ వంతు లేక నాల్గవవంతు లేక నిర్ణీత మొత్తంలో ఉత్పత్తి కొరకు అద్దెకు ఇవ్వ కూడదు.** (అబూదావూద్, సహీహ్, 3395, పు. 22, అధ్యా. 31, సంపుటి 4).

---

ఉర్వా బిన్ అజ్జుబైర్ (రజి) చెప్పారు : జైద్ బిన్ సాబిత్(రజి) చెప్పారు: 'అల్లాహ్ రాఫి'అ బిన్ ఖదీజ్‌ను క్షమించు గాక! అల్లాహ్ సాక్షి! (ఆ) హదీస్ గురించి ఆయన కంటే నాకు ఎక్కువ జ్ఞానముంది. ఇద్దరు వ్యక్తులు - ముసద్దద్ అన్సారీ *(ఉల్లేఖకులలో ఒకరు)* చెప్పారు : - ఆయన(స) దగ్గరికి వచ్చారు వారి మధ్య తగాదా ఉంది. రసూలుల్లాహ్(స) చెప్పారు, **ఇదే మీ సమస్య అయితే వ్యవసాయ భూమిని అద్దెకు ఇవ్వకండి.** ముసద్దద్ అదనంగా చెప్పారు : మరియు అతడు ఆయన చెప్పిన పదాలను విన్నాడు **'వ్యవసాయ భూమిని అద్దెకివ్వ కూడదు'** (అబూదావూద్ - హసన్, 3390, పుస్త.22, అధ్యా.30, సంపుటి 4)

పై హదీస్‌లు ముజ్‌తరిబ్ (స్థిరత్వం లేనివి) ఎంతమాత్రం కాదు. ఈ విషయం స్పష్టం కావాలంటే క్రింది హదీస్‌ను గమనించండి.

అబూ జ'ఫర్ అల్-ఖత్మీ చెప్పారు : నా బాబాయి నన్ను మరియు అతని బానిసను స'ఈద్ బిన్ ముసయ్యబ్ దగ్గరకు పంపారు. మేము ఆయనను అడిగాము : పంట భాగస్వామ్యం గురించి మీ నుండి మేము కొంత విన్నాము. ఆయన చెప్పారు : ఇబ్నె ఉమర్‌కు ఇందులో ఏదీ దోషం కనిపించలేదు. ఆయన రాఫి'అ బిన్ ఖదీజ్(రజి)నుండి ఓ హదీస్‌ను వినేంతవరకూ. ఆయన అతని దగ్గరకు వచ్చారు మరియు రాఫి'అ ఆయనకు చెప్పారు, రసూలుల్లాహ్(స)వారు బనూ హారిసా దగ్గరకు వచ్చి జుహైర్ భూమిలో పండిన పంటను చూసారు.

| | |
|---|---|
| ఆయన(స) అన్నారు : | **"ఎంత బాగుంది జుహైర్ పంట!"** |
| వారు చెప్పారు : | **"ఇది జుహైర్‌కు చెందినది కాదు".** |
| ఆయన(స) అన్నారు : | **"ఇది జుహైర్ భూమి కాదా?"** |
| వారు చెప్పారు : | **"ఔను, కాని ఇది ఫలానా-ఫలానా వారి పంట".** |
| ఆయన(స) అన్నారు : | **"మీ పంటను తీసుకుని అతని (జుహైర్) ఖర్చులను వెనక్కి ఇచ్చివేయండి".** |
| రాఫి'అ చెప్పారు : | **"కాబట్టి మేము మా పంటను తీసుకొని అతని ఖర్చులను ఇచ్చివేశాము".** |
| స'ఈద్ చెప్పారు : | **"మీ సోదరునికి అప్పుగా ఇవ్వండి లేదా అతనికి దిర్హముల కొరకు (నగదు కొరకు) అద్దెకు ఇవ్వండి"** |

**అబూదావూద్, 3399**

పై హదీస్‌లో ఒక ముఖ్యమైన విషయం ఉంది. అదేమిటంటే 'మీ పంటను తీసుకుని అతని ఖర్చులను వెనక్కి ఇచ్చివేయండి" అని ప్రవక్త(స)వారు చెప్పడం. ఇందులో యజమాని ఖర్చులు ఏముంటాయి? పెట్టుబడి పూర్తిగా కౌలుదారుడిదే కదా! ఈ విషయం అర్థం కావడానికి ఓ వివరణ కావాలి.

నసాయీ గ్రంథంలో 3959వ హదీస్ క్రింద 'పంట భాగస్వామ్యం' విషయానికి సంబంధించి ఇమామ్ హాఫిజ్ అబూ అబ్దుర్రహ్మాన్ (నసాయీ గ్రంథకర్త) వివరణ నిచ్చారు. అద్దెకు తీసుకునే వ్యక్తి మరియు భూమి యజమాని మధ్య ఒప్పందం ఎలా వ్రాసుకునే వారో కూడా వివరించారు. ఆ ఒప్పందం ఎంతో వివేకంతో, ఎంతో స్పష్టంగా ఎటువంటి మోసాలకు తావులేకుండా ఉంటుంది. ఆ ఒప్పందం గురించి ఇన్షా అల్లాహ్ వేరే సందర్భంలో వివరిస్తాము. ఆ వివరాలను బట్టి ఏమి తెలుస్తుంది అంటే, **ఆ కాలంలో భూమి యజమాని విత్తనాలను మరియు ఇతర ఖర్చులను భరించేవాడని.** పంట చేతికొచ్చాక వారి ఒప్పందం ప్రకారం పంచుకునేవారు. కాని ప్రవక్త(స)వారు దీనిని నిరోధించారు.

అహమద్ బిన్ హంబల్(ర)వారికి ఆ సమయానికి ఈ విషయంపై పూర్తి హదీస్‌లు అంది ఉండకపోవచ్చు. అందువలన ఆయన రాఫి'అ బిన్ ఖదీజ్ ఉల్లేఖనాలను ముజ్‌తరిబ్‌గా భావించి ఉండవచ్చు.

కాని ఆయన ఆ హదీస్‌లను ఖండించలేదు.

రాఫి'అ బిన్ ఖదీజ్ వారి ఉల్లేఖనాలను బట్టి క్రింది విషయాలు స్పష్టం అవుతున్నాయి.

1. భూమి యజమానే స్వయంగా తన భూమిని సాగుచేయాలి
2. తన సోదరునికి సహాయం చేసే నిమిత్తం భూమిని అప్పుగా ఇస్తే, దానిని తీసుకున్న వ్యక్తి సాగు చేయాలి.
3. లేకపోతే ఆ భూమిని అద్దెకు ఇవ్వకుండా అలాగే వదిలెయ్యాలి.
4. కొంత డబ్బుకు భూమిని అద్దెకు తీసుకుని సాగు చేసుకోవచ్చు.

ఇంతవరకూ అందించిన ఏ హదీస్ కూడా పై నాలుగు విషయాలను ఖండించడం లేదు. కాబట్టి ఇది స్థిరత్వం లేని హదీస్ ఎంతమాత్రం కాదు.

పండ్లతోటల విషయం వేరు. చెట్లకు కేవలం నీరుపెట్టి, సంరక్షణ బాధ్యతను తీసుకుంటే సరిపోతుంది. అందువలన పండ్ల ఉత్పత్తిలో భాగస్వామ్యానికి అనుమతి ఉంది.

**మనకు ఏది మేలు కలిగిస్తుందో అల్లాహ్‌కే తెలుసు**

పై హదీస్‌ల ద్వారా స్పష్టమయ్యే అతి ముఖ్యమైన మరో విషయం ఏమిటంటే, తమకు మేలుగా తోచిన విషయం అయినప్పటికీ, ప్రవక్త(స)వారు నిరోధించారు కాబట్టి, అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపడమే ఎంతో మేలు అని సహాబాలు భావించారు. అంతేగాని పంట ఉత్పత్తిని పంచుకోవడంలో తప్పు ఏమిటని వాదించు కోలేదు.

ప్రవక్త(స)వారు మన మేలుకోరి చెప్పారు. ఆయన(స)కు విధేయత చూపేవారు ఆ సలహాను అనుసరిస్తారు. దాని ద్వారా అల్లాహ్ నుండి శుభాలు పొందుతారు.

## మఖ్‌లూబ్ (مقلوب)

**(మార్చబడినది, తిరగవేయబడినది)**

ప్రతీ హదీస్‌కు సనద్ మరియు మతన్ ఉంటుంది కదా! ఒక హదీస్ యొక్క 'సనద్'ను మరొక హదీస్ యొక్క 'మతన్'తో కలిపితే లేదా ఒక హదీస్ యొక్క 'మతన్'ను మరొక హదీస్ యొక్క 'సనద్'కి కలిపితే, అటువంటి హదీస్‌లు మఖ్‌లూబ్ హదీస్ లౌతాయి. అంతేకాకుండా ఎవరైనా ఒక ఉల్లేఖకుడు మతన్ (బోధన)లోని విషయాలను చెప్పేటప్పుడు ముందుగా చెప్పవలసిన దానిని వెనుక చెప్పి, చివరగా చెప్పవలసిన దానిని ముందు చెబితే, అంటే వాటి వరుసని మార్చి చెబితే అప్పుడు కూడా ఆ హదీస్ **మఖ్‌లూబ్** అవుతుంది.

ఉదాహరణకు 'కుడి మరియు ఎడమ' అని హదీస్‌లో ఉంటే దానిని 'ఎడమ మరియు కుడి'అని చెబితే, అప్పుడు ఆ హదీస్ - మఖ్‌లూబ్ హదీస్ అవుతుంది.

"**అతని ఎడమ చేయికి తెలియదు తన కుడిచేయి ఏమి ఇస్తుందో .....**"

పై హదీస్‌లోని విషయాల క్రమం మారే విధంగా, "**అతని కుడిచేయికి తెలియదు తన ఎడమ చేయి ఏమి ఇస్తుందో .....**" అని చెబితే అప్పుడు ఆ హదీస్ మఖ్‌లూబ్ అవుతుంది.

పై ఉదాహరణ **మతన్** (బోధన)కు సంబంధించినది. **సనద్** విషయానికి సంబంధించి మఖ్‌లూబ్ హదీస్‌కు ఉదాహరణ :

బాగ్దాద్ విద్వాంసులు ఇమామ్ బుఖారీ(ర) వారికి పెట్టిన పరీక్ష గురించి తెలుసుకుందాము. ఈ పరీక్ష చాలా ప్రఖ్యాతి నొందిన పరీక్ష. ఈ పరీక్షనే ప్రస్తుత మఖ్‌లూబ్ హదీస్‌కు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ఇమామ్ బుఖారీ(ర) వారిని పరీక్షించడానికి పదిమంది విద్వాంసులు నియమించబడ్డారు. ప్రతీ విద్వాంసునితో 10 హదీస్ లున్నాయి. అయితే ప్రతీ హదీస్ యొక్క సనద్‌ను మార్చి ఆ స్థానంలో వేరే సనద్‌ని ఉంచి విద్వాంసులు ఆ హదీస్‌లను వినిపించడం జరిగింది. బుఖారీ(ర)వారు ప్రతీ ఒక్కరూ చెప్పిన దానిని విని వాటి ప్రామాణికతను ఖండించారు.

వారు చెప్పడం పూర్తి చేశాక, ఆయన ప్రతీ వ్యక్తితో అతను చెప్పిన హదీస్‌లను గుర్తు చేసి, ఆ హదీస్‌ల యొక్క మతన్‌ను అసలైన సనద్‌లతో కలిపి ప్రామాణిక హదీస్‌లను వినిపించారు. ఈ పరీక్ష వలన బాగ్దాద్ విద్వాంసులలో ఇమామ్ బుఖారీ(ర)వారికి గొప్ప గౌరవం లభించింది.

**ఉల్లేఖకుని పేరులో మార్పు** : ఉదాహరణకు ఓహదీస్‌ను అబూహురైరా (రజి) ఉల్లేఖించి ఉంటే, ఆయన(రజి)కు బదులుగా మరొక ఉల్లేఖకుని పేరుతో ఆ హదీస్‌ను చెప్పినప్పుడు, ఆ హదీస్ మఖ్‌లూబ్ హదీస్ అవుతుంది.

**ఉల్లేఖకుని పేరుని తిరగేసి చెబితే** : ఉదాహరణకు 'అబ్దుల్లాహ్ బిన్ ఉమర్' అని చెప్పడానికి బదులు 'ఉమర్ బిన్ అబ్దుల్లాహ్' అని చెబితే, 'రాఫి'అ బిన్ ఖదీజ్'కు బదులుగా ఖదీజ్ బిన్ రాఫి'అ అని చెబితే, అప్పుడు ఆ హదీస్ మఖ్‌లూబ్ అవుతుంది.

**కాబట్టి హదీస్‌ను ఉన్నది ఉన్నటుగానే వినిపించాలి.**

## మ'లూల్ / ము'అల్లల్ (معلول، معلل)

మ'లూల్ (దోషపూరిత) హదీస్ 'సహీహ్' హదీస్‌గా కనిపించవచ్చు. కాని పరిశోధన చేసి చూస్తే, దానిలో స్థాయిని తగ్గించే ఏదో ఒక కారకం కనిపిస్తుంది.

అటువంటి కారకం క్రింది విధంగా ఉండవచ్చు :

1. '**ముర్సల్**' హదీస్‌ను '**ముస్‌నద్**'గా ప్రకటించడం లేదా '**మౌఖూఫ్**' హదీస్‌ను '**మర్ఫూ**'గా ప్రకటించడం.

   (ముర్సల్, ముస్‌నద్, మౌఖూఫ్, మర్ఫూ అంటే ఏమిటో ముందరి సంచికలలో వివరించాము. వాటిని చూడండి)

2. ఒక ఉల్లేఖకుడు తన గురువుగారి నుండి ఉల్లేఖించినట్లు చెబుతారు. కాని వాస్తవానికి ఆ ఉల్లేఖకుడు ఆయనను తన జీవితంలో ఎన్నడూ కలవలేదు. అతను వేరొకరి ద్వారా ఆ హదీస్‌ను విని ఉంటారు.

ఇటువంటి విషయాలను కూడా పరిశోధించే విధంగా ఉల్లేఖకుల వివరాలు కూడా గ్రంథస్థం చేయబడ్డాయి. ముహమ్మద్(స)వారి బోధనను పొల్లుపోకుండా మనకు అందించడంలోనే కాకుండా, ఉల్లేఖకుల గురించి కూడా స్పష్టంగా అందజేశారు ముహద్దిస్‌లు.

ఈనాడు సైన్స్ అండ్ టెక్నాలజీలోగాని, ఇంజినీరింగ్‌లోగాని లేదా మరే సబ్జక్టులోగాని జరుగుతున్న పరిశోధనల కొరకు ఏర్పరచుకున్న అంతర్జాతీయ ప్రమాణాల కంటే, ఉన్నత ప్రమాణాలను మన ముహద్దిస్‌లు ఏర్పరచుకున్నారు. హదీస్ విజ్ఞానం గురించి అర్థం చేసుకుని, మీరు మీ సంబంధింత విద్యలో పరిశోధన గనుక చేపడితే గొప్ప శాస్త్రవేత్తలు కాగలుగుతారు. ఇది మేము అనుభవ పూర్వకంగా చెబుతున్నాము.

ప్రపంచపు తొలి శాస్త్రవేత్త 'ఇబ్నె అల్-హైతమ్'. ఈయన గురించి శాంతిబాట ఫిబ్రవరి 2010 సంచికలో తెలియజేశాము. సిద్ధాంతాలతో కాలం వెల్లబుచ్చుతున్న సైన్స్‌కు ప్రయోగాలను జతచేసిన శాస్త్రవేత్త ఈయనే. ఆప్టిక్స్ (optics)తో సహా ఎన్నో రంగాలలో పరిశోధన చేశారీయన. ఖుర్ఆన్ మరియు హదీస్‌లను బాగా అధ్యయనం చేసిన విద్వాంసుడు ఆయన.

వచ్చే సంచికతో హదీస్ వర్గీకరణ పూర్తవుతుంది.

---

**విజ్ఞప్తి** : ఒక హదీస్ గురించి మీకు తెలియనప్పుడు ఎవరైనా దాని గురించి చెప్పినప్పుడు అది 'తప్పు' అని గాని, 'లేదు' అని గాని అనకండి. మీకు స్పష్టంగా తెలిసిన హదీస్‌ను గనుక వారు చెప్పిన హదీస్ ఖండిస్తుంటే, వారి నుండి ఆ హదీస్ వివరాలు తీసుకుని ప్రామాణిక హదీస్ గ్రంథాలలో వెతకండి.

మీకు తెలియకుండా ఒక హదీస్‌ను తప్పు అని చెబితే, ఒకవేళ అది సరియైనది అయితే, మీరు ముహమ్మద్(స)వారి మాటలను తప్పు అని చెప్పినట్లు అవుతుంది. ఏదైతే స్పష్టంగా మీకు తెలుసో లేదా దేనినైతే మీరు సహీహ్ హదీస్ అని గ్రంథం ద్వారా నిర్ధారించుకోగలిగారో దానిని అనుసరించండి మరియు దాని గురించి తోటి సోదరులకు బోధించండి.

దురదృష్టవశాత్తూ చాలామంది సోదరులు, వారికి తెలియని హదీస్‌ను వినగానే, అది తప్పు అని చెప్పేస్తున్నారు. వారికి తెలియనంత మాత్రాన, వారు వినకపోయినంత మాత్రాన అది లేదు అని అనడం మంచిది కాదు.

ప్రతీ మస్‌జిద్‌లో హదీస్ గ్రంథాలను ఏర్పాటు చేసేలా ప్రయత్నించండి.

అనువాదాలలో తప్పులుగాని, పొరపాట్లుగాని దొర్లే అవకాశముంది. అటువంటప్పుడు ఒరిజినల్ అరబీ నుండి 'ఆలిమ్'ల ద్వారా తెలుసుకోండి. ఈ విషయంలో దాయీలను చేరదీయకండి.

---

**"సహీహ్, హసన్, దయీఫ్, మౌజూ" హదీస్‌ల వర్గీకరణ ఇన్షా అల్లాహ్ రాబోయే సంచికలో ...**

---

చాలా మంది ముస్లిమ్ సోదరులు,
సహీహ్ హదీస్ అంటే నిజమైనదని,
దయీఫ్ హదీస్ అంటే అబద్ధమని
భావిస్తున్నట్లు తెలుస్తుంది. వాస్తవానికి
**సహీహ్** - అంటే **బలమైనది** (STRONG)
**దయీఫ్** - అంటే **బలహీనమైనది** (WEAK)
**మౌజూ** - అంటే **కల్పితం** (FABRICATED)

హదీస్‌లను వర్గీకరించి చెప్పడానికి ఉపయోగించే టెక్నికల్ పదాలకు సాధారణ అర్థాలను ఆపాదించవద్దు.

హదీస్ వర్గీకరణలను పూర్తిగా తెలుసుకుని, టెక్నికల్ పదాలన్నింటినీ అర్థం చేసుకుంటే, ఒక హదీస్‌ను దయీఫ్ హదీస్ అని ఏ విధంగా నిర్ధారించారో స్పష్టంగా అర్థమౌతుంది.

---

## ట్రూవిజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ
**విశాఖపట్నం - 530 017**

**ప్రకటన**

గత సంవత్సర కాలం నుండి మేము ఎవరి దగ్గర చందాలు గాని విరాళాలు గాని సేకరించలేదు. కేవలం సమ్మర్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్‌ని మాత్రమే నిర్వహించేవారం. ఈ సంవత్సరం నుండి ఎటువంటి ప్రోగ్రామ్స్‌ను మేము నిర్వహించ దలచుకోలేదు. బహిరంగంగా జరిగే ఏ ఇతర కార్యక్రమాలకు మాకూ ఎటువంటి సంబంధమూ లేదు. ప్రస్తుతం ఓ లైబ్రరీని మాత్రమే నిర్వహించడం జరుగుతుంది. మా సొసైటీ గురించి వివరించేందుకుగాని, విరాళాలు తీసుకోవడానికి గాని మేము ఎవరినీ పంపించలేదు. **ఇన్షా అల్లాహ్ ఎవరినీ ఎన్నడూ పంపించము.** ఒకవేళ మా సొసైటీ కొరకు ఎవరైనా చందాలుగాని, విరాళాలుగాని ఎవరికైనా ఇచ్చి ఉంటే, వారికి మాకు ఎటువంటి సంబంధమూ లేదు. ఈ సొసైటీ తరపున ఏ విధమైన స్టిక్కర్స్, పాంప్లెట్స్‌గాని, ఎటువంటి పబ్లిసిటీ మెటీరియల్‌గాని ముద్రించ లేదు. ఎవరైనా సొసైటీ పేరును తమ స్వలాభం కోసం ఉపయోగించుకొనిన యెడల మేము బాధ్యులు కాము.

**ప్రపంచ పాలకులు మరియు రాజకీయ నాయకులు తప్పనిసరిగా తెలుసుకోవలసిన ముహమ్మద్(స)వారి ప్రియ అనుచరుని జీవితచరిత్ర**

**ప్రపంచానికి నిజమైన ప్రజాస్వామ్యాన్ని అందించిన ధర్మం - ఇస్లామ్**

రెండవ ఖలీఫా

# ఉమర్ బిన్ ఖత్తాబ్

4

రజి అల్లాహుతాలా అన్‌హు

- అతి నిరాడంబరుడు
- ప్రపంచంలోని అతి పెద్ద భూభాగానికి నాయకుడు
- అవినీతి అధికారులకు సింహస్వప్నం

**ఓ దశాబ్దంపాటు నూటికి నూరు శాతం ప్రజాస్వామ్య పరిపాలన అందించిన ప్రజానాయకుడు**

**ఎటువంటి తిరుగుబాటులకు అవకాశం రానివ్వని ఉత్తమ పాలకుడు**

**ప్రజలకే కాకుండా మూగజీవాలకూ న్యాయం చేకూర్చిన అత్యంత దైవభీతిపరుడు**

(గత సంచిక తరువాయి ...)

మదీనాకు చేరుకోగానే వారంతా ఖుబాలో అతిథులుగా విడిది చేశారు. రిఫా'అ బిన్ అబ్దుల్ మున్‌దిర్(రజి) మరియు బనూ అమ్ర్ వంశానికి చెందిన ఇతర సభ్యులు వారి ఆతిథ్య బాధ్యతలను స్వీకరించారు.

అల్-బరా బిన్ 'ఆజిబ్(రజి) చెప్పారు, "మమ్మల్ని కలిసిన తొలి ఇద్దరు ముస్'అబ్ బిన్ ఉమైర్(రజి) మరియు ఇబ్నె ఉమ్మె మఖ్తూమ్(రజి). వారిద్దరూ ప్రజలకు ఖుర్'ఆన్ నేర్పేవారు. తరువాత బిలాల్(రజి), సా'ద్(రజి) మరియు అమ్మార్ బిన్ యాసిర్(రజి) చేరారు.

వారి తరువాత చేరుకున్న 20 మంది ప్రయాణీకులలో ఉమర్ బిన్ అల్-ఖత్తాబ్(రజి) ఒకరు. మరియు వారంతా సహాబీలే. తరువాత ప్రవక్త(స)వారు వచ్చారు. ప్రవక్త(స)వారు ఇక్కడకు వచ్చినప్పుడు మదీనా ప్రజలు అప్పుడు సంతోషించినంతగా సంతోషించడాన్ని నేనెన్నడూ చూడలేదు." (సహీహ్ బుఖారీ 3925)

మదీనాకు వలస రావాలనుకునేవారికి ఉమర్(రజి)వారు గొప్ప అండగా నిలబడ్డారు. ఆయన బంధువులందరూ అతని సహవాసంలో చేసే ప్రయాణమే క్షేమమని భావించారు. కాని ఉమర్(రజి)వారు కేవలం తన బంధువులనే కాకుండా మదీనాకు వలస రావాలనుకున్న ఇతర సహాబీలకు కూడా అండగా నిలిచారు. వారి విషయంలో చాలా బాధ్యత తీసుకున్నారు.

ఆయన ఆ విధంగా చేయడానికి కారణముంది. ఒకవేళ వారిని మక్కాలోనే వదిలేస్తే, వారి బంధువులు వారిపై ఒత్తిడి తీసుకువచ్చి వారిని ఇస్లామ్ నుండి బయటకు వచ్చేలా చేస్తారేమోనని భయపడ్డారు. వారిని అక్కడే వదిలేస్తే మక్కా బహుదైవారాధకుల చులకనకు, బెదిరింపులకు, మోసాలకు మరియు ఇతర విధానాలకు లొంగిపోవలసి రావచ్చు.

మదీనాకు వలసవెళ్ళే ముస్లిములకు చేసే సహాయంలోని ఇబ్బందుల గురించి ఉమర్(రజి)వారు ఇలా చెప్పారు :

"మేము మదీనాకు వలస వెళ్ళాలని అనుకున్నప్పుడు, 'ల్యాష్ బిన్ అబూ రబీ'అ మరియు హిషామ్ బిన్ అల్-'ఆస్‌కు ఓ స్థలాన్ని నిర్ణయించాను. మేము అదా'ఆ ప్రదేశంలో అత్-తనాదుబ్ వద్ద (చెట్లతో గుబురుగా ఉండే బాగా తెలిసిన ప్రదేశం వద్ద) కలుసుకోవాలని నిర్ణయించుకున్నాము. ఆ ప్రదేశంలో గఫ్ఫార్ తెగవారు నివశించేవారు (అదా'ఆ మక్కా అవల సుమారుగా 10 మైళ్ళ దూరంలో ఉంటుంది).

మేము ఒకరితో ఒకరం చెప్పుకున్నాం, 'మాలో ఎవరైనా ఆ ప్రదేశానికి ఉదయానికి చేరకపోతే, మిగిలినవాళ్ళు అతను వెనక్కి ఉంచివేయ బడ్డాడని అనుకోవాలి మరియు వారి ప్రయాణం కొనసాగించాలి (అతను లేకుండానే). మేము నిర్ణయించుకున్న స్థలంలో ఉదయానికి, నేను మరియు 'ల్యాష్ బిన్ అబూ రబీ'అ ఇద్దరం అత్-తనాదుబ్ దగ్గర కలుసుకున్నాము. హిషామ్ వెనుక ఉండిపోయాడు.

మేము మదీనాకు చేరుకోగానే, ఖుబాలో అమ్ర్ బిన్ 'ఔఫ్ సంతానం మధ్య అతిథులుగా విడిది చేశాము. (వీరు క్షేమంగా మదీనా చేరినప్పటికీ, ఖురైష్ నాయకులు వీరిని వదలలేదు).

'ల్యాష్ బిన్ అబూ రబీ'అహ్‌ను వెంటాడటానికి అబూ జహ్ల్ బిన్ హిషామ్ మరియు హారిస్ బిన్ హిషామ్ బయలుదేరారు. ఆయనతో వీరిద్దరికీ దగ్గర బంధుత్వం ఉంది : వారి తల్లి ఒకరే కావడం వలన అతడు వారికి సోదరుడు (half brother) అవుతారు.

వారు మదీనా చేరేవరకూ వెంటాడటం కొనసాగించారు. మరియు ఆ సమయానికి రసూలుల్లాహ్(స)వారు ఇంకనూ మక్కాలోనే ఉన్నారు. వారిద్దరూ 'ల్యాష్‌కు ఇలా చెప్పారు : "నిశ్చయంగా, నీ తల్లి నిన్ను చూసేవరకూ దువ్వుకోవడానికి దువ్వెనను తన తలకు తగిలించబోనని మరియు నిన్ను చూడనంతవరకూ సూర్యునికి దూరంగా నీడలో ఉండనని ఒట్టు పెట్టుకుంది."

'ల్యాష్‌కు తన తల్లిపై జాలివేసింది. (ఆమెను ఓదార్చడానికి మక్కా తిరిగి వెళ్ళడానికి ఆయన అంగీకరించినట్లే అనిపించింది). నేను అతనితో

చెప్పాను, "అల్లాహ్ సాక్షి! ల్యాష్! వాళ్ళు నిన్ను నీ ధర్మం నుండి దూరం చేయడానికి ప్రేరేపించడం కాక మరేమీ కాదు. కాబట్టి వారి విషయంలో జాగ్రత్త! అల్లాహ్ సాక్షి! పేలు నీ తల్లిని ఇబ్బంది పెట్టవచ్చు, ఆమె తన తలను దువ్వుకుంటుంది (అంటే వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తారని)

మరియు మక్కాలోని ఎండ తీవ్రతకు గురై, ఆమె నీడను కోరవచ్చు".

ల్యాష్ సమాధానమిచ్చారు, "నేను నా తల్లి వేసుకున్న ఒట్టును గౌరవిస్తాను. అంతేకాకుండా, నాకు మక్కాలో ఐశ్వర్యముంది, కాబట్టి నేను వెళ్ళి అది తీసుకుంటాను". నేను చెప్పాను, "అల్లాహ్ సాక్షి! నీకు తెలుసు ఖురైషీయులలో నేను ఐశ్వర్యవంతుడనని. నీవు నా ఐశ్వర్యంలో సగం కలిగియుండ గలవు, నీవు ఆ ఇద్దరు వ్యక్తులతో వెళ్ళక పోయినట్లయితే". అతడు నేను చెప్పిన దేనినీ స్వీకరించడానికి అంగీకరించ లేదు. మరియు బదులుగా వారితో వెళ్ళడానికే పట్టుపట్టాడు.

అతను తన మనస్సు మార్చుకోడని నాకు అనిపించినప్పుడు, నేను అన్నాను 'నీవు తప్పనిసరిగా చేయాలని భావించిన దానిని నీవు చేసినట్లయితే (అంటే నీవు వెళ్ళాలని భావిస్తే), కనీసం నా స్వారీ ఒంటెను తీసుకో. అది చాలా ఉత్తమమైనది మరియు బాగా శిక్షణ పొందిన వాహనం. (నీ మక్కా ప్రయాణంలో) దానిపైనే ఉండు మరియు నీ తోటి ప్రయాణీకులు నీపై కుట్ర జరిపినట్లు అనుమానం కలిగితే, నీవు దానిపై క్షేమంవైపు నడపగలుగుతావు'.

అతను వారితో వెళ్ళాడు, కనీసం తన ప్రయాణ జంతువుని తీసుకెళ్ళాడు. వారు కొంత దూరం ప్రయాణించాక, 'ల్యాష్‌తో అబూ జహ్లా అన్నాడు, "ఓ నా సోదరుడా! అల్లాహ్ సాక్షి! నా ఈ ఒంటె మొరటుగా అనిపిస్తుంది. నీ వాహనంపై నన్ను కూర్చుండ నిస్తావా?"

'ల్యాష్ అన్నారు, 'అలాగే'. వారిద్దరూ అప్పుడు తమ ఒంటెలను మోకాళ్ళపై కూర్చుండబెట్టారు అబూజహ్లా వాహనాన్ని మారడానికి. మరియు వారంతా నేలపై నిలుచోగానే అబూ జహ్లా మరియు హారిస్ 'ల్యాష్‌పై దాడిచేసి అతనిని కట్టివేశారు. వారు అతనిని వెనక్కి మక్కాకు తీసికెళ్ళి తన ధర్మాన్ని వదిలేసేలా ప్రేరేపించారు మరియు అతడు (వారి ఒత్తిడి మరియు బెదిరింపులకు) లొంగిపోయాడు.

మేము (మదీనా ముస్లిములం) అనేవాళ్ళము, "తమ ధర్మం నుండి ప్రేరేపించబడి వెళ్ళిపోయినవారి తప్పనిసరి ఆరాధననుగాని లేక నఫిల్ ఆరాధనను గాని లేక క్షమాపణనుగాని అల్లాహ్ స్వీకరించడు. వారు అల్లాహ్ గురించి తెలిసినవారు, కాని వారు అవిశ్వాసం వైపు మరలి పోయారు వారిపై పడిన కష్టాల వలన".

వారు (మక్కాలో తమ ధర్మం నుండి వెనక్కి మరలిపోయినవారు) తమలో తాము అదే విషయాన్ని చెప్పుకునేవారు.

ముహమ్మద్(స)వారు మదీనా చేరినప్పుడు, ఏదైతే మేము (వారి గురించి) అన్నామో దానికి సంబంధించి మరియు ఏదైతే వారు తమకు స్వయంగా చెప్పుకున్నారో వారి గురించి అల్లాహ్ వహీ అవతరింప జేశాడు.

> ఇలా అను : "స్వయంగా మీకు మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! **అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి.** నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు. నిశ్చయంగా ఆయన! కేవలం ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."
>
> "మరియు మీరు పశ్చాత్తాపంతో మీ ప్రభువు వైపునకు మరలండి మరియు మీ పైకి శిక్ష రాకముందే, మీరు ఆయనకు విధేయులు (ముస్లిములు) అయి ఉండండి, తరువాత మీకు ఎలాంటి సహాయం లభించదు."
>
> "మరియు మీకు తెలియకుండానే అకస్మాత్తుగా, మీపైకి శిక్ష రాకముందే మీ ప్రభువు తరపునుండి మీ కొరకు అవతరింప జేయబడిన శ్రేష్టమైన దానిని (ఈ ఖుర్'ఆన్‌ను) అనుసరించండి."
>
> **(ఖుర్'ఆన్ 39:53-55)**

ఉమర్(రజి)వారు చెప్పడం కొనసాగించారు, "స్వయానా నా చేతులతో ఈ (ఆయత్‌లను) చర్మంపై వ్రాసి ఆ వ్రాతప్రతిని హిషామ్ బిన్ 'ఆస్‌కు పంపాను. హిషామ్ చెప్పారు, "ఆ వ్రాతప్రతి నాకు చేరినప్పుడు, నేను దానిని దీ-తివా (మక్కాలోని ఓ లోయ) దగ్గర చదవడం మొదలు పెట్టాను. నేను దాని అర్థాన్ని గ్రహించలేకపోయాను. మరియు నేను అన్నాను, "ఓ అల్లాహ్, నన్ను దీనిని అర్థం చేసుకునేలా చేయండి". అల్లాహ్ నా హృదయంలో మాపై అవతరించబడిన మరియు 'మాలో మేము ఏమి చెప్పుకున్నామో మరియు ఏదైతే మాకు సంబంధించిందో' దాని అర్థాన్ని వేశారు.

నేను నా జంతు వాహనం దగ్గరికి వెళ్ళి దానిపై కూర్చున్నాను మరియు ముహమ్మద్(స)వారిని చేరుకున్నాను. ఆ సమయంలో ఆయన మదీనాలో ఉన్నారు.

ఇంతవరకూ చెప్పుకున్న విషయాన్ని బట్టి మదీనా చేరడానికి చిన్న చిన్న విషయాలలో కూడా ఉమర్(రజి)వారు ఎంత శ్రద్ధ తీసుకున్నారో తెలుస్తుంది. కేవలం తన క్షేమం గురించే ఆలోచించు కోలేదు, తనతో ప్రయాణించబోయే సహచరుల క్షేమం విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకున్నారాయన.

తన ఇద్దరి సహచరులతో మక్కా బయట ఒక చోట కలవాలని అనుకున్నారు. అది మదీనాకు పోయే మార్గానికి దగ్గరగా ఉంటుంది. ఆ ప్రదేశాన్ని ఎన్నుకోవడానికి గల కారణం, అక్కడ కలవగానే ఇక ఆలస్యం చేయకుండా ప్రయాణం ప్రారంభించవచ్చు. సహచరుడు 'ల్యాష్'ని క్షేమంగా తీసుకురాగలిగారు. కాని ల్యాష్ బలహీనత తెలిసిన అబూ జహ్లా చాలా తెలివైన పథకమే వేశాడు.

అబూజహ్లా నడవడిక ఎటువంటిదో ఉమర్ (రజి)వారికి బాగా తెలుసు. మార్గం మధ్యలో ఎక్కడైన సమస్య రావచ్చని ముందుగానే ఊహించి మంచి శిక్షణ గల తన స్వారీ ఒంటెను ఇచ్చారు. తన సహచరుని క్షేమం కోసం ఆయన చేయదగినదంతా చేశారు.

ఉమర్(రజి)వారు ముహమ్మద్(స)వారి నుండి జ్ఞానాన్ని పొందడమే కాకుండా, దానిని అమలు జరిపేవారు. "**తనకిష్టమైన దానిని తన సోదరుని కొరకు ఇష్టపడనంత వరకూ మీలో ఎవ్వరూ విశ్వసించలేదనే**" బోధనను ఆచరణలో పెట్టారు.

తన ఐశ్వర్యంలో సగభాగాన్ని కూడా ఇస్తానన్నారు. ఎక్కడ తన సహచరున్ని బలవంతంగా మార్గభ్రష్టత్వంవైపుకు తీసుకుపోతారోనని భయపడ్డారు.

ఖురైషీ ధనవంతులలో ఉమర్(రజి) ఒకరు. 'ల్యాష్' ఉమర్(రజి) మాట వినలేదని అనిపిస్తుంది. కాని తన తల్లిని ఓదార్చడం ముఖ్యం అని అనుకున్నాడాయన. ఇక ఐశ్వర్యం విషయానికొస్తే ఉమర్(రజి) వారి దగ్గర తీసుకోవడానికి బహుశా ఆయనకు ఆత్మాభిమానం అడ్డు వచ్చి ఉంటుంది.

తన సహచరులు ఇస్లామ్ మార్గం నుండి తప్పిపోయినా ఉమర్(రజి) వారిని వదల లేదు. వారి విషయం ఆయనకు చాలా బాధ కలిగించింది. ఎప్పుడైతే అల్లాహ్ దగ్గర నుండి క్రింది ఆయత్ అవతరించిందో, ఆయన చాలా ఆనందించారు.

> ఇలా అను : "స్వయంగా మీకు మీరే అన్యాయం చేసుకున్న నా దాసులారా! **అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి.** నిశ్చయంగా, అల్లాహ్ అన్ని పాపాలను క్షమిస్తాడు. నిశ్చయంగా ఆయన! కేవలం ఆయనే క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత." (ఖుర్'ఆన్ 39:53)

వెంటనే తన సహచరులకు వ్రాసి పంపారు. తిరిగి తన సహచరులు ఇస్లామ్‌లోకి రావచ్చనే ఆశ ఆయనకింకా ఉంది. ఇది ఆయన యొక్క నిజాయితీ మరియు తన తోటి సోదరులపై ప్రేమను తెలియజేస్తుంది.

ఉమర్(రజి)ని చూచి నేటి ముస్లిములు నేర్చుకోవలసినది ఎంతో ఉంది. మన సలహా పాటించకుండా వ్యాపారంలో నష్టపోయిన సోదరులు ఉంటారు. 'నేను ముందే చెప్పాను కదా! అంత పెట్టుబడి ఎందుకని, నీవు నా మాట వినలేదు. ఇప్పుడు అనుభవిస్తున్నావు'. ఇలా ఎవరికి తోచిన విధంగా వారు సూటిపోటి మాటలతో వారిని మరింత బాధపెడతారు గాని, మన తోటి సోదరులను ఆ సమస్య నుండి పైకి లాగాలని ఎంతమంది ఆలోచిస్తారు?

తన సహచరులు నరకాగ్ని నుండి తప్పించుకోవాలని, తన సలహాను వినకపోయినా సరే వారి గురించి ఉమర్(రజి) చివరి వరకూ ఆశ వదులుకోలేదు.

మదీనాలో ఆయన ప్రవక్త(స)వారికి ఒక ముఖ్య సలహాదారు డయ్యారు. మదీనాలో ముహమ్మద్(స)వారు మక్కా నుండి వలస వచ్చిన ముహాజిర్‌లకు మరియు మదీనాలోని అన్సారులకు మధ్య సోదర బంధాన్ని ఏర్పరిచారు. ఉల్లేఖనాలను బట్టి, ఉమర్(రజి)తో ఆ విధంగా సోదర బంధంలో ఉన్న అన్సారుల సంఖ్య 3. బహుశా మూడు కాల వ్యవధులలో ముగ్గురు అన్సారులతో సోదరబంధంలో ఉండి ఉంటారు.

## ఖుర్'ఆన్ మరియు సున్నత్ ద్వారా ఆధ్యాత్మిక శిక్షణ

ప్రపంచ ప్రజలు ఉమర్(రజి)వారిని ఎంతగానో ప్రశంసించేలా ఆయనను తీర్చిదిద్దినవి ఖుర్'ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలే!

**అల్లాహ్, విశ్వం, జీవం, స్వర్గం, నరకాగ్ని మొదలైన వాటిపై ఉమర్(రజి) వారి కుండే విశ్వాసం :**

ఖుర్'ఆన్‌లో ఉన్న విశ్వాసాలే ఆయన కలిగి ఉన్నారు. అయితే ఆయన ఇస్లామ్ స్వీకరించిన దగ్గర నుండి ఆయన షహీద్ అయ్యేంత వరకూ, ఆయన జీవితంలో జరిగిన ప్రతీ సంఘటన వెనుక ఆయనను నడిపించినవి ఈ విశ్వాసాలే! వాటిని క్లుప్తంగా ఇక్కడ అందిస్తున్నాము.

జ్ఞాన సముపార్జనకై విశ్వాసులందరికీ ముఖ్యంగా ఉండే మూలం - దివ్య ఖుర్'ఆన్. తరువాత ముహమ్మద్(స)వారి బోధనలు వారి నడవడికను ప్రభావితం చేస్తాయి.

**అల్లాహ్:** ఆయనే సృష్టికర్త, అన్నింటికి పోషకుడు మరియు విశ్వ సార్వభౌమాధికారం ఆయనదే! ఆయన ఒక్కడు. ఆయనకు భాగస్వామి ఎవరూ లేరు. ఆయనకు సంతానం లేదు. ఆయన ఎవరికీ సంతానం కాదు.

> **నిశ్చయంగా, మీ ప్రభువైన అల్లాహ్‌యే ఆకాశాలను మరియు భూమిని ఆరుదినములు(అయ్యామ్)లలో సృష్టించాడు. ఆ పిదప తన సింహాసనాన్ని (అర్ష్‌ను) అధిష్టించాడు. ఆయన రాత్రిని పగటి వెంట ఎడతెగకుండా అనుసరింపజేసి, దాని (పగటి)పై కప్పుతూ ఉంటాడు. మరియు సూర్యచంద్ర నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాయి. నిశ్చయంగా, సర్వసృష్టి ఆయనదే! మరియు ఆజ్ఞ నడిచేది ఆయనదే. అల్లాహ్ ఎంతో శుభదాయకుడు, సర్వలోకాలకు పోషకుడు** (ఖుర్'ఆన్ 7:54)

ఉనికిలోనున్న ప్రతీ అనుగ్రహానికి మూలం అల్లాహ్‌యే! ఆ అనుగ్రహం ఎంత చిన్నదైనా, పెద్దదైనా, కనిపించేదైనా, కనిపించనది అయినా.

**మరియు మీకు లభించిన అనుగ్రహాలన్నీ కేవలం అల్లాహ్ నుండి వచ్చినవే. అంతేగాక మీకు ఆపదలు వచ్చినప్పుడు కూడా మీరు సహాయం కొరకు ఆయననే మొరపెట్టుకుంటారు కదా!** (ఖుర్‌ఆన్ 16:53)

అల్లాహ్ జ్ఞానం అన్నింటిని పరివేష్ఠించి ఉంటుంది. భూమి మీదగాని, ఆకాశాలలోగాని ఏదీ కూడా ఆయనకు తెలియకుండా దాగి ఉండలేదు. ఎవరైనా మనస్సులో దాచుకున్నది మరియు బహిరంగంగా వ్యక్తపరిచే దానిపైనా పూర్తి జ్ఞానం అల్లాహ్‌కే ఉంటుంది.

అల్లాహ్ తన దూతల ద్వారా, ప్రతీ వ్యక్తి ఆచరణలకు సంబంధించి పూర్తి లెక్క ఓ పుస్తకంలో ఉంచుతారు. ఆ ఆచరణలు చిన్నవైనా లేదా పెద్దవైనా ఆ పుస్తకం నుండి తప్పించుకోలేవు.

సరియైన సమయంలో ఆ పుస్తకం చూపించబడుతుంది.

**అతనితో బాటు ఒక పర్యవేక్షకుడైనా సిద్ధంగా లేనిదే - అతడు ఏ మాటనూ పలకలేడు.** (ఖుర్‌ఆన్ 50:18)

దాసులు ఆశించిన దానికి భిన్నంగా కష్టాలకు గురిచేసి అల్లాహ్ తన దాసులను పరీక్షిస్తారు. ఆ విధంగా విశ్వాసి యొక్క అసలు కారెక్టర్‌ని బయటకు తీస్తారు. కొందరు అల్లాహ్ నిర్ణయానికి దాసోహం చెబుతారు. వారు అంతర్గతంగానూ మరియు బాహ్యంగానూ అల్లాహ్ ఆజ్ఞకు కట్టుబడి ఉంటారు. వారికే మానవులలో నాయకులుగా విలువ ఉంటుంది.

**ఆయనే! మీలో మంచిపనులు చేసేవారెవరో పరీక్షించటానికి, చావు - బ్రతుకులను సృష్టించాడు. మరియు ఆయన సర్వశక్తివంతుడు, క్షమాశీలుడు** (ఖుర్‌ఆన్ 67:2)

అల్లాహ్ నుండి రక్షణను అర్థించేవారికి అల్లాహ్ మార్గాన్ని చూపుతారు, సహాయాన్ని అందిస్తారు.

**నిశ్చయంగా, ఈ గ్రంథాన్ని అవతరింపజేసిన అల్లాహ్‌యే నా సంరక్షకుడు, ఆయనే సద్వర్తనులను మిత్రులుగా చేసుకుంటాడు.** (ఖుర్‌ఆన్ 7:196)

అల్లాహ్‌కు తన దాసులపై పూర్తి హక్కు ఉంది. వారు ఆయనను తప్ప ఇతరుల నెవ్వరినీ ఆరాధించకూడదు.

**అలా కాదు! నీవు కేవలం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించు మరియు కృతజ్ఞులలో చేరిపో!** (ఖుర్‌ఆన్ 39:66)

**(మరికొంత భాగం ఇన్షాఅల్లాహ్ వచ్చే సంచికలో ...)**

# నిజమైన ప్రజా సేవకుడు

**ఉమర్(రజి) ఖలీఫాగా ఉన్న కాలంలో జరిగిన సంఘటన:**

**ఒకరోజు ఉమర్(రజి) జబ్బు పడ్డారు. ఆయనను పరీక్షించిన వైద్యులు వ్యాధి నివారణ కొరకు కొంత తేనెను తీసుకోమని చెప్పారు.**

**ప్రభుత్వ కోశాగారంలో తేనె ఉంది. వైద్యులు చెప్పినప్పటికీ, కోశాగారంలో తేనె ఉన్నప్పటికీ, ఉమర్(రజి) తేనె తీసుకోవడానికి నిరాకరించారు.**

**కారణమేమిటంటే, అది ముస్లిమ్ (ప్రజ)లందరిది. వ్యాధి తగ్గలేదు. ఆయన ఆరోగ్య పరిస్థితి అలాగే ఉంది.**

**ఆయన పరిస్థితి మెరుగుపడక పోవడంతో, బలహీనమైన స్థితిలో ప్రసంగించే బల్లపైకెక్కారు. ఆయన ముందు సమావేశమైన ప్రజల నుద్దేశించి చెప్పారు,**

**"మీరు అనుమతినిస్తే (నేను కొంత తేనెను ఔషధంగా తీసుకుంటాను) లేకపోతే అది నాకు హరామ్ (ధర్మ సమ్మతం కాదు)".**

**సమావేశమైన ప్రజలు అది విని భోరున ఏడ్చేశారు. వారి కళ్ళవెంట నీరు.**

**నిరాడంబరుడైన, ధర్మపరాయణుడైన, ధైర్యశాలియైన తమ నాయకుని నిజాయితీ వారి మనస్సులను ద్రవించేలా చేసింది.**

**ఈ భూమిపై దాదాపు సగభూభాగానికి నాయకుడైన ఉమర్(రజి)వారు ప్రభుత్వ ఖజానాలో నున్న కాస్త తేనె కోసం ప్రజల అనుమతిని కోరారు.**

---

**నీతి అంటే ఏమిటో, నిజాయితీ అంటే ఏమిటో తెలియని మేధావులెందరో నేడు అవినీతిపై పోరాటం చేస్తున్నారు.**

**ఉమర్(రజి) వంటి నిజమైన నాయకుడు మనకు కావాలి. అందుకే మహాత్మగాంధీ అన్నారు, "ఉమర్(రజి)వారి వంటి ఓ ఖలీఫా మన దేశంలో ఉంటే మన దేశానికి నిజమైన ప్రజాస్వామ్యం వస్తుందని". ఇస్లామ్ నియమాల ప్రకారమే, ముహమ్మద్(స)వారు చూపిన మార్గంలోనే ఉమర్(రజి) పరిపాలన గావించారు.**

**ఇస్లామ్‌పై విషం కక్కేవారు ఇప్పటికైనా తమ మైండ్‌సెట్‌ని మార్చుకోవాలి!**




సల్లల్లాహు అలైహి వసల్లమ్ (అల్లాహ్ నుండి ఆయనపై శుభాశీస్సులు మరియు శాంతి కలుగుగాక!)

## సకల లోకాలకు కారుణ్యం (రహమతల్లిల్ ఆలమీన్)

**8**

(గత సంచిక తరువాయి ...)

### కాబా పునర్నిర్మాణం

ముహమ్మద్(స)వారికి దాదాపు 35 సంవత్సరాల వయస్సులో జరిగిన సంఘటన ఇది.

ఓ ముఖ్యమైన విషయంపై చర్చించడానికి మక్కా తెగ నాయకులు అంతా సమావేశమయ్యారు. అదే కాబా పునర్నిర్మాణం. వరద నీటి వలన మరియు ఇతర కారణాల వలన కాబా గోడలు బీటలు పడటం మొదలైంది. అది ఎంత తీవ్రంగా పాడైంది అంటే ఏ సమయంలోనైనా కాబా భవనం కూలిపోవచ్చు.

'కాబా' మస్‌జిద్ అప్పటి కింకనూ ఇబ్రాహీమ్(అ) వేసిన పునాదుల పైనే ఉన్నది. అది ఓ సగటు మనిషి పొడవుకంటే ఎత్తులో ఉండేది. ఒక రాయిపై మరొక రాయి పేర్చబడి గోడలు లేపబడ్డాయి. ఆ రాళ్ళ మధ్య ఎటువంటి మట్టిని ఉపయోగించ లేదు. ఖురైషీలు కేవలం మరమ్మత్తులు చేయడం మాత్రమే కాకుండా 'కాబా'ను పడగొట్టి, తిరిగి పై కప్పుతో సహా నిర్మించాలను కున్నారు.

కాని వారు అది ఓ విధమైన దైవద్రోహం అవతుందేమోనని, ఎటువంటి ఉపద్రవాన్ని ఎదుర్కోవలసి వస్తుందోనని భయపడ్డారు. మఖ్జూమ్ తెగ నాయకుడైన అల్-వలీద్ బిన్ ముఘీరా ఇతరులతో అన్నారు, ''నేను పడగొట్టడాన్ని ప్రారంభిస్తాను''. అతడు గొడ్డలి తీసుకున్నాడు. కాబా వెనుక నిలుచుని అన్నారు, 'ఓ అల్లాహ్! మేము మార్గం తప్పలేదు మరియు మేము మంచినే కోరుకుంటున్నాము'.

చివరిగా, వారు నిర్ణయించుకున్న దాని ప్రకారం కాబాలోని ఓ భాగాన్ని పడగొట్టి ఓ రాత్రి అంతా నిరీక్షించాలని, ఒకవేళ ఆ రాత్రి వారు ఏదైనా చెడు సూచన చూస్తే, కాబాను పడగొట్టడం ఆపి పడగొట్టిన భాగాన్ని తిరిగి అతికించాలని నిర్ణయించుకున్నారు. కాని ఆ రాత్రి ఏ విధమైన ప్రమాద సూచన లేకపోతే పడగొట్టడాన్ని కొనసాగించి, కాబాను పునర్నిర్మించాలని అనుకున్నారు. అయితే వారనుకున్నట్లు ఏమీ చెడు జరగలేదు కనుక, కాబా పునర్నిర్మాణానికి పూనుకున్నారు.

ఒక్కొక్క ఉపతెగకి మస్‌జిద్ యొక్క ఒక ప్రక్కభాగపు పని అప్పజెప్పబడింది. మామూలుగా మనం చూస్తుంటాం. ఏదైనా కట్టడం పని జరుగుతుంటే క్రింది తరగతి శ్రామిక జీవులే చేస్తుంటారు. కాని 'కాబా' మస్‌జిద్ నిర్మాణంలో తెగ నాయకులు కూడా పాల్గొన్నారు. ఎందుకంటే అది ఎంతో పవిత్ర కార్యం కాబట్టి. మక్కా నాయకులు కూడా రాళ్ళు మోసారు.

కాబా నిర్మాణ కార్యక్రమం దాదాపు పూర్తి కావస్తుంది. నల్లరాయి (హజ్రె అస్వద్)ను దాని స్థానంలో ఉంచాలి. ఇక్కడే వచ్చింది అసలు సమస్య. వారి మధ్య తీవ్రమైన వాదన మొదలైంది. ప్రతీ తెగ నాయకుడు కాబా మూలలో ఆ రాయిని తానే ఉంచాలని, అది తన తెగ గౌరవంగా భావించారు. గౌరవం కోసం అరబ్ తెగలు సంవత్సరాల తరబడి యుద్ధం చేసుకునేవారనే విషయం పాఠకులకు తెలిసినదే.

అయితే ఈ విషయంలో ఎటువంటి రక్తపాతం జరగకుండా, ఉమయ్యా బిన్ ముఘీరా అనే వృద్ధనాయకుడు వారికి ఇలా నచ్చ చెప్పారు, ''ఓ ఖురైష్ ప్రజలారా! మీ విషయంలో తీర్పరిగా మస్‌జిద్ ద్వారం నుండి ప్రవేశించే తొలి వ్యక్తిని నియమించుకోండి.'' ఉమయ్యా గారి సలహా అందరికీ నచ్చింది. వారంతా ఆతృతతో ఆ ద్వారం గుండా మొట్టమొదట ఎవరు ప్రవేశిస్తారా? అని ఎదురు చూస్తున్నారు.

ప్రవేశించింది మరెవరో కాదు, వారందరికీ ఆమోదయోగ్యమైన ఉత్తముడే! ఆయనే ముహమ్మద్(స)! ఆయన(స)ను చూడగానే అందరూ ముక్త కంఠంతో అరిచారు, ''అదుగో! అమీన్, నిజంగా మాకు సంతోషం కలిగింది.''.

ఆ గొడవ గురించి ముహమ్మద్(స)వారికి తెలియజేశాక, ప్రవక్త(స) చెప్పారు, ''ఓ వస్త్రాన్ని తీసుకురండి''. వారు దానిని తీసుకు వచ్చినప్పుడు, ప్రవక్త(స) తన చేతులతో ఆ నల్లరాయిని వస్త్రం మధ్యభాగంలో ఉంచి చెప్పారు, ''ప్రతీ తెగ (ఉపతెగ) వస్త్రం యొక్క ఒక మూలను పట్టుకోండి''. ప్రతీ ఉపతెగ నాయకుడు ఆయన(స) చెప్పినట్లే వస్త్రాన్ని పట్టుకున్నారు. తరువాత వారంతా కలిసి దానిని ఎత్తి పట్టుకుని దానిని ఉంచవలసిన

ప్రదేశానికి తీసుకువచ్చారు. ప్రవక్త(స)వారు ఆ వస్త్రం నుండి హజ్రె అస్వద్‌ని తీసి దానిని సరియైన స్థానంలో ఉంచారు. అందరూ తృప్తి చెందారు, ఓ పెద్ద ఉపద్రవం తప్పిపోయింది.

పునర్నిర్మాణ కార్యక్రమం విజయవంతమైంది. పైకప్పు నిలవడం కోసం ఆరు చెక్క స్తంభాలను నిలబెట్టారు. కాబాకు ఏర్పాటు చేసిన తలుపు భూమి నుండి కొంత పైభాగాన ఉంది. ప్రవేశానికి వీలుగా భూమికి మరియు తలుపుకి మధ్య మెట్లు ఏర్పాటు చేశారు.

దానికి కారణాలు రెండు. వాటిలో 1. ఎవరు పడితే వారు సులభంగా ప్రవేశించకుండా 2. వర్షపు నీరు కాబా లోపలికి చొచ్చుకుపోకుండా.

ఈ కార్యక్రమంలో ఖురైషీలు చేయలేకపోయిన పని ఒక్కటే. ఇబ్రాహీమ్(అ)వారి పునాదులపైనే సంపూర్ణంగా నిర్మించలేకపోయారు. అల్-హిజ్ర్ భాగాన్ని వదిలేసారు. అది కాబాకు ఉత్తరభాగంలో ఉంటుంది. అల్-హిజ్ర్‌ను కాబాలో ఓ భాగంగా ఉంచడానికి బదులుగా, దాని చుట్టూ చిన్న గోడను కట్టారు అది కాబాలో భాగమేనని ప్రజలు తెలుసుకోవడానికి.

ఎందుకు పూర్తి చేయలేక పోయారు?

కాబా మస్జిద్‌ను 'హలాల్' సొమ్ముతోనే నిర్మించాలనుకున్నారు. వారి దగ్గర ధనమైతే చాలా ఉంది. కాని ధర్మసమ్మతంగా సంపాదించినది మాత్రం అయిపోయింది. వడ్డీ, వ్యభిచారం, జూదం, దొంగతనం, ఇతర అవినీతి పనుల ద్వారా వచ్చే సొమ్మును కాబా కొరకు ఉపయోగించుకో దలచు కోలేదు వారు.

ప్రవక్త(స)వారి కాలంలో ఎంతో హలాల్ సొమ్ము ఉండి కూడా ఆ నిర్మాణాన్ని ఆ విధంగా అసంపూర్ణం గానే ఉంచారు. ఇప్పుడు కూడా అలాగే ఉంది. అంటే ఇది రాబోయే తరాలకు ఒక సూచనగా అలా వదిలి ఉండవచ్చు. నిజం అల్లాహ్‌కే తెలుసు.

**కాని ఈ విషయాన్ని నేటి జమియత్ నాయకులు, మస్జిద్ ఇమామ్‌లు ఎందుకు పట్టించుకోవడం లేదు?** ఈ రోజుల్లో ప్రతీ మస్జిద్‌కు ఎవరో ఒకరు రావడం మరియు తమ ఊరిలో మస్జిద్ నిర్మాణానికి సహాయం చెయ్యమని విజ్ఞప్తి చేయడం జరుగుతూ ఉంది. వచ్చినవారు అందరి దగ్గర డబ్బులు సేకరిస్తారుగాని, ఆ ఇచ్చే సొమ్ము హలాల్ అయి ఉండాలి అనే షరతును ప్రకటించడం లేదు. మస్జిద్ ఇమామ్ గారు కూడా ఈ విషయంలో నిశ్శబ్దంగానే ఉంటారు. నిజానికి ఈ విధంగా సేకరించిన డబ్బు పూర్తిగా మస్జిద్ నిర్మాణానికే ఉపయోగిస్తారా అని అడిగితే, నమ్మకంగా ఎవరూ చెప్పలేరు. అందులో ఎంత వాటా సేకరించే వారికి వెళుతుందో, ఎంత మస్జిద్‌కు వెళుతుందో అల్లాహ్‌కే తెలియాలి.

**సరే! ఆనాటి అరబ్బుల దగ్గర డబ్బు లేదు. ప్రక్క గ్రామాలకు వెళ్ళి చందాలు వసూలు చేశారా? చేయలేదు. వారి దగ్గర ఉన్నదానితోనే సరిపెట్టారు. మక్కా విగ్రహారాధకులైన వారే ఎంతో విలువిచ్చే 'కాబా' మస్జిద్ లోని ఓ నిర్మాణాన్నే వదిలేసారు అంటే వారి ముందు నేటి ముస్లిములు తల దించుకోవాలి.**

ఒక ఊరిలో మస్జిద్ నిర్మాణానికి డబ్బు చాలకపోతే, ఉన్నదానితోనే ఎందుకు సరిపెట్టుకోవడం లేదు? సింపుల్‌గా కట్టుకోవచ్చు. నేటి మస్జిద్ నిర్మాణాలలో ఇటుకులు, రాళ్ళు మోయడానికి ముస్లిములు పోటీ పడతున్నారా? మస్జిద్‌ను శుభ్రంగా ఉంచడానికి పోటీ పడుతున్నారా? ఎ.సి. రూముల్లో, ఖరీదైన భవంతుల్లో కాలరు నలగకుండా పనిచేయడం వలన పొందే గౌరవం కంటే, ఈ గౌరవమే ఎక్కువ.

ఇస్లామ్‌కి పూర్వపు అరబ్బులను మూర్ఖులు, అజ్ఞానులుగా వర్ణించే నేటితరం ముస్లిములు, ఆ మూర్ఖపు జనం యొక్క చిత్త శుద్ధితో తమను పోల్చుకోగలరా? నేటి తరం ముస్లిములు అజ్ఞాన కాలపు అరబ్బుల కంటే క్రిందికి దిగజారిపోయారా?

ముహమ్మద్(స)వారి జీవితచరిత్రలోని ప్రతీ విషయం ఎంతో ఆలోచింప జేస్తుంది. ఆలోచించేవారికి ముహమ్మద్(స)వారు 'సకల లోకాలకు కారుణ్యం' అనే విషయం చాలా స్పష్టంగా కనిపిస్తూనే ఉంటుంది.

తమ ప్రాణాల కంటే తెగ గౌరవానికే విలువిచ్చే అరబ్బులు కొన్ని విషయాలలోనే మూర్ఖులుగాని, అన్ని విషయాలలోనూ కాదు. నాయకుడి మాటకు కట్టుబడి ఉంటారు. నేటి తరం ముస్లిములు 'అమీర్' మాటకు కట్టుబడి ఉంటున్నారా? కట్టుబడి ఉండటం వరకూ ఎందుకు, కనీసం గౌరవమిచ్చేవారు ఎంతమంది?

తెగ గౌరవం కోసం కొన్నిసార్లు 40 సంవత్సరాలకు పైనే యుద్ధాలు చేసుకుని, వేల సంఖ్యలో ప్రజలు చనిపోయేలా రక్తపాతం జరుపుకున్న చరిత్ర వారికుంది. అటువంటి వారి మధ్య ఏకాభిప్రాయాన్ని తీసుకురావడం అనేది సాధ్యమా? ఆ రోజుల్లో ఎవరైనా అది ఊహించ గలరా?

సఫా మార్గం నుండి మొట్టమొదట కాబాలో ప్రవేశించిన ముహమ్మద్(స)వారిని చూచి, వారు ఎంత ఆనంద పడ్డారో చెప్పుకున్నాం. ఆయన(స) విషయంలో ఏ ఒక్క ఉపతెగకు చిన్న అభ్యంతరం కూడా లేదు. అటువంటి కారెక్టర్ (శీలాన్ని) ప్రతీ ముస్లిమ్ అలవరచుకోవాలి.

నిజాయితీకి, నమ్మకానికి నిలువెత్తు రూపం ఆయన. అంతేకాకుండా, అందరి కొరకు అల్లాహ్‌చే కారుణ్యంగా పంపబడిన వ్యక్తి. ఆయన ఎంతో వివేకంతో ఎవరి మనస్సు నొప్పించకుండా పని పూర్తి చేశారు. ఇది మక్కాలో జరగబోవు ఓ అసాధారణమైన చారిత్రక సంఘటనకు సూచన అని ఆనాడు వారు ఊహించి ఉండరేమో!

ఆ అసాధారణ సంఘటన ఏమిటంటే, మక్కా విజయం తరువాత ఎటువంటి రక్తపాతం లేకుండా, ముహమ్మద్(స)వారు అన్ని తెగలను కలిపి ఒకే ఇస్లామ్ గొడుగు క్రిందకు తీసుకువచ్చి, విశ్వసోదర భావంతో వారందరూ ఒకటయ్యేలా చేశారు.

కారుణ్యంతో హృదయాలను జయించిన మహోన్నతుడు ముహమ్మద్(స)వారు. ప్రతీక్షణం ప్రపంచంలోని ఏదో ఒక చోట నుండి 'ముహమ్మదుర్ రసూలుల్లాహ్' అనే శబ్దం వినబడుతూనే ఉంటుంది.

ప్రతీ సమస్యకు శాంతియుతమైన పరిష్కారం ఉంటుంది. అటువంటి శాంతియుతమైన పరిష్కారాలను ముహమ్మద్(స)వారి ద్వారా అల్లాహ్ మనకు తెలియజేశారు. అవన్నీ హదీస్ గ్రంథాలలో లిఖించ బడ్డాయి.

## ప్రవక్తగా బాధ్యతలు స్వీకరించే సమయం ఆసన్నమైంది

ముహమ్మద్(స)వారిని ప్రవక్తగా స్వీకరించేందుకు ప్రజలు ఏ విధంగా సిద్ధం కావించబడుతూ ఉన్నారో క్రింది విషయాల ద్వారా తెలుసు కోవచ్చు.

### ముందరి ప్రవక్తలు ముహమ్మద్(స)వారి రాకకోసం ప్రజలకు శుభవార్తలను అందజేశారు.

ఇబ్రాహీం(అ) అరబ్బులలో నుండి ఓ సందేశహరుణ్ణి లేపమని అల్లాహ్‌ను వేడుకున్నారు. అల్లాహుతాలా ఆయన దువాకు సమాధానంగా ముహమ్మద్(స)వారిని ప్రవక్తగా పంపారు.

> **"ఓ మా ప్రభూ! వీరిలో నుండి నీ సందేశాలను చదివి వినిపించ డానికి, నీ గ్రంథాన్ని నేర్పడానికి, దివ్య జ్ఞానాన్ని బోధించడానికి మరియు వారిని పరిశుద్ధులుగా మార్చడానికి ఒక సందేశహరుణ్ణి పంపు. నిశ్చయంగా, నీవే సర్వశక్తివంతుడవు, మహా వివేక వంతుడవు."** (ఖుర్ఆన్ 2:129)

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఎన్నో చోట్ల ముహమ్మద్(స)వారి రాకకు సంబంధించి పూర్వపు ప్రవక్తలకు శుభవార్తలను అందజేశారు.

> **"ఎవరైతే ఈ సందేశహరుణ్ణి, నిరక్షరాస్యుడైన ఈ ప్రవక్తను అనుసరిస్తారో! ఎవరి ప్రస్తావన వారి వద్దనున్న తౌరాత్ మరియు ఇంజీల్ గ్రంథాలలో వ్రాయబడి ఉన్నదో, అతను వారికి ధర్మమును ఆదేశిస్తాడు మరియు అధర్మము నుండి నిషేధిస్తాడు మరియు వారికొరకు పరిశుద్ధమైన వస్తువులను ధర్మ సమ్మతం చేసి అపరిశుద్ధమైన వాటిని నిషేధిస్తాడు. వారిపై మోపబడిన భారాలను మరియు వారి నిర్బంధాలను తొలగిస్తాడు. కావున అతనిని సమర్థించి, అతనితో సహకరించి, అతనిపై అవతరింప జేయబడిన జ్యోతిని అనుసరించేవారు మాత్రమే సాఫల్యం పొందేవారు".** (ఖుర్ఆన్ 7:157)

ఈసా(అ)వారు తన ప్రజలకు శుభవార్తను ఇచ్చారు.

> **మరియు మర్యమ్ కుమారుడు ఈసా (తన జాతివారితో) ఇలా అన్నది (జ్ఞాపకం చేసుకోండి): "ఓ ఇస్రాయీల్ సంతతి వారలారా! నిశ్చయంగా, నేను మీ వద్దకు పంపబడిన అల్లాహ్ యొక్క సందేశహరుణ్ణి, నాకు పూర్వం వచ్చి ఉన్న తౌరాత్ గ్రంథాన్ని ధృవపరుస్తున్నాను. మరియు నా తరువాత అహ్మద్ అనే సందేశహరుడు రాబోతున్నాడు, అనే శుభవార్తను ఇస్తున్నాను". తరువాత అతను (అహ్మద్) వారి వద్దకు, స్పష్టమైన సూచనలు తీసుకుని వచ్చినప్పుడు వారు ఇలా అన్నారు : "ఇది కేవలం స్పష్టమైన మంత్రజాలమే!"** (ఖుర్ఆన్ 61:6)

మరొక ఆయత్‌లో అల్లాహ్ ఇలా చెబుతున్నారు :

> **మరియు అల్లాహ్ ప్రవక్తల నుండి తీసుకున్న గట్టి ప్రమాణాన్ని (జ్ఞాపకం చేసుకోండి) : "నేను మీకు ఒక గ్రంథాన్ని మరియు వివేకాన్ని ప్రసాదించిన తరువాత, ఒక సందేశహరుడు (ముహమ్మద్) వచ్చి సత్యాన్ని ధృవపరిస్తే, మీరు అతని (ధర్మాన్ని) విశ్వసించి, అతనికి సహాయం చేయవలసి ఉంటుంది." అని చెప్పి ఇలా ప్రశ్నించాడు : "ఏమి? మీరు దీనికి అంగీకరిస్తారా? మరియు నా ఈ ప్రమాణాన్ని స్వీకరిస్తారా?" వారన్నారు: "మేము అంగీకరిస్తాము" అప్పుడు ఆయన అన్నాడు : "అయితే, మీరు దీనికి సాక్షులుగా ఉండండి మరియు నేను కూడా మీతో పాటు సాక్షిగా ఉంటాను.** (ఖుర్ఆన్ 3:81)

ముహమ్మద్(స)వారి రాక గురించి మరియు రూపురేఖల గురించి గ్రంథప్రజలకు బాగా తెలుసు. ముహమ్మద్(స)వారు ప్రవక్తగా ధర్మ సందేశాన్ని అందజేసే సమయానికి పూర్వపు గ్రంథాలలో ఆయన గురించి ఉంది. క్రిందటి సంచికలో సల్మాన్ ఫార్సీ(రజి) వారు ఏ విధంగా ఇస్లామ్ స్వీకరించారో వివరించాము. బుహైరా ముహమ్మద్(స)వారిని గుర్తించాడు. ముహమ్మద్(స)వారి కాలంలో పూర్వపు గ్రంథాలలో ముహమ్మద్(స)వారి ప్రస్తావన ఉందని చెబుతున్నారు గాని, ఇప్పుడు ఆ విషయాలు ఆ గ్రంథాలలో ఉన్నాయా? లేదా? అని ఎవరైనా అడగవచ్చు.

ముహమ్మద్(స)వారి ప్రస్తావన వారి గ్రంథాలలో ఉందని చూపించినా సరే, ఆ రోజుల్లో యూదులలో ఎక్కువమంది ఇస్లామ్‌ను స్వీకరించలేదు. సల్మాన్ ఫార్సీ(రజి)గారిని ఏ ముస్లిమ్ కూడా ఒత్తిడి చేయలేదు - మీరు అనుసరించే గ్రంథంలో ఉంది చూసుకోమని ఆయన కెవరూ చెప్పలేదు. కాని ఆయన ఇస్లామ్ స్వీకరించారు.

ఖుర్ఆన్ గ్రంథాన్ని విశ్వసించే ప్రతీ ముస్లిమ్‌కి ఇతర గ్రంథాలలో ఆయన(స) ప్రస్తావన ఉందని పూర్తి విశ్వాసం ఉంది. ఖుర్ఆన్ గ్రంథంలోని ఒక్క సింగిల్ పదంపై కూడా ఎటువంటి సందేహమూ వారికి లేదు. కాబట్టి ఇటువంటి విషయాలపై ఎటువంటి ఛాలెంజ్‌లు, డిబేట్లు ఎంత మాత్రం అవసరం లేదు. అవి ఇస్లామ్‌కి విరుద్ధమైనవి కూడా.

పూర్వపు గ్రంథాల్లో ఉన్నాయని ధృవపరిచే 'ముతవాతిర్' హదీస్‌లు ఎన్నో ఉన్నాయి. వాటి ప్రామాణికతను ఎవరూ ఖండించలేరు. ఇక అసలు విషయానికొద్దాం!

మదీనావాసులలో ఔస్ మరియు ఖజ్‌రజ్ అనే అరబ్ తెగలుండేవి. వీరినే అన్సారులని తరువాత కాలంలో పిలిచారు. మదీనాలోని

యూదులు ముహమ్మద్(స)వారి రూపురేఖల గురించి వీరికి చెబుతుండేవారు. వాటిని అన్సారులు తరువాయి కాలంలో తెలియ జేశారు. అవి ముతవాతిర్ రూపంలోనే ఉన్నాయి.

యూదులకు తెలుసు - ఆ ప్రవక్త అరబ్బులలో నుండి వస్తారని మరియు వారు ఆయన(స) గురించి ఎదురుచూస్తుండేవారు. వాస్తవానికి ముహమ్మద్(స)వారు అన్సారులను ఇస్లామ్‌వైపు ఆహ్వానించగానే, వారంతా ఇస్లామ్ స్వీకరించడానికిగల కారణాలలో ఒకటి ఏమిటంటే, యూదులు ముహమ్మద్(స)వారి గురించి వారికి ఎప్పటినుండో చెబుతుండడమే!

అన్సారులలో ఒకరైన సలమా బిన్ సలామా బిన్ వఖ్ష్(రజి) బదర్ యుద్ధంలో పాల్గొన్నవారిలో ఒకరు. ఆయన(రజి) చెప్పారు, మాకు పొరుగున ఒక యూదుడుండేవాడు. అతడు (విగ్రహారాధన చేసే వంశమైన) బనూ అబ్దుల్ అష్‌హల్ తెగ వారి మధ్యలో నివశించేవాడు. ముహమ్మద్(స)వారి రాకకు కొన్నాళ్ళ ముందే ఈ పొరుగువాడు ఇంటిని వదిలి మా దగ్గరకు వచ్చి అబ్దుల్ అష్‌హల్‌వారి సమావేశంలో కూర్చున్నాడు.

నాపై ఒక వస్త్రం ఉంది, దానిలోనే విశ్రమిస్తూ నా కుటుంబం పెరడులో ఉన్నాను. అతడు (అంటే పొరుగువాడైన ఆ యూదుడు) పునరుత్థాన దినం గురించి ప్రస్తావించాడు.

పునరుత్థాన దినం, లెక్క చెప్పుట, త్రాసు (దీనిలో పుణ్యాలు, పాపాలు తూచబడతాయి), స్వర్గం మరియు నరకాగ్ని గురించి ప్రస్తావించాడు. అతడు బహుదైవారాధకులతో, విగ్రహారాధకులతో మరియు మరణం తరువాత తిరిగి లేపబడతారనే విషయంపై నమ్మకంలేని ప్రజలతో మాట్లాడుతున్నాడు.

అతనితో వారు అన్నారు, "నీపై శాపం పడుగాక! ఓ ఫలానా! మరణించిన తరువాత స్వర్గం మరియు నరకాన్ని కలిగియున్న ఓ నివాస స్థలంలో తిరిగిలేపబడతారని నిజంగా నీవు భావిస్తున్నావా? నీవు నిజంగా విశ్వసిస్తున్నావా ఆ నివాసంలో వారు తమ ఆచరణలకు ప్రతిఫలం పొందుతారని?"

అతను అన్నాడు, "ఔను, ఎవరి పేరు మీద ప్రమాణాలు చేస్తామో, నేను విశ్వసిస్తున్నాను".

అతను తరువాత చెప్పాడు "(పరలోకంలో) తన వాటాకై ఏర్పాటు చేసిన అగ్నికి బదులుగా భూమి మీద అతి పెద్ద పొయ్యి బాగా రాజేసిన తరువాత అది తన ముందు మూసుకోక పూర్వమే దానిలో ప్రవేశించ డానికి ఇష్టపడతాడు. ఈ విధంగా ఎంతో ఘోరంగా ఉండే (నరక) అగ్ని నుండి భవిష్యత్తులో రక్షింపబడాలని కోరుకుంటాడు.

వారు అతనితో అన్నారు, "నీపై శాపం పడుగాక! అది జరుగుతుంది అనడానికి సూచన ఏమిటి?" అతను చెప్పాడు, "ఒక ప్రవక్త ఈ భూభాగాల దిశగా పంపబడతాడు." మరియు అతడు మక్కా, యమన్ వైపు చూపించాడు. వారు అడిగారు, "ఆయనని మేము ఎప్పుడు చూస్తాము?" ఆ యూదుడు నా వంక చూశాడు - మరియు నేను అప్పుడు వారిలో చాలా చిన్నవాడను - మరియు చెప్పాడు, "ఈ బాలుడి సంవత్సరాలు ఉడిగిపోయే లోపున (అంటే ఈ బాలునికి ముసలితనం వచ్చేసరికి).

ప్రవక్త(స)వారు పంపబడినప్పుడు, అతడు ఆ చుట్టుప్రక్కలే ఉన్నాడు. అల్లాహ్ సాక్షి! అల్లాహుతాలా ఆయన సందేశహరుడిని పంపేవరకూ. పగళ్ళు మరియు రాత్రుళ్ళు దూరం కాలేదు (నా కోసం, అంటే నేను చనిపోలేదు). ఆయన(స) మా మధ్యనే ఉన్నారు. మేము ఆయనను విశ్వసించాము కాని ఆ యూదుడే అసూయతో మరియు ఉల్లంఘనతో ఆయన(స)ను విశ్వసించలేదు.

మేము అతనితో అన్నాము, 'నీపై శాపం పడుగాక! ఓ ఫలానా! ఆయన(స)వారి గురించి చెప్పింది నీవు కాదా?"

అతడు అన్నాడు, 'ఔను, కాని ఆయన ఇతడు కాదు'.

ఇబ్నె తైమియ్యా గారు ఒక 'జబూర్' ప్రతిలో, ముహమ్మద్(స)వారిని పేరుతో సహా ప్రస్తావించడాన్ని చూశానని చెప్పారు.

అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ గారు చెప్పిన దాని ప్రకారం, "అల్లాహ్ సాక్షి, తౌరాత్‌లో ముహమ్మద్(స)వారిని వర్ణించడం జరిగింది, అటువంటి వర్ణనే ఖుర్ఆన్‌లో ఉంది. ఆయన ఆ వర్ణనను తెలిపారు. ఆ ఉల్లేఖనం బుఖారీ గ్రంథంలో ఉంది.

'అతా బిన్ యసార్ ఉల్లేఖనం : నేను అబ్దుల్లాహ్ బిన్ 'అమ్ర్ బిన్ ఆస్‌ని కలిసి ఆయనని అడిగాను, "తౌరాత్‌లో ప్రస్తావించబడిన రసూలుల్లాహ్(స)వారి వర్ణన గురించి నాకు చెప్పండి". ఆయన సమాధానమిచ్చారు, "ఔను. అల్లాహ్ సాక్షి! ఖుర్ఆన్‌లో ఆయన(స) గురించి తెలిపిన గుణాలలో కొన్నింటితో తౌరాత్‌లో ఆయన(స) ఇలా వర్ణించబడ్డారు :

"ఓ ప్రవక్తా! మేము నిన్ను పంపాము (అల్లాహ్ చూపిన ధర్మానికి) సాక్షిగా, మరియు (విశ్వాసులకు) శుభవార్త నిచ్చేవాడిగా మరియు (సత్య తిరస్కారులకు) హెచ్చరిక చేసేవాడుగా, మరియు విద్యలేనివారికి సంరక్షకుడిగా. నీవు నా దాసుడవు మరియు నా సందేశహరుడవు. నేను నీకు అల్-ముతవక్కిల్ (అల్లాహ్‌పై ఆధారపడేవాడు) అని పేరు పెడుతున్నాను. నీవు దయలేనివాడివి, కఠినాత్ముడివి కావు. బజారులో పెద్దగా శబ్దాలు చేసేవాడివి (స్వరం పెంచేవాడివి) కావు. మరియు నీకు చెడు చేసినవారికి నీవు చెడు చేసేవాడివి కావు. కాని నీవు వారితో క్షమా గుణంతో మరియు దయతో వ్యవహరిస్తావు. అల్లాహ్ అతనికి (ప్రవక్త-స వారికి) మరణమివ్వరు (ఎంతవరకూ అంటే) దుష్టప్రజలచే లా ఇలాహ ఇల్లల్లాహ్ అని చెప్పించి వారిని సరిచేసేవరకూ. దీనితో (లా ఇలాహ ఇల్లల్లాహ్)తో గుడ్డికళ్ళు, చెవుడున్న చెవులు, కప్పబడిన హృదయాలు తెరుచుకుంటాయి. **(సహీహ్ బుఖారీ, 2125, పుస్తకం 34, అధ్యా.50, సంపుటి 3).**

కాబ్ అల్-అహ్బర్ ఇలా చెప్పారు: "నిశ్చయంగా తౌరాత్‌లో ఈ (వర్ణన)ను వ్రాసి ఉండటం చూశాను : ముహమ్మద్(స) అల్లాహ్ యొక్క సందేశహరులు. ఆయన(స) మొరటు కాదు మరియు కఠినాత్ముడు కాదు. మరియు ఆయన బజారు ప్రాంతాలలో స్వరాన్ని పెంచే వ్యక్తి కాదు. ఆయన దయ చూపుతారు మరియు క్షమిస్తారు. తన జాతి ప్రజలు ఆయనను అమితంగా పొగుడుతారు, వారు అల్లాహ్‌ను ప్రతీ మైదానంలో పొగుడుతారు మరియు వారు ప్రతీ పీఠభూమిలో శ్లాఘిస్తారు (అల్లాహ్ అక్బర్ - అల్లాహ్ గొప్పవాడు అని అంటుంటారు). వారు కటి వస్త్రాలను చుట్టుకుంటారు శరీర మధ్యభాగాల వరకూ. వారు కాళ్ళు చేతులు కడుగుకుంటూ వుజూ చేస్తారు. వారు ప్రార్థనలో ఒక వరుసలో నిలుచునే విధానం మరియు యుద్ధంలో ఒక వరుసలో నిలుచునే విధానం ఒకే విధంగా ఉంటుంది. (ప్రార్థన కొరకు) పిలిచేవాడు బాహ్యాకాశంలో పిలుస్తాడు. రాత్రి మధ్యభాగంలో, వారు చేసే ధ్వని తేనెటీగల ధ్వని వలే ఉంటుంది. (రాత్రిపూట చేసే సలాత్, ఖుర్ఆన్ పఠనం వలన కలిగే ధ్వని). ఆయన(స) మక్కాలో జన్మిస్తారు మరియు తాబా (మదీనా)కు యాత్ర చేస్తారు. ఆయన పాలన అష్షామ్‌లో ఉంటుంది. (అంటే అంతవరకూ విస్తరిస్తుంది).

సల్మాన్ ఫార్సీ(రజి)వారి గురించి క్రిందటి సంచికలో చాలా వివరంగా తెలియజేశాము. ఆయన ముహమ్మద్(స)వారిని చివరి ప్రవక్తగా గుర్తించారు.

ఇక అబూ తైహాన్ గారి వృత్తాంతాన్ని తెలుసుకుందాం! ఈయన షామ్ (సిరియా మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాల)లోని తన మాతృభూమిని వదిలేసి మదీనాలో నివశించడానికి వచ్చారు. యూద తెగ యైన బనూ ఖురైజా వారితో ఉంటున్నారు.

ముహమ్మద్(స)వారికి ప్రవక్త పదవి లభించడానికి రెండు సంవత్సరాల ముందే ఈయన మరణించారు.

ఆయన మరణశయ్యపై ఉన్నప్పుడు, బనూ ఖురైజా తెగవారితో చెప్పారు, "ఓ యూద వర్గీయులారా! త్రాగడానికి మరియు తినడానికి సమృద్ధిగా ఉండే షామ్ నుండి బాధలు మరియు ఆకలితో నున్న భూమి (మదీనా) రావడానికి నన్ను ఏది పురికొల్పిందని అనుకుంటున్నారు?"

వారు అన్నారు, "మీకే బాగా తెలుసు".

ఆయన అన్నారు, "నేను ప్రవక్తగారి రాక కోసం నిరీక్షించడానికై ఈ నగరానికి వచ్చాను. ఆయన (రాబోయే) సమయం చేతికందే దూరంలో ఉంది. (నా జీవిత కాలంలోనే) ఆయన పంపబడతారని ఆశించాను. ఆ విధంగా ఆయనను అనుసరించగలనని."

అబూ తైహాన్ మాత్రమే కాదు. ఎందరో యూద రబ్బీలు, ఇతర విద్వాంసులు దగ్గర ముహమ్మద్(స)వారి రాక గురించి సమాచారం ఉంది. ఆ విషయం వారిలో బాగా ప్రచారంలో ఉంది. ఆయన త్వరలోనే వస్తారని వారంతా ఎదురు చూశారు.

మదీనాలోని అరబ్ తెగలు ఔస్ మరియు ఖజ్‌రజ్ గురించి చెప్పుకున్నాం. ఆ తెగలతో యూద తెగలకు మధ్యమధ్యలో యుద్ధాలు జరుగుతూ ఉండేవి. అంతే కాకుండా ఈ రెండు తెగల వారు కూడా ఒకరితో ఒకరు తరచుగా పోరాడుకునేవారు.

యూద తెగలు ఒకసారి ఔస్ తెగవారితో మిత్రపక్షంగా ఉంటే, మరోసారి ఖజ్‌రజ్ తెగవారితో మిత్రపక్షంగా ఉండేవారు.

మదీనాలోని యూదులు తమ పొరుగువారైన అరబ్బులతో తరచుగా చెబుతుండేవారు, "వాస్తవంగా, కొత్త ప్రవక్త పంపబడే సమయం దగ్గర పడింది. మీకు వ్యతిరేకంగా ఆయనతోకలిసి యుద్ధం చేస్తాం."

అటువంటి హెచ్చరికలు ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగ ప్రజలపై అనుకోని ప్రభావాన్ని చూపాయి. వారిలో కొందరు తరువాయి కాలంలో చెప్పారు, "అల్లాహ్ అనుగ్రహంతో పాటు మరియు ఆయన మార్గ దర్శకత్వంలో మేము ఇస్లామ్‌ని స్వీకరించడానికి పురిగొల్పిన అంశాలలో ఒకటి ఏమిటంటే మేము యూదుల దగ్గర నుండి వినడం."

ఇంతవరకూ చెప్పుకున్న విషయాలను బట్టి ప్రవక్త పదవిని ముహమ్మద్(స)వారు ఇంకా చేపట్టక ముందు నుండే ప్రజలు ఆయన కొరకు ఎదురు చూస్తున్నారని స్పష్టమౌతుంది.

అంత స్పష్టంగా తమ గ్రంథాలలో ఉండి, ముహమ్మద్(స)వారు మక్కావైపునుండి వస్తారని ఎదురుచూస్తూ ఉన్న గ్రంథ ప్రజలు, వారి ఎదురుచూపులు ఫలించి, వారికి సన్మార్గాన్ని బోధించడానికి ఆయన(స) వచ్చినప్పుడు మాత్రం తిరస్కరించారు.

వారిని ఎదురుచూడమని ఎవరు చెప్పారు?

ఆయన వారితో కలిసి ఉంటారని మరియు వారు ఆయనతో కలిసి అరబ్బులపై పోరాడతామని యూదులు చెప్పారంటే, ఆయన రాకతో వారు శక్తివంతులౌతారని భావించినట్లే కదా!

ముహమ్మద్(స)వారి రాక గురించి తమ గ్రంథాలలో ఉందని మదీనాలోని విగ్రహారాధుకులకు సైతం బోధించి, ఆయన(స) కొరకు మంచి ప్రదేశాల నుండి కష్టాలను అనుభవిస్తామని తెలిసికూడా మదీనాకు వచ్చి నిరీక్షిస్తున్నారంటే, వారికి ఆయనపై ఎంత ప్రేమ ఉందో మరియు ఆయన ఏ ప్రదేశానికి వస్తారో కూడా స్పష్టంగా తెలుసని అర్థమౌతుంది.

కొందరు యూదులు మాత్రమే ఇస్లామ్ స్వీకరించారు. మిగిలినవారి తిరస్కారానికి కారణం ఏమిటి? "మీ గ్రంథాలలో ఉంది చూసుకోండి" అని చెబుతూ ఇతర గ్రంథాలతోనే దావత్ చేయాలనుకునే కనీస అవగాహన లేని కొందరికి ఇటువంటి విషయాలు కనువిప్పు కలిగిస్తాయని భావిస్తున్నాము. ముహమ్మద్(స)వారి జీవితాన్ని బాగా అధ్యయనం చేయండి. ఆయన శీలాన్ని అలవరచుకోవడానికి ప్రయత్నించండి. అది సున్నత్.

**(మరికొంత భాగం ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో ...)**

# ఇంటర్నెట్లో ఇస్లాం కబుర్లు 5

**ఇంట్లో ఇంటర్నెట్ సౌకర్యమున్న తల్లిదండ్రులు, తమ పిల్లలకు తమ సమక్షంలోనే ఇంటర్నెట్ను ఉపయోగించుకునేలా అలవాటు చేస్తే, కొంతైనా మన పిల్లలకు జరిగే కీడునుండి తప్పించిన వాళ్ళ మవుతాము.**

*స్థలాభావం వలన మరియు ఇతర కారణాల వలన ఈ శీర్షికను కొద్దికాలంగా అందించలేక పోయాము. ఇంటర్నెట్ ఈ రోజున సర్వ సామాన్యం అయిపోయింది. ఎవరికి ఏ వీడియో ఇష్టమైతే ఆ వీడియోను అప్లోడ్ చేసుకునే స్వేచ్ఛను కల్పించారు. కంట్రోల్ లేని ఈ స్వేచ్ఛ అనర్థానికి దారితీస్తుంది. ఇంటర్నెట్ను సరిగ్గా ఉపయోగించు కోగలిగితే, మన జీవితంలో దానంత సహాయకారి మరొకటి లేదనిపిస్తుంది. అదే విధంగా ప్రజలను సన్మార్గం నుండి తప్పించడంలో కూడా ఇంటర్నెట్ పాత్ర చాలా ఎక్కువే.*

*పిట్టగోడలు లేని ఓ డాబా ఇంటి స్లాబ్పై చిన్నపిల్లలు ఆడుకుంటున్నారు అనుకుందాం. చూసేవారికి చాలా టెన్షన్ కలుగుతుంది. పిల్లలు పరుగెడుతూ చుట్టూ గోడలు లేని ఆ డాబాపై నుండి క్రిందికి పడిపోవచ్చు. అది ఓ డాబా ఇల్లు కాకుండా ఎన్నో అంతస్థులున్న అపార్ట్మెంట్ పైభాగాన గోడలు లేని టెర్రస్ అయితే, దానిపై ఆడుతుంటే, చూసేవారికి ఇంకా ఎక్కువ టెన్షన్గా ఉంటుంది. పిల్లవాడు అక్కడి నుండి పడటాన్ని ఊహించలేము. కాబట్టి స్వేచ్ఛతోపాటు సేఫ్టీ మెజర్స్ కూడా తీసుకోవాలి.*

*ఏ విధంగా డాబాకు పిట్టగోడలు కడతారో, అదే విధంగా ఇంట్లో ఇంటర్నెట్ నుపయోగించే పిల్లలు తమ గదులలో కాకుండా తల్లిదండ్రుల మధ్యలో ఇంటర్నెట్ను ఉపయోగించుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి.*

÷÷÷÷÷

## తప్పుదారి పట్టించే వెబ్సైట్లు

ఏదైనా ఓ ధర్మంపై ద్వేషం ఎందుకు పెరుగుతుంది? కారణాలేమిటి? మత దురభిమానాన్ని ఇస్లామ్ ఖండిస్తుంది.

> ''మరియు - **అల్లాహ్ను వదలి వారు ప్రార్థిస్తున్న ఇతరులను మీరు దూషించకండి. ఎందుకంటే, వారు ద్వేషంతో, అజ్ఞానంతో అల్లాహ్ను దూషించవచ్చు**. ఈ విధంగా మేము ప్రతి జాతికి, వారి కర్మలు (ఆచారాలు) వారికి ఆకర్షణీయంగా కనబడేటట్లు చేశాము. తరువాత వారి ప్రభువు వైపునకు వారి మరలింపు ఉంటుంది, అప్పుడు వారికి వారి చేష్టలు తెలుపబడతాయి. (ఖుర్ఆన్ 6:108)

ఖుర్ఆన్ మరియు సున్నత్ ప్రకారం ఆచరించేవానితో, ఏ మతధర్మానికి చెందినవారైనా స్నేహంగా ఉండగలుగుతారు. కారణం అంతటి సంస్కారాన్ని ముహమ్మద్(స)వారు ముస్లిము (అల్లాహ్కు విధేయుల)లో కలిగించారు. కాని నేడు కొందరు ఓ స్వార్థపూరిత వ్యవస్థను నిర్మించి ఈ సామరస్య వాతావరణాన్ని నాశనం చేయడానికి, **ముహమ్మద్(స)వారి బోధనలకు వ్యతిరేకంగా ఇతర గ్రంథాలపై కామెంట్ చేయడం ప్రారంభించారు. దాని ఫలితంగా ఆయా ధర్మాలకు సంబంధించినవారు ఈ స్వార్థ పరులపై ద్వేషాన్ని చూపడానికి బదులు, ఆ ద్వేషాన్ని ఇస్లామ్పై చూపించడం మొదలుపెట్టారు. దీని వలన ఇస్లామ్ పేరుతో నకిలీ వెబ్సైట్లు ప్రారంభమయ్యాయి.**

ఓ మంచి విషయాన్ని ఎవరైనా తెలుసుకుని ఇంటర్నెట్లో ఉంచిన మరుక్షణం, అటువంటి పేరుతోనే ఆ వీడియోలో అశ్లీలమైన దృశ్యాలను చొప్పించిగాని, లేదా ఆ విషయంపై అనుమానం కలిగే మరికొన్ని విషయాలను కలుపుతున్నారు. అటువంటి వీడియోలను ఇంటర్నెట్లో అప్లోడ్ చేస్తున్నారు. అన్ని విషయాలూ అందరి జ్ఞానానికి అందవు. ఏ ఫీల్డ్లో ఉన్నవారికి వాటికి సంబంధించిన విషయాలు మాత్రమే అర్థమౌతాయి. ఇస్లామ్ పేరుతోనే వెబ్సైట్ ఉంటుంది. కాని అది ఇస్లామ్ను ద్వేషించే వ్యక్తి నడిపే వెబ్సైట్. దానిని ముస్లిమ్ వెబ్సైట్ అని నమ్మకం కలిగించడానికి, ప్రారంభంలో కొన్ని విషయాలు మంచిగానే ఇస్తారు. కాని 'స్లో పాయిజన్'లా చదివేవాని మనస్సును ఆ వెబ్సైట్ పాడుచేస్తుంది. మనస్సులో విపరీతమైన సందేహాలు కలిగేలా చేసి ఇస్లామ్కు దూరమయ్యేలా చేస్తుంది.

పాశ్చాత్యుల మత దురభిమానం ఎటువంటిదో శాంతిబాట పాఠకులకు తెలిసిన విషయమే! ఇస్లామ్ వ్యతిరేక వెబ్సైట్ల కొరకు వారు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. అటువంటి వెబ్సైట్ల గురించి మాకు తెలిసినప్పటికీ వాటి వివరాలు అందించలేము. ఎందుకంటే ఆతృతతో వాటిలో తప్పు ఏముందోనని, వాటిని ఓపెన్ చేస్తారు. ఫలితంగా ఆ వెబ్సైట్ హిట్ రేట్ పెరిగి, అది ప్రముఖ వెబ్సైట్ అవుతుంది. ఎవరైనా ఇస్లామ్ గురించి ఇంటర్నెట్లో అన్వేషించేటప్పుడు అటువంటి సైట్లే ముందుగా కనిపిస్తాయి.

కాబట్టి ఇస్లామ్ గురించి ఇంటర్నెట్లో వెతికి తెలుసుకునే బదులు, ప్రామాణిక గ్రంథాల ద్వారా బాగా అధ్యయనం చేసిన తరువాత ఎవరైనా ఇంటర్నెట్లో అదనపు సమాచారం కొరకు చదివితే, అప్పుడు ఆ వెబ్సైట్ మంచిదో కాదోనని నిర్ధారణకు రాగలుగుతారు.

ఇస్లామ్ పై ప్రాథమిక జ్ఞానం పొందడం ప్రతీ ముస్లిమ్పైనున్న తప్పనిసరి బాధ్యత.

ఈ నెల ప్రత్యేకం

## Golden Ratio | గోల్డెన్ రేషియో

రేషియో అంటే భిన్నం. ఉదాహరణకు 2/3 అంటే 3 భాగాలలో 2 భాగాలని అర్థం. ఈ 2/3 ఒక భిన్నం. అదే విధంగా ఎన్నో భిన్నాల గురించి మనకు తెలుసు. ప్రస్తుతం ఇక్కడ చెప్పుకున్న ఈ భిన్నంలో 2ను 3చేత భాగిస్తే, ఆ విలువ 0.666 అవుతుంది. కాని ఆ విలువ **1.618** అయితే, అప్పుడు ఆ రేషియోను గోల్డెన్ రేషియో అంటారు.

అసలు సృష్టి ఎలా జరిగింది? ఖుర్ఆన్ ప్రకారంగా,

**"ఆయనే (అల్లాహ్) ఆకాశాలను మరియు భూమిని ఏమీలేని శూన్యం నుండి సృష్టించాడు..."** (ఖుర్ఆన్ 6:101)

బిగ్ బేంగ్ థీరీ (Big Bang theory) చెప్పేది కూడా పై ఖుర్ఆన్ వాక్యాన్నే! ఏమీలేని శూన్యంలో ప్రేలుడు సంభవించి, అది క్రమంగా

విశ్వంగా మారిందని చెబుతుంది. ఎక్కడైనా ఓ ప్రేలుడు సంభవిస్తే, ఆ చుట్టుప్రక్కల ఉన్న అందమైన భవనాలు కూడా చిందర వందర అయిపోతాయి కదా! చుట్టూ ఉండే ప్రకృతి భయానకంగా మారి పోతుంది కదా! మరి ఏమీ లేని శూన్యం నుండి ప్రేలుడు సంభవిస్తే, ఇంత అందమైన విశ్వం తయారైందా? అని ఆశ్చర్యం కలుగుతుంది కదా! ఈ లోపరహిత సృష్టి గురించి అల్లాహ్ ఖుర్‌ఆన్‌లో ఇలా చెబుతున్నారు.

**"... ఆ అనంత కరుణామయుని సృష్టిలో నీవు ఎలాంటి లోపాన్నీ చూడలేవు. కావాలంటే మరొకసారి చూడు : "ఏమీ? నీకేమైనా లోపం కనిపిస్తుందా?" ఇంకా, మాటిమాటికీ నీ చూపులు త్రిప్పి చూడు. అది** (నీ చూపు) **విఫలమై, అలసి సొలసి తిరిగి నీ వైపుకే వస్తుంది."** (ఖుర్‌ఆన్ 67:3-4)

పై వాక్యం ముహమ్మద్(స)వారిపై అవతరించాక, అప్పటి ముస్లిములు ఎటువంటి సందేహం లేకుండా దానిని విశ్వసించారు. ఎందుకంటే పై వాక్యం అల్లాహ్ తరపు నుండి వచ్చింది. సకల లోకాలను సృష్టించి, వాటి మధ్యలో నున్న సమస్తాన్నీ సృష్టించిన ఆయనకే ప్రతీ విషయం తెలుస్తుంది. అటువంటి విశ్వాసం వారిది.

నేడు అల్లాహ్‌కు విధేయత చూపేవారిది కూడా అటువంటి విశ్వాసమే! కాని కొందరయితే ఈ విధంగా వ్యాఖ్యానిస్తారు "ఇది సైన్స్ అండ్ టెక్నాలజీ కాలం. ఇప్పుడు కూడా మూఢ విశ్వాసాలేమిటి?". కాని వారికి తెలియనిది ఏమిటంటే సైన్స్ అనేది మానవుని పుట్టుక ముందు నుండీ ఉందని తొలి మానవుడు కూడా వ్యవసాయం చేశాడు. నేటి ఆర్కిటెక్టులు రూపొందించే డిజైన్లకు మించిన గొప్ప కట్టడాలను వేల సంవత్సరాలకు పూర్వమే మానవులు నిర్మించారు. కాబట్టి SCIENCE (విజ్ఞానం) మొదటి నుండి ఉన్నదే!

విజ్ఞానం వలన మనిషి పురోగతి సాధించాడు. తొలిమానవుల కాలంలో హత్యలు జరిగాయి. నేటి సైన్స్ యుగంలో కూడా హత్యలు జరుగుతున్నాయి. అప్పుడైతే మనుష్యులు మాత్రమే చనిపోయేవారు. కాని నేడు ఉపయోగించే అత్యాధునిక బాంబుల వలన వేల కొద్దీ మనుష్యులే కాదు ప్రకృతి కూడా నాశనమై పోతుంది. వాటి ఫలితంగా రాబోయే తరాలలో ప్రజలు అనారోగ్యం బారిన పడతారు. ప్రజలు కోరుకోవలసింది పురోగతిని సాధించే విజ్ఞానాన్నే! మనిషిని రాక్షసునిగా మార్చే విజ్ఞానాన్ని కాదు.

ఓ సైన్స్ విద్యార్థి డిగ్రీలో జాయిన్ అయ్యాడనుకుందాం. ప్రారంభంలో తన పాఠ్య పుస్తకంలో తనకు అర్థం కాని విషయాలెన్నో ఉన్నాయని గ్రహిస్తాడు. అవి అర్థం కాలేదు కనుక నిజాలు కావని భావించి చదువు మానేస్తే, అతనో మంచి శాస్త్రవేత్త ఎలా కాగలుగుతాడు? వాటిని అర్థమయ్యేలా చెప్పడానికి టీచర్లు ఉన్నారు.

మన జ్ఞానానికి అందినదే నిజం. మన జ్ఞానానికి అందనిది అబద్ధం అనుకోవడమే అసలైన 'అజ్ఞానం' మరియు మూఢ విశ్వాసం.

**ప్రకృతిలో, మానవ శరీరాకృతులలో, అందమైన ఎన్నో వస్తువులలో ఈ గోల్డెన్ రేషియోను కనుగొన్నారు. పై ఆయత్‌లో అల్లాహ్ చెప్పిన విషయాన్ని విశ్వసించిన విశ్వాసులకు ఈ వ్యాసంలో చెప్పబోయే విషయాలు చాలా ఆహ్లాదాన్ని కలిగిస్తాయి, ఇన్షా అల్లాహ్!**

ప్రపంచ పటంపై కాబా మస్జిద్ ఉన్న చోటు ఏ విధంగా చూసినా సరే, గోల్డెన్ రేషియో ప్రకారమే ఉందని ఎన్నో వీడియోలు ఇంటర్‌నెట్‌లో దర్శనమిస్తున్నాయి. ఏది సరియైనదో, ఏది కాదో తెలుసుకోవడానికి కూడా ఈ ఆర్టికల్ ఇన్షాఅల్లాహ్ మీకు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాము.

**ఇదేదో గణితశాస్త్ర ఊహ ఎంతమాత్రం కాదు**. సమతూక నియమాలకి సంబంధించిన **ప్రకృతి నియమం**.

ఈజిప్టులోని పిరమిడ్లు, లియోనార్డో డావిన్సి చిత్రించిన 'మోనాలిసా' చిత్ర పటం, పొద్దు తిరుగుడు పువ్వులు (సన్ ఫ్లవర్స్), నత్త (స్నెయిల్), పైన్ కోన్ మొ॥న వాటన్నింటిలోనూ ఓ కామన్ విషయం ఉంది. ఏమిటది?

అది తెలియాలంటే ముందుగా ఇటాలియన్ గణిత శాస్త్రజ్ఞుడైన ఫిబోనక్సి (Fibonacci) సంఖ్యల గురించి తెలుసుకోవాలి.

మొదటగా సున్నా (0) మరియు ఒకటి(1)తో ప్రారంభించాలి. ఆ తరువాత వచ్చే ఏ అంకెగాని, సంఖ్యగాని దానికి ముందు ఉండే రెండింటి మొత్తానికి సమానంగా ఉండాలి. ఉదాహరణకు 0 మరియు 1 తరువాత 1 రావాలి. ఎందుకంటే 0+1=1 (సున్నాకి ఒకటి కలిపితే 1 కాబట్టి)

0,1,1 తరువాత ఏ అంకె వస్తుంది? 1 + 1 = 2 వస్తుంది.

0,1,1,2 తరువాత '3'. ఆ తరువాత '5' ...

**ఫిబోనక్సి సంఖ్యలు =** 0, 1, 1, 2, 3, 5, 8, 13, 21, 34, 55, 89, **144, 233, 377, 610, 987, 1597, 2584** ...... మొ॥వి.

ఈ సంఖ్యలకు ఓ ముఖ్యమైన ధర్మం ఉంది. దీనిలో ఒక సంఖ్యను దాని ముందున్న సంఖ్యతో భాగిస్తే దాదాపు ఒకే విలువ వస్తుంది.

అయితే 13వ సంఖ్య నుండి మాత్రం ఆ విలువ స్థిరంగా ఉంటుంది. 13వ సంఖ్య అంటే **144**. అక్కడి నుండి ప్రారంభిద్దాము.

| | | |
|---|---|---|
| 233/144 | = | 1.618 |
| 377/233 | = | 1.618 |
| 610/377 | = | 1.618 |
| 987/610 | = | 1.618 |
| 1597/987 | = | 1.618 |
| 2584/1597 | = | 1.618 |

16వ సంఖ్య అయిన 610 నుండి ఈ రేషియో విలువ పూర్తిగా స్థిరంగా ఉంటుంది. అక్కడి నుండి దాని విలువ **1.61803** ఈ **1.618**నే గోల్డెన్ రేషియో అంటారు.


ఒక చిత్రకారుడు మనిషి బొమ్మ చిత్రించడం ప్రారంభించాడు. చేతులు చిత్రించాలి. అవి ఎంత పొడుగుండాలి? ఒక వేళ చేతి పొడవును నిర్ణయిస్తే ఆ పొడవులో మణికట్టు నుండి వేలు కొనవరకూ పొడవు ఎంత ఉండాలి? వ్రేళ్ళు ఎంత పొడుగుండాలి?

ఏమిటీ, ఇంత చిత్రంగా ప్రశ్నిస్తున్నారు? ఆర్టిస్ట్‌కు ఎలా కావాలంటే అలా చిత్రిస్తాడని మీకు అనిపించవచ్చు. కాని వీటన్నింటికి ఓ నిర్దిష్టమైన కొలత ఉంది.

ఆ కొలతనే ఎంతో పరిశోధన తరువాత గోల్డెన్ రేషియోగా కనుగొన్నారు.

## మానవ శరీర నిర్మాణంలో గోల్డెన్ రేషియో (1 : 1.168)


1. మీ బొడ్డు నుండి పాదాల వరకూ ఉండే కొలత '1' యూనిట్ అయితే మీ మొత్తం శరీరం పొడవు 1.618 యూనిట్లు అవుతుంది. మరోలా చెప్పాలంటే బొడ్డు దగ్గరి నుండి మీ పాదాల వరకూ కొలవండి. ఆ వచ్చిన పొడవును 1.618 చేత గుణించండి. ఆ గుణించగా వచ్చిన విలువ మీ మొత్తం పొడవు అవుతుంది. అంటే ప్రతీ మనిషి ఒక ప్రత్యేకమైన నిష్పత్తిలో తయారయ్యాడని తెలుస్తుంది. (**1 : 1.168**)
2. మోచేయి (elbow) నుండి వేలి కొన (finger tip) వరకూ ఉండే పొడవును, మణికట్టు (wrist) నుండి మోచేయి వరకూ ఉండే పొడవుచే భాగించండి. ఆ విలువ : 1.618 అవుతుంది.
3. భుజం (లైన్) నుండి తలపై భాగం వరకూ ఉండే దూరాన్ని తల పొడవుతో భాగించాలి. అప్పుడు ఆ విలువ = 1.618 అవుతుంది.
4. బొడ్డు నుండి తల పైభాగం వరకూ ఉండే దూరం మరియు భుజం నుండి తల పైభాగం వరకూ ఉండే దూరం గోల్డెన్ నిష్పత్తిలోనే ఉంటాయి.
5. బొడ్డు నుండి మోకాలు వరకూ ఉండే దూరం మరియు మోకాలు నుండి పాదం వరకూ ఉండే దూరం కూడా గోల్డెన్ నిష్పత్తిలోనే ఉంటాయి.




**ఇటువంటివి ఇంకా చాలా ఉన్నాయి.**

## మానవుని చేయి (The Human Hand)


చూపుడు వేలు (Index finger) ఆకారాన్ని గమనించండి. వేలుకి 3 భాగాలు ఉంటాయి. మొదటి రెండు భాగాల పొడవుతో మొత్తం వేలు పొడవును భాగిస్తే, ఆ వచ్చే విలువ 1.618 అవుతుంది.








## ఊపిరితిత్తులు


1985 నుండి 1987 వరకూ జరిగిన పరిశోధన బట్టి కొన్ని విషయాలు వెలుగు చూశాయి. ఊపిరితిత్తులకు మూలమైన bronchial network యొక్క విశిష్ఠ భాగం సౌష్టవరాహిత్యంగా (asymmetric) ఉంటుంది. ఉదాహరణకు శ్వాసనాళం (wind pipe) రెండు ప్రధాన శాఖలుగా విభజించ బడుతుంది. ఒకటి (ఎడమవైపుది) పొడవుగానూ మరియు మరొకటి (కుడివైపుది) పొట్టిగానూ ఉంటుంది. రెండూ ఒకే సైజులో ఉండవు. ఈ అసౌష్టవమనేది తదుపరి bronchial subdivisions లోనూ కొనసాగుతుంది. ఈ అన్ని subdivisions లోనూ పొట్టి bronchus మరియు పొడుగు దాని మధ్య ఉండే నిష్పత్తి ఎల్లప్పుడూ 1:1.618 ఉంటుంది.






1. Middle of the arch of the foot
2. పాదంలో వెడల్పైన భాగం
3. The base of the toe line and big toe
4. Top of the toe line and base of the index toe







## గోల్డెన్ రెక్టాంగిల్ (దీర్ఘ చతురస్రం) మరియు స్పైరల్‌లో(spiral) ఉండే డిజైన్

చతురస్రం (square) అంటే నాలుగు భుజాలు ఒకే సైజులో ఉంటాయి ( ). దీర్ఘ చతురస్రం (rectangle) అంటే రెండు భుజాలు పొడవుగానూ, రెండు భుజాలు పొట్టిగానూ ఉంటాయి ( ).

ఏదైనా దీర్ఘ చతురస్రం యొక్క పొడవు 1.618 యూనిట్లు ఉండి వెడల్పు 1 యూనిట్ అయితే ఆ దీర్ఘచతురస్రాన్ని గోల్డెన్ రెక్టాంగిల్ (గోల్డెన్ దీర్ఘచతురస్రం) అంటారు.





పై గోల్డ్‌న్ రెక్టాంగిల్‌లోనే బూడిద రంగులో ఓ చతురస్రాన్ని కూడా గీయడం జరిగింది. క్రింది గోల్డెన్ రెక్టాంగిల్‌లో మరో 5 చిన్న రెక్టాంగిల్స్ ఉన్నాయి. గమనించండి. అదే విధంగా వాటిలో 6 చతురస్రాలు కూడా ఉన్నాయి. ఆ బొమ్మ దిగువున చూపిన విధంగా అతి చిన్న చతురస్రం లోపలి నుండి వృత్తాన్ని (సర్కిల్)ను గీయడానికి ప్రయత్నిస్తే ఓ స్పైరల్ (spiral) తయారౌతుంది.






కంటికి ఇంపుగా కనిపించే కట్టడాలలో గోల్డెన్ రెక్టాంగిల్





సర్పిలాకారాన్ని (spiral) పై చిత్రాలలో చూశారు కదా! మన కళ్ళకు ఈ ఆకారాలు ఆహ్లాదాన్ని కలుగజేస్తాయి. సుందర వస్తువుల యోగ్యతను నిర్ణయించే వ్యక్తిని aesthetician అని అంటారు. బ్రిటిష్ ఈస్థెటిషియన్ (aesthetician) అయిన విలియమ్ ఛార్ల్టన్ స్పైరల్ (సర్పిలాకారం)లో ప్రజలు ఆహ్లాదాన్ని పొందే విధానాన్ని వివరించారు. వేల సంవత్సరాల నుండి డిజైన్లలో స్పైరల్‌ని ఉపయోగిస్తున్నారు. స్పైరల్స్ ఎందుకంతగా మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయంటే, మనం చాలా సులభంగా విజువల్‌గా వాటిని అనుసరించగలుగుతాం కాబట్టి.

ఈ స్పైరల్స్ గోల్డెన్ రేషియో (1 : 1.618)పై ఆధారపడ్డాయి. ప్రకృతిలో పోల్చలేనటువంటి ఎన్నో డిజైన్‌లలో గోల్డెన్ రేషియో ఉంది. ఉదాహరణకు సన్‌ఫ్లవర్స్ (పొద్దుతిరుగుడు పువ్వులు), పైన్ కోన్‌ల లోని సర్పిలాకార (స్పైరల్) వరుసలను గమనించండి.

అంతేకాదు జీవంగల ఎన్నో ప్రాణుల పెరుగుదల పద్ధతులు లాగరిథమిక్ స్పైరల్ రూపంలోనే జరగడం, **ప్రతీదానిని ఓ కొలత ప్రకారం సృష్టించడం అల్లాహుతాలా యొక్క లోపంలేని సృష్టికి నిదర్శనం.**

పెరుగుదలలో సైతం స్పైరల్‌లోని వలయం ఎల్లప్పుడూ ఒకేలా ఉంటుంది. మరియు దాని సైజు ఏదైనప్పటికీ ప్రధాన రూపంలో ఎటువంటి మార్పుకు లోనుకాదు. గణితంలో మరి ఏ ఆకారం కూడా ఈ ధర్మాన్ని కలిగి లేదు.




### సముద్రపు షెల్స్

జీవంగల ప్రాణుల shells ని molluscs అంటారు. mollusc అంటే నత్త వంటి మెత్తని శరీరంపైన కఠినమైన చిప్ప ఉండే ప్రాణి. ఇవి సముద్రం అడుగు భాగాన ఉంటాయి. ఈ shells లోపల మరియు బయట ఉండే ఉపరితలాల నిర్మాణం మరియు వాటి రూపం శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించింది.

లోపల ఉండే ఉపరితలం నున్నగా (smooth)గా ఉంటుంది. బయటి ఉపరితలం గాడులుగా ఉంటుంది. లోపల ఉండే mollusc శరీరం మరియు లోపలి ఉపరితలం తప్పనిసరిగా నున్నగా ఉండాలి. ఇక బయటి షెల్ అంచులు షెల్ యొక్క గట్టితనాన్ని పెంచుతాయి. ఆ విధంగా దాని బలం పెరుగుతుంది. షెల్ రూపం యొక్క పరిపూర్ణత ఆశ్చర్యపరుస్తుంది. షెల్స్‌లో ఉండే సర్పిలాకార భావనను పరిపూర్ణ రేఖాగణిత రూపంగానూ, ఆశ్చర్యకరమైన సౌందర్యంగానూ చెప్పవచ్చు.

ఇకవాటి పెరుగుదల విషయానికొస్తే, అవి లాగరిథమిక్ స్పైరల్ విధానంలో పెరుగుతాయని ఇదివరకే చెప్పుకున్నాం. ఈ చిరుజీవులకి



లాగరిథమ్స్ వరకూ ఎందుకు, చిన్న చిన్న లెక్కలే తెలియవు. మరి వాటి పెరుగుదలకు ఈ విధానమే సరియైన విధానం అని ఎలా తెలుసుకున్నాయి?

ఎంతో తెలివి/మేధస్సు లేకుండా ఇటువంటి పెరుగుదల అసాధ్యం. కాని అటువంటి వివేకం ఈ mollusc లో గాని, ప్రకృతిలో గాని లేదు.

ఇటువంటివి ఏదో అనుకోకుండా (అసంకల్పితంగా) బై ఛాన్స్ సృష్టించబడ్డాయి అని చెప్పడం అహేతుకమే అవుతుంది.

అత్యున్నతమైన వివేకం మరియు జ్ఞానం ఈ సృష్టి వెనుక ఉంది.

**"నా ప్రభువు సకల వస్తువులను (తన) జ్ఞానంతో ఆవరించి ఉన్నాడు. ఏమీ? మీరిది గ్రహించలేరా?"** (ఖుర్ఆన్ 6:80)

పైన చెప్పిన విధంగా పెరుగుదలను gnomic growth గా సర్ డార్సీ థాంప్సన్ వర్ణించారు. పెరుగుదలలో ఈ వ్యవస్థ కంటే సులభమైన దానిని ఊహించడం అసాధ్యమన్నారు. పెరుగుదలలో ఒకే విధమైన నిష్పత్తితో మార్పులేకుండా వెడల్పు కావడంలోగాని, పొడుగవడంలో గాని ఇంతకంటే సులభమైన దానిని మనం ఊహించలేము.

షెల్ స్థిరంగా పెరుగుతుంది కాని దాని ఆకారం మాత్రం చెక్కు చెదరదు.

ఇదే రకమైన మరో జీవిలో ఇంకా గొప్ప విషయం ఉంది. కాని అందరికీ సులభంగా సైన్స్ విషయాలను అర్థం అయ్యేలా చెప్పాలంటే ఎక్కువ సమయం కావాలి. స్థలాభావం వలన మరియు సమయభావం వలన కొన్ని ఉదాహరణలతోనే ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాము.

**జంతు ప్రపంచంలో** స్పైరల్ రూపంలో పెరుగుదల అనేది mollusc యొక్క shells కే పరిమితం కాదు. లేడి వంటి జంతువుల జాతులు (Antelopes), గొఱ్ఱెల, మేకల వంటి జంతువులు తమ కొమ్ముల అభివృద్ధిని గోల్డెన్ రేషియో ఆధారంగా పూర్తిచేసుకుంటాయి.



### వినికిడి మరియు బేలన్స్ అవయంలో గోల్డెన్ రేషియో

మన శరీరాన్ని బాలన్స్ చేసేది కూడా చెవిలోనే ఉంటుంది. మానవుని లోపలి చెవిలో ఉండే cochlea (లోపలి చెవిలో ఉండే సర్పాలాకారపు రంధ్రం) ధ్వని ప్రకంపనలను మెదడుకు చేరవేస్తుంది. ఈ ఎముక నిర్మాణం ద్రవంతో నిండి ఉండి లాగరిథమిక్ స్పైరల్ ఆకారాన్ని కలిగి ఉంటుంది. ఆ ఆకారం కూడా గోల్డెన్ రేషియో ప్రకారంగానే ఉంటుంది.

### సూక్ష్మజీవుల ప్రపంచంలో కూడా గోల్డెన్ రేషియో

రేఖాగణిత ఆకారాలు కేవలం త్రిభుజాలు, చతురస్రాలు, pentagons లేక hexagons కు మాత్రమే పరిమితం కాదు. ఈ ఆకారాలన్నీ రకరకాలుగా కలిసి కొత్త కొత్త త్రీ-డి రేఖాగణిత ఆకారాలను ఉత్పత్తి చేస్తాయి. అటువంటి వాటిలో మనందరికీ సులభంగా అర్థమయ్యే ఆకారాలు ఘనం (cube - ఉదా:ఐస్ క్యూబ్), పిరమిడ్ మొదలైనవి.

ఇటువంటి త్రీ-డి ఆకారాలలో ఇంకా టెట్రాహెడ్రన్, ఆక్టాహెడ్రన్, dodecahedron, isocahedron మొ॥వి ఉన్నాయి. మన నిత్య జీవితంలో వాటి పేర్లు కూడా మనకు వినబడవు. Dodecahedron 12 పెంటాగోనల్ ముఖాలను కలిగి ఉంటుంది. Isocahedron 20 త్రిభుజాలను కలిగి ఉంటుంది. ఈ ఆకారాలు గణితపరంగా ఒకదాని నుండి మరొకదానికి రూపాంతరం చెందుతాయి. మరియు జరిగే ఈ రూపాంతరంలో రేషియోలు గోల్డెన్ రేషియోతో సంబంధం కలిగి ఉంటాయి.

గోల్డెన్ రేషియో కలిగి ఉండే త్రీ-డి రూపాలు సూక్ష్మజీవులలో బహుళ వ్యాప్తిలో ఉంటాయి. చాలా వైరస్‌లు isocahedron ఆకారంలో ఉంటాయి. వాటిల్లో బాగా తెలిసిన వైరస్ పేరు Adeno వైరస్. అడెనో వైరస్ యొక్క ప్రోటీన్ పై పొర 252 ప్రోటీన్ సబ్‌యూనిట్లను కలిగి ఉంటుంది. Isocahedron మూలల (corners)లో 12 సబ్ యూనిట్లు పెంటాగోనల్ పట్టకాల రూపంలో ఉంటాయి. రాడ్ వంటి నిర్మాణాలు ఈ మూలల నుండి వెలుపలికి పొడుచుకుని వచ్చి ఉంటాయి.

1950లలో లండన్‌లో ఆరోన్ క్లగ్ మరియు డోనాల్డ్ కాస్పర్ అనే శాస్త్రవేత్తలు గోల్డెన్ రేషియో కలిగియున్న ఆకారాలను వైరస్‌లు కలిగి ఉన్నాయని కనుగొన్నారు. ఈ రేషియోను కలిగి ఉన్నట్లు వారు ముందుగా తెలుసుకున్న వైరస్ - 'పోలియో వైరస్'. రైనో 14 వైరస్ పోలియో వైరస్ వంటి ఆకారాన్ని కలిగి ఉంటుంది.


గోల్డెన్ రేషియోపై ఆధారపడిన ఆకారాలను వైరస్‌లు ఎందుకు కలిగి ఉంటాయి? ఈ ఆకారాలను కనుగొన్న క్లగ్ సైంటిఫిక్‌గా చాలా వివరాలను తెలియజేశారు. వాటిని ఇక్కడ అందించడం లేదు.


ఏ విధంగానూ క్లిష్టంకాని మరియు అతి సూక్ష్మ జీవులైన వైరస్‌లలో సైతం వివేకం గల డిజైన్‌ను మరియు సున్నితమైన ప్రణాళికను శాస్త్రవేత్తలు గమనించారు. అంతేకాదు వాటి నిర్మాణం అప్పటివరకూ ప్రఖ్యాతి నొందిన ఆర్కిటెక్టుల నిర్మాణాల కంటే ఎంతో ఉన్నతంగా ఉందని చెప్పారు.

### డి.ఎన్.ఏ. (DNA)లో గోల్డెన్ రేషియో :

జీవుల భౌతిక అవయవాల వివరాలను కలిగి ఉండే పరమాణువు కూడా గోల్డెన్ రేషియోపై ఆధారపడిన రూపాన్ని కలిగి ఉంటుంది. డి.ఎన్.ఏ. (DNA) పరమాణువు జీవానికి సంబంధించిన ప్రోగ్రామ్. ఇది గోల్డెన్ రేషియోపైనే ఆధారపడింది.

డి.ఎన్.ఏ.(DNA) ఒకదానితో ఒకటి పేనబడి, ఒక దానితో మరొకటి 90 డిగ్రీల కోణం చేస్తూ ఉండే రెండు హెలిక్స్(helixes)లను కలిగి ఉంటుంది. హెలిక్స్ గడియారపు స్ప్రింగ్‌లా ఉంటుంది. వలయంలోని ఒక్కొక్క helix పొడవు 34 angstrom యూనిట్లు కలిగి ఉంటే, దాని వెడల్పు 21 angstrom యూనిట్లు కలిగి ఉంటుంది. (ఒక angstrom యూనిట్ అంటే, ఒక మిల్లీమీటర్ (1 mm)ని కోటి భాగాలుగా చేస్తే, ఒక్కొక్క భాగం ఎంత సూక్ష్మంగా ఉంటుందో ఆ ఒక్కభాగాన్నే angstrom యూనిట్ అంటారు.) Helix యొక్క ఈ వెడల్పు మరియు పొడవులు 21 మరియు 34. ఇవి సిబోనక్సి సంఖ్యలే. వీటి రేషియో గోల్డెన్ రేషియో.




## అంతరిక్షంలో గోల్డెన్ రేషియో

మన విశ్వంలో ఎన్నో సర్పిలాకార గెలాక్సీలు (spiral galaxies) ఉన్నాయి. వాటి నిర్మాణాలు కూడా గోల్డెన్ రేషియోలను కలిగి ఉన్నాయి. ఇంకా ఈ విషయంపై ఎన్నో వివరాలు ఉన్నాయి. కాని అవి పూర్తిగా సైంటిఫిక్‌గా ఉన్నాయి. ఒక స్థాయి సైన్స్ విద్యార్థులకే అవి అర్థమౌతాయి. అందరికీ అర్థమయ్యేలా తెలుగులో వాటిని అందించాలంటే చాలా రోజులు పడుతుంది. మాపై విపరీతమైన పనిఒత్తిడి పెరుగుతుంది. అయినప్పటికీ ఇప్పటి వరకూ పైన తెలిసిన విషయాలు సరిపోతాయనే భావిస్తున్నాము.



**అతి సూక్ష్మమైన వైరస్ నుండి అతి పెద్దదైన గెలాక్సీ వరకూ వాటి తయారీలో, వాటి ఆకృతిలో సర్వ సాధారణమైన ఓ నియమం ఉంది!**

సకల లోకాలను మరియు వాటి మధ్యలో ఉండే సమస్తాన్నీ సృష్టించిన ఒకే ఒక్క ఆరాధ్యుడైన అల్లాహుతాలా తన సృష్టిలో ఒకే విధమైనటువంటి ఓ నిర్మాణ ధర్మాన్ని ఉంచారా!

ఇప్పటి వరకూ, జీవులలోనే కాదు నిర్జీవ పదార్థాలలో సయితం కామన్‌గా ఉండే ఒక ధర్మం - గోల్డెన్ రేషియో అని స్పష్టమైంది.

భవిష్యత్తులో మరెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో!

ఈ గోల్డెన్ రేషియో ద్వారా ఖుర్'ఆన్ ఆయత్ యొక్క ఖచ్చితత్వాన్ని నిరూపించ వలసిన అవసరం ఏ ముస్లిముకీ లేదు. ఖుర్'ఆన్ ఆయత్‌లు అల్లాహ్ అవతరింపజేసినవి. అవే సత్యం. ఆ విషయంలో ఎటువంటి సందేహం లేదు.

సృష్టిలో మన కంటికి ఇంపుగా కనిపించే ఆకృతులలో ఉండే గోల్డెన్ రేషియో పాఠకులను ఆహ్లాదపరచి ఉంటుందని భావిస్తున్నాము. ఇటువంటివి చెప్పి ఇస్లామ్‌వైపు పిలవడానికి ప్రయత్నించకండి. వీటిని కేవలం విశ్వాసుల హృదయాలను ఆహ్లాదపరచడానికి మరియు ఇంటర్‌నెట్ విషయాలలో జాగ్రత్తపడటానికి మాత్రమే ఇస్తున్నాము.

**మరికొన్ని ఆసక్తికరమైన విషయాలను ఇన్షాఅల్లాహ్ వచ్చే సంచికలో అందిస్తాము.**

**అల్లాహ్‌కు**
**ప్రతీ స్త్రీ తన గర్భంలో దాల్చేది**
**మరియు గర్భకాలపు హెచ్చుతగ్గులు కూడా**
**బాగా తెలుసు.**
**ప్రతిదానికి ఆయన దగ్గర**
**ఒక పరిమాణం ఉంది.**
(ఖుర్'ఆన్ 13:8)

# జ్ఞానం - అజ్ఞానం

ఓ మేధావి వెళ్ళగక్కిన విద్వేషంపై విశ్లేషణ

⑥

ఈ మధ్యనే ఓ తెలుగు దినపత్రికలో 'మేధోమథనం' శీర్షికలో 'ఒసామా వాదం సశేషం' అనే వ్యాసం చూడటం జరిగింది. ఆ వ్యాసకర్త పేరు 'జాహ్నవి'.

సాధారణంగా మేధోమథనం జరిగితే, నిజం బయటకు రావాలి. కాని ఇక్కడ 'విషం' బయటకు వచ్చింది. కాబట్టి ఇది మేథస్సు గలవారి మథనమో లేక మరెటువంటి మథనమో పాఠకులే అర్థం చేసుకోవాలి.

వ్యాసకర్తకు ఇస్లామ్‌పై కనీస అవగాహన లేదని, ఖుర్'ఆన్ గ్రంథాన్ని ఏనాడూ చూసి ఉండరని, ఒకవేళ చూసినా చదివి ఉండరని ఆ వ్యాసంలోని భావజాలమే తెలియజేస్తుంది.

**వ్యాసకర్త వెళ్ళగక్కిన విద్వేషం :**

> **"వేల సంవత్సరాల క్రితం రాసిన మతగ్రంథాల ఆధారంగా వ్యక్తి స్వేచ్ఛను హరించి, సమాజాన్ని మెడలు వంచి నడిపించాలని కోరుకునేవారు కొందరు. అహేతుకం, అశాస్త్రీయం అని తెలినా, తెలిసినా, కొన్ని వందల సంవత్సరాల క్రితం వ్రాసిన సోషలిస్టు పవిత్ర గ్రంథాల ఆధారంగా కార్మిక వర్గం పేరిట నియంతృత్వాన్ని నడపాలని కోరుకునేవారు మరికొందరు. ఇద్దరూ అధర్మవాదులే, ఇద్దరికీ ఆదర్శం నియంతృత్వమే. ఇద్దరూ వ్యక్తి స్వేచ్ఛకు, వ్యక్తి వికాసానికి శాశ్వత శత్రువులు." - జాహ్నవి**

> **"అత్యంత ఛాందస భావాలుండే వాటికన్ కూడా మారింది. మనిషి ఏ మతాన్ని అనుసరించయినా, భగవంతుణ్ణి దర్శించవచ్చు, చేరవచ్చు అని అధికారికంగా ప్రకటించింది. కానీ, ఇస్లామ్ మతంలో ఆ స్థాయిలో ఇంకా ఆధునికత రాలేదు." - జాహ్నవి**

పై భావజాలం వ్యాసకర్తకు ముస్లిమ్ నాయకులపై మరియు కమ్యూనిస్ట్ నాయకులపైనున్న వ్యతిరేకతను మరియు పాశ్చాత్యదేశాలపైనున్న అపారమైన ప్రేమను ప్రతిబింబిస్తుంది. బ్రిటిష్‌వాడు మన దేశాన్ని వదిలి చాలా కాలమే అయింది. కాని మీడియా మాత్రం ఇంకా ఆ బానిసత్వం నుండి బయటపడలేదు. ఈ వ్యాసకర్తల వంటి వారెందరో తెల్లోడు ఏది చెబితే అదే నిజమని నేటికీ మూర్ఖంగా నమ్ముతున్నారుగాని నిజాన్ని తెలుసు కోవడానికి ప్రయత్నించడం లేదు.

వాటికన్ మారిందట. ఏ మతాన్ని అయినా అనుసరించ వచ్చునట. అదే నిజమైతే పాశ్చాత్య దేశాల నుండి మత ప్రచారం కోసం కోట్లాది రూపాయలు మనదేశంలోకి పంపింగ్ ఎందుకు జరుగుతున్నట్లో?

దీనిని బట్టి వ్యాసకర్తగారు ఏ మతధర్మం వారికి కొమ్ము కాస్తున్నారో స్పష్టంగానే అర్థమౌతుంది. **మీకు ఇష్టమైన మతం గురించి గొప్పగా చెప్పుకోండి. మీకిష్టమైన దేశాల గురించి గొప్పలు చెప్పుకోండి.** అతిశయోక్తులతో పద్యాలు వ్రాసుకోండి. ఎవరూ అభ్యంతరం చెప్పరు. కాని నిజం తెలుసుకోకుండా విద్వేషాన్ని కక్కడం అనేది సంస్కారం అనిపించుకోదు.

**మరో ఆరోపణ :**

> **"18వ శతాబ్దంలో అవే ఆలోచనలను తీవ్రమైన కార్యరూపంలోకి తెచ్చిన వ్యక్తి ముల్లా అల్-వహాబ్. ఇప్పటి సౌదీ రాజుల పూర్వీకులు, అల్-వహాబ్ కలిసి వహాబి ఉద్యమం లేవనెత్తారు. అనేక దండ యాత్రలు, అపార రక్తపాతం జరిగాక అరబ్బీ ఎడారుల్లో ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేశారు" - జాహ్నవి**

> **"మధ్య యుగాల్లో ఈ రకమైన మతమౌఢ్యం క్రిస్టియన్లలోనూ ఉండేది" - జాహ్నవి**

పై స్టేట్‌మెంట్స్ చూసి వ్యాసకర్తకు చరిత్రపై చాలా అవగాహన ఉందని పొరపాటు పడే అవకాశం ఉంది. వ్యాసకర్తగారికి 'హిట్లర్' గురించి తెలుసుంటే బావుండేది. కాని ఈ వ్యాసకర్తకు ఎవరో చెబితే వ్రాయడం తెలుసుగాని, చరిత్రను అధ్యయనం చేయగల మేథస్సు లేదని వారి భావజాలమే స్పష్టంగా తెలియజేస్తుంది. ఇటువంటి వారిని మనమే ఎడ్యుకేట్ చేయాలి.

"**హిట్లర్ దాదాపు 60 లక్షల మంది యూదులను ఊచకోత కోసాడు.** అతని మతధర్మం ఏమిటి? ఎందుకు వారిని అంత కిరాతకంగా చంపాడు. **అతనేమీ వహాబీ ఉద్యమంలో సభ్యుడు కాదే! ఖుర్'ఆన్ గ్రంథాన్ని అనుసరించే వ్యక్తి కూడా కాదు.** అంతేకాకుండా, ఇంత పెద్ద సంఖ్యలో అతి ఘోరంగా రాక్షసంగా ప్రజలను చంపిన నాయకుడు ప్రపంచంలో మరొకరు లేరు. ఈయన ఏ శతాబ్దం వాడో తెలుసా?

ఆ రాక్షసుడు 20వ శతాబ్దం మధ్య భాగంలో చనిపోయాడు. అంతేగాని ఏ మధ్యయుగ కాలంవాడో కాదు. మరి ఇతని మతధర్మం 20వ శతాబ్దంలో కూడా ఈయనకు ఆ ఆధునికత, మానవత్వాన్ని నేర్పలేక పోయిందా? లేక **అతను నేర్చుకున్న ఆధునికతే అతని చేత ఈ క్రూరకృత్యాన్ని చేయించిందా?**"

ఒసామా బిన్ లాడెన్ వంటి వాళ్ళు ఇంత గొప్ప రాక్షసునితో పోటీ పడగలరా? ఇటువంటి విషయంలో హిట్లర్‌తో పోటీ పడగాల వాడెవడు? కొంతవరకూ అమెరికా అధ్యక్షుడు పోటీపడటం జరిగింది. అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌గారు దాదాపు 15 లక్షలమంది ముస్లిములను చంపి, హిట్లర్ రికార్డ్‌లో 4వ వంతుకు చేరుకున్నాడు. మరో 10 సంవత్సరాలు ఇతను గనుక అమెరికాను పాలిస్తే హిట్లర్ రికార్డును బద్దలు కొట్టుండేవాడేమో! ఒసామా బిన్ లాడెన్ ఎంతమందిని చంపించాడో ఎవరికీ తెలియదు. ఎటువంటి సాక్ష్యాలూ లేవు. ట్విన్ టవర్స్ కూల్చివేతలో ఒసామా బిన్ లాడెన్‌ను కనీసం అనుమానితుడిగా కూడా అమెరికా వారి FBI పేర్కొనలేదు. అతడు ఎటువంటి వాడో మాకు తెలియదు. మీడియా వారికీ తెలియదు. అమెరికా వాడు ఏది చెబితే అదే వ్రాస్తారు వారు.

**వ్యాసకర్త దృష్టిలో లక్షల సంఖ్యలో ప్రజలను రాక్షసంగా చంపితేనే ఆధునిక భావాలున్న నాయకుడుగా భావిస్తారేమో!**

వ్యాసకర్త వ్యక్తిగత అభిప్రాయాన్ని బట్టి, మధ్య యుగాల్లో క్రిస్టియన్లకు మత మౌఢ్యం ఉండేదట. అంటే ఇప్పుడు వారికి మతమౌఢ్యం లేదని

వ్యాసకర్త జాహ్నవిగారు తేల్చి చెప్పారు. ఇస్లామ్ మతంలో ఆధునికత రాలేదట. అంటే వ్యాసకర్తకు ముస్లిములు మాత్రమే మతమౌఢ్యులుగా కనిపిస్తున్నారు. ఈ వ్యాసాన్ని చదివితే బహుశా వ్యాసకర్తకున్న మౌఢ్యం తొలగిపోతుందని ఆశిస్తున్నాము. **క్రిస్టియన్ల గురించి మేము కామెంట్ చేయదలచుకోలేదు. ఆ అవసరం మాకెంత మాత్రమూ లేదు.**

ఏ మధ్యయుగం గురించి అయితే వ్యాసకర్త మాట్లాడారో, ఆ యుగం **ముస్లిముల స్వర్ణయుగం.** ప్రపంచానికి తొలి సైంటిస్ట్ అయిన 'ఇబ్నె అల్-హైతమ్'ను అదించిన యుగం అది. అల్-జబర్ వల్ ముఖాబలా పుస్తకాన్ని వ్రాసి, ఆల్జీబ్రాని ప్రపంచానికి అందించిన అల్క్వారిజ్మి వంటి ముస్లిమ్ శాస్త్రవేత్త పుట్టిన యుగమది. ప్రపంచంలో తొలి యూనివర్శిటీలను ముస్లిములు ప్రారంభించినది ఆ యుగంలోనే.

నేటి ఆధునిక సైన్స్‌కు పునాదులు వేసిన ముస్లిమ్ శాస్త్రవేత్తలు ఆ యుగంలోనే పుట్టారు. యూరప్ మాత్రమే కాకుండా ప్రపంచపు నలు మూలల నుండి విద్యను నేర్చుకోవడానికి ముస్లిమ్ దేశాలకు విద్యార్థులు వచ్చింది ఆ యుగంలోనే.

ఖుర్'ఆన్ మరియు హదీస్ గ్రంథాలతో ఎంతో ప్రభావితమై, విద్యలో అత్యున్నత స్థాయికి ముస్లిములు చేరుకున్న యుగమదే! ముస్లిమ్ శాస్త్రవేత్తల పేర్లను లాటిన్ భాషలోకి మార్చి, ముస్లిమ్‌ల గుర్తింపును మిగతా ప్రపంచం తెలుసు కోకుండా చేసింది యూరోపియన్లే! మెడిసిన్, మెకానికల్ ఇంజినీరింగ్, సైకాలజీ మొ॥న ఎన్నో రంగాలకు ఆదర్శం వారే! నేడు మనం చదివే ఎన్నో సబ్జక్టులకు పితామహులు కూడా ముస్లిమ్ శాస్త్రవేత్తలే!

యూరోపియన్లకు మరియు ఇతర ప్రపంచానికి అంధకార యుగమైన ఆ కాలమే ముస్లిములకు స్వర్ణయుగం.

**ముస్లిములు ఆ స్థాయికి చేరడానికి కారణం కేవలం ఖుర్'ఆన్ మరియు హదీసులే!** కాని వాస్తవానికి భిన్నంగా వీటిని వ్యక్తి స్వేచ్ఛకు, వ్యక్తి వికాసానికి అవరోధాలుగా వ్యాసకర్త ఆరోపించారు. అదే గనుక నిజమైతే ముస్లిములకది స్వర్ణయుగం ఎందుకవుతుంది?

> ఏదైనా ఊరిలో ఓ సంఘటన జరిగితే, దానిని న్యూస్ పేపర్‌కు రిపోర్ట్ చేసే విలేఖరికి తెలుగు చదవడం మరియు వ్రాయడం వస్తే సరిపోవచ్చేమో! కాని ఒక విషయాన్ని విశ్లేషించి వ్రాసేవారికి ఆ విషయంపై కనీస జ్ఞానం ఉండాలి. సరిపడా అనుభవం కూడా ఉండాలి. 'ఒసామా బిన్ లాడెన్' ఉదంతాన్ని తీసుకుని 'జాహ్నవి'గారు ఇస్లామ్‌పై విషం కక్కితే, అదే విషయంపై **'సాక్షి'** దినపత్రికలో **ఎబికె ప్రసాద్‌గారు** ఎంత చక్కగా విశ్లేషించారో చూడండి.

**ఇద్దరికీ ఆదర్శం నియంతృత్వమే. ఇద్దరూ వ్యక్తి స్వేచ్ఛకు, వ్యక్తి వికాసానికి శాశ్వత శత్రువులు"**

ముస్లిమ్ పాలకులకు ఆదర్శం నియంతృత్వమని వ్యాసకర్తగారు సెలవిచ్చారు. మరి మహాత్మగాంధీగారు ఏమి చెప్పారో చూడండి. **మహాత్మగాంధీ నియంతృత్వాన్ని కోరుకున్నారా? లేక ప్రజాస్వామ్యాన్నా?** ఆయన ఎవరిని ఆదర్శంగా తీసుకున్నారు?

ఇస్లామ్ ప్రకారంగా పరిపాలించే నాయకుడిని 'ఖలీఫా' అంటారు. రెండవ ఖలీఫా అయిన 'ఉమర్'(రజి)వారి పరిపాలన అసలైన ప్రజాస్వామ్యం ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపింది. మహాత్మ గాంధీగారు 'ఉమర్'(రజి) ఖలీఫా వంటి ఒక నాయకుడు మన దేశంలో ఉంటే మన దేశానికి నిజమైన ప్రజాస్వామ్యం వస్తుందని అన్నారంటే, ఇస్లామ్ ప్రభుత్వం నియంతృత్వ ప్రభుత్వమా? నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమా?

> మహాత్మగాంధీగారు ఏ శతాబ్దానికి చెందినవారు? ఇస్లామ్ ఖలీఫా వ్యవస్థే నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ అని 20వ శతాబ్దంలోనే ఆయన చెప్పారంటే, ఆధునికతను కలిగి ఉన్నది కేవలం ఇస్లామ్ మాత్రమే! ఇస్లామ్ ఎప్పటికీ ఆధునికమైనదే! దానిని మార్చవలసిన అవసరం లేదు. 'జాహ్నవి'వంటి వారి మైండ్‌సెట్ మారాలి.

ఇస్లామ్‌పై ఎంతో విద్వేషాన్ని కక్కిన జాహ్నవిగారు క్రింది ఖుర్'ఆన్ వాక్యం చదివి ఉంటే, తను వ్రాసిన వ్రాతలకు పశ్చాత్తాప పడి ఉండేవారేమో!

**"ఓ మానవులారా! నిశ్చయంగా మేము మిమ్మల్ని ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ నుండి పుట్టించాము మరియు మీరు ఒకరినొకరు గుర్తించుకోవడానికి మిమ్మల్ని జాతులుగా మరియు తెగలుగా చేశాము. నిశ్చయంగా, మీలో ఎక్కువ దైవభీతి గలవాడే, అల్లాహ్ దగ్గర ఎక్కువ గౌరవం గలవాడు. నిశ్చయంగా, అల్లాహ్ సర్వజ్ఞుడు, సర్వం తెలిసినవాడు."** (ఖుర్'ఆన్ 49:13)

మానవులంతా ఒకే జంట నుండే ఉద్భవించారని మరియు వారి మధ్య ఆధిక్యతను నిర్ణయించేది కేవలం దైవభీతి మాత్రమే గాని, వారి కులం, తెగ, రంగు మొ॥న వాటిపై కాదు. **మానవులంతా ఒకే కుటుంబానికి చెందిన వారని ఖుర్'ఆన్ బోధిస్తుంది.** బహుశా ఇది మీకు మౌఢ్యంగా అనిపించవచ్చు.

ముహమ్మద్(స)వారి సహచరులలో ఒకరైన బిలాల్(రజి)వారు నీగ్రో జాతికి చెందినవారు. ఆయన బానిసగా ఉండేవారు. ఇస్లామ్ స్వీకరించినందుకు గాను ఆయన చాలా హింసించబడ్డారు. ఆయనకు స్వేచ్ఛ లభించేలా చేశారు ముహమ్మద్(స).

ముహమ్మద్(స)వారు ఆ తరువాత ఆయనకు ఎంత ఉన్నత స్థానాన్ని ఇచ్చారో చరిత్ర తెలుసుకున్న వారికే అర్థమౌతుంది.

ఆనాటి 'విగ్రహాలను ఆరాధించే అరబ్బులు' ఎంతో పవిత్రంగా భావించే కాబా మస్జిద్‌పైకి ఈ నీగ్రో జాతి పేద ముస్లిమ్ వ్యక్తి ఎక్కి నిలుచోవడాన్ని భరించలేక పోయారు. ముహమ్మద్(స)వారి ఆదేశం మేరకు ఆయన కాబా మస్జిద్ పైకి ఎక్కి పిలుపునిచ్చారు.

ఆయన చాలా పేదవాడు. నీగ్రోజాతి వ్యక్తి. అందగాడు కాదు. అయినా సరే ఆయనని అల్లుడుగా చేసుకోవడానికి సంపన్న, ఉన్నత అరబ్బు కుటుంబాలు పోటీ పడ్డాయంటే, ధర్మపరాయణుడికి ఇస్లామ్ ఇచ్చిన విలువ ఏమిటో తెలుస్తుంది. **సమానత్వం అనేది మాటలలోనే**

**కాదు ఆచరణలో నూటికి నూరు శాతం చూపిన ధర్మం కేవలం ఇస్లామ్ మాత్రమే.**

కులాల పేరుతో ఈ ఆధునిక యుగంలో ఎంతటి మారణకాండకు పాల్పడుతున్నారో, ఎంత అవినీతికి పాల్పడుతున్నారో, ఈ దేశంలోనే పుట్టిన ఆధునిక 'జాహ్నవి'గారికి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

'జాహ్నవి'గారికి ఎంతో పసందైన అమెరికాలో నల్లజాతీయులని ఎంత ఘోరంగా హింసించారో చరిత్రను తిరగేయండి తెలుస్తుంది. సజీవంగా వారిని ఎలా తగలబెట్టారో కూడా తెలుసుకోండి. ఈ అకృత్యాలు ఏ మధ్యయుగంలోనో జరగలేదు. దాదాపు ఇప్పటికి ఓ శతాబ్దానికి ముందే జరిగాయి. ఆధునికత గురించి మాట్లాడే మీకు గుంటనామో జైలులో ఖైదీలతో అమెరికా ఎంత కిరాతకంగా ప్రవర్తిస్తుందో తెలుసా?

చాలాకాలం క్రితం నల్లజాతీయులైన ఖైదీలకు సుఖవ్యాధులను శరీరంలోకి ఎక్కించి పరిశోధనలు చేసి, వారికి ట్రీట్‌మెంట్ చేయకుండా వదిలేసినందుకు ఈ మధ్యనే అమెరికా క్షమాపణ చెప్పిన విషయం న్యూస్ పేపర్లలో కూడా వచ్చింది. బహుశా జాహ్నవిగారి వంటి మేధావుల బుర్రలకు అది అర్థమై ఉండదు.

> నల్లజాతీయులకు ఇస్లామ్ అత్యున్నత స్థాయిని 1400 సంవత్సరాల క్రితమే ఇచ్చింది. హృదయపూర్వకంగా నల్లజాతీయులకు విలువ ఇచ్చేది ప్రపంచంలో కేవలం ఇస్లామ్ మాత్రమేనని తెలుసుకోండి.

**మానవత్వానికి శాశ్వత శత్రువులు** పాశ్చాత్య దేశాలయితే, అందులో ప్రముఖమైనది అమెరికా. అంతేగాని ఖుర్ఆన్ కాదు.

## "భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉండదు"

జాహ్నవిగారి వంటి మేధావి ఎటువంటి ఆటంకం లేకుండా ఒంటరిగా ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్ళి, "మీరు చేసేది పొరపాటు అని నిలదీసి అడగగలరా?". ప్రజాపాలకుడిని ప్రజలు అడగవచ్చు. కాని ముఖ్యమంత్రిని కాదు కదా, కనీసం ఎమ్.ఎల్.ఏ. దగ్గరికెళ్ళి ధైర్యంగా నిలదీసి ఇటువంటివారు అడగలేరు. అటువంటిది ఓ సామాన్య కూలివాడు వెళ్ళి ఎలా అడగగలుగుతాడు?

కాని ఇస్లామ్ చూపిన ప్రజాస్వామ్యం అటువంటిది కాదు. ఏ ఖలీఫా గురించి మహాత్మగాంధీ ప్రసంశించారో, ఆ ఖలీఫాగారిని ఓ ముసలావిడ ఓ విషయంపై నిలదీసి ప్రశ్నించారు. అటువంటి స్వేచ్ఛ ఇస్లామ్ 1400 సంవత్సరాల క్రితమే ఇచ్చింది. 1400 సంవత్సరాల క్రితం అవతరించిన ఖుర్ఆన్ గ్రంథం నేటి ఆధునికులకే కాదు, రాబోయే తరాలకు కూడా ఆదర్శ జీవితాన్ని బోధిస్తుంది.

**ప్రతీ దినపత్రిక మేనేజ్‌మెంట్‌కు ఒక అజెండా ఉంటుంది. దాని ప్రకారమే వార్తలను వండి వారుస్తారు. ఇది బహిరంగ రహస్యమే! మీ పత్రికా మేనేజ్‌మెంట్‌కి వ్యతిరేకంగా ఉండే ఏదైనా ఒక వార్తపై నిజాయితీగా మీ భావాన్ని వ్యక్తీకరించ డానికి ప్రయత్నించి చూడండి. కహానీలు చెప్పడం కాదు.**

జాహ్నవిగారికి విని తట్టుకోగలనన్న ధైర్యముంటే, నిలదీసి అడిగే స్వేచ్ఛనిచ్చిన ఆ ఖలీఫా గురించి ప్రజలకు వివరంగా చెప్పి, వారి అభిప్రాయాన్ని కోరాలి. అప్పుడు వారే చెబుతారు, 'మారవలసింది ఇస్లామ్ కాదని', ఇస్లామ్ ప్రకారంగా మన పద్ధతులు మార్చుకోవాలని. వ్యాసకర్తకు జ్ఞానోదయం కావచ్చు.

## "వడ్డీ వసూలు చేయడం ఖురాన్‌కు విరుద్ధం"

ఇదే విషయాన్ని రోడ్డు ప్రక్కన ఫైనాన్స్‌కు డబ్బు తీసుకుని వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు చెప్పండి. వడ్డీకి తెచ్చుకుని అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు ప్రయత్నించేవారికి చెప్పండి. అప్పుడు వారే మీకు సమాధానమిస్తారు ఖుర్ఆన్ మాత్రమే కరెక్ట్‌గా చెప్పిందని.

వడ్డీకి కాకుండా చేబదులుగా గాని, లేదా ఉచితంగా గాని తోటివాడికి సహాయం చేయమని బోధించిన ముహమ్మద్(స)వారి బోధనలు జాహ్నవి వంటి మేధావులకు మూఢంగా కనిపించాయి. **అవును మరి, పాశ్చాత్య పైశాచిక విధానాలు గొప్పగా కనిపించేవారికి మానవత్వపు విలువలు మూఢంగా కాక మరెలా కనిపిస్తాయి?**

## "బురఖా ధరించడం మంచిదో, కాదో వేసుకోకుండా ఉండే స్వేచ్ఛ ఏ స్త్రీకి ఉండదు. స్త్రీలు ఒంటరిగా ఎక్కడికీ వెళ్ళకూడదు".

పేపర్లలో తమకు ఇష్టం వచ్చినట్లు వ్రాయగలిగే 'జాహ్నవి'వంటి మేధావులు టి.వి.లు చూడకుండా ఉంటారా? టి.వి.లో న్యూస్ చదివే లేడీ యాంకర్‌గారు ఓ కోటు ధరించి న్యూస్ చదువుతారు. కోట్ లేకపోతే న్యూస్ చదవలేరా? తన ఇష్టప్రకారం డ్రెస్ చేసుకునే స్వేచ్ఛ యాంకర్‌కు లేదు. ఒక లేడీ పోలీసాఫీసర్ కాకీ డ్రెస్ వేసుకోవాలి. స్కూలుకు వెళ్ళే విద్యార్థులకు సివిల్ డ్రెస్ వేసుకునే స్వేచ్ఛ లేదు. వారికి ఇష్టమైన డ్రెస్ కాకుండా స్కూల్ యూనిఫామ్ మాత్రమే వేసుకోవాలి.

ఫ్రాన్స్‌లో బురఖా వేసుకోవడాన్ని నిషేధించారు. అక్కడి ముస్లిమ్ స్త్రీలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆ దేశంలో కురచ బట్టలు, చాలీ చాలని బట్టలు, అసలు బట్టలు ఉన్నాయా లేదా అని అనుమాన పడేవిధంగా బట్టలు వేసుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఉందిగాని, **శరీరాన్ని పూర్తిగా కప్పుకోవడానికి మాత్రం స్త్రీకి స్వేచ్ఛ లేదు.**

ముస్లిమ్ దేశాలలో స్త్రీకి స్వేచ్ఛ లేదంటున్నారు. ఫ్రాన్స్‌లో ఓ స్త్రీ తనకు నచ్చిన బురఖా వేసుకోవడానికి స్వేచ్ఛను ఎందుకు కోల్పోయింది? అడిగితే సెక్యూరిటీ సమస్య అని చెబుతున్నారు. హెల్మెట్ పెట్టుకుంటే ముఖం తెలియదు కదా, అది సమస్య కాదా? మత దురభిమానంతో, ఆధునికత పేరుతో విచ్చలవిడిగా స్త్రీ, పురుషులు స్వేచ్ఛ పేరుతో కలిసి తిరగడాన్ని అభిమానించేవారికి, నిజమైన స్వేచ్ఛ అంటే ఎలా తెలుస్తుంది?

**'స్త్రీ ఎప్పుడూ ఒంటరిగా వెళ్ళకూడదు'** అని చాలా హీనంగా వ్రాసారు వ్యాసకర్త. ఏ సందర్భంలో వెళ్ళకూడదని ముహమ్మద్(స)వారు బోధించారో తెలుసా? రాత్రి, పగలు చేసే ప్రయాణంలో స్త్రీ ఒంటరిగా వెళ్ళకూడదు. ఎంతోమంది స్త్రీలు మార్కెట్లకుగాని, పొలాలకు గాని ఆయన కాలంలో వెళ్ళేవారు. ఇప్పుడూ వెళుతున్నారు.

బురఖా అయినా లేదా పైన చెప్పినట్లు తోడుగా ఎవరినైనా తీసుకు వెళ్ళడమైనా, అది స్త్రీ రక్షణ కొరకు అనేది అర్థం చేసుకోలేక పోవడం దురదృష్టకరం. **స్త్రీ శరీర సౌష్టవం పరాయి మగవాడిని ఆకర్షించకుండా ఒంటిని కప్పుకోమని చెప్పడం మీకు ఏ విధంగా చెడు అయిందో అర్థం కావడం లేదు.** వర్షాకాలం వస్తే రెయిన్ కోట్ వేసుకుంటారు. చలికాలం వస్తే స్వెట్టర్ వేసుకుంటారు.

ఎందుకు అలా వేసుకోవాలి? మంకీ టోపీ పెట్టుకుంటారు? లేదా మఫ్లర్ కట్టుకుంటారు? ఎందుకు ఇవన్నీ? ప్రకృతి వలన మనకెదురైన ఇబ్బందుల నుండి రక్షించుకోవడానికే కదా!.

బురఖా మంచిదో? కాదో? అంటున్నారు. ఈ వేసవి కాలంలో బయటకు వెళ్ళి చూడండి. ఎంతోమంది అమ్మాయిలు తమ చున్నీ ముఖానికి ఎలా చుట్టుకుంటున్నారో కనిపిస్తుంది. వారు ముస్లిములు కాదే! వారికి బయటకు వెళ్ళినప్పుడు ఇష్టమైనట్లు డ్రెస్ చేసుకునే విపరీతమైన స్వేచ్ఛ ఉంది. వేసవి ఎండ నుండి తమ శరీర సౌందర్యాన్ని కాపాడు కోవడానికే ఆ విధంగా కళ్ళు తప్ప ముఖాన్ని పూర్తిగా కప్పుకుంటున్నారు.

**మరి ముస్లిమ్ స్త్రీలకు మాత్రం సౌందర్య రక్షణ అవసరం లేదా?**

ప్రయాణంలో స్త్రీకి తోడు ఎందుకు కావాలో మీవంటి వారికి అర్థం కాకపోవడం ఆశ్చర్యం వేస్తుంది. ఢిల్లీలో జర్మనీకి చెందిన ఓ ముసలామెను రేప్ చేశారు. గోవాలో విదేశీయ వనితలను రేప్ చేయడం తరువాత చంపివేయడం గురించి వింటూనే ఉన్నాము.

ఇక్కడ ఒంటరిగానే కాదు, తోడు ఉన్నప్పటికీ భయపడుతూనే ఉన్నారు.

ఈమధ్య **మన రాష్ట్రంలో అమ్మాయిలపై యాసిడ్‌లు పోస్తున్నారు.** వారిపై యాసిడ్ పోసే హక్కు వీరికెవరిచ్చారు? గత కొన్ని సంవత్సరాలుగా పేపర్లో గమనిస్తూనే ఉన్నాము. ఆ యాసిడ్ పోసినవారు ముస్లిమ్ యువకులు కాదు. మరి ఈ అమ్మాయిలపై యాసిడ్ దాడికి ఆ యువకులను పురికొల్పిన దేమిటి?

**మీరు గొప్పగా చెప్పుకుంటున్న నేటి ఆధునికతా?** లేక ఇస్లామా?

కొన్నాళ్ళు మీ ఆధునికతను ప్రక్కనబెట్టి 'ఇస్లామ్' నేర్పిన పద్ధతిని ఆచరణలో పెట్టి చూడండి. ఏది మానవత్వంగల విధానమో మీకే అర్థమౌతుంది. **అంగాంగ ప్రదర్శన అనర్థానికి దారితీస్తుంది.**

> **"షరియత్ చట్టం అమలవుతోంది. కొరడా దెబ్బలు, వేలాదిమంది చూస్తుండగా, కాళ్ళు, చేతులు, తలలు నరకడాలు ఇప్పటికీ అమలవుతున్నాయి. ఒసామా కోరుకున్న సమాజ స్వభావం ఇంకా వందల రెట్లు భయంకరమైనది. అటువంటి సమాజంలో వ్యక్తి స్వేచ్ఛకు చోటులేదు."**

షరియత్ అంటే ఏమిటో కూడా జాహ్నవిగారికి కనీస అవగాహన లేదని స్పష్టం అవుతుంది. **బుర్రకు ఎలా తోస్తే అలా వ్రాసేవారికి కౌన్సిలింగ్ చాలా అవసరం.** కాళ్ళు, చేతులు నరికేస్తున్నారట!

మనదేశంలో మంత్రివర్యులు 2జి స్కామ్‌లు, నకిలీ స్టాంప్‌లు వంటి ఎన్నో కుంభకోణాలకు పడిగడుతున్నారు. మంత్రిగారు చేస్తున్నారు కాబట్టి ఇది ఈ దేశ చట్టప్రకారంగా జరుగుతుందని మనం భావించాలేమో! ఐ.ఏ.ఎస్.లు, ఇంకా ఎందరో అధికారులు చేసే అవినీతి అంతా కూడా చట్ట ప్రకారమే జరుగుతుంది అనుకోవాలేమో! ఎందుకంటే మనకు చట్టం గురించి తెలియదు కాబట్టి.

జరిగిన దొంగతనం స్థాయిని బట్టి, దొంగకు ఇస్లామ్‌లో హస్త ఖండన శిక్ష ఉంది. కాని ఈ కాళ్ళు నరకడం ఏమిటో మరి, బహుశా జాహ్నవిగారి బుర్ర నుండి పుట్టిన కొత్త శిక్ష అయివుంటుంది.

**"వ్యక్తి స్వేచ్ఛ"** లేదట. దొంగకు స్వేచ్ఛ నివ్వాలి దొంగతనం చేసుకోవడానికి. రేప్ చేసుకోవడానికి కామాంధుడికి స్వేచ్ఛ నివ్వాలి. వరకట్నం తేలేదని, కిరోసిన్ పోసి తగలెట్టడానికి వరుడికి స్వేచ్ఛ నివ్వాలి. మన రాష్ట్రంలో 'వైష్ణవి'వంటి బేబీలను కొలిమిలో వేసి కాల్చడానికి స్వేచ్ఛ నివ్వాలి. చెప్పండి, ఇదేనా వ్యక్తి స్వేచ్ఛ అంటే?

వైష్ణవి కాలిపోయి సంవత్సరం అయింది. దోషులకు శిక్ష విధించారా? అసలు దోషులెవరో ప్రజలకు నిరూపించి చూపారా? లేదు. కారణం ఇది ఆధునిక యుగం. డబ్బు కోసం మానవత్వాన్ని చంపేసుకునే ఆధునిక కాలం.

ఇటువంటి దోషులను బహిరంగంగా శిక్షిస్తే, మరొకడు అటువంటి దుష్టకార్యానికి పూనుకోగలుగుతాడా?

వైష్ణవి ఉదంతం జరిగాక, ప్రజలు ఏమన్నారో విన్నారా? రేప్ చేసినవాడిని బహిరంగంగా ఉరితీయాలని, అందుకు చట్టాన్ని తీసుకురావాలని, ఇస్లామ్ అంటే గిట్టని ఓ జాతీయ ప్రతిపక్షనాయకుడు కూడా ప్రకటించినప్పటికీ, ఈ జాహ్నవిగారి వంటి మేధావుల బుర్రలకు ఈ విషయం ఎందుకు అర్థం కావడం లేదు?

బహిరంగంగా ఒకేసారి శిక్షించడం కంటే, ఎవరికీ తెలియకుండా గుంటనామో జైలులో అతి కిరాతకంగా, రాక్షసంగా హింసించడం బహుశా ఆధునికత అని జాహ్నవి గారు భావిస్తే, వారిని కనీసం కొన్ని రోజుల పాటు ఆ జైలుని సందర్శించే అవకాశాన్ని కల్పించాలి. అప్పటికైనా అటువంటి మేధావుల కళ్ళు తెరుచుకుంటాయి.

వైష్ణవి హంతకులకు మాత్రం ఏమీ కాకపోవచ్చేమో గాని కొందరిపై మాత్రం పోలీసుల లాఠీలు విరుగుతాయి, కొన్ని సందర్భాలలో లాకప్ డెత్‌లు కూడా జరుగుతాయి. ఇటువంటివి మీకు తెలియవా?

ఆధునికత గురించి మాట్లాడేవారు, ఎంతగా అబద్ధం చెబితే అంతగా విలువిస్తారు. కష్టపడి సంపాదించుకున్న వాని సొత్తును దొంగిలించే హక్కు దొంగకు ఎవరిచ్చారు? సౌదీ అరేబియాలో ఎంతమందికి చేతులు లేవో మీరు ఎప్పుడైనా వెళ్ళి చూశారా? మీరు కక్కిన విషాన్ని బట్టి చూస్తే అక్కడ సగం మందికి పైగా ఎవరికీ చేతులు, కాళ్ళు ఉండకూడదు. నమాజ్ సమయం అయినప్పుడు వారు షాపులను అలాగే వదిలేసి మస్జిద్‌లకు వెళ్ళినా దొంగతనం జరుగదు. కారణమేమిటి?

శిక్షలో కాఠిన్యం లేకపోతే, నేరాలు మరియు ఘోరాలు ఎలా తగ్గుతాయి?

సింగపూర్‌లో దొంగతనం చేస్తే ఏమి చేస్తారో తెలుసా? కొరడాతో మూడే మూడు దెబ్బలు కొడతారు. కాని ఆ తరువాత దానివలన వారు సంసారానికి పనికిరారని అంటున్నారు. నిజం అల్లాహ్‌కే తెలుసు. మీరొకసారి ఆ విషయంపై దృష్టి పెట్టండి. దొంగతనం చేసుకునే స్వేచ్ఛను వ్యక్తులకు ఇవ్వమని మీ ఆధునిక స్వేచ్ఛా సూత్రాన్ని సింగపూర్ వారికి తెలియజేయండి. కొరడాతో కొట్టడం అనాగరికమని, ఫైన్ కట్టించుకుని పంపించేయడం నాగరికమని చెప్పండి. అప్పుడు తెలుస్తుంది వారికి, అవినీతిలో ఇండియా ఎందుకు అంత అగ్రభాగాన ఉందో!

**డబ్బున్న వాడికి ఓ నీతి. పేదవానికి మరో నీతి. ఇది మీరు చెప్పే ఆధునికత!** ఇస్లామ్‌లో పేదవాడైనా, డబ్బున్న వాడైనా ఒక్కటే! ఇద్దరూ సమానమే! న్యాయానికే ఇస్లామ్‌లో విలువ ఇవ్వడం జరుగుతుంది.

- **మధ్యపానం నిషేధం** : మధ్యపానాన్ని నిషేధించిన ధర్మం ఇస్లామ్. ఖుర్‌ఆన్ మద్యపానాన్ని నిషేధించిందనే విషయాన్ని జ్ఞాని వంటి మేధావులు, తాగుబోతు భర్తలున్న స్త్రీలతో చెబితే, వారు వెంటనే ఖుర్‌ఆన్‌ను గౌరవించమని చెబుతారు.

  మన రాష్ట్రంలో సంపూర్ణ మధ్యపాన నిషేధం కోసం పెద్ద ఉద్యమమే చేశారు. మీకు గుర్తుందో లేదో? **ఎప్పుడో ఖుర్‌ఆన్ నిషేధించిన ఆ విషయాన్నే, ఇప్పుడు ఈ ఆధునిక శతాబ్దంలో నిషేధించాలని వారు ప్రయత్నించి విఫలమయ్యారు.**

---

కేవలం 23 సంవత్సరాల కాలంలో ఓ అతిపెద్ద భూభాగంలో 'మద్యం' ఖుర్‌ఆన్ ద్వారా నిషేధించబడింది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాలకు కూడా మన దేశంలో ఎందుకు అది సాధ్యపడలేదు?

---

1400 సంవత్సరాల క్రితం అవతరించబడిన ఖుర్‌ఆన్ నేటికీ అందరికీ ఆదర్శమైంది కదా! అంటే ఖుర్‌ఆన్ సర్వమానవాళికీ ఎప్పటికైనా ఆదర్శమే! ఇంత చిన్న విషయం కూడా తెలుసుకోలేనివారు మేథో మథనానికి పూనుకోవడం ఎంతవరకూ సమంజసం?

- **స్త్రీకి ఆస్తి హక్కు** : స్త్రీకి ఆస్తి హక్కు కల్పించిన తొలి ధర్మమే కాకుండా, దానిని అమలు పరచినది కూడా ఇస్లామే! ఖుర్‌ఆన్ ఆ హక్కు కల్పించింది. ఈ విషయాన్ని ఏ స్త్రీకి అయినా చెప్పి చూడండి. ఆమె వెంటనే ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ప్రశంసిస్తుంది.

- **'ఇస్లామ్' వరకట్నాలను నిషేధించింది.** స్త్రీకి మహర్‌గా కొంత నగదు ఇచ్చి పెళ్లి చేసుకోవాలి. కట్నాలు తీసుకోవడానికి లేదు. ఈ విషయాన్ని మన దేశంలోని వరకట్న బాధితులకు చెప్పి చూడండి. ఖుర్‌ఆన్ గ్రంథాన్ని ఏ విధంగా వారు గౌరవిస్తారో మీకు తెలుస్తుంది. మీకు ఏది ఆధునికమైనదో మరియు ఏది మూఢమైనదో వివరించి వారే చెబుతారు.

- **విద్య** : స్త్రీ చదువుకుంటే, ఆ చదువు సమాజమంతా వ్యాపిస్తుందని, విద్యకు అత్యంత ప్రాధాన్యతను ముహమ్మద్(స)వారు ఇచ్చారు కనుకనే, తొలి యూనివర్శిటీలను స్థాపించి ప్రపంచానికి మార్గదర్శక మయ్యారు ఆనాటి ముస్లిములు. ఎంతోమంది మహిళలు కూడా బోధించేవారు. 1400 సంవత్సరాలకు పూర్వం ముస్లిములు ప్రవేశపెట్టిన విద్యా విధానాలను మీరు ఎంతగానో ప్రేమించే అమెరికా విశ్వవిద్యాలయాల్లో కూడా నేటికీ అనుసరిస్తున్నారు. శాంతిబాట ప్రారంభ సంచికలు చదివితే వ్యాసకర్త గారి కళ్ళు కాస్తయినా తెరుచుకోవచ్చు.

- **వృద్ధాశ్రమాలు** : తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. వారిని విసుగుతో 'ఉఫ్' అని కూడా అనవద్దని ఖుర్‌ఆన్ బోధిస్తుంది. ఈ విషయాన్ని వృద్ధాశ్రమాల్లో బ్రతుకీడుస్తున్న వారికి వినిపించండి. వారే చెబుతారు మీకు ఖుర్‌ఆన్ విలువ ఏమిటో!

పొరుగువాడు ఆకలితో పస్తులుంటే, కడుపునిండా తినేవ్యక్తి అల్లాహ్‌ను విశ్వసించినవాడు కాడని ముహమ్మద్(స)వారి బోధనల ద్వారా తెలుస్తుంది. ఈ విషయాలు హదీస్ గ్రంథాలలో ఉన్నాయి. స్వార్థంతో తోటి మనిషిని దోచుకునే నేటి ఆధునికులకు, ఇటువంటి బోధనలు ఎట్లా నచ్చుతాయి? ఇది వారికి మత మౌఢ్యంగా కనిపిస్తుంది. ఆ పొరుగువాడు ఎవరైనా సరే, ఏ మతానికి చెందిన వాడైనా సరే అతనితో ఆహారాన్ని పంచుకోవాలి. మత సామరస్యాన్ని స్పష్టంగా బోధించి ఆచరించి చూపారు ముహమ్మద్(స).

ఇతర మతస్థులను చంపడాన్నే ఇస్లామ్ బోధిస్తే, అనతికాలంలోనే ప్రపంచంలోని సగభాగం ముస్లిముల వశం అయివుండేది కాదు. అంతేకాకుండా, మీరు కక్కిన విద్వేషమే నిజమైతే, ఈ పాటికి ప్రపంచంలో మనుషులే ఉండేవారు కాదు. క్రింది హదీస్ చూడండి :

> అబూహురైరా(రజి) ఉల్లేఖనం : ''ఓ రసూలుల్లాహ్! విగ్రహారాధన చేసేవారికి వ్యతిరేకంగా ప్రార్ధన చేయండి'' (అని) చెప్పడం జరిగింది. ఆయన (ముహమ్మద్-స) చెప్పారు : ''నేను (ప్రజలపై) శాపాలను అర్థించడం కొరకు పంపబడలేదు, **కారుణ్యంగా మాత్రమే పంపబడ్డాను**'' **(సహీహ్ ముస్లిమ్, నెం. 6613, పుస్తకం 45, అధ్యా. 24, సంపుటి 6)**

వాస్తవానికి స్త్రీకి స్వేచ్ఛ కల్పించింది ఇస్లామ్ మాత్రమే. స్త్రీకి అత్యంత విలువ ఇచ్చింది కూడా ఇస్లామ్ మాత్రమే.

> ఓ డ్రైవర్ కారును తప్పుగా నడిపి యాక్సిడెంట్ చేస్తే, ఆ తప్పు డ్రైవర్‌దేగాని, కారుది కాదు. ఓ ఫిజిక్స్ లెక్చరర్ అసభ్యంగా ప్రవర్తిస్తే, ఆ అసభ్యతకు కారణం ఫిజిక్స్ కాదు, ఆ వ్యక్తే. ఎవరో ఓ వ్యక్తి వంకతో ఖుర్‌ఆన్ గురించి విషం కక్కిన జ్ఞానివిగారికి కాస్తయినా కళ్ళు తెరిపించాలనే ఉద్దేశ్యంతో ముస్లిమేతరుల చేసిన వ్యాఖ్యానాలను స్థలాభావం వలన కొన్నింటిని మాత్రమే ఇక్కడ అందిస్తున్నాము.

"The word of such a man (Muhammad), is a voice direct from nature's own heart; Men do and must listen to that as to nothing else, All else is wind in comparison ....." (**Thomas Carlyle**, "Heroes and Hero-Worship")

---

"Muhammad was the soul of kindness, and his influence was felt and never forgotten by those around him" (**Diwan Chand Sharma**, The Prophets of the East, Calcutta 1935, p.122)

"That His (Muhammad's) reforms enhanced the status of women in general is universally admitted" (**H.A.R. Gibb**, Mohammedanism, London 1953, p.33)

"I doubt whether any man whose external conditions changed so much ever changed himself less to meet them" (**R.V.C. Bodley**, The Messenger, London, 1946, p.9)

"Well then, if the Koran were his own composition other men could rival it. Let them produce ten verses like it. If they could not (and it is obvious that they could not), then let them accept the Koran as an outstanding evidential miracle" (**H.A.R. Gibb**, Mohammedanism, London 1953, p.33)

"So there has been no opportunity for any forgery or pious fraud in the Koran, which distinguishes it from almost all other important religious works of ancient times ..... It is exceedingly strange that this illiterate person should have composed the Best Book in the language" (**Basanta Coomar Bose**, Mohammedanism, Calcutta 1931, p.4)

"The picture of the muslim soldier advancing with a sword in one hand and the Koran in the other is quite false" (**A.S. Tritton**, Islam, London 1951, p.21)

గొప్పదయిన లక్ష్యం, స్వల్పమయిన సాధనాలు, ఆశ్చర్యకరమైన ఫలితాలు మానవ అసమాన ప్రతిభకు గీటురాళ్ళయితే ఆధునిక ప్రపంచపు ఏ గొప్ప వ్యక్తినయినా ముహమ్మద్‌తో పోల్చడానికి ఎవరు సాహసించగలరు? ప్రపంచంలో ప్రఖ్యాతులయిన వారు ఆయుధాలు సృష్టించారు, చట్టాలు చేశారు. రాజ్యాలు స్థాపించారు. వారు స్థాపించింది ఏమయినప్పటికీ అది భౌతిక శక్తికి సంబంధించినదే. అవి తరచుగా వాళ్ళ కళ్ళముందే నేల కూలాయి. ఆ వ్యక్తి ముహమ్మద్, సైన్యాల పునాదుల్ని కదిలించడమే కాక, శాసనాలు, రాజ్యాలు, జాతులు, సామ్రాజ్యాలనే కాక లక్షలాది మనుషుల్ని చలింపజేశాడు. అన్నింటికంటే ముఖ్యంగా బలిపీఠాలు, దేవతలు, మతాలు, భావాలు, నమ్మకాలు, ఆత్మలు - అన్నింటినీ స్థానభ్రంశంచేశాడు. ''..... తత్వవేత్త, వక్త, ప్రవక్త, శాసనకర్త, యోధుడు, భావాల విజేత, హేతుబద్ధమైన విశ్వాసాల సంస్థాపకుడు, విగ్రహాలు లేని ఆరాధనా బోధకుడు, ఇరవై ప్రాపంచిక సామ్రాజ్యాలు, ఒక ఆధ్యాత్మిక సామ్రాజ్య స్థాపకుడు - ఆయనే ముహమ్మద్. మానవ ఔన్నత్యాన్ని కొలిచే సకల ప్రమాణాల రీత్యా ఆయనకంటే గొప్పవాడు ఎవడైనా ఉన్నాడా? అని మనం ప్రశ్నించవచ్చు. - లమార్‌టైన్ (Lamartine, Historie de la Turquie, Paris 1854, Vol. II, pp. 276-277)

ముహమ్మద్(స)వారి గురించి **జార్జ్ బెర్నార్డ్‌షా** ఏమన్నారో చూడండి:

**"ఆయన్ని మానవాళి విముక్తి ప్రదాయకుడే అనాలి. ఆధునిక ప్రపంచానికి ఆయన వంటి వ్యక్తి నిరంకుశ నాయకత్వం వహిస్తే, అతను ప్రపంచ సమస్యల్ని పరిష్కరించి నేడు కరువయిన శాంతి సుఖాలను అందజేస్తాడని నా గట్టి నమ్మకం."**

పైన తెలిపిన వారంతా ఇస్లామ్‌ను మరియు ముహమ్మద్(స)వారి జీవితాన్ని అధ్యయనం చేసి వ్రాసారు. ఆ విధంగా అధ్యయనం చేస్తే నిజాలు తెలుస్తాయి. జాహ్నవి గారి వంటి వ్యక్తులు ఏదో ఒక దురభిమానంతో వ్రాస్తారు. ఈ వ్యాసకర్తకు అసలు మతమంటే ఏమిటో కూడా అర్థం కాలేదు. **మతం అంటే జీవన విధానం.** ఏ వ్యక్తి కైనా పనిచేయడానికి, తినడానికి, విశ్రాంతి తీసుకోవడానికి, బట్టలు వేసుకోవడానికి ఓ విధానం అంటూ ఉంటుంది. ఏ విధానం లేకుండా ఉండేది కేవలం మతి స్థిమితం లేని పిచ్చివారికే. మతం లేకుండా మనిషిని ఊహించుకోలేము.

కేవలం పూజలు, ఆరాధనలనే మతం అని భ్రమపడుతున్న జాహ్నవిగారు ఇలా అభిప్రాయ పడ్డారు: **''మనిషిని వ్యక్తిగా కాక, ఒక మతస్తుడిగా చూడ్డం తప్పు. వ్యక్తికి ఏ మతాన్నైనా అనుసరించే స్వేచ్ఛ, అసలు ఏ మతమూ వద్దనే స్వేచ్ఛ సహజంగానే సిద్ధించాయి. ఆ స్వేచ్ఛను కాలరాసే హక్కు ఒసామా కాదు, వహాబీ కాదు, ఎవరికీ లేదు.''**

ఇంత (అ)వివేకంగా చెప్పగలిగిన జాహ్నవిగారికి 'ఒసామా'ను గాని లేదా 'వహాబీ'నుగాని వ్యక్తులుగా చూడకుండా మతస్థులుగానే ఎందుకు చూస్తున్నారు? ఒసామా తప్పు చేసి ఉంటే ఒసామా గురించి మాట్లాడాలి. 'జాహ్నవి'గారు చేసే తప్పులకు వారి కుటుంబాన్ని గాని, వారి మతాన్ని గాని, వారు పనిచేసే సంస్థనుగాని బాధ్యులుగా చేస్తామా?

ఇంత చిన్న విషయం కూడా తెలియనివారు మూర్ఖులు కాదా?

ఇస్లామ్‌లో బలవంతం లేదు. ఇస్లామ్ ఎవరినీ బలవంతం చేయదు. ముస్లిములు పాలించిన దేశాలలో అన్ని ధర్మాల వారు పూర్తి రక్షణతోనే జీవించారు.

**'ఒసామా బిన్ లాడెన్'ను వంకగా చూపించి, ఇస్లామ్‌పై బురద చల్లడం సంస్కారం అనిపించుకోదు.**

పత్రికా స్వేచ్ఛ ఉంది కదాయని, తోచినట్లు వ్రాసి ప్రజలను తప్పుదారి పట్టించడం ఆధునికత అని భావించడం మూర్ఖత్వమే అవుతుంది. అంతేకాదు **ఆ విధంగా వ్రాసేవారు మానవత్వానికి శాశ్వత శత్రువులుగా చరిత్రలో మిగిలిపోతారు.**

జాహ్నవి గారి వంటి మత విద్వేషాన్ని వెళ్ళగక్కే గొప్ప గొప్ప మేధావులందరికీ బహిరంగంగా చెప్పే విషయమొకటే.

(దీనిని మీరు సవాల్‌గా తీసుకున్నా ఫర్వాలేదు)

**ఖుర్'ఆన్‌లోగాని హదీస్ గ్రంథాలలోగాని మానవత్వానికి వ్యతిరేకంగా ఉండే ఒక్క విషయమయినా చూపగలరా?**

మానవజాతి శాంతియుతంగా జీవించడానికి

మరియు సమస్త సమస్యల పరిష్కారానికి

దారి చూపే దివ్యజ్యోతి ''ఖుర్ఆన్''!

ఇది కథల పుస్తకం ఎంతమాత్రం కాదు.

మానవజాతికి మహోన్నత మార్గదర్శి

**- డా. నాగిరెడ్డి శ్రీనివాసరావు**

**పాఠకులకు విజ్ఞప్తి :**

ఇటువంటి విద్వేషపూరితమైన వ్రాతలను మీరు దినపత్రికలలో చూస్తే, విషయాన్ని ఆయా పత్రికల ఎడిటర్ల దృష్టికి తీసుకెళ్ళండి. సంబంధిత వ్యాసకర్తలను ఎడ్యుకేట్ చేయండి. ఎటువంటి గొడవ గాని లేదా వాదించడం గాని చేయవద్దు. అది ముహమ్మద్(స)వారి విధానానికి వ్యతిరేకం. పత్రికా స్వేచ్ఛ పేరుతో కొందరు మత దురభిమానంతో వ్రాసే ఇటువంటి వ్రాతలను ఆపకపోతే ప్రజలలో విద్వేషాలు కలుగుతాయి. మత సామరస్యాన్ని పాడుచేసేది ఇటువంటివారే! ఒసామా బిన్ లాడెన్‌ను వంకగా చూపి, ఇస్లామ్‌ను, ముహమ్మద్(స) వారిని చెడుగా చిత్రీకరించడం అవివేకమని వారికి తెలియజేయాలి.

ఒక వ్యక్తి తప్పుచేస్తే, వారి దగ్గర సరియైన ఆధారాలుంటే అతనినే విమర్శించాలి. **మన దేశ ప్రధాన మంత్రి తప్పుచేస్తే ఆయనను కాకుండా మన దేశ రాజ్యాంగాన్ని విమర్శిస్తామా?** చిన్న వంక దొరికితే చాలు, ఇస్లామ్ గురించి చెడ్డగా వ్రాయడానికి ఇటువంటి రైటర్స్ ఎంతో మంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇటువంటివారి మాటలకు వేదన చెందకండి. వారికి నిజం తెలిసేలా ఎడ్యుకేట్ చేయండి. 'జాహ్నవి' అనే వ్యాసకర్త మీ ఊరి వారైతే ఈ వ్యాసాన్ని జెరాక్స్ తీయించి వారికి అందజేయండి. లేదా మాకు వివరాలు తెలపండి. మేము ఓ కాపీ వారికి పంపిస్తాము.

**"మానవులకి దివ్య ఖుర్'ఆన్ ఒక నీతిశాస్త్ర గ్రంథం. అది స్వాతంత్ర్య వీరఖడ్గం. నైతిక వర్తనని ప్రభోదించే పవిత్ర గ్రంథం. ఇది మనిషి నడవడికని క్రమమైన కట్టుబాట్లకు లోనుచేసే శాసనమే గాక, ఇంక ఏ మతగ్రంథాల్లోనూ దివ్య ఖుర్'ఆన్ వలె - సర్వ విషయాల గూర్చి ఇంత విపులంగా చెప్పి ఉండలేదు."** **- శ్రీమతి సరోజినీ నాయుడు**

**అలాంటి వ్యక్తి (ముహమ్మద్) పలికిన వచనం ప్రకృతి హృదయం నుండి ప్రత్యక్షంగా వెలువడిన వాణి. మానవులు దాన్ని వింటారు. తప్పక వినాలి కూడా. మరి దేన్నీ విననంత శ్రద్ధగా దాన్ని వినాలి. దానితో పోల్చి చూస్తే ప్రపంచంలో మరేదయినా సరే అంతా కేవలం శూన్యం".** **- థామస్ కార్లయిల్**

## FORM IV

*Statement about ownership and other particulars of SAANTHIBAATA Monthly (Telugu)*

| | | |
|---|---|---|
| 1. Place of publication | : | D.No. 2-8-31, Kota Bazar, SAMALKOT-533440<br>East Godavari District, Andhra Pradesh |
| 2. Periodicity of its publication | : | Monthly |
| 3. Printer's Name | : | Md. ATHAHARULLAH |
| Nationality | : | Indian |
| Address | : | D.No. 4-1-6, Kota Bazar, Samalkot-533440<br>East Godavari District, Andhra Pradesh |
| 4. Publisher's Name | : | Md. ATHAHARULLAH |
| Nationality | : | Indian |
| Address | : | D.No. 4-1-6, Kota Bazar, Samalkot-533440<br>East Godavari District, Andhra Pradesh |
| 5. Editor's Name | : | Md. ATHAHARULLAH |
| Nationality | : | Indian |
| Address | : | D.No. 4-1-6, Kota Bazar, Samalkot-533440<br>East Godavari District, Andhra Pradesh |
| 6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | : | VELUGUBAATA EDUCATIONAL SOCIETY<br>(Regd. No. 569/2008)<br>D.No. 2-8-31, Kota Bazar, SAMALKOT-533440<br>East Godavari District, Andhra Pradesh |

I, Md. Athaharullah, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 28th February, 2011
Samalkot

Sd/-
Md. ATHAHARULLAH
Publisher

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా మంచిని బోధించడం మరియు చెడును నిరోధించడం

## – ప్రతీ ముస్లిమ్‌పై నున్న బాధ్యత

వార్తా ఛానళ్ళ కెమెరాలు ఓ విషయంపైనే ఫోకస్ చేసి, ఆ విషయం ఎటువంటిదైనా సరే దానికి ప్రాముఖ్యతను తీసుకురావడం సర్వ సామాన్యమైపోయింది. మనదేశంలో కొందరు ప్రతిపక్ష నాయకులు భోఫోర్స్ ఆయుధాల కుంభకోణం గురించి మైకులు పగిలేలా అరిచి గీపెట్టి, సింహాసనాన్ని చేజిక్కించుకున్నారు. భోఫోర్స్ దోషులను వెంటనే శిక్షించేస్తారని ప్రజలు భావించారు. కాని సింహాసనం దక్కగానే అసలు విషయం మరిచిపోయారు. అధికారం ఉండి కూడా ఎందుకు దోషులను గుర్తించి శిక్షించలేకపోయారు?

తరువాత ప్రజలు వారిని కుర్చీనుండి దింపేశారు. దింపేసిన తరువాత మరలా 'భోఫోర్స్' జపం చేశారు. ఇంకనూ చేస్తున్నారు. భవిష్యత్తులోను కొనసాగిస్తారు!

కాని నేడు అవినీతిపై వ్యతిరేక పోరాటం చేస్తున్నామంటూ, నల్ల ధనాన్ని వెనక్కి తీసుకురండి అంటూ దీక్షలు చేసేవారికి ఈ నాయకులే మద్దతు ప్రకటిస్తున్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీవారికి సంబంధించిన విషయాన్నే డీల్ చేయలేని చేతగాని నాయకులు, స్వయంగా తమ పార్టీతో సహా, అన్ని పార్టీలకు మరియు వారికి సహకరించే ఎన్నో వ్యాపార సంస్థలకి చెందిన నల్ల ధనాన్ని వెనక్కి తీసుకు రావడంలో సహకరిస్తారంటే ఎవరు నమ్ముతారు? నల్లధనాన్ని వెనక్కి తీసుకు రావడం అంటే భోఫోర్స్ కంటే కూడా చాలా క్లిష్టమైన విషయం.

హార్ట్ ఎటాక్ వచ్చిన వారిని వెంటనే ఐ.సి.యు.లోకి తీసుకు వెళ్ళినట్లు, దీక్ష మొదలు పెట్టగానే ప్రభుత్వం స్పందిస్తుంది అనుకుంటే, ప్రతీ రోజూ ఢిల్లీలో ఓ దీక్ష జరుగుతూనే ఉంటుంది. బ్రిటిష్‌వాడి నుండి స్వాతంత్ర్యం పొందడానికి మనవారికెందుకు వందల సంవత్సరాలు పట్టింది? కాబట్టి దీక్షలు చేసేవారు ప్రాక్టికల్‌గా ఆలోచించాలి.

అవినీతిపై పోరాటానికి సిద్ధపడిన వారికి అసలు ఆ అవినీతి ఎలా జరుగుతుందో, దానిని ఏ విధంగా అరికట్టవచ్చో కనీస అవగాహన ఉందా? కమిటీలు వేసి కప్పదాట్ల కోసమే దీక్షలకు కూర్చుంటే, ఇంత భారీ షో అవసరం లేదు. నల్లధనాన్ని వెనక్కి రప్పించడానికి తప్పక ప్రయత్నించండి. అయితే ఇప్పటి నుండయినా నల్లధనం దేశం దాటి బయటకి వెళ్ళకుండా అన్ని దారులు మూయండి. అది సత్వరమే జరగాలి. దీక్షలో కూర్చుని ఆహారం తీసుకోకుండా ఉండే బదులు, ఆ సమయంలో నిపుణులతో బాగా చర్చించి, ఓ పరిష్కార విధానాన్ని ప్రకటించి దీక్ష విరమిస్తే అర్థవంతంగా ఉంటుంది.

ఆ మధ్య నల్ల ధనంపై దీక్ష చేసిన అన్నా హజారేగారిపై ఓ సీనియర్ పాత్రికేయులు విశ్లేషణతో కూడిన సమాచారాన్ని ఓ జాతీయ తెలుగు పత్రికలో అందించారు. దానిని బట్టి ఆయనపై కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని అర్థమౌతుంది.

యోగాను నేర్పే ఓ గురువుగారు కూడా దీక్ష చేపట్టారు. ఈయన విదేశంలో ఓ ద్వీపాన్ని కొనుగోలు చేశారని, అదే విధంగా (ఈ మధ్యనే ఓ హీరోయిన్‌తో రాసలీల వీడియోలో దొరికిపోయిన) యువ స్వామీజీ గారు కూడా ఓ ద్వీపాన్ని కొనడానికి బేరం చేసారని వార్తలొచ్చాయి. అంతేకాకుండా యోగాను నేర్పే గురువుగారు ఓ రాజకీయ పార్టీని కూడా స్థాపించబోతున్నట్లు ఇదివరకే ప్రకటించారు.

మరి వీటన్నింటికి డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? సామాన్యుడు ఇచ్చే డబ్బు వీటికి సరిపోదు. నిజాయితీగా కష్టపడి సంపాదించినవాడు ఇటువంటి వాటికి ఖర్చుపెట్టడు. ఏదో స్వార్థంతో తప్పితే ఎవరూ ఇటువంటి దీక్షలకు ఆర్థికంగా సహకరించరు. నల్ల ధనం గలవారి సహాయం లేకుండా, అవినీతిపరుల ఆర్థిక సహాయం లేకుండా ఇవన్నీ సాధ్యమవుతాయా? ఓ వ్యక్తి అవినీతిపై పోరాడుతున్నాడు అనగానే, పొలోమంటూ జనాలు వెళ్ళిపోవడమేనా?

ఆ దీక్షల నిర్వహణకు ఎంత ఖర్చు అవుతుంది? ఆ ఖర్చుతో ఎంతో మంది పేదవారికి సహాయం చెయ్యవచ్చు. కొందరయితే యోగ గురువు యొక్క దీక్ష 5 స్టార్ దీక్ష అని కూడా వ్యాఖ్యానించారు.

**ప్రజలను కంట్రోల్ చేయలేకపోయారట!**

బాబరీ మస్‌జిద్‌ను కూల్చివేయాలని తాము అనుకోలేదని, పరిస్థితులు తమ చేయి దాటిపోవడం వలన, జన సమూహాన్ని కంట్రోల్ చేయలేక పోవడం వల్లనే అది జరిగిందని ఎంతో రాజకీయ అనుభవమున్న బిజెపి బడా నాయకుడొకరు వివరణ ఇచ్చారు. ఇందులో నిజమెంత? అబద్ధమెంత? అనే విషయం పక్కన పెడితే, అధిక సంఖ్యలో ఒక చోట చేరిన ప్రజా సమూహాన్ని అంత రాజకీయ అనుభవం ఉన్న వారే కంట్రోల్ చేయలేకపోతే, అటువంటి అనుభవం ఏమాత్రం లేని యోగా గురువుగారు ఎలా కంట్రోల్ చేయగలుగుతారు?

ఒకవేళ జరగకూడనిది ఏదైనా జరిగితే, యోగా గురువుగారి కయితే రక్షణ ఉంటుంది గాని, సామాన్య ప్రజల సంగతి ఏమిటి?

ఆ సామాన్య ప్రజల శాంతిభద్రతల గురించి పట్టించుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది. కాబట్టి ప్రభుత్వానికి ఆ విషయంలో ఎటువంటి వారైనా సహకరించాలి. దేశాభిమానం ఉన్నవారు శాంతిభద్రతల విషయంలో ప్రభుత్వానికి బేషరతుగా సహకరించాలి.

**దీక్ష భగ్నం కాగానే 11 వేల మందితో సైన్యాన్ని తయారుచేస్తానని, వారికి శాస్త్రాలు (గ్రంథాలు) మరియు శస్త్రాలు (ఆయుధాల)తో శిక్షణ నిస్తానని చెప్పడం 'తీవ్రవాదం' క్రిందికి రాదా? ఆలోచించండి!**

నిర్వచనం ప్రకారం బలంతో ప్రభుత్వంచేత బలవంతంగా పనులు చేయించుకోవడం కూడా టెర్రరిజమే అవుతుంది.

ఈ విధంగా అనుకున్నది జరగలేదని, ప్రతీ ఒక్కరూ సైన్యాన్ని తయారు చేసేసుకుంటే, దేశంలో రక్తపాతమే తప్ప మరేమీ ఉండదు. ఓ సాధ్విగారు ఆయనతో వేదికను పంచుకున్నారు. ఆమెపై నేరారోపణలు ఉన్నాయి. ఆమె తన స్నేహితురాలని ఆయన చెప్పుకున్నారు. తన స్నేహితురాలిపై నేరారోపణ ఉన్న విషయం ఆయనకు తెలియదా? ఒకవేళ తెలిస్తే అటువంటి వారిని వేదికపై నుంచడం అనుమానాలకు అవకాశం కల్పిస్తుందని తెలియదా?

అన్నా హజారే గారు యోగా గురువు దీక్షను ప్రభుత్వం భగ్నం చేయడాన్ని జలియన్ వాలా బాగ్‌తో పోల్చారు. ఆయన ఈ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఆయన చిత్తశుద్ధిపై అనుమానం కలిగిస్తున్నాయి. ఈ దీక్షలు చేసేవారు తాము శాంతియుతంగా చేస్తున్నామని చెబుతున్నారుగాని, వారు సహనాన్ని కోల్పోతూ ఏవేవో వ్యాఖ్యలు చేస్తున్నారు. అంత సహనం లేనివారికి దీక్షలు, సత్యాగ్రహాలెందుకు?

ప్రభుత్వాన్ని నడిపేది గౌ॥ మన్మోహన్ సింగ్ గారు. ఆయన అవినీతి పరుడు కాదని అందరికీ తెలుసు. ఇంకా చెప్పాలంటే అన్నా హజారే గారిపైనే ఆరోపణలున్నాయి.

అవినీతి విషయానికొస్తే, అన్నా హజారేగారి కంటే మన్మోహన్ సింగ్ గారే ఉత్తములు అనిపిస్తుంది. మన్మోహన్ సింగ్‌గారి ప్రభుత్వం తీసుకున్న చర్యను జలియన్ వాలా బాగ్ ఉదంతంతో పోల్చడం వెనుక ఓ రాజకీయ డ్రామా జరుగుతుందనే అనుమానం ఎవరికైనా కలుగక మానదు.

యోగా గురువు దీక్ష భగ్నానికి నిరసనగా ఈయన మరో దీక్ష చేశారు. కొద్ది కాలంలోనే మరో దీక్షా? **11 వేల మందితో సాయుధ దళం ఏర్పాటు చేస్తానన్న యోగా గురువు గారి ప్రకటనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ,** అటువంటి చర్యలను తాము సమర్థించబోమని చెబుతున్న ఈయన ఎందుకు ఈ 2వ దీక్షకు పూనుకోవడం? ఇటువంటి దీక్షలకు వేల సంఖ్యలో పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలి. ఇంకా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి.

శాంతిభద్రతలకు ఇబ్బంది కలిగించే బదులు, ఇంట్లో దీక్ష చేసుకుంటే సరిపోతుంది కదా! ఎక్కడ చేస్తే అక్కడ మీడియా ఉంటుంది కాబట్టి ఎటువంటి సమస్యా ఉండదు. **ప్రభుత్వం అన్నా హజారేగారి దీక్షను మాత్రం ఎందుకు భగ్నం చేయలేదు. యోగా గురువుగారి దీక్షనే ఎందుకు భగ్నం చేసింది?**

ఈ విషయాన్ని అన్నా హజారేగారు కాస్త ఆలోచించి ఉండవలసింది.

'కాషాయ తీవ్రవాదం' అని ధైర్యంగా ప్రకటించి బిజెపి పార్టీకి గట్టి మెస్సేజ్‌ను ఇచ్చిన హోమ్ మినిస్టర్ చిదంబరంగారు "(యోగా గురువు) **రామ్‌దేవ్ తన అసలు రంగు, ఉద్దేశాలు బయటపెట్టుకున్నారు. ఆయన ఏం చేస్తారో చేయనివ్వండి, చట్టం తన పని తాను చేస్తుంది**" అని అన్నారు. అంతేకాకుండా దూరదర్శన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన మరికొన్ని వ్యాఖ్యలు:

**"రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, దాని అనుబంధ సంస్థల సంపూర్ణ మద్దతుతో ఆయన రాజకీయ ఆందోళన చేపడుతున్నారని ఆరోపిస్తూ, ఏప్రిల్ 2న ఆర్.ఎస్.ఎస్. రామదేవ్ చీఫ్‌గా, గోవిందాచార్య కన్వీనర్‌గా అవినీత వ్యతిరేక ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. అలాగే ఏప్రిల్ 12న ఆర్.ఎస్.ఎస్. విద్యార్థి విభాగం ఏబీవీపీ యూత్ ఎగైనెస్ట్ కరప్షన్ పేరిట కొత్త సంస్థను ప్రకటించి రామ్‌దేవ్‌తో కలిసి పనిచేస్తామని ప్రకటించింది. దీనికి తోడు మే 28న వీహెచ్‌పీ నేత అశోక్ సింఘాల్ కూడా ఇటువంటి ప్రకటనే జారీ చేశారు".**

పై విషయాలను బట్టి ఈ దీక్ష మతతత్వ దీక్షగానూ, ఓ ముందస్తు పథకం ప్రకారం రాజకీయ లబ్ధి కోసం చేసేదే గాని, అవినీతిపై పోరుకాదనే అనుమానాన్ని కలిగిస్తుంది.

**యోగా గురువు గారు అవినీతిపై పోరాటం చేస్తున్నారు కాబట్టి, ఆయనను ప్రశంసించాలి గాని నిందించ కూడదని అనవచ్చు**. నిజమే! ఆయన చేస్తానన్నది మంచిపనే. కాని ఏ పనినయినా ఓ సంకల్పంతో చేస్తారు. ఆ సంకల్పమే ముఖ్యం. తమ సంకల్పాన్ని సాధించుకునే విషయంలో శాంతియుత మార్గాన్నే ఎంచుకోవాలి.

మావోయిస్టులు పేదప్రజల కోసమే పోరాడుతున్నారు కదా! **అది మంచి పనే కదా!** వారెందుకు తీవ్రవాదులయ్యారు? ఓ మంచిపనిని చేయడానికి అందరికీ ఆమోదయోగ్యమయ్యే ఓ శాంతియుత విధానాన్నే అనుసరించాలి.

**అవమానం** : రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం ఓ పనిచేస్తే, దానిపై తిరగబడతాననడం రాజ్యాంగాన్ని అవమానించినట్లే! మనదేశ రాజ్యాంగాన్ని అవమానిస్తే, ప్రజాస్వామ్యాన్ని అవమానించినట్లే!

ఈ యోగా గురువుగారి దీక్షను భగ్నం చేయడాన్ని 'హిందూ మతాన్ని' అవమానించి నట్లేనని ఓ పెద్దాయన వ్యాఖ్యానించారు.

ఈ మధ్యనే ఓ ఎమ్.పి.గారు ఓ అధికారిని అందరి సమక్షంలో "**బట్టలూడదీసి కొట్టిస్తా ల. కొడకా....**" అని అన్నారు. ఆ అవమానం ఆ అధికారి యొక్క మతాన్ని అవమానించి నట్లు కాదా?

అంటే ఓ సామాన్యుడిని అవమానిస్తే అది అతనికి మాత్రమే పరిమితం అవుతుందా? అది అతని మతానికి సంబంధం లేదా? కాని వేదికపై కూర్చునే వ్యక్తులను అవమానిస్తే మొత్తం ఓ మతాన్నే అవమానించినట్లు అవుతుందా? అదే నిజమైతే బిజెపి పార్టీకి చెందిన అతి పెద్ద నాయకుడే 'గౌరవనీయులైన మన్మోహన్ సింగ్ గారిని' **'నికమ్మా'** అని **అవమానించారు**. అంటే అది శిఖ్ఖు మతాన్ని అవమానించినట్లు కాదా?

ఒక దీక్ష భగ్నం అయినందుకే శాస్త్రాలు చదివి, యోగాను దేశమంతా నేర్పించే, ఆచరించే వ్యక్తి 'శాంతి'ని కోల్పోయారంటే, మానసికంగా ఆయన ఎంత బలహీనంగా ఉన్నారో ఆయన అర్థం చేసుకోవాలి. మానసికంగా బలం లేనప్పుడు, శారీరక బలం వలన ప్రయోజనం లేదు. ఇటువంటి సహనం లేని వ్యక్తి రాజకీయాలలోకి వస్తే చాలా ప్రమాదం. మహాత్మగాంధీగారు సత్యాగ్రహాలలో సహనం కోల్పోలేదు.

ఏదైనా చిన్న విషయం తమకు వ్యతిరేకంగా వస్తే చాలు, హిందూ మతాన్ని అవమానించారంటారు కొందరు. ప్రతీ విషయానికి మతాన్ని

కలుపుతారు. కాని అదే మతాన్ని ఎవరైనా తీవ్రవాదంతో కలిపి చెబితే సహించ లేరు. కాని ఇతర మతాలను మాత్రం తీవ్రవాదంతో కలిపి చెబుతారు.

రాహుల్ గాంధీ గారు ఇలా వ్యాఖ్యానించారు : (సాక్షి, 18/12/10)

**"నానాటికీ పెరిగిపోతున్న హిందూ మత సంస్థల అతివాద ధోరణి దేశానికి లష్కరే తోయిబావంటి ఉగ్రవాద సంస్థల కంటే కూడా పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది. ఈ సంస్థలు మతపరమైన ఉద్రిక్తలతో పాటు ముస్లిమ్ సమాజంతో రాజకీయ సంఘర్షణలను కూడా సృష్టిస్తున్నాయి"**

రాహుల్ చేసిన పై వ్యాఖ్యకు చాలా శాంతియుతంగా శివసేన అధినేత ఇలా స్పందించారు : **"హిందువులు కొమ్ములతో కుమ్మేస్తారు"**. ఏమి ప్రతిస్పందన!

మరి శాంతికాముకులైన ముస్లిములను తీవ్రవాదులు అంటున్నారు. వారు ఎలా స్పందించారు?

కొందరు ముస్లిములు తీవ్రవాద దాడులు చేసినట్లు ఆధారాలున్నాయి గనుక, ఆ విధంగా అన్నామని అనవచ్చు. అదే నిజమైతే, సాధ్వి ప్రజ్ఞా సింగ్, స్వామి అసీమానంద విషయంపై ఏం చెబుతారు? ఏదో చెప్పి బుకాయించే అవకాశం లేకుండా స్వయంగా స్వామి అసీమానందే నేరాన్ని ఒప్పుకున్నాడు.

**హిందువులు వెళ్ళొద్దనే దాడి చేయించా - అజ్మీర్ పేలుడుపై అసీమానంద** (సాక్షి దినపత్రిక, 11 జనవరి 2011)

అజ్మీర్ దర్గాకు హిందువులను వెళ్ళకుండా చేసేందుకే అక్కడ దాడికి పాల్పడినట్లు స్వామీ అసీమానంద వెల్లడించాడు. నిత్యం పెద్ద సంఖ్యలో దర్గాకు వచ్చే హిందువులు, బాంబు దాడి జరిగితే ఇక్కడకు రావడం మానేస్తారనే అంచనాతోనే ఈ పనిచేశామని నేరాంగీకార ప్రకటనలో తెలిపాడు. దాడికి పాల్పడిన వారిలో మెజారిటీ వర్గానికి చెందిన వారితో పాటు మైనారిటీ వర్గం వారూ ఉన్నట్లు చెప్పాడు. పేలుళ్ల జరిగిన రెండు రోజులకు సునీల్ జోషి (హత్యకు గురైన ఆరెస్సెస్ మాజీ ప్రచారక్), రాజు, మేహుల్ అనే మరో ఇద్దరితో కలిసి **గుజరాత్‌లోని తన ఆశ్రమానికి వచ్చినట్లు** తెలిపాడు. బాంబు అమర్చేందుకు **ఇంద్రేష్ కుమార్ (ఆరెస్సెస్ సీనియర్ నేత)** ఇద్దరు ముస్లిం యువకులను పంపారని సునీల్ జోషి తనకు చెప్పినట్లు వెల్లడించాడు. అజ్మీర్ పేలుళ్లతో పాటు **హైదరాబాద్, మలేగావ్, సంఝౌతా ఎక్స్‌ప్రెస్ పేలుళ్ల వెనుక కొందరు ఆరెస్సెస్ కార్యకర్తలతో పాటు ఇంద్రేష్ హస్తముందన్నాడు**. ''ఇంద్రేష్ నన్ను 2005లో కలిశాడు. దాడికి ప్రతిదాడి చేయక తప్పదన్న నా వాదన విన్న ఇంద్రేష్, 'అది నీ పనికాదు. ఆ బాధ్యతను మరో వ్యక్తికి (సునీల్) అప్పగించాం' అని చెప్పారు'' అని బయటపెట్టాడు.

పైన చెప్పబడిన సునీల్ హత్య గావించబడ్డాడు. అతని వ్యక్తులే అతన్ని చంపి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. బహుశా అతని ద్వారా విషయం తెలిసిపోతుందని చంపివేశారేమో! 42 పేజీల నేరాంగీకార రిపోర్ట్‌ను తెహల్కా ప్రచురించింది. మాలెగావ్‌లో 80శాతం మంది ముస్లిములున్నారు. అజ్మీర్ దర్గా బ్లాస్ట్ అక్టోబర్ 11, 2007 రమదాన్ నెలలో దాదాపు 5000 మంది ఉన్నప్పుడు జరిగింది.

**మక్కా మస్‌జిద్‌ను బాంబ్ బ్లాస్ట్‌కు ఎన్నుకోవడానికి గల కారణం అప్పటి హైదరాబాద్ నిజామ్ దేశవిభజనలో పాకిస్తాన్‌వైపు ఉన్నాడట.**

**సంఝౌతా ఎక్స్‌ప్రెస్‌ని ఎక్కువగా పాకిస్తానీలే ఉపయోగిస్తున్నారని దానిపై దాడి చేయించాడట.**

ఇటువంటి తీవ్రవాద ఆలోచనలున్న స్వామీ అసీమానంద బోటనీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాడు. 1977లో ఆరెస్సెస్‌వారి **ఆదివాసి కళ్యాణ్ ఆశ్రమంలో** చేరారు. 1981 వరకూ పశ్చిమ బెంగాల్‌లో ఉన్నారు. 1988 నుండి 1993 వరకూ అండమాన్ నికోబార్ ద్వీపాలలోఉన్న **వనవాసి కళ్యాణ్ ఆశ్రమం**లో ఉన్నారు. **1995 నుండి గుజరాత్ ఆశ్రమంలో** ఉన్నారు. గత సంవత్సరం నవంబర్ నెలలో సిబిఐ వారు ఇతనిని అరెస్ట్ చేశారు. సీనియర్ ఆరెస్సెస్ లీడర్ - ఇంద్రేష్ కుమార్, ఆరెస్సెస్ ప్రచారక్ సునీల్ జోషి, సాధ్వి ప్రగ్యా సింగ్, సందీప్ దాంగే, రామ్‌జీ కల్సంగ్రా మొదలైన వారితో ఈయన చాలా సార్లు సమావేశమయ్యారు. వారితో పాటు హిందుత్వ నాయకులు కూడ ఉన్నారని చెప్పాడు.

**అసీమానంద** నేరాన్ని అంగీకరించాక **ఆరెస్సెస్ ఛీఫ్ మోహన్ భగవత్** గారి స్పందన (ద హిందూ, 11 జనవరి 2011): రాడికల్ ఆలోచనలు ఉన్నవారిని తమ సంస్థ నుండి వదిలి వెళ్ళమని చెప్పాము.

ఈ బ్లాస్ట్ జరిగి మూడు సంవత్సరాలు అయింది. ఇది చేయించింది తమ సంస్థ వారేనని కనీస సమాచారం కూడా ఈయన దగ్గర లేదా? స్వామీ అసీమానంద 1977 నుండి ఆరెస్సెస్ ఆశ్రమాల్లో పనిచేస్తున్నాడు. అంటే దాదాపు 30 సంవత్సరాల కాలం ఆశ్రమాల్లో ఉండి, ఆరెస్సెస్ ప్రచారక్‌లతోనూ హిందుత్వ నాయకులతోనూ సంఘ వ్యతిరేక కార్యక్రమాల కొరకు సమావేశమౌతున్నా కూడా ఈ సంస్థ అధిపతికి ఆ విషయాలు తెలియ లేదు అంటే, ఇంకా ఇటువంటి వారు ఎంతమంది ఆశ్రమాల్లో ఉన్నారో?

**అసీమానంద 30 సంవత్సరాలు ఆశ్రమంలో ఉండి శాంతంగా ప్రవర్తించడానికి బదులు, బాంబ్ బ్లాస్ట్‌లకు సిద్ధమయ్యాడంటే, ఆయన ఎటువంటి శిక్షణను పొందాడు? ఇతరులకు ఎటువంటి శిక్షణ నిచ్చాడు?**

మరి ఆరెస్సెస్ నాయకులు ఇటువంటి వారిని తమ సంస్థలో ఎప్పుడు గుర్తిస్తారు? ఎప్పుడు వారిని బయటికి పంపిస్తారు? తమ ఆశ్రమాలు ఇటువంటి తీవ్రవాదులకు నిలయం అవుతున్నాయి. **ముస్లిమ్ మదరసాలపై విషం వెళ్ళగక్కేవారు ఈ ఆశ్రమాల విషయంలో ఏమి మాట్లాడగలరు?**

## పరిష్కారం

అవినీతిని నిర్మూలించాలన్నా, మరే విధమైన చెడును ఆపాలన్నా అది క్రింది స్థాయి నుండే జరగాలి. అది కేవలం ఓ వ్యక్తో లేదా ఓ సంస్థో చేసేది కాదు. ఇది ప్రతీ పౌరునిపై నున్న బాధ్యత. 'ఇస్లామ్' అదే చెబుతుంది. ముస్లిముల నుద్దేశించి 'మీరు మంచిని బోధించేవారు మరియు చెడును నిరోధించేవారు' అని ఖుర్‌ఆన్ చెబుతుంది.

కాబట్టి ఖుర్‌ఆన్ గ్రంథాన్ని అర్థం చేసుకుంటూ చదవండి. మంచి ఏమిటో, చెడు ఏమిటో తెలుసుకోండి. మీ మస్‌జిద్‌లలో హదీస్ గ్రంథాలన్నింటిని సమకూర్చుకోండి. మస్‌జిద్‌లకు శోభనిచ్చేవి ఖుర్‌ఆన్ మరియు హదీస్ గ్రంథాలేగాని, గ్రనైట్ ఫ్లోరింగ్‌లు, ఏ.సీ.లు కావు.

మస్‌జిద్‌లో కూర్చుని వాటిని చదివి, ఆచరణలో పెట్టండి. మొత్తం మానవజాతి మిమ్మల్ని గౌరవిస్తుంది.

(43వ పేజీ చూడండి)



అమ్మాయిల తల్లిదండ్రులు ఆలోచించాలి!

# హిజాబ్

**స్కూల్స్ మరియు కాలేజీలు తెరిచారు**

**ప్రైవేట్ స్కూళ్ళలో చదివే బాలికలకు ఎదురౌతున్న కొత్త సమస్య**

- **అమ్మాయిలపై యాసిడ్ దాడులు**
- **కత్తిపోట్లు**
- **అమ్మాయిల తల్లిదండ్రులపై కత్తులతో దాడి**
- **ప్రేమ పేరుతో విధ్వంసం**

అమ్మాయిల విషయంలో మరెన్నో వికృత సంఘటనలు నేటి సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. ఆధునికత పేరుతో పాశ్చాత్య పోకడలకు పోవడమే వీటికి ప్రధాన కారణం. అయితే విషయాన్ని ప్రభుత్వానికి వదిలేస్తే సరిపోతుందా? మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం లేదా?

అమ్మాయిలను బయటకి పంపడమంటే తల్లిదండ్రులకు ఇప్పుడు భయంగా ఉంది. మన కొరకు మన సృష్టికర్త రక్షణగా ఏ పద్ధతులనైతే తెలియ జేశారో వాటిని ఖాతరు చేయకపోవడం వలన ఈ దుస్థితి వచ్చిందని ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిది.

ఇస్లామ్ గురించి ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్న ముస్లిములు, **"స్త్రీ చదువుకుంటే ఆ చదువు సమాజమంతా వ్యాపిస్తుంది"** అనే ముహమ్మద్(స)వారి బోధనను అర్ధం చేసుకొని తమ పిల్లలను స్కూళ్ళకు, కాలేజీలకు పంపిస్తున్నారు. ఆ విధంగా పంపేటప్పుడు తమ పిల్లల వేషధారణ, తోటివారి కంటే భిన్నంగా ఉంటే బావుండదేమోనని మొహమాట పడిన అమాయకులు ఇప్పుడు ఆ మొహమాటాన్ని కూడా వదిలేశారు. తమ కుమార్తెలకు **'హిజాబ్ / బురఖా'** తప్పనిసరిగా ఉండాలని, అది తమ బిడ్డకు రక్షణగా ఉంటుందనే సత్యాన్ని తెలుసుకున్నారు.

ఖుర్ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలను పెడచెవిన పెట్టిన ఫలితంగా ఏమి జరిగిందో చాలామందికి తెలిసొచ్చింది. అమ్మాయిల తల్లిదండ్రులు 'హిజాబ్'ను అనుమతించమని స్కూలు మరియు కాలేజీ యాజ మాన్యాలను బ్రతిమాలు కుంటున్నారు. ఎందుకు మనం బ్రతిమాలాలి?

మనమేమైనా మత స్వేచ్ఛలేని ఏదైనా ఓ పాశ్చాత్య దేశంలోగాని జీవిస్తున్నామా?

మనది భారతదేశం. మన దేశం సెక్యులర్ దేశం. అంటే అన్ని ధర్మాల వారికి ఇక్కడ సమాన హక్కులున్నాయి. ఏ ధర్మానికి చెందినవారైనా, ఆ ధర్మం ప్రకారం ఆచరించే విధంగా భారత రాజ్యాంగం స్వేచ్ఛను ఇచ్చింది. సిఖ్ఖు సోదరులు తలపై టర్బన్ కడతారు. వారు ప్రైవేట్ లేదా గవర్నమెంట్ సంస్థల్లో ఉద్యోగాలు చేయాలంటే లేక ఏదైనా కాలేజీలో చదువుకోవాలంటే, వారికి క్రాఫ్ చేయించుకుని వెళ్ళవలసిన అవసరం లేదు.

ఫ్రాన్స్ దేశంలో బురఖాను నిషేధించారు. కాని మనదేశంలో బురఖాను నిషేధించలేదు. భారత రాజ్యాంగం మనకిచ్చిన హక్కును ఎవరైనా ఏ విధంగా కాలరాస్తారు?

విద్యావిధానం పూర్తిగా మారిపోయింది. కో ఎడ్యుకేషన్ తప్పితే, బాలికలకు ప్రత్యేకంగా ప్రతీచోట స్కూల్స్‌గాని లేదా కాలేజీలు గాని లేవు. బాలికలు 7వ తరగతికి చేరేసరికి వారిలో ఎక్కువమందికి హిజాబ్ ధరించవలసిన ఆవశ్యకత ఏర్పడుతుంది. ప్రైవేట్ స్కూల్స్ విషయంలో కొన్ని యాజమాన్యాలు మాత్రమే హిజాబ్‌కి అనుమతి నిస్తున్నాయి.

క్రింది ఖుర్ఆన్ ఆయత్ చదవండి :

"... విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. మరియు వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు - ప్రదర్శన మయ్యేది తప్ప. వారిని, **తమ తలమీది దుప్పటిని రొమ్ముల వరకు కప్పుకోమని చెప్పు.** వారు తమ అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్త తండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తల కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరుల కుమారులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ (తోటి) స్త్రీలకు, తమ బానిస స్త్రీలకు, లేక కామ ఇచ్ఛలేని మగసేవకులకు, లేక స్త్రీల గుప్త అంగాలను గురించి తెలియని బాలురకు తప్ప, ఇతరుల ముందు **ప్రదర్శించ కూడదని** మరియు కనబడకుండా ఉన్న తమ అలంకారం తెలియబడేటట్లుగా, వారు తమ పాదాలను నేలపై కొడుతూ నడవకూడదని చెప్పు. మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ కలిసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు!" (ఖుర్ఆన్ 24:31)

కాబట్టి బాలిక పుష్పవతి అయిన కారణంగా లేదా శరీర సౌష్టవాన్ని బట్టి (కొందరు బాలికలు త్వరగా ఎదగడం వలన యుక్త వయస్సుకు చేరిన వారి వలే కనిపిస్తారు) హిజాబ్ ధరించడం వారికి తప్పనిసరి.

**స్కూల్ యూనిఫామ్‌కు ఏ క్లాత్ అయితే ఉపయోగిస్తున్నారో, అదే క్లాత్‌తో హిజాబ్ కుట్టించుకోవచ్చు. కాబట్టి యాజమాన్యానికి ప్రత్యేకంగా వచ్చిన ఇబ్బంది ఏదీ లేదు.**

ఇదే విషయాన్ని చెబితే కొన్ని యాజమాన్యాలు ఒప్పుకుంటున్నాయి.

కాని కొన్ని సంస్థల మేనేజ్‌మెంట్స్ తిరస్కరిస్తున్నాయి.

మరి ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాలు ఒప్పుకోకపోతే ఏమి చెయ్యాలి? మరో స్కూల్‌కి మారవలసి వస్తుంది. ఊరిలో ఒకే స్కూలు ఉంటే అప్పుడేమి చేయాలి?

కొందరు ముస్లిమ్ బాలికలు పుష్పవతి కాకపోయినా, పెద్దగా ఎదగడం వలన హిజాబ్ లేకుండా స్కూలుకి వెళ్ళడానికి సిగ్గుపడుతున్నారు. సిగ్గుతో చదువుమీద దృష్టి ఎలా కేంద్రీకరించ గలుగుతారు? సిగ్గుకూడా విశ్వాసంలో ఓ భాగమే!

స్కూలులో ఎడ్మిషన్ సమయంలో మనమెందుకు అనుమతి నడగాలి? ట్రాన్స్‌ఫర్‌పై వచ్చినవారుగాని లేదా వేరే కారణాల వలన ఒక స్కూలు నుండి మరొక స్కూలుకి మారవలసినవారుగాని స్కూలు యాజమాన్యాన్ని, 'హిజాబ్' ధరించడానికి తమ కుమార్తెలకు అనుమతి నివ్వమని బ్రతిమాలుకో వలసిన పరిస్థితి నుండి వారిని తప్పించాలి.

హిజాబ్ వేసుకుంటే మతపరమైనదిగా ఉంటుంది అంటున్నారు. పేరుని బట్టి ప్రతి ఒక్కరి ఐడెంటిటీ సులభంగానే తెలుస్తుంది.



పై ఫోటోను చూపించి వారిది ఏ మతం అని ఎవరినైనా అడిగితే, వారు వెంటనే 'ఇస్లామ్' అని ఠకీమని సమాధనం చెబుతారు. కాని స్కూటర్‌ని నడిపిస్తున్న మన సోదరి ముస్లిమ్ మహిళ కాదు. ఎండ నుండి రక్షణ కొరకు ఆ విధంగా చున్నీని ముఖానికి చుట్టుకున్నారామె. అంతే! ఇది ఓ దినపత్రికలో ప్రచురించబడింది. వాస్తవానికి ఆ దినపత్రికలో మాత్రమే ఇస్లామ్‌పై బురదజల్లే వ్రాతలుండవు.

అయితే ఫోటో పక్కన వ్రాసిన కామెంట్లు మాత్రం జుగుప్సాకరంగా ఉన్నాయి. **'టెర్రరిస్టులు కారు. ఆటంకవాదులు అంతకంటే కాదు'**. ఇంతటి నీచమైన వర్ణన అవసరమా? ఒక స్కూటర్‌పై ఇద్దరున్నారు. ఒక స్త్రీ శరీరాన్ని కప్పుకుంటే ఇంత ఘోరమైన పదాలు వ్రాయాలా?

ఫొటోలో కనిపిస్తున్న మహిళ సంగతి అటుంచండి. హెల్మెట్ పెట్టుకుంటే పూర్తి ముఖమే కనిపించదు కదా! టెర్రరిస్టులు వీధుల్లో తిరిగేటట్లయితే పై ఫొటోలో ఉన్న విధంగానే తిరుగుతారా? మరి హెల్మెట్ పెట్టుకుని ముఖం కనిపించకుండా ఉంచిన వారంతా కూడా తీవ్రవాదులే అవుతారా?

**ఆ ఫొటోకి మరియు 'టెర్రరిస్ట్, ఆటంకవాది' అనే పదాలకు ఏదైనా సంబంధముందా?** నిజంగా ఏ టెర్రరిస్టు అయినా ఊరిలో అడుగుపెడితే ఆ విధంగా ముఖం కనిపించకుండా అడుగుపెడతాడా? రోజూ ఎంతోమంది ముస్లిమ్ మహిళలు హిజాబ్ వేసుకుని వెళ్తుంటారు. ఇది మన దేశంలో ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదే! విలేఖరి ఆ పదాలు వాడటానికి కారణం, ప్రతీ ముస్లిమ్ ఓ టెర్రరిస్ట్ లేదా ఓ ఆటంకవాది అనే నీచమైన అభిప్రాయం తన మనస్సులో నాటుకుపోవడమే!

ఎక్కువమంది చదివే దినపత్రికలలో రిపోర్టర్లు ఈవిధంగా వ్రాస్తే, ముస్లిములపై పాఠకుల ఆలోచన ఏ విధంగా ఉంటుందో ఆలోచించాలి. మీడియా ద్వారా అపోహలకు గురై, ఆ అపోహలనే జీవితాంతం నిజమని నమ్మిన పాఠకుల సంఖ్యే ఎక్కువ. కాబట్టి విలేఖర్లపై నైతిక బాధ్యత కూడా ఉందని మరచిపోకూడదు. ఈ విషయంలో మీడియా వారికి కౌన్సిలింగ్ యొక్క అవసరముంది.

ఆ ఫొటోకు వివరణ ఇవ్వాలనుకుంటే, "మీరు వారిని చూసి ముస్లిమ్ మహిళలు అని పొరబడి ఉంటారేమో! కాని వారు ముస్లిమ్ మహిళలు ధరించే హిజాబ్ మాదిరి చున్నీని చుట్టుకున్నారు" అని వ్రాయవచ్చు.

**"టెర్రరిస్టులు కారు, ఆటంకవాదులు కాదు. సూర్యుడు తడాఖా చూపిస్తుంటే అల్లాడిపోతున్న బంగారుతల్లులు"**

పై వాక్యాలతో ఆ ఫొటో కాలమ్ ప్రారంభించారు. అదే ఓ ముస్లిమ్ స్త్రీ హిజాబ్ ధరించి వెళుతుంటే స్వేచ్ఛ పోగొట్టుకున్న స్త్రీ అంటారు లేదా మతఛాందసవాది అంటారు. అంతేగాని **మర్యాద కాపాడుకోవడానికి శరీరాన్ని కప్పుకున్న బంగారుతల్లి అని అనగలుగుతారా?** ఆ విధంగా అనరు. ఎందుకంటే ఆ స్థాయిలో సంస్కారం ఇంకా ఎదగలేదు. పాశ్చాత్యుల భావజాల బానిసత్వంలోనే ఇంకా కొట్టుమిట్టాడుతున్నారు.

ఇంతటి విషం విలేఖర్ల మనస్సులలోనే ఉంటే, సామాన్యుల గురించి ఇంకేమీ చెప్పాలి? అందుకనే 'హిజాబ్' ధరించడం ముస్లిమ్ మహిళలకు సర్వసామాన్యం కావాలి.

**హిజాబ్ ముస్లిమ్ స్త్రీ మర్యాదకు గుర్తు అని ప్రతీ ఒక్కరూ తెలుసుకునేలా చేయాలి**

## ముస్లిమ్ స్త్రీకి స్వేచ్ఛ లేదా?

స్వేచ్ఛ లేదని అనేవారే ఎక్కువ. ముస్లిమ్ స్త్రీకి ఏ విషయంలో లేదు స్వేచ్ఛ? ఇక్కడ స్వేచ్ఛ అనేది దేనికి? మనిషికా? లేక వేసుకునే బట్టలకా? బట్టలు ఎంత కురచగా ఉంటే అంత స్వేచ్ఛా? ఓ స్త్రీ బట్టలు వేసుకుంటే స్వేచ్ఛ లేనట్లు, అసలు వేసుకోకపోతే సంపూర్ణ స్వేచ్ఛ ఉన్నట్లు భావిస్తే, అటువంటి స్వేచ్ఛను **మర్యాదగల ఏ స్త్రీ అయినా కోరుకుంటుందా?**

స్కూల్ పిల్లలను అడిగి చూడండి. "**నీకు సివిల్ డ్రెస్ అంటే ఇష్టమా? లేక యూనిఫామ్ అంటే ఇష్టమా?**" అని అడిగితే, దాదాపు పిల్లలందరూ సివిల్ డ్రెస్ అనే చెబుతారు. మరి వారికిష్టమైన దానిని కాకుండా, మీకిష్టమైన దానిని వారిచేత ధరింప జేస్తున్నారు కదా, అది వారి స్వేచ్ఛను హరించినట్లు అనిపించడం లేదా?

దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, నేడు చాలాచోట్ల తండ్రులు చెబుతున్నా సరే, తల్లులు వినడం లేదు. తమ పిల్లల చేత పోటాపోటీగా మోడ్రన్ డ్రెస్‌లతో స్కిన్ షో చేయిస్తున్నారు. ఏమైనా అడిగితే, పిల్లలే కదా అంటున్నారు. మన పిల్లలు మన కెప్పటికీ పిల్లలే! కాని ఎదుటివారి దృష్టిలో కాదు. అందుకే వారి వయస్సు పెరిగే కొద్దీ, వారికి తగిన వస్త్రాలను ఏర్పాటు చేయవలసిన బాధ్యత మనపై ఉంది. అది మరచిపోకూడదు.

బట్టల నుండి ఎంత స్వేచ్ఛ పొందగలిగిన స్త్రీ అయినా సరే, ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర రెడ్‌లైట్ పడితే ఆగిపోవలసిందే కదా! అక్కడ వ్యక్తిగత స్వేచ్ఛ ఎంతమాత్రం ఉండదు. అక్కడుండే ట్రాఫిక్ కానిస్టేబుల్ మన స్వేచ్ఛను కంట్రోల్ చేస్తాడు. **సేఫ్టీ మెజర్స్ లేని ఏ స్వేచ్ఛ అయినా మనిషిని మృగంగా మార్చుతుంది.**

## ప్రకృతి నియమాలను మనం మార్చలేము :

ప్రకృతిని బట్టి మనం నడుచుకోవాలి. వాతావరణం వేడిగా ఉంటే కాటన్ బట్టలు, చలిగా ఉంటే 'స్వెట్టర్, మంకీ టోపీ లేదా మఫ్లర్' ఉపయోగించి మన శరీరాన్ని కాపాడుకుంటాము. అదే విధంగా ఓ ముస్లిమ్ స్త్రీ బురఖా ధరించి పరాయి పురుషుని చెడు చూపుల నుండి తన మర్యాదను కాపాడుకుంటుంది.

స్త్రీయే ఎందుకు కప్పుకోవాలి? మగవానికి కప్పుకోవలసిన అవసరం లేదా? విశ్వసించిన పురుషులను కూడా వారు ఎలా ఉండాలో అల్లాహ్ ఆదేశించారు :

**"విశ్వసించిన పురుషులతో, వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. ఇది వారికి ఎంతో శ్రేష్ఠమైనది. నిశ్చయంగా అల్లాహ్, వారి చేష్టలను బాగా ఎరుగును."** (ఖుర్‌ఆన్ 24:30)

ముందుగా పురుషులనే హెచ్చరించడం జరిగింది. కాని పురుషులు అందరూ విశ్వసించినవారు కాదు కదా!

పురుషుడు వాడే వస్తువుకు కూడా పబ్లిసిటీ కొరకు స్త్రీ మోడల్‌నే ఎందుకు ఎంచుకుంటున్నారు? సినిమాలో హీరోయిన్‌కి మాత్రం లోదుస్తులు వేయించి బట్టలు లేకుండా చూపెడుతూ, హీరోలకు అయితే ఫుల్ డ్రెస్‌లో ఎందుకు చూపిస్తున్నారు?

ఎందుకని? సినిమా అనేది ఓ వ్యాపారం. మనుషుల బలహీనతను సొమ్ము చేసుకుంటారు. మగవానికున్న బలహీనత స్త్రీ కు ఆకర్షితుడు కావడం. స్త్రీ శరీర సౌష్టవం పురుషుడిని ఆకర్షిస్తుంది. ఇది సృష్టి సహజ ధర్మం. **దీనిని మనమేమీ మార్చలేము**, ఏ విధంగా అయితే మనం ఎండలను, చలిని మనకు అనుకూలంగా మార్చుకోలేమో!

కాని ఎండ నుండి, చలినుండి ఏ విధంగానైతే అనువైన దుస్తులను ధరించి మన శరీరాలకు సౌకర్యాన్ని కలుగజేసు కుంటున్నామో మరియు కాపాడుకుంటున్నామో, అదే విధంగా స్త్రీలు తమ మర్యాదను కాపాడు కోవడానికి అల్లాహ్ ఆదేశించినట్లు వస్త్రధారణ చేసుకోవాలి.

ప్రతీ స్కూలులో ప్రతీ ముస్లిమ్ 'హిజాబ్' అనుమతి కొరకు ప్రాధేయ పడకుండా **విద్యాశాఖ ద్వారా అందరికీ ఒకేసారి ఆదేశాలు జారీ చేయించాలి.** అందుకొరకు **కోర్టులో PIL** వేయాలి. సిక్ఖు సోదరులకు అనుమతి ఏ విధంగా ఇచ్చారో, అదే విధంగా ముస్లిములకు ఎందుకు అనుమతి నివ్వడం లేదని అడగాలి? కొందరు ఒప్పుకుని, మరికొందరు ఒప్పుకోకపోవడానికి కారణమేమిటి?

కేన్స్ చలనచిత్రోత్సవాల్లో బాలీవుడ్ హీరోయిన్ మల్లికా షెరావత్ లోదుస్తులు కనిపించేటట్లుగా ఉండే పలుచని నలుపురంగు గౌనులో క్యాట్‌వాక్ చేసి అక్కడున్న వారందరినీ షాక్‌కు గురి చేశారుట. ఇలాంటి ఫీట్లు చేయడం మల్లికాకు కొత్తకాకపోయినా ... అక్కడ అలా చేయడం మాత్రం వివాదాస్పదమైందట. భారతీయ సంస్కృతిని మంటగలిపే విధంగా మల్లికా ప్రవర్తించందని బాలీవుడ్ ప్రముఖులతోపాటు **మీడియా కూడా మండిపడిందట**. ఈ విషయంపై కొంతరు ఔత్సాహికులు కోర్టుకెక్కడానికి కూడా సిద్ధమౌతున్నట్లు సమాచారం. దానికి ఆమె స్పందన: "బురద జల్లడానికి నేనే దొరికానా? ఎవరెవరు అక్కడికి ఎలాంటి డ్రస్సులతో వచ్చారో, ఎవరెవరు ఏ విధంగా ప్రవర్తించారో సాక్ష్యాధారాలతో సహా నా దగ్గర ఉన్నాయి. నేను నోరు విప్పానంటే, చాలామంది బతుకులు బజారున బడతాయి."

నేడు మన భారతీయ సినిమాలలో చూపిస్తున్న అశ్లీల దృశ్యాలను చూసి, అటువంటి వాటికి బాగా అలవాటుపడిన ఇంగ్లీష్ వారే సిగ్గుపడతారు. అటువంటి భారతీయ సినిమాలు నేడు ప్రపంచమంతా ప్రదర్శించ బడుతున్నాయి. అవి భారతీయ సంస్కృతిని మంటగలపడం లేదా?

లోదుస్తులు కనిపించేవిధంగా వేసుకున్న గౌను అని అంటున్నారుగాని కేవలం లోదుస్తులతోనే సినిమాలలో కనిపించడం హీరోయిన్లకు కొత్తేమీ కాదు కదా!

మీడియా కూడా మండిపడిందట. చెవిలో పెద్ద పువ్వు పెట్టడం అంటే ఇదే. మీడియాకు అశ్లీలదృశ్యాలంటే చాలా మోజని మనకు తెలియదా?

ముస్లిమ్ స్త్రీ హిజాబ్ లేదా బురఖా ధరించినా కూడా 'ముస్లిమ్ స్త్రీకి స్వేచ్ఛలేదంటూ' మీడియా మండి పడుతుంది కదా. మరి ఈ డబుల్ గేమ్ ఏమిటి?

సినిమాలలో ఎంత అశ్లీలంగా కనిపించినా ఫర్వాలేదుగాని, బయట మాత్రం వేరే విధంగా కనిపించాలి.

**'స్త్రీ స్వేచ్ఛ పేరుతో' హిజాబ్ / బురఖాలపై బురద జల్లేవారి నైజం ఏమిటో ఇప్పటికైనా ప్రజలు అర్థం చేసుకోవాలి.**

సరే! సినిమా వాళ్ళ గొడవ మనకెందుకు? ఈ సందర్భంలో మాత్రం మనం తెలుసుకోవలసిన ఒక ముఖ్య విషయం ఏమిటంటే :

**"కొందరు ఔత్సాహికులు కోర్టుకెళ్ళడానికి సిద్ధమౌతున్నారు"**

లోదుస్తులు కనిపించే విధంగా గౌను ధరించినందుకు కోర్టుకెళ్ళడానికి మనదేశంలో కొందరు సిద్ధమౌతున్నప్పుడు, 'హిజాబ్/బురఖా' ద్వారా ముస్లిమ్ యువతి తన మర్యాదను కాపాడుకోవడానికి విద్యాసంస్థలు

అనుమతించడానికి ఆదేశించమని కోర్టుకెళ్ళడానికి" ముస్లిములు సిద్ధంగా ఎందుకు లేరు?

ముస్లిమ్ MLA, MP లపై ఒత్తిడి తీసుకురండి. ముస్లిమ్ ఎడ్వకేట్లకు ఇది సులభమైన పని. శాంతిబాట పాఠకులలో అడ్వకేట్లు కూడా ఉన్నారు. 'ఇస్లామ్ కొరకు తమవంతు బాధ్యతను నెరవేర్చమని' వారికి శాంతిబాట టీమ్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.

ఇంగ్లీష్ మీడియంలో చదవాలంటే, ఇంగ్లీష్ వారి వేషదారణతోనే చదవాలా? ఇంగ్లీషువాడు మనల్ని వదిలేసి చాలా కాలమే అయింది. అక్కడి టీచర్లు కూడా స్కర్టులు వేస్తారు. పొట్టి బట్టలు వేయడం వారి సాంప్రదాయం. వారు వేస్తున్నారని మన టీచర్లని కూడా స్కర్టులు వేసుకుని పాఠాలు చెప్పమంటే ఒప్పుకుంటారా?

**కొన్ని స్కూల్స్‌లో అయితే 10వ తరగతి చదివే 15 సంవత్సరాల వయస్సున్న అమ్మాయిలు కూడా స్కర్టులు లేదా ట్యునిక్ ధరించాలి. అది వారికి ఇబ్బందిగా ఉంటుంది.**

ముస్లిములలో మెజారిటీ మహిళలు హిజాబ్ / బురఖా జోలికి పోవడం లేదు. కాబట్టి వారు తమ పిల్లలను కూడా వాటి నుండి దూరంగా ఉంచుతున్నారు. కాని నేడు అమ్మాయిలపై జరుగుతున్న దాడులు చూశాకైనా అల్లాహ్ తమ రక్షణ కోసం చేసిన ఏర్పాటు గురించి ఆలోచించుకోవాలి.

శాంతిబాట 'ఫిబ్రవరి 2010' సంచికలో ముస్లిమ్ మహిళ వస్త్రధారణ ఎలా ఉండాలో విపులంగా చర్చించాము. ఈ విషయానికి సంబంధించి ముఖ్యమైన హదీస్‌లు (ముహమ్మద్(స)వారి బోధనలు) ఆ వ్యాసంలో అందించాము. ఒక సారి చూడండి. సహీహ్ ముస్లిమ్ హదీస్ (5582) ప్రకారం **'బట్టలు వేసుకున్నప్పటికీ నగ్నంగా ఉన్నట్లు కనిపించే వస్త్రధారణ ఉండకూడదు'**. కాబట్టి బిగుతు దుస్తులు ధరించకూడదు.

**నేడు టీ షర్ట్, టైట్ జీన్స్ వేసుకోవడం అమ్మాయిలకు ఫ్యాషన్ అయిపోయింది. కొందరు తల్లిదండ్రులు కూడా అటువంటి వాటిని ప్రోత్సహిస్తున్నారు.**

క్రింది హదీస్ చూడండి :

అబూహురైరా(రజి) ఉల్లేఖనం :

**"అల్లాహ్ యొక్క సందేశహరులు(స) స్త్రీలు వేసుకునే బట్టలను ధరించే పురుషులను మరియు పురుషుల బట్టలను ధరించే స్త్రీలను శపించారు"** (అబూదావూద్, సహీహ్ హదీస్ 4098, 28వ అధ్యాయం-స్త్రీల వస్త్రధారణ, సం. 4)

ఈ మధ్యన అనార్కలి, ఏదోకలి అనే డ్రెస్‌లు వస్తున్నాయి. ట్రాన్స్‌ఫరెంట్ (పారదర్శక) దుస్తులు ధరించ కూడదు.(అంటే ఆ దుస్తుల నుండి లోపలి శరీరం కనిపిస్తుంది)

దిహ్యా బిన్ ఖలీఫా అల్ కల్బీ ఉల్లేఖనం :

"కొన్ని ఖబాతీ (పలుచని ఈజిప్టు నేత బట్టల) ముక్కలు అల్లాహ్ సందేశహరుల(స) దగ్గరకు తీసుకురాబడ్డాయి మరియు ఆయన(స) నాకు ఒక ముక్కనిచ్చి చెప్పారు : **'దీనిని రెండుగా కత్తిరించు మరియు వాటిలో ఒకదానితో కమీస్ తయారుచేసుకో మరియు మరొకటి నీ భార్యకివ్వు దానితో ఆమె కప్పుకోవడానికి'.** అతను తిరిగి వెళ్తున్నప్పుడు ఆయన(స) చెప్పారు : **'దాని (ఆ వస్త్రం)లో నుండి కనిపించకుండా ఉండేందుకు, దాని క్రింద మరో వస్త్రాన్ని ఉంచమని నీ భార్యకు చెప్పు"**
(అబూదావూద్, హసన్ హదీస్ 4116, 36వ అధ్యాయం-స్త్రీలు అల్-ఖబాతీ ధరించడానికి సంబంధించి, సంపుటి 4)

**పై బోధనలను బట్టి స్పష్టంగా అర్థమయ్యేది ఏమిటంటే -**

- పురుషులు వేసుకునే బట్టలను స్త్రీలు ధరించకూడదు.
- బట్టలు వేసుకున్నప్పటికీ కూడా, నగ్నం (న్యూడ్)గానే ఉన్న భావనను కలిగించే బట్టలను ధరించకూడదు.
- బట్టలు వేసుకున్నా సరే నగ్నంగా అంటే - శరీరానికి అతుక్కుపోయినట్లు ఉండే బిగుతు (టైట్) దుస్తులను ధరించి, తన శరీర ఆకారాన్ని బహిరంగ పరచడం. లోపలి శరీరం కనిపించే విధంగా పలుచని దుస్తులు/ ట్రాన్స్‌పరెంట్ (పారదర్శక) దుస్తులను ధరించడం.

మీ పిల్లల క్షేమం కొరకు ఇస్లామ్ ప్రకారంగా వస్త్రధారణ ఉండేలా జాగ్రత్త పడండి. మీ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓసారి ఆలోచించండి!

కొందరు స్వార్థపరులు రకరకాల జమియత్‌లుగా ముస్లిములను విడగొట్టారు. జమియత్‌లు వేరైనా ముస్లిములంతా ఒక్కటే. అందరికీ ఖుర్'ఆన్ ఒక్కటే. ముహమ్మద్(స)వారు అందరికీ ప్రవక్త! కాబట్టి చిన్న చిన్న తేడాలను భూతద్దంలో చూడకుండా, అందరూ కలిసి సమైక్యంగా హక్కులను కాపాడుకోవడంలో కృషి చేయాలి.

జమియత్ నాయకులు ఏదో చేస్తారని నమ్మకం పెట్టుకోకండి. వారికి అసలైన సమస్యలపై దృష్టి పెట్టడానికి సమయం ఉండదు. ఒక జమియత్‌పై మరొకరు బురద జల్లుకోవడానికి, బిర్యాని ప్రోగ్రామ్‌లు పెట్టి కొందరు అడుక్కుని తిరిగేవారిని పోషించడానికే వారికి సమయం ఉంటుంది.

అమ్మాయిలు తోటివారితో మాట్లాడకూడదని ఇస్లామ్ ఎటువంటి నిషేధాన్ని విధించలేదు. కాని వాటికి సేఫ్టీ మెజర్స్ ఏర్పాటు చేసింది. పరాయి పురుషునితో ఏకాంతంలో మాట్లాడకూడదు. అలా చేస్తే షైతాన్ అక్కడ మూడవ వ్యక్తి అవుతాడు. తల్లిదండ్రులకు తెలియకుండా నగరాలలో కాలేజీలలో చదివే అమ్మాయిలు, అబ్బాయిలు ఏకాంతంగా పార్కుల్లో గడపడం అందరికీ తెలిసిన విషయమే! (ప్రతీ అమ్మాయి ఆ విధంగా తిరగడం లేదు. కాని చాలామంది ఆ విధంగానే ప్రవర్తిస్తున్నారు) వీటి ఫలితమే నేడు మనం చూస్తున్న "యాసిడ్ దాడులు, కత్తిపోట్లు, అమ్మాయిల తల్లిదండ్రులపై దాడులు మొ॥వి". నాగరికత పేరుతో నైతిక పతనం ఎంత వరకూ సమంజసమో పిల్లలకు తెలియజేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది.

చేతులు కాలాక ఆకులు పట్టుకున్న విధంగా కాకుండా, చిన్నప్పటి నుండే ముహమ్మద్(స)వారు బోధించిన సభ్యతా సంస్కారాలను పిల్లలకు అలవాటు చేయాలి. అదే మనం మన పిల్లలకిచ్చే గొప్ప ఆస్తి. ఆ ఆస్తే పిల్లల జీవితాలను సంతోషమయం చేస్తుంది. 'డబ్బు, బంగారం, ప్రాపర్టీల రూపంలో అందే ఆస్తి వలన సుఖం కలగవచ్చు లేదా దు:ఖం కలగవచ్చు. సభ్యత సంస్కారాలు లేని ఆస్తి వలన సంతోషం ఎంత మాత్రం కలుగదు''.

అభివృద్ధికి హిజాబ్ ఎంతమాత్రం ఆటంకం కాదు. వికృత చేష్టలు తగ్గుతాయి. అమ్మాయిలు ఎటువంటి టెన్షన్ లేకుండా చదువుపై దృష్టి కేంద్రీకరించ గలుగుతారు. ఆలోచించండి!

**వడదెబ్బ నుంచి రక్షించుకోండిలా ..**

(అని వివరిస్తూ క్రింది ఫొటోను ఓ దినపత్రిక ప్రచురించింది.



**ఫొటోలో చూపిన ఈ వస్త్రధారణ ముస్లిమ్ మహిళ ధరించే బురఖా / నిఖాబ్ కి ఏవిధంగా భిన్నంగా ఉందో చెప్పగలరా?**

**'ముస్లిమ్ స్త్రీలు ధరించే విధంగా ధరించండి' అని వ్రాస్తే ఎంత స్పష్టంగా ఉండేది. కాని అలా వ్రాయగలరా?**

కాని అలా వ్రాస్తే ముస్లిమ్ స్త్రీకి స్వేచ్ఛ ఉందని, ఆమె రక్షణ కొరకు ఆమె ధర్మం ముందుగానే ఆదేశించిందని ఒప్పేసుకున్నట్లు అయిపోతుంది. పాకిస్తాన్ దేశంపై నున్న శత్రుత్వాన్ని ముస్లిములపైనా, ఇస్లామ్ పైనా చూపడం ధర్మమా? పాకిస్తాన్ కేవలం ముస్లిములు ఎక్కువగా నున్న దేశం మాత్రమే. అదేమీ ఇస్లామీయ చట్టం ప్రకారం పాలించే దేశమేమీ కాదు. వాస్తవానికి 100% ఇస్లామీయ చట్ట ప్రకారం పాలించే దేశం ప్రస్తుతం ప్రపంచంలో ఏదీ లేదు. పాలించేది పాకిస్తాన్ ప్రభుత్వమే అయినా, అమెరికా ప్రభుత్వం ఎలా చెబితే అలా పాలించడం తప్ప ఆ దేశం ఏమీ చేయలేదు. అమెరికా చేతిలో పరోక్షంగా బందీయై పోయింది.

**వడదెబ్బ నుండి రక్షించుకోవడానికి వారు చెప్పిన జాగ్రత్తలలో రెండు:**

1. వీలైనంత వరకూ నూలు వస్త్రాలు **వదులుగా ఉండేవాటిని** మాత్రమే ధరించాలి.
2. ఎండలో పనిచేసేవారు తలపాగా, టోపీ ధరించాలి.

నిజంగా మగవాని చెప్పుచేతల్లో ఉండి,
వారు చెప్పినట్లు చేస్తూ స్వేచ్ఛను కోల్పోయింది ఎవరు?
తమ కోరికలకు అనుగుణంగా
స్త్రీని విలాస వస్తువుగా, సుఖాన్ని అందించే యంత్రంగా
భావించబట్టే, కొంతమంది మగవాళ్ళు స్త్రీని
పూర్తిగా బట్టలు వేసుకోకుండా లోదుస్తులతో
కనిపించే విధంగా, అర్ధ నగ్నంగా కనిపించే విధంగా
ప్రోత్సహిస్తున్నారు. ఈ స్త్రీలు చేసుకుంటున్న వేషధారణ
నీతిలేని మగవాళ్ళ కోరికలను తృప్తి పరచడానికే!
అలాంటి మూర్ఖులకు బానిసలుగా బ్రతుకుతూ,
దానిని స్వేచ్ఛ అనుకోవడం
నిజంగా ఎంత మూర్ఖత్వమో
నేటి చదువుకున్న స్త్రీలు ఇప్పటికైనా ఆలోచించాలి.

(38వ పేజీ తరువాయి భాగం)

ఇతర ధర్మాలలోని బాబాలు ఎటువంటివారో, అటువంటి వారే ఈ 'దాయీలు'. బాబాలు విదేశాలలో ద్వీపాలు (islands) కొంటున్నట్లే, ఈ దాయీలు ఏ విధమైన కష్టం లేకుండా ధనార్జన చేస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

కాబట్టి దాయీల ప్రోగ్రామ్స్‌కు హాజరై మీ డబ్బు మరియు సమయాన్ని వృథా చేసుకోకుండా, ఖాళీ సమయాలలో మస్జిద్‌లో కొందరితో కలిసి ఖుర్‌ఆన్ చదవండి. పైనుండి ఇన్శా అల్లాహ్ మీపై ప్రశాంతత దిగుతుంది.

చెడును చేతితో ఆపాలి. అది సాధ్యం కాకపోతే నోటితో ఆపడానికి ప్రయత్నించండి. అదీ చేతకాకపోతే కనీసం అది తప్పని మీ మనస్సుకు మీరు చెప్పుకోండి. ఆ తప్పుకు మీరు దూరంగా ఉండండి.

పేదవారికి మరియు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయండి. తోటి మానవులతో చిరునవ్వుతో మాట్లాడితే, అది కూడా దానమే!

**చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా శాంతియుతంగా ప్రభుత్వానికి తెలియజేయడం ముస్లిములుగా మన బాధ్యత.**

# ఖుర్ఆన్‌ని అర్థం చేసుకుంటూ చదువ్వుదాం - 19

**ఫి'లె సులాసీ ముజర్రద్ (మూడు అక్షరాల క్రియా పదాలు)** فِعل ثلاثي مُجَرَّد سَمِعَ يَسْمَعُ

| | | | | | |
|---|---|---|---|---|---|
| **చేయుట**<br>to do | فِعْل పని (ఫి'అల్) | فَاعِل చేసేవాడు (ఫా'ఇల్) | اِفْعَلْ నీవు చేయి (ఇఫ్'ఇల్) | يَفْعَلُ చేస్తాడు (యఫ్'ఇలు) | فَعِلَ చేశాడు (ఫ'అల) |
| **వినుట** سننا<br>to hear | سَمَاعَة (సమా'అహ్) | سَامِع (సామి'అ్) | اِسْمَعْ (ఇస్మ'అ్) | يَسْمَعُ (యస్మ'ఉ) | سَمِعَ (సమి'అ) |
| **దు:ఖంచుట** غمگین ہونا<br>to be grieved | حُزْن (హుజ్న్) | حَازِن (హాజిన్) | اِحْزَنْ (ఇహ్జన్) | يَحْزَنُ (యహ్జను) | حَزِنَ (హజిన) |
| **ఆలోచించుట** گمان کرنا<br>to think; to consider | حُسْب (హుస్బ్) | حَاسِب (హాసిబ్) | اِحْسَبْ (ఇహ్సబ్) | يَحْسَبُ (యహ్సబు) | حَسِبَ (హసిబ) |
| **రక్షించుట** نگرانی کرنا<br>to guard;<br>to protect حفاظت کرنا، | حِفْظ (హిఫ్జ్) | حَافِظ (హాఫిజ్) | اِحْفَظْ (ఇహ్ఫజ్) | يَحْفَظُ (యహ్ఫజు) | حَفِظَ (హఫిజ) |
| **నష్టపోవుట**<br>to lose<br>نقصان اٹھانا | خُسْر (ఖుస్ర్) | خَاسِر (ఖాసిర్) | اِخْسَرْ (ఇఖ్సర్) | يَخْسَرُ (యఖ్సరు) | خَسِرَ (ఖసిర) |
| **ఒకరిపై కరుణ కలిగి ఉండుట**<br>to have mercy on some one رحم کرنا | رَحْمَة (రహ్మహ్) | رَاحِم (రాహిమ్) | اِرْحَمْ (ఇర్హమ్) | يَرْحَمُ (యర్హము) | رَحِمَ (రహిమ) |
| **హాజరగుట, సాక్ష్యమిచ్చుట**<br>to bear witness;<br>to be present گواہی دینا | شُهُود (షహూద్) | شَاهِد (షాహిద్) | اِشْهَدْ (ఇష్హద్) | يَشْهَدُ (యష్హదు) | شَهِدَ (షహిద) |
| **తెలుసుకొనుట** جاننا<br>to know | عِلْم (ఇల్మ్) | عَالِم (ఆలిమ్) | اِعْلَمْ (ఇత్లమ్) | يَعْلَمُ (యత్లము) | عَلِمَ ('అలిమ) |
| **పని చేయుట** عمل کرنا<br>to work; to do | عَمَل (అమల్) | عَامِل (ఆమిల్) | اِعْمَلْ (ఇత్మల్) | يَعْمَلُ (యత్మలు) | عَمِلَ (అమిల) |
| **ఇష్టపడకపోవుట**<br>to dislike; to detest<br>ناپسند کرنا کراہت کرنا | كُرْه (కుర్హ్) | كَارِه (కారిహ్) | اِكْرَهْ (ఇక్రహ్) | يَكْرَهُ (యక్రిహు) | كَرِهَ (కరిహ) |
| **గమనించుట, చూచుట**<br>to watch; to see دیکھنا | بَصَر (బసర్) | بَاصِر (బాసిర్) | اُبْصُرْ (ఉబ్సుర్) | يَبْصُرُ (యబ్సురు) | بَصُرَ (బసుర) |

**ఖుర్'ఆన్‌లో మొత్తం పదాల సంఖ్య = సుమారు 77,800.** ***ఈ 19 నెలల్లో నేర్చుకున్న ఖుర్'ఆన్ పదాల శాతం : 66.3***

ఈ నెల నేర్చుకున్న పదాలు 1342 (అంటే ఈ పేజీలోని పదాలు ఖుర్'ఆన్‌లో 1342 చోట్ల చూడవచ్చు) <u>source: www.emuslim.com</u>

12

# బాలబాలికలకు ప్రత్యేకం

**ప్రతీ స్త్రీ లేదా పురుషునికి తొలి బడి అమ్మ ఒడి. గొప్ప గొప్ప జ్ఞానులు, మేధావుల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉంటుంది. తొలి గురువులు తల్లిదండ్రులే. ఆ తరువాతనే, పాఠశాలలో చేరిన దగ్గరనుండి, మిగిలిన గురువులు పరిచయమౌతారు. వీరందరినీ మీరు గౌరవించాలి. అయితే వీరందరికీ జ్ఞానాన్ని ఇచ్చిన సృష్టికర్తే విశ్వమంతటికీ గురువు - ఆయనే 'అల్లాహ్'. ఏ గురువు చెప్పినా అర్థం కాకపోయినా లేక మరేదైనా చెప్పుకోలేని సమస్య మీకొస్తే డైరెక్టుగా అల్లాహ్‌నే అడగండి. ఆయన వింటాడు. మీకు జవాబు కూడా వస్తుంది. ఆరాధ్యుడిని అర్థం చేసుకుంటే మీరే టాప్ రేంకర్స్.**

## దైవప్రవక్త ఇద్రీస్(అ)

గత సంచిక నుండి ఒక్కొక్కరిగా అల్లాహ్ పంపిన ప్రవక్తల జీవితచరిత్రను అందించడం ప్రారంభించాము.

**గమనిక :** ఈ వ్యాసం పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉండాలని సులభతరం చేసి అందిస్తున్నాము.

తొలి మానవుడు మరియు అల్లాహ్ యొక్క ప్రవక్త అయిన ఆదమ్(అ) వారి గురించి వివరంగా క్రిందటి సంచికలో చెప్పుకున్నాము. ఆదమ్(అ) వారి తరువాత ఆయన కుమారుడు షీస్(అ) ప్రవక్త అయ్యారు. ఆయన తరువాత షీస్(అ)వారి మునిమనుమడైన ఇద్రీస్(అ) ప్రవక్త అయ్యారు.

షీస్(అ)వారు అల్లాహ్ చూపిన మార్గాన్ని ప్రజలకు బోధించారు. ఎంతో కాలం గడిచింది. తరాలు మారిపోయాయి. ప్రజలు షీస్(అ)వారి బోధనలను మరచిపోయారు. ప్రజలు అపమార్గం వైపు వెళుతున్నారు.

ఇస్లామ్ సందేశాన్ని శాశ్వతంగా ప్రజలు మరచిపోకుండా అల్లాహ్ ఎల్లప్పుడూ కాపాడుతూనే ఉంటారు. తన సృష్టికి మార్గదర్శకత్వాన్ని చూపకుండా అల్లాహ్ వదిలివేయరు. అల్లాహ్ ప్రజలకు మరలా సందేశాన్ని అందించారు.

ఏ విధంగా?

మరో ప్రవక్త గారిని పంపారు. ఆయన పేరు - ఇద్రీస్(అ).

ఈ ప్రవక్త గారి గురించి ఖుర్'ఆన్ గ్రంథంలో రెండు సూరహ్‌లలో ప్రస్తావన వచ్చింది. ఆయన ప్రస్తావన ఉన్న ఖుర్'ఆన్ ఆయత్‌లను దిగువన ఇస్తున్నాము.

**"మరియు ఈ గ్రంథం (ఖుర్'ఆన్)లో వచ్చిన ఇద్రీస్ గాథను ప్రస్తావించు. నిశ్చయంగా ఆయన సత్యవంతుడైన ప్రవక్త. మరియు మేము అతనిని ఉన్నత స్థానానికి ఎత్తాము."** (ఖుర్'ఆన్ 19:56-57)

**"మరియు (జ్ఞాపకం చేసుకోండి), ఇస్మాయీల్, ఇద్రీస్ మరియు జ'ల్‌కిఫ్ల్. వీరందరూ కూడా సహనశీలురైన వారే! మరియు మేము వారందరినీ మా కారుణ్యంలోకి తీసుకున్నాము. నిశ్చయంగా, వారందరూ సద్వర్తనులు.** (ఖుర్'ఆన్ 21:85-86)

పై ఆయత్‌లను బట్టి ఇద్రీస్(అ)వారి జీవిత చరిత్రను వివరంగా తెలియ జేయడం కష్టమైన పని. హదీస్‌ల ద్వారా కూడా ఆయన గురించి చెప్పడానికి కావలిసినంత సమాచారం లేదు. ఇబ్నె కసీర్ గారి 'ఖససుల్ అంబియా'లో కేవలం రెండు చిన్న పేరాలు మాత్రమే ఉన్నాయి.

కాని ఈ ప్రవక్త గారి గురించి రెండు వాక్యాలు మాత్రమే కాకుండా, అందుబాటులో నున్న అన్ని మూలాల నుండి సాధ్యమైనంత సమాచారాన్ని అందించడానికే ప్రయత్నించాము. ముహమ్మద్(స)వారు జిబ్రీల్(అ)వారితో కలిసి చేసిన గగన యాత్రకు సంబంధించి ఓ హదీస్‌ను 'ముహమ్మద్(స) వారిపై ప్రపంచ వ్యాప్తంగా జరుగుచున్న దుష్ప్రచారం' పుస్తకంలో వివరంగా తెలియజేశాము. (సహీహ్ బుఖారీ, 3887, 63వ పుస్తకం, అధ్యా. 42, సంపుటి 5).

ఆ హదీస్ ద్వారా తెలిసిన విషయం : ముహమ్మద్(స)వారు 7 ఆకాశాలలో 8 మంది ప్రవక్తలను కలిసి మాట్లాడారు. రెండవ ఆకాశంలో ఇద్దరు ప్రవక్తలతో మాట్లాడారు - వారిలో ఒకరు ఈసా(అ) మరియు మరొకరు యహ్యా(అ). 4వ ఆకాశంలో ఇద్రీస్(అ)వారిని కలిశారు.

ఖుర్'ఆన్ గ్రంథంలో ఎందరో ప్రవక్తల గురించి చెప్పడం జరిగింది. కొందరి ప్రవక్తల గురించి చాలా వివరాలున్నాయి. మరికొందరి ప్రవక్తల గురించి హదీస్ గ్రంథాలలో వివరణలున్నాయి. అందుబాటులో నున్న ఇస్లామీయ చరిత్రకారులు తెలియజేసిన విషయాలను సేకరించి ఈ వ్యాసంలో అందిస్తున్నాము. ఎందుకంటే బాలబాలికలకు ఆరాధనపై ఒక స్పష్టమైన భావన ఏర్పడాలంటే ఇవి చాలా అవసరమని భావించాము.

ఇరాఖ్‌లోని బాబిలోన్‌లో ఇద్రీస్(అ) జన్మించారు. ఆయనపై దివ్య

సందేశం అవతరించక పూర్వం, ఆయన షీస్(అ) వారిపై అవతరించ బడిన గ్రంథ నియమాలను అనుసరించేవారు.

ఆయనకు కొంత వయస్సు వచ్చాక, అల్లాహ్ ఆయనకు ప్రవక్త పదవిని అనుగ్రహించారు. ఆయన జీవిత కాలంలో ప్రజలంతా ముస్లిములే! ముష్రిక్‌లు లేరు. అంటే అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు. మరొకరిని ఆరాధించలేదు.

అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలని మరియు పాపాలు చేయకూడదని ఆయన తన ప్రజలకు బోధించేవారు. ఆయన చాలా తెలివైనవారు ప్రజలకు ఎన్నో కొత్త కొత్త మెళుకువలను(skills) నేర్పించారు.

అల్లాహ్ అనుగ్రహంతో ఇద్రీస్(అ) చాలా నేర్చుకున్నారు. కలంతో వ్రాయడాన్ని నేర్చుకున్న తొలి వ్యక్తి ఆయనే. అంతేకాదు Arithmatic (అంక గణితం), ఖగోళశాస్త్రాలను ప్రారంభించింది ఆయనే!

తబరీ ప్రకారం, ఇద్రీస్(అ) వస్త్రాలను కత్తిరించి కుట్టేవారు. ఇబ్నె కసీర్ ప్రకారం ఆదమ్(అ), షీస్(అ) ప్రవక్తల తరువాత మూడవ ప్రవక్త ఇద్రీస్(అ).

నక్షత్రాలను, గ్రహాలను గెలాక్సీలను మొట్టమొదట అధ్యయనం చేసినవారు ఇద్రీస్(అ). బరువులను ఏ విధంగా తూకం వెయ్యాలో నేర్పారు. రక్షణ కోసం మరియు వేట కోసం ఆయుధాలను తయారు చేశారు.

మీకు తెలిసిన కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు అధ్యయనం మొట్టమొదట ఆయనే చేశారు. ఇద్రీస్(అ)వారిపై అల్లాహ్ 30 పుస్తకాలను అవతరింప జేశారు.

ఇద్రీస్(అ)వారి కాలంలో ఓ క్రూరుడైన రాజు ఉండేవాడు. ప్రజల జీవితాలపై మరియు వారి ఐశ్వర్యంపై పూర్తి అజమాయిషీ అతనికే ఉండేది. ఒకరోజు ఆ రాజు రాజధాని నుండి విహారయాత్రకు బయలు దేరాడు.

దారిలో ఆయన చాలా అందమైన తోటను చూశాడు. అది అతనికి బాగా నచ్చింది. అతడు యజమానిని పిలిచి ఆ తోటను తనకిచ్చేయ మన్నాడు. ధర్మ పరాయణుడు, దైవభీతి పరుడైన ఆ యజమాని తన కుటుంబానికి ఆ తోట మాత్రమే ఆధారమని దానిని ఇవ్వలేనని సమాధాన మిచ్చాడు. ఆ రాజు ఆ తోటను కొనుగోలు చేస్తానని చెప్పాడు కాని ఆ యజమాని తిరస్కరించాడు. చాలా కోపంతో ఆ రాజు తన కోటకు తిరిగి వచ్చాడు.

ఆ రాజు భార్య అల్పబుద్ధి గల స్త్రీ. రాజు నుండి ఏమి జరిగిందో విని, రాజుకొక సలహా ఇచ్చింది. విశ్వాసం లేని కొందరు స్నేహితులును సాక్షులుగా కోర్టుకి పిలవమని చెప్పింది. వారితో ఆ తోట యజమాని అల్లాహ్‌పై విశ్వాసం లేనివాడని మరియు అతడు రాజుకి వ్యతిరేకంగా కుట్ర పన్నాడని ప్రమాణం చేయమని చెప్పింది. ఈ అబద్ధాలకోరులు కోర్టులో ఇచ్చిన సాక్ష్యాన్ని బట్టి, యజమాని పిలవబడ్డాడు అతనిపై నేరారోపణలు జరిగాయి.

తాను అమాయకుడనని ప్రమాణం చేసినప్పటికీ, ఆ రాజు అతని మాటలు వినకుండా, అతనిని చంపించాడు. తరువాత ఆ మరణించిన వ్యక్తి యొక్క భూమిని రాజు తీసేసుకున్నాడు.

అసూయపరుడైన రాజు చేసిన ఈ హత్య అల్లాహ్‌కు ఆగ్రహం కలిగించింది. 'అతడు ఓ ధర్మపరాయణుడిని చంపడమే కాకుండా అతని భూమిని దొంగిలించి అతని కుటుంబాకి ఆధారంలేకుండా వదిలేసాడని. అల్లాహ్ అతని నుండి రాజ్యాన్ని తీసుకుని అతనిని శిక్షిస్తారని మరియు అతని రాజధానిని నాశనం చేస్తారని, దుర్మార్గురాలైన అతని భార్య మాంసం కుక్కలచే తినబడేలా చేస్తారని' చెప్పమని ఇద్రీస్(అ)వారికి ఆదేశించబడింది.

ఇద్రీస్(అ) ఈ సందేశాన్ని తీసుకుని కోటకి వచ్చినప్పుడు, ఆ రాజు ఉగ్రుడై ఆయనతో అన్నాడు, 'నా చేతితో చంపబడక ముందే నీవు ఈ స్థలాన్ని వదిలివెళ్ళడమే మేలు'.

ఇద్రీస్(అ) వెళ్ళి పోయారు. కాని ఆ రాణి కొందరు మనుష్యుల్ని ఆయన వెనుక పంపి ఆయనను చంపించాలని నిర్ణయించుకుంది.

ఇద్రీస్(అ)వారు తాను ప్రమాదంలో ఉన్నారని తెలుసుకుని ఆ పట్టణాన్ని వదిలేసి ఓ కొండగుహలో దాక్కున్నారు మరియు ఓ దైవదూత ఆయనకు ఆహారాన్ని అందించేవారు.

'ఓ ప్రభూ! మీ అనుగ్రహాలను ఆ పట్టణం పైకి పంపకండి' అని అల్లాహ్‌ను ప్రార్థించారు.

ఇద్రీస్(అ)వారి ప్రార్థన స్వీకరించబడింది మరియు అల్లాహ్ యొక్క శిక్ష ఆ రాజుపై దిగింది. అతడు తన సింహాసనాన్ని పోగొట్టుకుని అవమాన కరమైన చావు చచ్చాడు. అతని రాజధాని నాశనమైంది. మరియు అడవి కుక్కలు అతని భార్య మాంసాన్ని తినేశాయి. ఆ రాజ్యం మరో క్రూరుడైన రాజు చేతిలోకి వెళ్ళింది.

ఆ పట్టణాన్ని ఇద్రీస్(అ) వదిలి 20 సంవత్సరాలైంది. ఆ కాలంలో ఒక చుక్క వర్షం కూడా పడలేదు అక్కడ. ప్రజలు తీవ్రంగా బాధపడ్డారు. ప్రవక్త ఇద్రీస్(అ)వారి శాపమే దీనికి కారణమని ప్రజలు గ్రహించారు. తమని క్షమించమని వారు అల్లాహ్‌ను ప్రార్థించారు.

అల్లాహ్ వారి ప్రార్థనలను స్వీకరించి తిరిగి ఇద్రీస్(అ)వారిని ఆ పట్టణానికి పంపారు. ప్రజలు ఆయన చుట్టూ చేరి ఆయనకు విధేయత చూపుతామని మరియు అల్లాహ్‌నే ఆరాధిస్తామని వాగ్దానం చేశారు. తరువాత ఇద్రీస్(అ) వర్షం కోసం ప్రార్థించారు. కరువు కాలం ముగిసింది.

ప్రవక్త ఇద్రీస్(అ) తన ప్రజలకు చాలా సంవత్సరాలు మార్గదర్శకుడిగా ఉన్నారు. మొత్తం ప్రజలచే గౌరవాన్ని మరియు ప్రేమని పొందిన ప్రవక్త - ఇద్రీస్(అ).

చాలా కాలం గడిచింది. చాలా మంది ప్రజలు పాపాలకు పాల్పడు తుండటంతో ఇద్రీస్(అ) కొంతమంది ముస్లిములతో ఆ ప్రాంతాన్ని వదిలేసారు. ఇళ్ళను వదిలి వెళ్ళడానికి వారికి కష్టంగా అనిపించింది.

''మనం బాబిలోన్‌ను వదిలినట్లయితే, ఇటువంటి ప్రదేశాన్ని మనమెక్కడ కనుగొంటాము?'' అని వారు ఇద్రీస్(అ)వారిని అడిగారు.

ఇద్రీస్(అ)వారు చెప్పారు, '**అల్లాహ్ కొరకు మనం వలస వెళితే, మనకు ఆయనే జీవనోపాధి చూపిస్తారు**'.

ఆ విధంగా ప్రజలు ఇద్రీస్(అ)వారితో ఈజిప్టుకు చేరుకున్నారు. వారు నైలునదిని చూశారు. ఇద్రీస్(అ) నది ఒడ్డున నిలుచుని 'సుబహానల్లాహ్' అని చెబుతూ సర్వశక్తివంతుడైన అల్లాహ్ పేరుని ప్రస్తావించారు.

ఆ నది సమీపంలో నివశించే తెగలకు ఆయన(అ) ఇస్లామ్ గురించి బోధించేవారు. నైలు నది ప్రజలకు ఆయన(అ) చేసిన బోధనలలో కొన్ని :

- ఇతరులు కల్గి ఉన్నవి తమకు లేనందుకు అసూయపడవద్దు.
- ఉన్నదానితో సంతోషంగా బ్రతకాలి మరియు ఎల్లప్పుడూ ఇంకా, ఇంకా కావాలి అని కోరుకోకూడదు.
- చేసిన వాగ్ధానాలను భంగపరచకూడదు.
- సహనంతో ఉండాలి.
- నిజాయితీగా అల్లాహ్‌ను ఆరాధించాలి.
- మత్తు పానీయాలను నిషేధించారు.

**భాషలు మరియు నగరాలు :**

ఆయన కాలంలో 72 భాషలు వాడుకలో ఉండేవి.

ప్రతీ జాతికి వారి భూభాగంలో ఒక నగరాన్ని నిర్మింప జేశారు.

ఆయన కాలంలో 88 నగరాలు ఉండేవి.

ఆయనకు అల్లాహ్ గొప్ప జ్ఞానాన్ని ఇచ్చారు. వివేకంతో కూడిన ఆయన బోధనలలో ఒకటి : '**(అల్లాహ్‌పై) విశ్వాసంతో పాటు ఉండే సహనం, సాఫల్యానికి దారితీస్తుంది**'.

ఇబ్నె జరీర్ గారు రౌజతుల్ అహ్‌బాబ్‌లో ఇలా చెప్పారు : 365 సంవత్సరాల వయస్సులో ఇద్రీస్ ప్రవక్త(అ)వారి స్నేహితుడైన దైవదూత ఆయనను ఆకాశాలపైకి తీసుకు వెళ్ళారు మరియు వారు 4వ ఆకాశానికి చేరినప్పుడు, మృత్యుదూతను కలిసారు. ఆ దైవదూత, మృత్యుదూతను ఇంకెన్ని సంవత్సరాలు ఇద్రీస్(అ) జీవిస్తారని ప్రశ్నించారు. మృత్యుదూత చెప్పారు, "ఇద్రీస్ ఎక్కడ? ఎందుకంటే ఆయన జీవితాన్ని ముగించమని నేను ఆదేశించబడ్డాను". ఇద్రీస్(అ) అప్పుడు నాల్గవ ఆకాశంలో ఉన్నారు. మరియు తన స్నేహితుడైన దైవదూత రెక్కలపైనే ప్రాణం విడిచారు".

తరువాయి కాలంలో ఇబ్లీస్(షైతాన్) ప్రజలకు మానవ రూపంలో కనిపించాడు. వారితో గుసగుసలాడాడు - మరణించిన 5గురు ధర్మపరాయణులైన వారి విగ్రహాలను నిర్మించాలని, ఆ విధంగా వారిని ఎల్లప్పుడూ గుర్తు చేసుకోగలుగుతారని వారిని నమ్మించాడు. కొందరు ప్రజలు ఆ ఐదుగురి విగ్రహాలు తయారు చేశారు. చాలా కాలం గడిచిపోయింది. కొత్త తరం వచ్చింది. ఇబ్లీస్ వారి వద్దకు వచ్చి మీ పూర్వీకులు ఆ విగ్రహాలను ఆరాధించేవారని, మీరు కూడా వీటిని ఆరాధించాలని నమ్మింపజేసి మార్గభ్రష్టత్వంవైపుకు తీసుకుపోయాడు. కొందరు అతనిని అనుసరించారు.

అప్పటి వరకూ అంటే అన్ని వందల సంవత్సరాల వరకూ విగ్రహారాధన అనేది భూమిపై జరగలేదు. ఇద్రీస్(అ)వారి తరువాతే ప్రారంభమైంది.

అయితే ఈ విషయాలకు సంబంధించి స్పష్టమైన వివరాలతో సహా మరో ప్రవక్త గారి జీవిత చరిత్రను ఇన్షాఅల్లాహ్ వచ్చే సంచికలో అందిస్తాము.

---

**స్కూల్స్ తెరిచారు. ఇక మధ్యాహ్న భోజనాలు స్కూలులోనే!**
**క్రింది దువాలు చదవండి.**

**భోజనం తినడానికి ముందు దువా**

بِسۡمِ اللهِ బిస్మిల్లాహ్

**In the Name of ALLAH** **అల్లాహ్ పేరుతో**

**భోజనం తినే ముందు 'బిస్మిల్లాహ్' అనడం మర్చిపోయి, తరువాత గుర్తు వస్తే ఇలా చెప్పండి :**

బిస్మిల్లాహి ఫీ అవ్వలిహి వ ఆఖిరిహి

بِسۡمِ اللهِ فِيۡ أَوَّلِهِ وَ آخِرِهِ

**In the Name of ALLAH, in its beginning and end**

**ప్రారంభంలోనూ మరియు ముగింపులోనూ 'అల్లాహ్ పేరుతో'**

**భోజనం ముగించిన తరువాత**

అల్‌హమ్‌దు లిల్లాహిల్లదీ అత్‌అ'మనీ హదా వ రజఖనీహి మిన్ గైరి హౌలి మ్మిన్నీ వ లా ఖువ్వత్

اَلۡحَمۡدُ لِلّٰهِ الَّذِيۡ أَطۡعَمَنِيۡ هٰذَا وَ رَزَقَنِيۡهِ مِنۡ غَيۡرِ حَوۡلٍ مِنِّيۡ وَ لاَ قُوَّةٍ

**All praise is for ALLAH who fed me this and provided it for me without any might nor power from myself**

**పొగడ్తలన్నీ అల్లాహ్ కొరకే ఇది నాకు తినిపించినందుకుగానూ మరియు నా కొరకు సమకూర్చినందుకు గానూ**

**నా నుండి ఎటువంటి శక్తి లేకున్నా ఎటువంటి సామర్థ్యం లేకున్నా**

---

**స్కూలులో దువా చదవడం బావుండదని భావించకండి. మీ క్లాస్‌మేట్స్ అడిగితే ఆ దువాల యొక్క అర్థం వారికి తెలియజేయండి.**

# ధర్మ సందేశ ప్రచారం

## ఖుర్'ఆన్ మరియు సున్నత్ తెలుగులో

దావా (దావత్ - అల్లాహ్ మార్గంవైపు పిలవడాన్ని) జీవనోపాధిగా చేసుకో కూడదని, వ్యాపారంగా చేసుకో కూడదని, 'దాయీ'గా పిలుపించు కోవడం కంటే 'ముస్లిమ్'గా పిలుపించుకోవడం ఉత్తమమని, దావా అనేది ప్రతి ముస్లిమ్ యొక్క బాధ్యత అని, ఆ బాధ్యతను ప్రవక్త(స)వారు సూచించిన సౌమ్యమైన విధానంలో, మంచి కారెక్టర్‌తో చేయవలసి ఉంది అని ఈ శీర్షికలో అందించిన తొలి 6 వ్యాసాలలో తెలియజేశాము. అవి మా వ్యక్తిగత అభిప్రాయాలు ఎంతమాత్రం కావు. **ప్రతీ విషయానికి ఖుర్'ఆన్ మరియు హదీస్‌లను ఆధారంగా చూపాము.** మనకు ఖాళీ లేదని, డబ్బిచ్చి ఎవరిచేతో మన సలాత్(నమాజ్)ను చేయించుకుంటే, అది మన ఆరాధన ఏవిధంగా కాదో, అదేవిధంగా ఎవరికో డబ్బు ఇచ్చి మన తరపున అల్లాహ్ మార్గంవైపు పిలవమని చెప్పడం కూడా, మనం పిలిచినట్లు కాదని సోదరులు అర్థం చేసుకున్నారు. తులనాత్మక అధ్యయనాలు మరియు ఇతర గ్రంథాలతో దావా చేయడం వంటి ఇస్లామ్ వ్యతిరేక కార్యక్రమాల గురించి కూడా స్పష్టంగా తెలియజేయబడింది.

10 **కాఫిర్ ☑ ముష్రిక్ ☑ మోమిన్ ☑ మునాఫిఖ్ ☑** ఆలిమ్ ☐

# ఆలిమ్ عالِم

**(SCIENTIST / SCHOLAR / EXPERT)**

***అల్లాహ్ మార్గం వైపు పిలిచే ప్రతీ ముస్లిమ్ ముందుగా కొన్ని అరబీ పదాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి. లేకపోతే ఎదుటివారి మనస్సు గాయపడే అవకాశముంది. అంతేకాకుండా, ఎవరెవరితో అల్లాహ్ ఏ విధంగా ప్రవర్తించమన్నారో ముందుగా తెలుసుకుంటే మన బాధ్యతను సక్రమమైన పద్ధతిలో నిర్వర్తించ గలుగుతాము. అందుకే కొన్ని ముఖ్య పదాలను ఒక దాని తరువాత ఒకటిగా ఈ శీర్షికలో ఇన్షాఅల్లాహ్ అందిస్తాము.***

**'అల్-అలీమ్'** అనే పదం అల్లాహ్ యొక్క ఒక గుణాన్ని తెలిపే పేరు. 'అల్-అలీమ్' అంటే 'సర్వజ్ఞాని'. అల్లాహ్ యొక్క జ్ఞానం అన్నింటిని పరివేష్టించి ఉంటుంది. ఏది జరిగినా అది అల్లాహ్ జ్ఞానపరిధిలోనే జరుగుతుంది.

'అల్లాహ్' గురించి సరియైన అవగాహన లేని వారు **'సర్వ జ్ఞాని'** అనే పదానికి బదులుగా 'సర్వాంతర్యామి' అనే పదాన్ని ఉపయోగిస్తున్నారు. అది ఖుర్'ఆన్‌కి వ్యతిరేకం.

'అబ్దుల్ అలీమ్' అంటే సర్వజ్ఞాని యొక్క దాసుడు.

'ఇల్మ్' అంటే జ్ఞానం (knowledge), విజ్ఞానం (science) అనే అర్థాలున్నాయి. 'ఇల్మ్' గలవానిని 'ఆలిమ్' అంటారు.

> **'ఆలిమ్'** అనే పదానికి అర్థాలు : **Scientist (శాస్త్రవేత్త), Scholar (విద్వాంసుడు), Savant, Expert, Specialist, Authority, Adept, Master, Connoisseur, Knower**
>
> (AL-MAWRID - A Modern Arabic-English Dictionary)

మనం యూనివర్శిటీ స్థాయి వరకూ చదివే అన్ని రకాల సబ్జక్టులకు అరబీ పేర్లు ఉన్నాయి. వాటిలో కొన్నింటిని ఉదాహరణగా ఇక్కడ అందిస్తున్నాము. Physics (عِلْمُ الطَّبِيعَة ఇల్‌ముత్ తబీ'అహ్), **Chemistry** (عِلْمُ الكِيمِيَاء ఇల్‌ముల్ కీమియా), **Mathematics** (عِلْمُالرِّيَاضِيَّات ఇల్‌ముర్ రియ్యాజియ్యాత్), **Algebra** (عَلْمُ الجَبْر ఇల్‌ముల్ జబ్ర్), **Trigonometry** (عِلْمُ المُثَلَّثات ఇల్‌ముల్ ముసల్లసాత్), **Arithmetic** (عَلْمُ الحِساب ఇల్‌ముల్ హిసాబ్), **Psychology** ( عِلْمُ النَّفْس ఇల్‌మున్ నఫ్స్), **Hydrology** (عِلْمُ المِيَاه ఇల్‌ముల్ మియాహ్), **Botany** (عِلْمُ النَّبَات ఇల్‌మున్ నబాత్), **Zoology** ( عِلْمُ الحَيَوَان ఇల్‌ముల్ హయవాన్).

M.Sc. అంటే Master of Science (మాస్టర్ ఆఫ్ సైన్స్). ఇక్కడ మాస్టర్ అన్న పదం కూడా 'ఆలిమ్' అవుతుంది. M.Sc. ఫిజిక్స్ డిగ్రీ ఉన్న వ్యక్తిని, ఫిజిక్స్‌లో ఆలిమ్ అని పిలవవచ్చుగాని దానర్థం మొత్తం ఫిజిక్స్‌లో అతనికి సంపూర్ణ జ్ఞానం ఉందని కాదు. ఫిజిక్స్‌పై అవగాహన కలిగినవాడుగానూ, ప్రావీణ్యం గలవానిగా అర్థం చేసుకోవాలి. ఆ సబ్జక్టులో ఎన్నో స్పెషలైజేషన్స్ ఉన్నాయి. వాటిలో ఏదో ఒక అంశంపై పరిశోధన చేస్తారు. పరిశోధన చేసినవారికి ఆ అంశంపై మాత్రం మంచి జ్ఞానం ఉంటుంది.

అయితే ఇస్లామ్ విషయాలకు సంబంధించి 'ఆలిమ్' అంటే ఖుర్'ఆన్ హదీస్‌లను మరియు ఇతర ఇస్లామ్ సంబంధిత విషయాలను అధ్యయనం చేసినవాడని తెలుసుకోవాలి.

మనలో చాలామంది 'కరెంట్' అనగానే 'విద్యుత్' అని అర్థం చేసుకుంటారు. కరెంట్ పోయింది అంటారు. కాని ఇక్కడ కరెంట్ అంటే అది **ఎలక్ట్రిక్ కరెంట్**. వాస్తవానికి 'కరెంట్' అంటే ప్రవాహం. వాటర్ కరెంట్ అంటే నీటి ప్రవాహం. ఎలక్ట్రిక్ కరెంట్‌ను షార్ట్‌కట్‌లో కరెంట్‌గా పిలవడం అలవాటై పోయింది.

అదే విధంగా సైంటిస్ట్ కూడా 'ఆలిమ్' అయినప్పటికీ, మన నిత్య జీవితంలో 'ఆలిమ్' అనే పదాన్ని ఇస్లామీయ విద్య నేర్చుకున్న వారికే ఉపయోగించడం అలవాటై పోయింది.

మదరసాలలో 'ఆలిమ్' అనే కోర్సు చదివిస్తారు. ఆ కోర్సు పూర్తి చేసినవారు 'ఆలిమ్' లుగా పిలవబడుతున్నారు. ఆ తరువాత ఆలిమ్‌లలో ఆసక్తి కలిగిన కొందరు ఖుర్ఆన్ గ్రంథంపై, మరికొందరు హదీస్‌లపై, కొందరు సీరత్‌పై, ఈ విధంగా ఒక్కొక్కరూ ఒకో రకమైన ప్రత్యేక విషయంపై అధ్యయనం చేస్తూ ఉంటారు.

మన దేశంలో ఏ ఇంజినీరింగ్ కాలేజీలో చదివినా సరే, ఐఐటిలో ఇంజినీరింగ్ చేసిన వారికే మొదటి ప్రాధాన్యత ఇస్తారు. అదే విధంగా చదివిన మదరసాను బట్టి 'ఆలిమ్'కు కూడా ప్రాధాన్యత ఉంటుంది. వారి పేర్లను బట్టి వారు ఏ మదరసాలలో చదువుకున్నారో సాధారణంగా చెప్పవచ్చు. ఉదాహరణకు ఓ ఆలిమ్ పేరు చివర ఉమ్రీ అని ఉంటే, అతడు తమిళనాడులో నున్న ఉమ్రాబాద్ మదరసాలో చదివారని, ఇదే విధంగా ఖాసిమి, జామియీ, మదనీ, రిజ్వీ, ఖాద్రీ మొదలైన పదాలు వారు చదువుకున్న మదరసాలను తెలియజేస్తాయి. వాటిని బట్టి వారికొక గుర్తింపు ఉంటుంది.

**మంచి ప్రమాణాలున్న మదరసాలో చదివినప్పటికీ, ఆలిమ్ యొక్క విశిష్ఠత అతని కున్న జ్ఞానం మరియు ఆ జ్ఞానం ప్రకారం నడుచుకునే అతని ఆచరణపైనే ఆధారపడి ఉంటుంది.**

**ఆలిమ్‌ల అవసరం మనకు ఎంత ఉంది?**

**ఏ ఏ విషయాలలో ఆలిమ్‌ని సంప్రదించాలి?**

'ఇస్లామ్' సర్వమానవాళి కొరకు సకల లోకాల ప్రభువైన అల్లాహ్ అవతరింపజేసిన ధర్మమని మనకు తెలిసిన విషయమే! ఉదయం లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునేవారకూ, ప్రతీ విషయంలోనూ ఏ విధంగా ప్రవర్తించాలో, టాయిలెట్‌లో సైతం ఏ విధంగా శుభ్రం గావించు కోవాలో వివరించే అతి చిన్న విషయాలతో సహా అన్నింటిపై స్పష్టమైన బోధనలున్నాయి.

వీటన్నింటిని టీచర్ల దగ్గర నేర్చుకుని, వాటిపై అవగాహన కల్గిన వ్యక్తి 'ఆలిమ్' కనుక, మన నిత్య జీవితంలోని ప్రతీ విషయంపై ఆలిమ్‌ను సంప్రదించవచ్చు. కాబట్టి ప్రతీ ఒక్కరికి ఆలిమ్ అవసరం ఉంది.

కొందరు ఇలా అంటున్నారు : "**ఆలిమ్‌లు ముస్లిమ్ సమాజాన్ని పట్టించుకోవడం లేదు. ఈ రోజు ముస్లిముల పరిస్థితి ఇలా ఉందంటే దానికి కారణం ఆలిమ్‌లే**".

ఏ రంగమైనా అంతే! ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేవారు డాక్టర్లు, ప్రజలకు న్యాయం అందించాల్సినవారు లాయర్లు, శాంతి భద్రతలను కాపాడవలసిన వారు పోలీసులు. విద్యార్థులకు జ్ఞానాన్ని బోధించ వలసిన వారు టీచర్లు. పిల్లలకు సభ్యతా సంస్కారాలు నేర్పవలసినది తల్లిదండ్రులు.

పై వ్యక్తులలో వారి వారి బాధ్యతలను నిజాయితీగా నెరవేర్చే వారున్నారు మరియు బాధ్యతలను విస్మరించి స్వార్థంతో బ్రతికేవారూ ఉన్నారు. ఊరిలో విష జ్వరాలు ప్రబలితే, డాక్టర్ వస్తాడులే, అది అతని బాధ్యత అని కూర్చుంటారా? ప్రాణమంటే మమకారం కాబట్టి పరుగెట్టుకుని డాక్టర్ దగ్గరికి వెళతారు.

మరి జ్ఞానం విషయానికొస్తే మాత్రం ఆలిమ్ మీ దగ్గరకు పరుగెట్టుకు రావాలని అనుకోవడం సమంజసమా? ఆలోచించండి!

ఓ 'ఆలిమ్' ఇస్లామీయ జ్ఞాన వెలుగును ఓ చోట ప్రసరింపజేస్తే, అతని దగ్గర జ్ఞానాన్ని నేర్చుకున్న ప్రతీ ఒక్కరూ చిరు వెలుగులా ప్రకాశిస్తారు. అప్పుడు ఆ సమాజం జ్ఞాన వెలుగుతో నిండుతుంది. అంతే కాకుండా, సమాజంలోని ఇతర సోదరులను మీ జ్ఞానం ద్వారా, మరియు దాని ద్వారా నేర్చుకున్న ఆచరణ ద్వారా ఇస్లామ్‌వైపు ఆకర్షించ గలుగుతారు. అసలైన దావా అదే! ఆలిమ్‌లను కూర్చోబెట్టి గౌరవించ వలసిన స్థానంలో అర్హత లేని దాయీలను కూర్చోబెట్టారు. అందువల్లనే ముస్లిమ్ సమాజం ఈ స్థాయికి దిగజారిపోయింది.

**ఆలిమ్ అవసరం లేదనే వారు కూడా ఉన్నారు :**

ఇది ఎలా ఉందంటే చదవడం, వ్రాయడం మాత్రమే తెలిసిన కొందరు, "హైస్కూల్స్, కాలేజీలు, యూనివర్శిటీలలో పుస్తకాలుంటే చాలు. ఏ టీచర్ అవసరం లేదు. మేము వెళ్ళి చదువుకుని వచ్చేస్తాము. ఏదో పనిచేస్తున్నాము కదా!" అని అన్నట్లుంది. డాక్టర్ గారిని సంప్రదించ కుండానే మనకు తోచిన ఇంజెక్షన్లను, టాబ్‌లెట్లను కూడా వాడేయ గలమా?

కేవలం అనువాదాలు చదివి మాకు అర్థమై పోయిందని, మెడలో దాయీ బిళ్ళ తగిలించేసుకుని వీధుల్లో పడిపోయే ఎంతోమందికి అల్లాహ్ అంటేనే సరియైన అవగాహన లేదు. ఇక ఆచరణ ఎక్కడుంటుంది? ఇస్లామ్ అంటే నోటితో పలకడమే కాదు, ఆచరణ కూడా ఉండాలి.

ఎంతో జ్ఞానం ఉండి, అరబీ భాషలో మంచి ప్రావీణ్యం ఉన్న సహాబీలకు సైతం సూరహ్ బఖరా అర్థం కావడానికి 10 సంవత్సరాల కంటే ఎక్కువే సమయం పట్టింది అంటే, ఓ సారి ఆలోచించండి!

ప్రతీ విషయం స్పష్టంగా అర్థమయ్యేవరకూ ముహమ్మద్(స) వారిని అనుచరులు అడుగుతూ ఉండేవారు. ముహమ్మద్(స)వారు ఇస్లామ్ స్వీకరించిన వారికి శిక్షణ ఇప్పించేవారు.

నేడు అటువంటి శిక్షణ లేదు. ఈ రోజు ఇస్లామ్ స్వీకరిస్తే, రెండవరోజు 'దాయీ' బిళ్ళ మెడలో వేసుకొని 'దావా' అనడం సాధారణం అయిపోయింది. ముస్లిము కుటుంబంలో పుట్టినవారికీ శిక్షణ లేదు మరియు ఇస్లామ్ స్వీకరించాము అని చెప్పేవారికీ శిక్షణ లేదు. 'ఇల్మ్' సంపాదించాలనే ధ్యాస లేదు.

జ్ఞానాన్ని పొందడం వేరు. దావా వేరు. జ్ఞానం పొందిన తరువాత తదనుగుణంగా నమాజ్, దావా, రోజా, జకాత్ మొదలైన విధులు బాధ్యతగా ప్రతీ ముస్లిమ్ నిర్వర్తించాలి. **ఇల్మ్‌ను గౌరవించండి.**

ఆలిమ్ దగ్గర శిక్షణ పొందండి.

**ప్రతీ ముస్లిమ్ తన కారెక్టర్ ద్వారా చేసే దావాయే ఉత్తమమైన దావా.**

# రమదాన్

**రమదాన్ నెల ప్రారంభానికి దాదాపు నెల రోజులే ఉంది.**

రమదాన్ నెల అనగానే అందరికీ గుర్తుకు వచ్చేవి ముఖ్యంగా మూడు : 1. సౌమ్ (ఉపవాసం) 2. తరావీ సలాత్ 3. జకాత్ (ముస్లిములు కట్టవలసిన తప్పనిసరి పన్ను). వాస్తవానికి 'జకాత్' (విధి దానం) రమదాన్ నెలలోనే చెల్లించాలని లేదు. సంవత్సరానికి ఒకసారి ఇవ్వాలి. ఆ సంవత్సరం చంద్రమాన సంవత్సరం (354 రోజులు) కావాలి.

నగదు, బంగారం, వెండి మరియు ఇతర సంపదలపై సంవత్సరానికి ఒక్కసారే జకాత్ ఇవ్వాలి. కాని పంట విషయంలో మాత్రం పంట చేతికి ఎప్పుడొస్తే అప్పుడు జకాత్ ఇవ్వాలి.

**శాంతిబాట ఏప్రిల్ & మే, 2010 ప్రత్యేక సంచికలో సహీహ్ బుఖారీ, సహీహ్ ముస్లిమ్, అబూదావూద్, తిర్మిదీ, నసాయీ, ఇబ్నెమాజా హదీస్ గ్రంథాల నుండి జకాత్‌పై బోధించబడిన దాదాపు 709 హదీస్‌లను అధ్యయనం చేసి ఒక ప్రత్యేక వ్యాసాన్ని అందించడం జరిగింది. మా పాఠకులను ఒకసారి ఆ వ్యాసాన్ని మరలా చదవమని కోరుతున్నాము. క్రొత్తగా చేరిన పాఠకులు మా వెబ్‌సైట్** 'www.saanthibaata.net'**లో నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.**

ఆ వ్యాసంలో జకాత్ ఎలా ఇవ్వాలి? ఎవరికి ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? మొదలైన ఎన్నో విషయాలను సవివరంగా అందించాము.

ఆ వ్యాసానికి స్పందించి ఎందరో మాకు తమ అభిప్రాయాలను తెలియజేశారు. పత్రిక గత రమదాన్ నెల మొదటివారంలోనే అంది ఉంటే బాగుండేదని కొందరు అభిప్రాయపడ్డారు. అందుకనే ఈ సంవత్సరం ఓ నెల ముందుగా మా పాఠకులకు జకాత్ గురించి గుర్తు చేయాలని ఈ వ్యాసాన్ని అందిస్తున్నాము.

**జకాత్ :** భాషాపరంగా జకాత్ అంటే పెరుగుదల లేక శుద్ధి గావించడం (శుభ్రపరచడం) అని అర్థం. జకాత్ మన ఐశ్వర్యాన్ని శుద్ధి చేస్తుంది. ఒక నిర్ణీతమైన పరిమాణం (నిసాబ్) కంటే ఎవరి ఐశ్వర్యం ఎక్కువగా ఉంటుందో, వారు తప్పనిసరిగా జకాత్ చెల్లించాలి.

జకాత్ యొక్క విశిష్ఠతను తెలిపే ఆయత్‌లు ఖుర్‌ఆన్‌లో చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని : 2:43, 2:83, 2:110, 5:12, 7:156, 9:11, 9:60, 9:103, 22:78, 23:4, 24:56, 30:39, 73:20, 98:5.

**పంటల విషయంలో :** వర్షాధార పంటలు, నదులు మరియు నీటి కాలువలపై ఆధారపడిన పంటలపై 10వ వంతు జకాత్ ఇవ్వాలి. ఆ విధంగా కాకుండా బావుల ద్వారా లేక ఇతర విధానాల ద్వారా పండించిన పంటలపై 20వ వంతు జకాత్ చెల్లించాలి.

ఉదాహరణకు 100 బస్తాల పంట చేతికందితే, అది వర్షాధారం పంట అయితే దాని నుండి 10 బస్తాలు జకాత్‌గా చెల్లించాలి. వేరే విధమైన పంట అయితే 5 బస్తాలు మాత్రమే జకాత్‌గా చెల్లించాలి.

**గమనిక:** పంట 5 ఔసఖ్‌లు (**653 కేజీలు**) కంటే తక్కువ ఉంటే జకాత్ లేదు. రైతులు అల్లాహ్ ఆదేశించినట్లు తమ పంటలో జకాత్ తీస్తే, ఇన్షా అల్లాహ్ వారి పంటలలో అల్లాహ్ అనుగ్రహాలను ఉంచుతారు.

| | దిగుబడి | జకాత్ |
|---|---|---|
| **వర్షాధార పంట** | **100 బస్తాలు** | **10 బస్తాలు** |
| **వేరే పంట అయితే** | **100 బస్తాలు** | **5 బస్తాలు** |

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(రజి) ఉల్లేఖనం : **తెంపబడిన ఎండు ఖర్జూరాలు ప్రతీ పది ఔసఖ్‌లకి, ఒక గుత్తిని పేదవారి కొరకు మస్‌జిద్‌లో వ్రేలాడదీయాలని ప్రవక్త(స) ఆదేశించారు.** (అబూదావూద్, హసన్, 1662, పుస్తకం 9, అధ్యా. 32, సంపుటి 2)

**నగదు విషయంలో :**

ప్రవక్త(స)వారి కాలంలో నగదు (కరెన్సీ)కూడా బంగారం, వెండి రూపంలోనే ఉండేది. మనం రూపాయలు, పైసలు ఏ విధంగా ఉపయోగిస్తున్నామో అనాడు దిర్హములు(వెండి), దీనార్లు (బంగారం) నాణాలను ఉపయోగించే వారు. నగదు (డబ్బు), వెండి, బంగారాలపై కట్టవలసిన జకాత్ వాటిలో 40వ వంతు (2.5 శాతం). ఉదాహరణకు ఒకరి దగ్గర 1 లక్ష రూపాయలు ఉన్నాయనుకుంటే, అతడు దానిలోని 40వ వంతును (2,500 రూపాయలు) జకాత్‌గా చెల్లించాలి.

$\frac{1,00,000}{40}$ = 2,500/- (అంటే 2.5 శాతం) జకాత్‌గా చెల్లించాలి.

**సంపద ఎంత పరిమాణంలో ఉంటే జకాత్ ఇవ్వాలి?**

200 దిర్హములు (వెండి) విలువ కంటే ఎక్కువ సంపద కలిగి ఉన్నవారు మాత్రమే జకాత్ చెల్లించాలి.

అబూ సయీద్ అల్-ఖుద్రీ (రజి) ఉల్లేఖనం : అల్లాహ్ యొక్క సందేశహరులు(స) చెప్పారు : "5 కంటే తక్కువ ఒంటెలపై దానం (జకాత్) లేదు మరియు **5 అవాఖ్‌ల (వెండి) కంటే తక్కువున్న వాటిపై సదఖా లేదు.** 5 ఔసఖ్‌ల కంటే తక్కువ ఉన్న దానిపై సదఖా లేదు. **(అబూదావూద్, సహీహ్ హదీస్, 1558, పుస్తకం 9, అధ్యాయం 2, సంపుటి 2)**

అలీ(రజి) ఉల్లేఖనం : రసూలుల్లాహ్(స) చెప్పారు, "నేను నిన్ను గుఱ్ఱాలపై మరియు బానిసలపై (జకాత్ చెల్లించడం) నుండి మినహాయింపు నిస్తున్నాను మరియు **రెండు వందల (దిర్హమ్‌ల) కంటే తక్కువున్న (వాటిపై) జకాత్ లేదు.** **(నసాయీ, హసన్ హదీస్, 2480, 23వ పుస్తకం, అధ్యాయం 18, సంపుటి 3)**

అబూ సయీద్(రజి) ఉల్లేఖనం : రసూలుల్లాహ్(స)వారు చెప్పారు: **"5 అవాఖ్‌ల (200 దిర్హమ్‌ల) కంటే తక్కువుంటే సదఖా (జకాత్) లేదు."** (నసాయీ, సహీహ్, 2488, పుస్తకం 23, అధ్యా. 24, సంపుటి 3)

క్రిందటి రమదాన్ మాసంలో 1 కేజీ వెండి విలువ రూ. 29,100/- లుగా ఉండేది. ఈ సంవత్సరం ఈ వ్యాసం వ్రాసే సమయానికి కేజీ వెండి విలువ రూ. 55,000/- అయింది.

క్రిందటి సంవత్సరం రూ.17,314/- కంటే ఎక్కువ కలిగి ఉన్నవారు మాత్రమే జకాత్ ఇవ్వవలసి ఉంటే ఈ సంవత్సరం ప్రస్తుత మార్కెట్ ప్రకారం **రూ. 32,725/-** కంటే ఎక్కువ సంపద ఉన్నవారు మాత్రమే జకాత్ ఇవ్వవలసి ఉంటుంది. మీరు జకాత్ ఇచ్చే సమయానికి ఒక కేజీ వెండి ధర ఎంత ఉందో తెలుసుకోండి. ఆ ధరను 1000 చేత భాగించండి. ఆ వచ్చిన విలువను 595 చేత గుణించండి. అంతకంటే ఎక్కువ సంపద గనుక మీకు ఉన్నట్లయితే మీరు తప్పనిసరిగా జకాత్ చెల్లించాలి. **రూ.32,000/-**ల సంపద కలవారు **800** రు॥లు జకాత్ చెల్లించడం కష్టమైన విషయమేమీ కాదు కదా!

మన సంపద లోని 40వ భాగం పేదవారి హక్కు. వారి హక్కును వారి కివ్వాలి. మనకు సంపద నిచ్చింది అల్లాహ్‌యే! అల్లాహ్ ఆదేశం ప్రకారం మన సంపదలోని పేదవారి భాగాన్ని వారికి తప్పనిసరిగా ఇవ్వాలి. ఇది మనపైనున్న 'ఫర్జ్'.

**"మాకు ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా మంచి స్థితినే వ్రాయి. నిశ్చయంగా, మేము నీ వైపునకే మరలాము" (అల్లాహ్) సమాధానం ఇచ్చాడు : "నేను కోరిన వారికి నా శిక్షను విధిస్తాను. నా కారుణ్యం ప్రతిదానిని ఆవరించి ఉన్నది. కనుక నేను దానిని దైవభీతి గలవారికీ, జకాత్ ఇచ్చేవారికీ మరియు నా సూచనలను విశ్వసించేవారికీ వ్రాస్తాను!** (ఖుర్ఆన్ 7:156)

**"..... కావున నమాజ్ స్థాపించండి, జకాత్ ఇవ్వండి. మరియు అల్లాహ్‌తో గట్టి సంబంధం కలిగి ఉండండి, ఆయనే మీ సంరక్షకుడు. ఎంత శ్రేష్ఠమైన సంరక్షకుడు మరియు ఎంత ఉత్తమ సహాయకుడు!"** (ఖుర్ఆన్ 22:78)

**"మరియు మీరు కరుణించ బడాలంటే నమాజ్ స్థాపించండి. జకాత్ ఇవ్వండి మరియు సందేశహరునికి విధేయులై ఉండండి!"** (ఖుర్ఆన్ 24:56)

## జకాత్ ఎవరికి ఇవ్వాలి?

**"నిశ్చయంగా అస్సదఖాత్(జకాత్) కేవలం యాచించు నిరుపేదలకు మరియు యాచించని పేదవారికి, (జకాత్) వ్యవహారాలపై నియమించ బడిన వారికి మరియు ఎవరి హృదయాలనైతే ఆకర్షించ వలసి ఉందో వారికి, బానిసల విముక్తి కొరకు, ఋణగ్రస్తులైన వారి కొరకు, అల్లాహ్ మార్గంలో, మరియు బాటసారుల కొరకు ఇది అల్లాహ్ నిర్ణయించిన ఒక విధి మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు."** (ఖుర్ఆన్ 9:60)

పై ఖుర్ఆన్ వాక్యంలో చెప్పిన 8 రకాల వ్యక్తులకు జకాత్ ఇవ్వవచ్చు.

1. (యాచించు) **పేదవారు** (ఫుఖారా)
2. **యాచించని పేదవారు (అల్-మసాకీన్)**
3. **'జకాత్'ను సేకరించేవారికి (కొంత వేతనం)**
4. **హృదయాలను ఆకర్షించడానికి**
5. **బానిసల విముక్తి కొరకు**
6. **ఋణగ్రస్తులైన వారి కొరకు**
7. **అల్లాహ్ మార్గంలో**
8. **బాట సారుల కొరకు**

వాస్తవానికి పైన పేర్కొన్న 8 కేటగిరులలో కేవలం 7 వ కేటగిరిలో తమను తాము చేర్చుకున్న వారికి మాత్రమే జకాత్‌లోని అత్యధిక భాగం వెళ్లిపోతుంది. చాలా అంచనాల ప్రకారం కనీసం 10 శాతం జకాత్ సొమ్ము కూడా పేదప్రజలకు అందడం లేదు. అల్లాహ్ మార్గంలో అని చెప్పే ఈ 7వ కేటగిరిలోకే అన్నింటిని చేర్చేసారు, దాయీలను, దావా సంస్థలను, లైబ్రరీలను, టి.వి.ఛానళ్ళను, మదరసాలను, సొసైటీలను, కెమెరాలను, పుస్తకాలను ఇంకా ఎన్నింటినో.

ఈ విధంగా పేదవారికి అందవలసిన అత్యధిక భాగాన్ని స్వార్థపరులు ఎందరో మేసేస్తున్నారు. అందుకే **ముస్లిమ్ సమాజంలో పేదరికం అలాగే ఉండిపోతుంది.** ఆ కాలంలో జకాత్ పేదవారికి ఇవ్వడం మూలానా, జకాత్ తీసుకున్న పేదవారు కూడా తిరిగి జకాత్ చెల్లించ గలిగే స్థితి వచ్చింది. జకాత్ తీసుకోవడానికి పేదవారెవరూ మిగలని పరిస్థితి ఏర్పడింది.

పై ఆయత్‌లో **'అల్లాహ్ మార్గంలో'** అనే కేటగిరి ఎవరికోసమో క్రింది ఉల్లేఖనాలలో స్పష్టం చేయబడింది :

**సహీహ్ బుఖారీ గ్రంథంలో,** సంపుటి 2లో నున్న 24వ పుస్తకం-జకాత్. ఈ పుస్తకంలో 49వ అధ్యాయం : 'అల్లాహ్ యొక్క ప్రకటన'. సూరహ్ తౌబాలోని 60వ ఆయత్ ఈ అధ్యాయంలో ప్రస్తావించడం జరిగింది. ఈ అధ్యాయంలోని మొదటి హదీస్ (నెం. 1468)కి ముందుగా ఇబ్నె అబ్బాస్(రజి), అల్-హసన్(రజి) మరియు అబుల్ 'ఆస్(రజి) చెప్పిన ఉల్లేఖనాలున్నాయి. అవి :

**ఇబ్నె అబ్బాస్**(రజి) చెప్పారు, **(బానిసల) విముక్తి కొరకు** మరియు **హజ్ చేయడానికి** (పేద ప్రజల కొరకు) ఎవరైనా (జకాత్‌ను) ఖర్చు చేయవచ్చు.

**అల్-హసన్**(రజి) చెప్పారు, "ఒకరు తన జకాత్‌తో **తన తండ్రిని బానిసత్వం నుండి విముక్తుడిని చేయడానికి** అనుమతి ఉంది మరియు దాని (జకాత్) నుండి (అల్లాహ్ మార్గంలో పోరాడే) **ముజాహిదీన్‌లకు** మరియు **హజ్ చేయని వారికి** ఇవ్వవచ్చు. ఆ తరువాత ఆయన 9:60 ఆయత్‌ను పఠించారు. అల్-హసన్ ఇంకా ఇలా కొనసాగించారు: **"మరియు వారిలో (ఎనిమిది రకాల మనుష్యులలో) ఎవరికైనా మీరు జకాత్ ఇస్తే, మీ ప్రతిఫలాన్ని పొందుతారు.**

**అబుల్ 'ఆస్**(రజి) చెప్పారు, **జకాత్‌గా ఇవ్వబడిన ఒంటెలపై, హజ్ చేయడానికై మమ్మల్ని ప్రయాణింప జేశారు**".

జకాత్ విధి దానం. అది తప్పనిసరి దానం. దానిని అల్లాహ్ నిర్దేశించిన వ్యక్తులకే ఇవ్వవలసి ఉంది. జకాత్ కాకుండా స్వచ్ఛందంగా చేసే దానాలు (నఫిల్ దానాలు) చాలా ఉంటాయి. వాటిని ధర్మ సమ్మతం చేయబడిన అన్ని పనులకు ఉపయోగించవచ్చు.

ఈ కేటగిరీకి కూడా చాలా ప్రాముఖ్యత ఉంది. దీనివలన రెండు ప్రయోజనాలున్నాయి. ఒకటి పేదవానికి సహాయం చేయడం, రెండవది ధార్మిక మార్గంలో సహకరించడం.

ఇక్కడ '**ఫీ సబీలిల్లాహ్** (అల్లాహ్ మార్గంలో)' అంటే (1) ముజాహిద్‌ల ధర్మ పోరాటంలో వారి కవసరమైన ఆయుధాలు మరియు ఇతర యుద్ధ సామాగ్రి కొనుక్కోవడానికి (2) ఓ వ్యక్తికి అతని హజ్జ్ యాత్ర పూర్తి చేసుకోవడానికి ఆర్థికంగా సహకరించడం. ఇవి రెండూ కూడా పూర్తిగా ధార్మిక పరమైనవే! రెండూ ఆరాధనా ప్రక్రియలే. కాబట్టి జకాత్ సొమ్మును వారిపై ఖర్చు చేయడం ద్వారా ఒక పేదవానికి సహాయం చేస్తూ అతని 'ఆరాధన' (ఇబాదహ్) కొరకు మద్దతునివ్వడం జరుగుతుంది.

**జకాత్‌ను వ్యక్తులకు మాత్రమే ఇవ్వాలి సంస్థలకు కాదు** (పేజీ. 58 ఏప్రిల్ - మే 2010 శాంతిబాట చూడండి)

**బంధువులకు ఇవ్వవచ్చా?**

**జకాత్‌ను బంధువులలోని పేదవారికి ఇవ్వడం వలన రెండు పుణ్యాలు లభిస్తాయి. ఒకటి బంధుత్వాన్ని నిలబెట్టినందుకు. రెండు దానం ఇచ్చినందుకు. కాబట్టి బంధువులలోని పేదవారికి ప్రాధాన్యత నివ్వాలి.**

### జకాత్‌ను ఎవరు అడగకూడదు?

ప్రస్తుతం ఉన్న మార్కెట్ వెండి ధర ప్రకారం 6,541 రు॥ల నగదుగాని లేదా ఆ విలువకు సమానమైన వస్తువులుగాని ఎవరైనా కలిగి ఉంటే, వారు జకాత్ కొరకు ఎవరినీ అడగకూడదు. ఈ రోజు కార్లు, స్కూటర్లు, మూడు నాలుగు ఇల్లులు, ఖరీదైన కెమెరాలు, ఫోన్‌లు ఉన్న దాయీలు కూడా జకాత్ గురించి రాష్ట్రంలోని ధనవంతులైన ముస్లిములను ఎవ్వరినీ వదలడం లేదు.

"…. ఆయన(ముహమ్మద్-స) అన్నారు : 'మీరు కోరినట్లయితే, మీకు నేను ఇస్తాను, కాని ధనవంతుని కొరకు లేక ధృడంగా మరియు (స్వయంగా) సంపాదించు కోవడానికి సామర్థ్యమున్న వానికొరకు దీనిలో భాగం లేదు. **(అబూదావూద్, సహీహ్, 1633, పుస్తకం 9, అధ్యా. 24, సంపుటి 2)**

తరువాయి ఉల్లేఖనం, 1634 (హసన్ హదీస్)లో **"బలమైనవారికి లేక ఎవరైతే ఆరోగ్యంగా ఉంటారో వారికి దానం న్యాయ సమ్మతం కాదు"** అని ఉంది.

ప్రస్తుతం ముస్లిమ్ సమాజంలో, కష్టపడి పనిచేయగలిగిన వారు కూడా ధర్మం పేరుతోనో, మరో పేరుతోనో జకాత్‌లపై ఆధారపడి పోవడం చాలా విచారించదగిన విషయం. ప్రవక్త(స)వారిపై ప్రేమ ఉన్నవారు, వారి బోధనలను గౌరవించి కష్టపడి బ్రతుకుతారని ఆశిస్తున్నాము.

**అల్లాహ్‌నే అడగాలి :**

(అబ్దుల్లా) ఇబ్న్ మస్ఊద్ (రజి) ఉల్లేఖనం : రసూలుల్లాహ్(స) వారు చెప్పారు, "ఎవరైతే దారిద్ర్యంతో బాధపడ్డారో మరియు ప్రజలవైపు తిరిగారో (పరిష్కారం కొరకు), **అతని దారిద్ర్యం పరిష్కరించబడదు.** మరియు ఎవరైతే అల్లాహ్ వైపు తిరిగారో, అల్లాహ్ అతనికి స్వేచ్ఛా మార్గాలను (ఎవరిపై ఆధారపడకుండా పరిష్కారాన్ని) త్వరితం చేస్తాడు, శీఘ్ర మృత్యువు ద్వారాగాని లేక వేగంగా సంపదను చేకూర్చడం ద్వారా గాని". **(అబూదావూద్, హసన్ హదీస్, 1645, పుస్తకం 9, అధ్యా. 28, సంపుటి 2)**

**జాగ్రత్త పడండి**

**దాయీలకు / టి.వి. ఛానళ్ళు నడిపేవారికి / దావా సంస్థలకు / లైబ్రరీలకు / సొసైటీలకు / మదరసాలకు జకాత్ ఇవ్వకుండా జాగ్రత్త పడండి.**

### జకాత్‌ను ఎక్కడ పంచాలి?

ఎక్కడ సేకరించిన జకాత్‌ను ముందుగా అక్కడే పంచాలి. మిగిలితే అప్పుడు మనకు సమీప ఏరియా వారికి అందజేయవచ్చు. కాని అలా జరగడం లేదు. ఎక్కడెక్కడినుండో జకాత్ కొరకు వస్తున్నారు. ఇస్లామ్‌లో అతిముఖ్యమైన అమీర్ వ్యవస్థ ఈనాడు ఎంత విఫలయిందో దీనిని బట్టే మనకు స్పష్టంగా అర్థమౌతుంది.

జకాత్‌ను సరియైన విధంగా అల్లాహ్ ఆదేశించినట్లు, ప్రవక్త(స)వారి బోధించినట్లు పంచితే, ముస్లిమ్ సమాజంలో పేదరికమే ఉండదు. మీ ఏరియాలో సేకరించిన జకాత్‌ను ముందుగా మీ ఏరియాలోని పేదలకు పంచండి.

జకాత్ కాకుండా మిగిలిన ఏ దానమైనా ఎవరికైనా అంటే ఏ మతధర్మానికి చెందిన సోదరునికైనా ఇవ్వవచ్చు.

మన దేశంలో జకాత్ అల్లాహ్ ఆదేశించిన వారికి కాకుండా స్వార్థపరులు చేతుల్లోకి పోతుంది.

జకాత్ విషయంలో అల్లాహ్ నుండి మనం తప్పించుకోలేము. జకాత్ చెల్లించేవారు అల్లాహ్ ఆదేశించినవారికి కాకుండా ఇతరులకు ఇచ్చి నట్లయితే వారు జకాత్ చెల్లించినట్లా? లేనట్లా? ఆలోచించండి!

మున్సిపాలిటీ పన్ను కట్టాలంటే మునిసిపల్ ఆఫీసులోగాని, లేదా వారు సూచించిన ఈ-సేవా కేంద్రాలలో గాని చెల్లించాలి. అలా కాకుండా ఎక్కడో కట్టేసి పన్ను కట్టివేసామని అనుకుంటే, మునిసిపాలిటీ అధికారులు ఒప్పుకుంటారా?

ఇప్పటి నుండే మీ ఏరియాలో పేద ముస్లిములను గుర్తించడానికి ప్రయత్నించండి. అదే విధంగా మీ బంధువులలో పేదవారిని కూడా జ్ఞాపకం ఉంచుకోండి.

జకాత్ ఇస్తున్నాం కదా అని, తీసుకునే వారిని ఎంతమాత్రం చులకన చేయకూడదు. వారి హక్కును గౌరవప్రదంగా వారికి అప్పగించాలి.

**(పూర్తి వివరాలతో ప్రత్యేక వ్యాసం ఇన్షాఅల్లాహ్ వచ్చే సంచికలో ...)**

ఏ ధర్మాన్ని కించపరిచే ఉద్దేశ్యం మాకు లేదు. అన్ని ధర్మాలను గౌరవిస్తున్నాం

# టెర్రరిజం

- క్రైస్తవ టెర్రరిజం ?
- సిఖ్ఖు టెర్రరిజం ?
- యూదు టెర్రరిజం ?
- కమ్యూనిస్ట్ టెర్రరిజం ?
- హిందూ టెర్రరిజం ?
- ఇస్లామిక్ టెర్రరిజం ?

తీవ్రవాదానికి, మత ధర్మానికి ఏ విధమైన సంబంధం లేదు. ✓

**టెర్రరిజం అనేది ముస్లిములకే స్వంతమన్నట్లు, మీడియా ఎందుకు ముస్లిములనే టార్గెట్‌గా పెట్టుకుంది?**

తీవ్రవాదాన్ని 'ముస్లిము'లుగా మేము ఖండిస్తున్నాం. మానవులకు అపకారాన్ని తలపెట్టే ఏ పనినైనా మేం వ్యతిరేకిస్తాం. మానవులందరూ ఒకే జంట యొక్క వారసులని, ఖుర్‌ఆన్ ద్వారా తెలుసుకుని ప్రపంచ ప్రజలందరినీ వారు హిందువులైనా, క్రైస్తవులైన లేక మరే ధర్మానికి చెందిన వారైనా సరే, వారిని మా సోదరులుగానే భావిస్తున్నాం. మా సోదరులపై జరిగే ఎటువంటి హింసనైనా నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం. కాని మీడియా వారి రెండు నాలుకల ధోరణిని వివరించాలనేది ఈ శీర్షిక యొక్క ప్రధానోద్దేశం కాబట్టి ఈ శీర్షికలో మీడియా భాషనే వాడుతున్నాం. మా భాష మాత్రం కాదు. వేరే ధర్మం వారి ఎవరికైనా బాధ కలిగితే, మీడియా వారి వలన ముస్లిములకు కూడా అంతే బాధ కలిగిందని అర్థం చేసుకుని, కొంత మంది ప్రోద్భలంతో మీ తోటి ముస్లిం సోదరులపై అనాగరికంగా వ్రాస్తున్న మీడియా వ్రాతలను ఖండించమని కోరుతున్నాం.

15

## శీర్షిక ముగింపు వ్యాసం

### శాంతిభద్రతలకు విఘాతం కలిగించేది ఏ మతం?

శాంతి లేకపోతే సంతోషమే లేదు. క్రిందటి సంచికలో తొలిమానవుడైన ఆదమ్(అ)వారి గురించి వివరించాము. ఆయన పెద్ద కొడుకైన ఖాబీల్ చిన్న కుమారుడైన 'హాబిల్'ని హత్య చేశాడు. మానవ చరిత్రలో జరిగిన తొలి హత్య అదే! ఒక సోదరుడు మరొక సోదరున్ని చంపాడు.

ఇస్లామ్ బోధించిన ప్రకారంగా మానవులంతా ఒకే జంట నుండి ఉద్భవించారు. ఆ విధంగా అందరూ ఒకరికొకరు సోదరులే అవుతారు. ప్రారంభం లోనే కాదు, ఇప్పుడు కూడా **ఎవరు మరెవరిని చంపినా కూడా ఖుర్‌ఆన్ ప్రకారంగా అతడు తన సోదరుడిని చంపినట్లే అవుతుంది.**

కేవలం హత్యలే కాదు, సమాజాన్ని భయభ్రాంతులు చేసే వాటిలో ప్రధానమైనవి - దోపిడీలు, దొంగతనాలు, మానభంగాలు.

కష్టపడి సంపాదించుకున్నదంతా ఎవడో దొంగ దోచుకెళ్ళిపోతే, పోగొట్టుకున్న వారి దు:ఖం అంతా ఇంతా కాదు. దోపిడీలు, మానభంగాలు, అమ్మాయిల ముఖాలపై యాసిడ్ దాడులు, పేదలకు అనాథలకు అందవలసిన సహాయాన్ని రాజకీయ నాయకులు భోంచేయడం, అధికారుల అవినీతి, మెరిట్ ఉన్నవానికి దక్కవలసిన వాటిని రికమెండేషన్‌తో అర్హత లేని వారికిచ్చేయడం, సంచలనం కోసం వార్తలతో మీడియా **ప్రజలను భయభ్రాంతులను చేయడం**, మానవుని బలహీనతను సొమ్ము చేసుకోవడానికి తయారౌతున్న అశ్లీలమైన సినిమాలు, వ్యభిచారం, జూదం, మద్యం, ఇవన్నీ కూడా సమాజాన్ని నాశనం చేసేవే!

వీటి నుండి ప్రజలను కాపాడటానికి ప్రతీ దేశంలో పోలీస్ డిపార్ట్‌మెంట్స్‌ను మరియు జైళ్ళను ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి. ప్రతీచోట న్యాయస్థానాలు, చట్టం మరియు శిక్షలు అమలులో ఉన్నాయి. అవి నిజాయితీగా పనిచేస్తున్నాయా అనేది వేరే విషయం!

ప్రపంచంలో ఎన్నోమతాలను అనుసరించే వారున్నారు. దాదాపు ప్రతీ దేశంలోనూ కనీసం 3 కంటే ఎక్కువ మత ధర్మాలకు చెందిన ప్రజలుంటారు. అలాగే ప్రతీ దేశపు జైళ్ళలోనూ శిక్ష అనుభవించే వారిలో దాదాపు అన్ని మతధర్మాల కుటుంబాలలో పుట్టినవారు ఉంటారు. వారు అనుభవించే శిక్షలు, పైన తెలిపిన నేరాలకు సంబంధించినవే.

పై విషయాలను బట్టి అన్ని మతధర్మాలవారు నేరాలు చేస్తున్నారని చెప్పవచ్చా? ఓ వ్యక్తి చేసిన నేరాన్ని అతను అనుసరించే మతధర్మానికి ఆపాదించడం నీచమైన పని అవ్వదా?

నిజంగా అవుతుంది. ఆ నీచమైన పనిని నేడు ప్రపంచంలోని ఓ అగ్రరాజ్యం చేస్తుంది మరియు ఇతరుల చేత చేయిస్తుంది. ఆ వివరాలన్నింటినీ సాక్ష్యాలతో ఇన్షాఅల్లాహ్ మీ ముందుంచుతాము.

**ఉదాహరణకు ఒక కుటుంబంలో ఎవరైనా ఒకరు హత్య చేస్తే, ఆ వ్యక్తికి మాత్రమే న్యాయస్థానం శిక్ష విధిస్తుంది. ఆ ఆ శిక్షను అనభవించ వలసింది కేవలం ఆ వ్యక్తి మాత్రమే.**

కాని నేడు ఈ ఆధునిక ప్రపంచంలో ఎన్ని హత్యలు జరిగినా నిమ్మకు నీరెత్తినట్లు ఉండేవారు కూడా, ఆ హత్య చేసిన వ్యక్తి ఓ ముస్లిమ్ కుటుంబంలో పుట్టిన వాడైతే మాత్రం, గుండెలు బాదేసుకుంటారు. ఇక మీడియా చేసే హంగామా అయితే అంతా ఇంతా కాదు. "**ఓ ముస్లిమ్**

**చేసిన హత్య**'', ''**ఇస్లామిక్ హత్య**''గా దానిని అభివర్ణిస్తారు, ఆ హత్యకు మరియు ఇస్లామ్‌కి ఏ విధంగానూ సంబంధం లేకపోయినా సరే! మానవ సంస్కారం ఏ స్థాయిలో పతనమై పోయిందో తెలపడానికి ఇదొక ఉదాహరణ.

మీడియా వారి నైతిక పతనాన్ని చూపించే ఇటువంటి ఎన్నో పేపర్ కటింగ్స్/క్లిప్పింగ్స్‌ను మేము సేకరించాము. ఎన్నో అంతర్జాతీయ డైలీలు ఈ విధంగా వ్రాస్తున్నాయి. ఒక హత్య గనుక ఎవరైనా చేస్తే, పైన పెద్ద అక్షరాలతో ఆ వ్యక్తి యొక్క ఊరూపేరూ తెలిసేలా ''ఫలానా ఊరి వ్యక్తి చేసిన హత్య'' అని ప్రచురిస్తారు.

కేవలం అటువంటి పరిస్థితులలోనే మరో వ్యక్తి కూడా హత్య చేసాడు. కాని రెండింటిలో ఒకే ఒక్క తేడా ఉంది. అదేమిటంటే అతని పేరు ఒక ముస్లిమ్‌కు ఉండే పేరు. వెంటనే పేపర్లో 'ఓ ముస్లిమ్ చేసిన హత్య'గా ప్రచురిస్తారు. చాలామంది ప్రజలు హెడ్డింగ్స్ చదవడానికే ప్రాధాన్య మిస్తారు. ముస్లిములను చెడుగా చూపడానికి అన్ని విధాలా కష్టపడు తున్నారు.

ఇండియాలోనే కాకుండా ఇండియాకు ఎంతో దూరంగా ఉండే దేశాలలో సైతం ఎవడో ముస్లిమ్ తప్పు చేస్తే, దానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిములందరినీ బాధ్యులుగా చేస్తూ, వారంతా బాధపడేటట్లుగా 'ఇస్లామ్'పై నిందలు వేస్తారు.

**ముస్లిములను ఎంతగానో అవమానిస్తారు!**

ముస్లిమ్‌కి గెడ్డం ఉంటే అతనిని తీవ్రవాదిగా అనుమానిస్తున్నారు. ఇదే గెడ్డం మరి యోగవిద్యను నేర్పే బాబాలకు కూడా ఉంది కదా! యూద మతస్థులు కూడా గెడ్డం పెంచుతారు. నోబెల్ శాంతి బహుమతి పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్ గారికి కూడా గెడ్డం ఉండేది. ముస్లిములు పెంచే గెడ్డానికి మరియు ఇతర ధర్మాలవారు పెంచే గెడ్డాలకి ఏమైనా తేడా ఉందా?

ముస్లిమ్ గెడ్డంలోని వెంట్రుకలకు బాంబుల్లా పేలే ప్రత్యేకమైన శక్తి ఏమైనా ఉందా? ఇస్లాం ధర్మం శాంతిని ప్రభోదిస్తుంది. ఇస్లాం ధర్మాన్ని పాటించేవాడు 'తీవ్రవాదాన్ని' నిర్ద్వందంగా వ్యతిరేకిస్తాడు.

ఆ మధ్య ముంబయి హెటల్‌పై దాడి జరిగింది. కసబ్‌ను పట్టుకున్నారు. అతనికి గెడ్డం ఉందా? విధ్వంసం చేయడమే తీవ్రవాదుల లక్షణమైనప్పుడు, వారికి గెడ్డాన్ని తీసివేయడం ఒక లెక్కా?

విధ్వంసాన్ని సృష్టించడానికి తన శరీరాన్నే పేల్చుకోవడానికి, తీవ్రవాది సూసైడ్ బాంబర్‌గా తయారౌతున్నప్పుడు, తన శరీరాన్ని ముక్కలు, ముక్కలుగా మార్చడానికి సిద్ధమైనప్పుడు, గెడ్డపు వెంట్రుకలని ముక్కలు ముక్కలుగా చేసుకోవడం పెద్ద విషయమా?

గెడ్డం పెంచిన వారిని తీవ్రవాదులుగా అనుమానిస్తున్నారని తీవ్రవాదులకి తెలియదా? అలాంటి తీవ్రవాదులు గెడ్డాలతో ఎందుకు కనిపిస్తారు?

ఇది కేవలం ముస్లిమ్‌లపై, ఇస్లాం ధర్మంపై పాశ్చాత్య దేశాలు చేస్తున్న రాక్షసదాడి మాత్రమే! అది అమెరికా పైశాచిక ఆనందం. అంతే!

అమెరికా ట్విన్ టవర్స్ కూల్చివేతలో ముస్లిముల పాత్ర లేకపోయినా, అభియోగం ముస్లిములపై మోపబడింది. ఒకవేళ అదే నిజమనుకుంటే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలనుండి వచ్చేవారిని అమెరికా ఎయిర్ పోర్ట్‌లలో తనిఖీ చేయాలి.

ఇండియా నుండి ముస్లిమ్ పేరుతో వెళ్ళే ప్రతీవారిని తనిఖీ చేయడం మత దురభిమానంతో కాదా? ఎటువంటి అభియోగాలు గాని, అనుమానాలు గాని లేని ముస్లిములను కూడా వదలలేదు.

కాని **'డేవిడ్ హెడ్లీ'** అనే వ్యక్తిని అమెరికా మరియు పాకిస్తాన్‌ల మధ్య స్వేచ్ఛగా తిరగనిచ్చారు. అతడి పేరు ముస్లిమ్ పేరు కాదు. కాని అతను తీవ్రవాద సంస్థలకు సహాయం చేస్తున్నాడని చెబుతున్నారు. అతని భార్య అతని గురించి అమెరికన్ ఎఫ్.బి.ఐ.కు కంప్లెయింట్ కూడా చేసిందిట. అయినా సరే అతని విషయాన్ని అమెరికా పట్టించుకోలేదు. ఎందుకని? ఎందుకంటే డేవిడ్ హెడ్లీ అమెరికన్ ఏజెంట్ కాబట్టి. ఈ విషయంపై మరిన్ని వివరాలు రాబోయే ఈ వ్యాసపు చివరి భాగంలో చర్చిస్తున్నాము.

**పోనీ ఇస్లామ్‌పై నిందలు వేసేవారు నిరక్షరాస్యులా?**

ఎంతమాత్రం కాదు. పేరుకు బోలెడు డిగ్రీలు తగిలించుకున్న విద్యావేత్తలే! కాని వారి చదువు వారికి సంస్కారం నేర్పలేదనిపిస్తుంది. వాస్తవానికి నేటి నిరక్షరాస్యులే వారి కంటే ఎక్కువ సంస్కారాన్ని కలిగి ఉన్నారని కూడా అనిపిస్తుంది. ఇక్కడ చెప్పేదేమిటంటే, చదువుతో పాటు నైతిక విలువలు నేర్చుకోవడం లేదని.

> ఒక కుటుంబంలో ఒకడు హత్య చేస్తే ఆ కుటుంబమంతా దోషులు కానప్పుడు, **ఎక్కడో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లలో ఎవరో ఏదో చేశారని ముస్లిములందరినీ టెర్రరిస్టులుగా చిత్రించడం వెనుక మరియు వారిని అవమానించడం వెనుక పాశ్చత్యదేశాల దురాక్రమణల కుతంత్రం మరియు మత దురభిమానం ఉన్నాయి.**

ప్రపంచంలో 150 కోట్ల కంటే ఎక్కువమంది ముస్లిములు ఉన్నారు. వారంతా కేవలం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలోనే లేరు. ప్రపంచమంతా ఉన్నారు. పాకిస్తాన్‌లో 2005 జనాభా లెక్కల ప్రకారం 17 కోట్ల మంది ముస్లిములు ఉంటే ఆఫ్ఘనిస్తాన్‌లో 2010 ఐక్యరాజ్యసమితి అంచానా ప్రకారం 2 కోట్ల 81 లక్షలమంది ప్రజలు జీవిస్తున్నారు. మొత్తం మీద ఈ రెండు దేశాలలో దాదాపు 20 కోట్ల మంది ముస్లిములున్నారు.

అక్టోబర్ 2009లో ఓ పరిశోధనా సంస్థ జరిపిన సర్వేలో, ప్రపంచ ముస్లిముల జనాభా 157 కోట్లు. అంటే **ప్రపంచంలోని ప్రతీ నలుగురు వ్యక్తులలో ఒక వ్యక్తి ముస్లిమ్.** ప్రపంచ ముస్లిమ్ జనాభాలో పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ ముస్లిములు కేవలం 13 శాతం మాత్రమే ఉన్నారు.

మీ సంతోషం కోసం ఈ రెండు దేశాలలో ఉన్న 20 కోట్ల మంది ముస్లిములందరూ టెర్రరిస్టులే అనుకోండి. అప్పుడు ప్రపంచంలో మిగిలిన 137 కోట్ల మంది ముస్లిములు (87%) టెర్రరిస్టులు కారు అని తెలుస్తుంది.

**"మేము ముస్లిములందరినీ తీవ్రవాదులు అనడం లేదు. కాని తీవ్రవాదులంతా ముస్లిములే"** అని అమెరికా వాడు చెప్పిన పలుకులనే మేధావి చిలుకలు నిస్సిగ్గుగా పలకవచ్చు. **సరే వారి దురభిమానం ప్రకారమే 1 శాతం ముస్లిములు తీవ్రవాదులు అనుకుందాం.**

ప్రపంచ ముస్లిములలో ఒక శాతం అంటే **1 కోటి 57 లక్షల మంది. ఇంతమంది టెర్రరిస్టులు ప్రపంచంలో ఉంటే, మానవులు భూమి మీద ఉంటారా?** ఇంత భారీ సంఖ్యలో టెర్రరిస్టులు ఉన్నారని చెప్పడానికి అందరినీ మోసం చేసే అమెరికా వాడే అబద్ధం చెప్పడానికి ధైర్యం చేయలేడు. ఇంతమంది టెర్రరిస్టులు ఉండడం అనే ప్రశ్నే లేదు.

ఒకవేళ ఉన్నారనుకున్నా కూడా, అప్పుడు **99 శాతం మంది ముస్లిములు టెర్రరిస్టులు కారని** మనిషి పుట్టుక పుట్టి కాస్త ఇంగిత జ్ఞానం కలిగి ఉన్న వాడెవడైనా ఒప్పుకుంటాడు.

ఒక వర్గంలో 99 శాతం మంది మంచివారు ఉంటే, ఆ వర్గాన్ని మంచి వర్గం అంటారా? లేక చెడ్డ వర్గం అంటారా? మీ చదువుల ద్వారా పొందిన మొత్తం సంస్కారాన్ని ఉపయోగించి, గుండెల మీద చేయి వేసుకుని మీ అభిప్రాయాన్ని సూటిగా చెప్పండి!

ఇక మన ఇండియా విషయానికొద్దాం!

మనదేశంలో ముస్లిములు - **మైనారిటీలు**. అయితే ప్రపంచంలో అతిపెద్ద ముస్లిమహ మైనారిటీ దేశం భారతదేశమే! అంతేకాకుండా, ప్రపంచంలో ముస్లిమ్ జనాభాలో అతి పెద్దదైన 3వ దేశం కూడా భారత దేశమే!

ఇండియాలో 2001 జనాభా లెక్కల ప్రకారం దాదాపు 14 కోట్ల మంది ముస్లిములు ఉన్నారు. **వీరిలో ఒక్క శాతం అంటే 14 లక్షల మంది టెర్రరిస్టులు ఉన్నారా?** ఒకవేళ ఉంటే 99 శాతం ఇండియన్ ముస్లిములు టెర్రరిస్టులు కారు. కాబట్టి ఇక్కడి మీడియావారు **ఇస్లామ్ టెర్రరిజమ్** అనే పదాన్ని ఉపయోగించడం అహేతుకం, అన్యాయం మరియు కుసంస్కారమే అవుతుంది.

**ఈ వ్యాసం చదువుతున్న పాఠకులు ఓ పెన్ను మరియు పేపర్ తీసుకుని ఎవరి సహాయం లేకుండా మీడియా ద్వారా మీరు తెలుసుకున్న ఇండియాలోని టెర్రరిస్టుల పేర్లు వ్రాయండి. కనీసం మీరు ఓ పధ్నాలుగు మంది పేర్లను కూడా వ్రాయలేరు. ఒకవేళ మీరు అలా వ్రాయగలిగినా కూడా, ప్రతీ కోటి మంది ముస్లిములలో ఒకడు మాత్రమే టెర్రరిస్ట్ అవుతాడు. అంటే 0.00001 శాతం.**

**గమనిక : ఈ పేర్లు వ్రాసేటప్పుడు సాధ్వి ప్రజ్ఞాసింగ్, స్వామి అసీమానంద వంటి ఆశ్రమ జీవుల పేర్లను వ్రాయకండి. ఎందుకంటే వారు ముస్లిమ్ కుటుంబాలలో పుట్టిన తీవ్రవాదులు కాదు సుమా! వారు వేరే కుటుంబాలలో పుట్టిన తీవ్రవాదులు.**

తీవ్రవాదం అనేది అమెరికాతో స్నేహం చేసే దేశాలలోనే ఉంది. **ఆ దేశాల నుండి అమెరికాకు నచ్చని దేశాలపైనే తీవ్రవాద దాడులు జరుగుతున్నాయి.** అంటే ఇందులో ఏదో కుతంత్రం ఉందని ఆలోచించ గలిగే ప్రతీ వారికీ తెలుస్తుంది.

ఈ విధంగా అనుమానించడంలో నిజం లేకపోలేదని క్రింది స్టేట్‌మెంట్ చదివితే అర్థమౌతుంది.

*Federal Bureau of Investigation (FBI, అమెరికా)* లో సైబెల్ ఎడ్మండ్స్ అనువాదకుడుగా పనిచేసారు. సున్నితమైన రహస్య విషయాలను బయటపెట్టినందుకు అతన్ని *FBI* నుండి డిస్మిస్ చేశారు. అతను చెప్పినదాని ప్రకారం **తాలిబన్ మరియు అల్-ఖైదా లతో అమెరికాకు సంబంధాలు ఉన్నాయని, మధ్య ఆశియాలోని మరికొన్ని లక్ష్యాల కొరకు వాటిని అమెరికా ఉపయోగించుకో బోతుందని తెలియజేశారు.**

కాబట్టి ఇక్కడ ఆయుధాలనేవి అమెరికా మిత్ర దేశాలయితే, ఆ ఆయుధాలను ఉపయోగించుకునే హంతకుడు అమెరికా నాయకుడు.

**సాధారణంగా శిక్షవేసేది మరియు నిందించేది హంతకుడినేగాని, అతడు ఉపయోగించే ఆయుధాలను కాదు. కాని ఇక్కడ మాత్రం ఆయుధాలకే శిక్ష పడుతుంది.**

అమెరికా తన రక్తదాహం తీర్చుకోవడానికి, అటువంటి కోరికలనే కలిగివున్న కొన్ని దేశాలతో కలిసి **ముస్లిములను చంపుతుంది.** వారితోపాటు కొంతమంది ఇతరులను కూడా చంపుతుంది. కాని ఆ రక్తపు మరకలను మాత్రం ఇస్లామ్‌కు అంటిస్తుంది.

మీడియాలోని మేధావివర్గం అదే నిజమంటుంది. అమెరికానే సమర్థిస్తుంది. దీనిని **భావప్రకటనా స్వేచ్ఛ అనాలా?** లేక **భావప్రకటనా దారిద్ర్యం అనాలా?** విజ్ఞతగల పాఠకులే చెప్పాలి. గమనించిన వాస్తవాలను బట్టి, అమెరికా మరియు దాని తోక దేశాల వారి 'మతం' ఏదైతే ఉందో దాని వల్లనే ప్రపంచ శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుంది అని అనుకోవాలా?

ఆ విధంగా అనుకుంటే ఇక ఆ రాక్షసదేశాలకు, మనకూ తేడా ఏమైనా ఉంటుందా?

కాబట్టి ప్రపంచ ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేది ఏ మతమూ కాదు. కొంతమంది దుర్మార్గులే దీనికి కారణం.

## మనం ఇంకా బానిసత్వంలోనే ఉన్నామా?

తెల్లవాడు వందల సంవత్సరాలు మనల్ని బానిసలుగా పాలించ గలిగాడు. అది కూడా మన భారతీయులతో ధైర్యంగా యుద్ధం చేయడం ద్వారా మన వారిని బానిసలుగా చేసుకోలేదు. వ్యాపారం అనే వంకతో మోసం చేసి మనదేశాన్ని ఆక్రమించు కున్నాడు. మోసం చేయడమనేది వారికి వెన్నతో పెట్టిన విద్యేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పటికీ 3 శతాబ్దాలు దాటుతున్నా సరే వారి నడవడికలో ఏమాత్రం తేడా లేదు కాబట్టి.

వారి నుండి స్వేచ్ఛ కోరి మనవారు కొందరు శాంతియుతంగా ఉద్యమిస్తే, మరికొందరు ఆయుధ పోరాటం చేశారు. అంటే అహింస ద్వారా మరియు హింస ద్వారా బ్రిటిష్ వారిపై యుద్ధం చేసిన వారిని మనమంతా ఈ నాటికీ దేశభక్తులుగానే గౌరవిస్తున్నాం. మన దేశభక్తుల

పేర్లు వినగానే మనలో అభిమానం ఉప్పొంగుతుంది.

మహాత్మగాంధీ ఉద్యమం శాంతియుతంగా నడిచింది. ఆయనను మన జాతిపితగా గౌరవిస్తున్నాము.

ఈ సందర్భంగా మా చిన్ననాటి ఓ విషయాన్ని గుర్తు చేసుకుంటున్నాము. 1970లలో 'అల్లూరి సీతారామరాజు' అనే సినిమా విడుదలైంది.

"తెలుగు వీర లేవరా, ధీక్షబూని సాగరా, దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా ....." "ఎవడు వాడు? ఎచటి వాడు? ఇటు వచ్చిన తెల్లవాడు, **తగిన శాస్తి చెయ్యరా! తరిమి తరిమి కొట్టరా!**"

ఈ పాటకు అంటే ఓ విప్లవకారుని పాటకు జాతీయ బహుమతి కూడా లభించింది. ఈ పాట వినేవాడు లేదా ఆ సినిమా చూస్తున్నవాడు భావోద్వేగాలకు లోనయ్యేవాడు. ఎంతటి ఉద్వేగం అంటే, ఆ సమయంలో తెల్లవాడు కనిపిస్తే కొట్టేటంత.

ఆ తరువాత ఆ సినిమా ఎన్నిసార్లు వచ్చినా ప్రజలు విపరీతంగా ఆదరించారు.

మేము సామర్లకోట మున్సిపల్ హైస్కూల్‌లో చదివేటప్పుడు, మా సోషల్ టీచర్ బ్రిటిష్‌వాడి విషయం వస్తే చాలు, ఎంతో నెమ్మదస్తుడైన ఆయన ఉద్వేగంతో చాలా గట్టిగా పాఠం చెప్పేవారు. ప్రక్క క్లాసులలో పాఠాలు చెప్పే టీచర్లు వచ్చి ఆయన స్వరాన్ని తగ్గించమని చెప్పేవారు. ఆయనకున్న దేశభక్తికి ముగ్ధులమైన మాకు ఇతర టీచర్లు ఆయనను వారిస్తుంటే బాధగా అనిపించేది.

కాని ఈ రోజుల్లో ఆ విధంగా ఏ టీచర్ అయినా చెబితే, వెంటనే అతనిని 'టెర్రరిస్ట్' అని అని ఉండేవారేమో! ఎందుకంటే, ఈ రోజుల్లో చాలా కుటుంబాలలో ఒకటే ఆశ - తమ పిల్లలు అమెరికాలో ఉద్యోగం చేయాలి / లండన్‌లో ఉద్యోగం చేయాలి. పాశ్చాత్య దేశాలంటే అంత మమకారాన్ని పెంచుకున్నారు. వారు అమెరికానుగాని లేదా బ్రిటిష్‌వారినిగాని విమర్శిస్తే సహించలేరు.

మనం ఎంతో అభిమానించే మన యోధుడు 'అల్లూరి సీతారామ రాజు' గారిని బ్రిటిష్‌వారు మాత్రం తీవ్రవాది అన్నారు.

**మన అభిమాన దేశభక్తున్ని తీవ్రవాది అంటారా?**

ఒక్క ఈ నాయకున్నే కాదు, భగత్‌సింగ్ గారిని, సుభాష్ చంద్రబోస్ గారిని కూడా తీవ్రవాదులేనని అన్నారు. కాని వారు కూడా మన అభిమాన నాయకులే! దేశభక్తులే!

**అంటే "ఓ దేశభక్తుడు టెర్రరిస్ట్ అవుతాడా?"** లేక **"ఓ టెర్రరిస్ట్ దేశభక్తుడు అవుతాడా?" 'నోబెల్ బహుమతి'ని స్వీడెన్ వాళ్ళు బహూకరిస్తున్నట్లు, "టెర్రరిస్ట్" అనే బిరుదు ఇవ్వడానికి ఏదైనా ఓ ప్రత్యేక దేశానికే హక్కు లున్నాయా?**

మరో దేశానికి సంబంధించిన సంఘటనను కూడా ఈ సందర్భంగా ఇక్కడ గుర్తుచేసుకుందాం!

రెండవ ప్రపంచ యుద్ధానంతరం **యూదులు 259** తీవ్రవాద దాడులు జరిపారు. 22 జూలై 1946 తేదీన మెనాకెమ్ బెగిన్ అనే తీవ్రవాద నాయకుడు కింగ్ డేవిడ్ హోటల్‌పై బాంబుదాడి జరిపాడు. 91మంది చనిపోయారు. ఆరోపణ మాత్రం ముస్లిములపై నెట్టబడింది.

ఈ పెద్ద దాడి తర్వాత, **బెగిన్ బ్రిటిష్‌వారికి నెం.1 టెర్రరిస్ట్.** కొన్ని సంవత్సరాల తర్వాత ఇజ్రాయెల్‌కు ఈయన తొలి ప్రధాన మంత్రి కావడం మరియు నోబెల్ శాంతిబహుమతిని అందుకోవడం జరిగింది.

బ్రిటిష్‌వారు 'మెనాకిమ్ బెగిన్'కి **'టెర్రరిస్ట్'** అని టైటిల్ ఇస్తే స్వీడెన్‌వారు అతనికి **'శాంతి'** బహుమతి నిచ్చారు. ఈ రెండింటికీ ఏదైనా సంబంధముందా?

**అంటే బ్రిటిష్‌వారి దృష్టిలో 'టెర్రరిస్ట్ (తీవ్రవాది)' అయినవాడు, మిగతా ప్రపంచం దృష్టిలో శాంతికాముకుడు మరియు దేశభక్తుడు అవుతాడని పై విషయాల ద్వారా తెలుస్తుంది.**

ఇదే గనుక నిజమైతే, బ్రిటిష్‌వారు ముస్లిములను టెర్రరిస్టులు అంటున్నారు కాబట్టి, ముస్లిములంతా శాంతికాముకులని మిగతా ప్రపంచం ఎందుకు అనుకోవడం లేదు? **ముస్లిముల విషయంలో మాత్రం ఈ ఫార్ములా ఎందుకు మారిందో!**

రాజకీయ లబ్ధికోసంగాని ప్రభుత్వం చేత బలంతోగాని పనులు చేయించు కోవడానికిగాని హింసాత్మక చర్యలను ఉపయోగించడాన్ని '**తీవ్రవాదం**'గా నిర్వచించారు. ఈ పదం మొట్టమొదట 1790లో ఫ్రెంచ్ విప్లవం సందర్భంలో ఉపయోగించబడింది.

సరే! ఈ నిర్వచనం ప్రకారం జార్జ్ బుష్‌ను అంచనా వేద్దాం! జార్జ్ బుష్ రెండవసారి అమెరికా అధ్యక్షుడు కావాలనుకున్నాడు. కాని అతనికున్న ప్రజాదరణ సరిపోదు. అధ్యక్షుడు కావడానికి హింసాత్మకమైన పద్ధతిని పాటించాడు. రాజకీయ లబ్ధి కోసం హింసాత్మక పద్ధతిని పాటించాడు కాబట్టి **నిర్వచనం ప్రకారం జార్జ్‌బుష్ టెర్రరిస్టే.** ఇతనితో పాటు ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పాల్పడింది కేవలం 'తీవ్రవాదాన్నే'!

ఇంతకీ విషయమేమిటంటే, "అంతర్జాతీయ నిపుణులు ఇరాఖ్‌లో విధ్వంసకర ఆయుధాలు" లేవని స్పష్టంగా చెప్పినా సరే, వారికి విలువ ఇవ్వకుండా ఓ టాక్సీ డ్రైవర్ చెప్పాడని ఆ దేశంపై యుద్ధం చేసి 12 లక్షలకు పైగా అక్కడి ముస్లిమ్ ప్రజలను జార్జ్ బుష్ చంపించాడు. అక్కడ ఆయుధాలు లేవని స్పష్టంగా తెలిసింది. కాని అమెరికాలో అతనికి ప్రజాదరణ పెరిగింది. రెండవసారి అధ్యక్షుడు అయ్యాడు.

అమెరికా ప్రజలు కూడా ఓ సర్వేలో 'జార్జ్ బుష్'ను ప్రపంచంలో అతి పెద్ద టెర్రరిస్ట్‌గా అభిప్రాయ పడ్డారు. కాని అన్నిరకాల మీడియాలలో, సినిమాలలో సైతం 'ఒసామా బిన్ లాడెన్' నామాన్ని మాత్రమే 'తీవ్రవాది'గా జపిస్తున్నారు. **ఆధునిక ప్రపంచమా! మజాకా!**

'టెర్రరిజమ్' అనే పదం 1790లో పుట్టింది గనుక, అది పుట్టి ఇప్పటికి దాదాపు 220 సంవత్సరాలు మాత్రమే అయింది. అంటే ఈ పదం పుట్టే సమయానికి ఖుర్ఆన్ అవతరించి దాదాపు 1200 సంవత్సరాలు

అయింది. అంతేకాకుండా, అప్పటి వరకూ ఏ ముస్లిమ్‌ను కూడా 'టెర్రరిస్ట్' అని ఎవరూ పిలవలేదు.

'ఇస్లామ్ మరియు ముస్లిమ్'కి తీవ్రవాదానికి ఎటువంటి సంబంధమూ లేదు.

"కాని అంతకు పూర్వం ఆ పదం ఉపయోగించలేదు కాబట్టి ఎవరూ అలా పిలిచి ఉండరు" అని ఎవరైనా వ్యాఖ్యానించవచ్చు. వారి అభ్యంతరాన్ని మాత్రం మనం ఎందుకు కాదనాలి? సరే, 18వ శతాబ్దపు చివరలోనే కదా 'టెర్రరిస్ట్' అనే పదాన్ని ఉపయోగించారు. కాబట్టి ఆ కాలం నుండే ప్రారంభిద్దాం. అంటే 19వ శతాబ్దపు ప్రారంభం నుండి చివరి వరకూ (అంటే 1801 నుండి 1899 వరకూ) ఏమి జరిగిందో చూద్దాం!

1800 సంవత్సరం నుండి 1899వ సంవత్సరం వరకూ జరిగిన 27 తీవ్రవాద దాడుల గురించి 'శాంతిబాట' సెప్టెంబర్ 2009 సంచికలో తేదీలు మరియు పేర్లతో సహా అందించాము. అవి వివిధ దేశాలలో వివిధ మత ధర్మాలకు చెందినవారు మాత్రమే చేశారు.

**కాని ఇక్కడ చాలామంది చాలా ఇబ్బందిగా ఫీలయ్యే నిజం ఏమిటంటే, ఆ దాడులు చేసిన వారిలో ముస్లిములు లేరు.**

ఒక వంద సంవత్సరాల కాలంలో ముస్లిములు ఎటువంటి తీవ్రవాద దాడి చేయనప్పుడు, అదే సమయంలో వేరే మత ధర్మాలవారు దాడులు చేశారు కాబట్టి 'తీవ్రవాదానికి' మతం రంగును పూయాలని దురుద్దేశ పూర్వకంగా ఎవరైనా భావిస్తే, వారు 'ఇస్లామ్'ను తప్ప ఇతర మత ధర్మాల పేర్లకే ఆ తీవ్రవాద రంగును పులమాలి.

**అంతేగాని 'ఇస్లామ్'పైనే ఎందుకు విషం కక్కుతున్నారు?**

దీనిని బట్టి 'టెర్రరిజమ్', 'టెర్రరిస్ట్' అనే పదాలు ఎప్పుడు పుట్టినప్పటికీ 19వ శతాబ్దం చివరి వరకూ (1800 నుండి 1899) **'ఇస్లామిక్ టెర్రరిజమ్'** అనే పేరే లేదు. దీనిని బట్టి ఇస్లామ్‌కి మరియు టెర్రరిజమ్‌కు గాని 'ముస్లిమ్‌కి మరియు టెర్రరిస్ట్‌కి గాని ఎటువంటి సంబంధం లేదని చాలా స్పష్టంగా తెలుస్తుంది.

అయితే పైన తెలిపిన దాడులలో (అంటే 19వ శతాబ్దం మధ్యకాలం నుండి చివరివరకూ) మత ప్రాతిపదికన కొన్ని తీవ్రవాద దాడులు జరిగాయి. అవి ఎవరు చేసారో మేము చెప్పవలసిన అవసరం లేదు. వాటిని చదివిన వారికి సులభంగా వారెవరో అర్థమౌతుంది. అందులో దాడులు జరిపిన ఒక సంస్థ గురించి ఇక్కడ అందిస్తున్నాము.

**Ku Klux Klan** : **అమెరికాలోని దక్షిణ రాష్ట్రాలలో అంతర్యుద్ధానంతరం నీగ్రోలకూ రోమన్ కేథలిక్కులకూ వ్యతిరేకంగా ఏర్పడిన రహస్య సమాజం.**

Beginning in the late nineteenth century, white supremacist Ku Klux Klan members in the Southern United States engaged in arson, beatings, cross burning, destruction of property, lynching, murder, rape, tar-and-feathering, and whipping against African Americans, Jews, Catholics and other social or ethnic minorities.

During the twentieth century, members of extremist groups such as the Army of God began executing attacks against abortion clinics and doctors across the United States. A number of terrorist attacks, including the Centennial Olympic Park bombing during the 1996 Summer Olympics, were carried out by individuals and groups with ties to the Christian Identity and Christian Patriot movements; including the Lambs of Christ. A group called Concerned Christians unsuccessfully planned to attack holy sites in Jerusalem at the end of 1999, believing that their deaths would "lead them to heaven." [Source: http://en.wikipedia.org]

కాబట్టి మతప్రాతిపదికన జరిగిన తీవ్రవాద దాడులకు కారణం వేరే మతం వారేగాని 'ఇస్లామ్' ఎంతమాత్రం కాదు.

ఇక 20వ శతాబ్దంలో ఏమి జరిగిందో చూద్దాం. 1900 నుండి 1950 మధ్యలో జరిగిన 19 తీవ్రవాద దాడుల గురించి అక్టోబర్'09 సంచికలో అందించాము.

- 1901 నుండి 1940 వరకూ ముస్లిమ్‌లకూ మరియు తీవ్రవాద దాడులకూ ఎటువంటి సంబంధమూ లేదు.
- 60 లక్షలమంది యూదులను ఏ ప్రాతిపదికన అడాల్ఫ్ హిట్లర్ చంపించాడో మీరే ఆలోచించండి! (ఈయన క్రైస్తవుడిగా అందరికీ తెలుసు)
- ప్రపంచంలో సూసైడ్ బాంబులు మొదలెట్టింది ఎల్.టి.టి.ఇ. వీరిని తమిళ్ టైగర్స్ అని, తీవ్రవాదులని అంటారేగాని 'హిందూ' తీవ్రవాదులనరు. శ్రీలంకలోని ఎంతమంది అమాయకులను వీరు పొట్టన పెట్టుకున్నారో ప్రపంచానికి తెలియనిదా?
- 1945 సం॥కి ముందు ప్రపంచ పటంపై ఇజ్రాయెల్ అనే దేశం లేదు. వీరికి ఆశ్రయమిచ్చిన వారు పాలస్తీనియన్లు. అన్నం పెట్టిన చేతిని నరికే కసాయి వారిలా, ఈ యూదులు పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమించారు. పాలస్తీనాలో దాదాపు 90 శాతం భూభాగంలో జీవించిన పాలస్తీనియన్లు నేడు కేవలం 22 శాతం భూభాగానికే పరిమితమయ్యారు. తమ భూమి కోసం పోరాడే పాలస్తీనా ముస్లిములు మాత్రం ప్రపంచం దృష్టిలో 'ముస్లిం' తీవ్రవాదులు.
- వేరే మతస్థులే దాడులకు పూనుకున్నారు గాని ముస్లిములు కాదు.

**పైన తెలిపిన 19 తీవ్రవాద దాడుల్లో 7 దాడులు కేవలం అమెరికాలోనే జరిగాయి.**

బాంబుదాడులు జరగడం అమెరికాలో కొత్తేమీ కాదు. వాల్‌స్ట్రీట్‌లో 16.09.1920న జరిగిన బాంబుదాడి గురించి తరువాయిపేజీలలో వివరించాము.

మన దేశంలో ప్రాచీనకాలం నుండి ఎన్నో రాజ్యాల మధ్య యుద్ధాలు జరిగాయి. ఏ యుద్ధంలోనైనా ఇరువైపులా ఒక మతానికి చెందిన వారు ఉంటే అది ఎటువంటి ప్రత్యేకత సంతరించుకోదు. కాని ఎటువంటి తేడా లేకుండా కేవలం అదే సంకల్పంతో రెండు వేర్వేరు మతాలకు చెందినవారు యుద్ధం చేసుకుంటే, ఆ యుద్ధాలను రెండు మతాల మధ్య యుద్ధాలుగా చెబుతారు. ఇక్కడ చెప్పిన రెండు రకాల యుద్ధాలలోనూ ఉన్న సంకల్పం మాత్రం ఒక్కటే!

ఎక్కడైనా సంకల్పం అనేది ముఖ్యం. సరే! ముస్లిము రాజులు

యుద్ధాలు చేశారు. కాని బ్రిటిష్‌వారు యుద్ధం చేసే మన దేశాన్ని ఆక్రమించ గలిగారా? లేదే! మోసం ద్వారా ఆక్రమించారు. అన్నదమ్ముల్లా జీవించే హిందూ ముస్లిముల మధ్య చిచ్చు రగిలించారు.

**మరి ఈ బ్రిటిష్‌వారు ఎవరు?** క్రైస్తవులే కదా! బ్రిటిష్‌వారు చేసిన మోసాన్ని క్రైస్తవుల మోసంగా ఎందుకు చరిత్ర పుస్తకాలలో వ్రాయరు?

మా టీమ్‌లోని ఒకరి పాప 4వ తరగతి చదువుతుంది. క్లాస్‌లో చరిత్ర పాఠం చెబుతున్న టీచర్‌ని ప్రశ్నించింది. **"ముస్లిము రాజుల దండయాత్ర అని చెబుతూ ఒక మతధర్మంవారి గురించి ఎప్పుడూ చెబుతున్నారు. కాని బ్రిటిష్‌వారి విషయం వస్తే, వారిని మాత్రం క్రైస్తవులుగా ఎందుకు చెప్పడం లేదు?"**

ఈ ప్రశ్నకు టీచర్ మాత్రం ఏ సమాధానం చెప్పగలరు?

"**చరిత్ర పుస్తకాలలో అలా ఉంది**" అని సమాధానమిచ్చారు.అంతే!

"ముస్లిమ్ పాలకులను మత సహనం లేనివారుగా ఉద్దేశపూర్వకంగా రూపకల్పన చేశారని" సుప్రీమ్ కోర్ట్ జడ్జి కాట్జు గారు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆబ్జెక్టివ్ స్టడీస్ సిల్వర్ జూబ్లీ కాన్ఫరెన్స్‌లో ఏప్రిల్, 2011లో ప్రసంగించారు.

ముస్లిమ్ పాలకులను మత సహనం లేనివారుగా మరియు మూర్ఖులుగా చూపడానికి చరిత్రను ఉద్దేశపూర్వకంగా తిరగ వ్రాసారని, అందుకు చాలినన్ని ఆధారాలున్నాయని, వారు మత సహనం కలవారు అన్నదే నిజమని చెప్పారు.

ముహమ్మద్ ఘజనీ సోమనాథ్ దేవాలయంపై చేసిన దాడి గురించే తెలుసుగాని, టిప్పు సుల్తాన్ 156 హిందూ దేవాలయాలకు వార్షిక ధనాన్ని మంజూరు చేసేవారని చెప్పారు. బ్రిటిష్‌వారి ప్రోజెక్టులో భాగంగా ముస్లిములపై మిథ్యా వ్రాతలు వ్రాయడం జరిగింది.

తన వాదనలకు ఆధారాలుగా డి.ఎన్. పాండేగారి "సామ్రాజ్యవాదుల సేవలో చరిత్ర (History in the Service of Imperialism)" నుండి కొన్ని ఉదాహరణలను ప్రస్తావించారు. డా॥ పాండే 1977వ సంవత్సరంలో రాజ్యసభలో ప్రసంగించారు. "ఆ విధంగా ఓ ఖచ్చితమైన పోలసీతో భారతీయ చరిత్ర పుస్తకాలు ఎన్నో అబద్ధాలతో వక్రీకరించబడ్డాయి - భారతీయ మధ్యయుగ చరిత్ర ముస్లిమ్ పాలకులు హిందువుల ఆధీనంలో ఉన్నవాటిపై క్రూరత్వానికి పాల్పడినట్లు మరియు ఇస్లామీయ పాలనలో హిందువులు తీవ్ర అగౌరవానికి లోనయ్యారనే భావన కలిగించడానికి".

అప్పటి కలకత్తా యూనివర్శిటీ సంస్కృత విభాగానికి అధిపతియైన డా. హరప్రసాద్ శాస్త్రిగారు వ్రాసిన చరిత్ర పాఠ్య పుస్తకంలో ఉన్న ఓ వివాదాస్పదమైన విషయాన్ని నిరూపించే విషయంలో టిప్పు సుల్తాన్ గురించి నిజాన్ని 1928లో డా. పాండేగారు తెలుసుకోగలిగారు. ఆ చరిత్ర పుస్తకంలో టిప్పు సుల్తాన్ పరిపాలనలో 3000 మంది బ్రాహ్మణులు 'ఇస్లామ్' మతంలోకి మారకుండా తప్పించుకోవడానికి ఆత్మహత్య చేసుకున్నట్లుగా ఉంది. అది నిజమని చెప్పడానికి శాస్త్రిగారు చూపిన ఏకైక ప్రమాణం ఏమిటంటే, ఆ విషయం మైసూర్ గెజిటీర్‌లో ఉందని. కాని ఆ గెజిటీర్‌లో ఆ విషయం లేదని పాండేగారు స్వయంగా పరిశోధించి తెలుసుకున్నారు. ఇంకా పరిశోధనలో తేలిందేమిటంటే 156 దేవాలయాలకు వార్షిక ధనాన్ని ఇవ్వడమే కాకుండా శృంగేరీ మఠం శంకరాచార్యులు గారితో ఆయన సత్సంబంధాలు కలిగి ఉన్నారని ఆయనకు వ్రాసిన 30 లేఖల ద్వారా తెలుస్తుంది. డా. శాస్త్రి చరిత్ర పుస్తకం ఇండియాలోని హైస్కూలులలో బోధించబడేది. ఆ తరువాత ఆ పుస్తకాన్ని సిలబస్ నుండి తీసివేసినా, ఆ ఆరోపణ మాత్రం చరిత్ర పుస్తకాలను వదలలేదు.

డా. పాండేగారు ఔరంగజేబు గురించి కూడా చాలా ముఖ్యమైన వాస్తవాలను తెలియజేశారు.

భారతదేశ అత్యున్నత న్యాయస్థానానికి చెందిన న్యాయమూర్తులు చెబితేనే పెడచెవిని పెట్టినప్పుడు, మా పాపలాంటివారు చెబితే చెవులకు చేరుతుందా! **కాని చలిచీమలన్నీ కలిస్తే విషసర్పాన్ని సైతం లొంగదీయ గలవు**. కాబట్టి ఎవరూ తమని తాము అల్పులని అనుకోనవసరం లేదు. అందరూ ఐకమత్యంతో సత్యాన్ని చాటాలి.

ప్రతీ స్కూలులో ప్రతీ ముస్లిమ్ విద్యార్థి ఇదే ప్రశ్నను టీచర్లను అడగాలి. అడుగుతూ ఉండాలి. అలా చేస్తే కనీసం ఓ వంద సంవత్సరాలు గడిచేటప్పటికైనా, ఈ విద్యావేత్తలలో, మీడియా మేధావులలో వారి మెదళ్ళకు పట్టిఉన్న బానిసత్వ శృంఖలాలు తెగిపోయి, నిజాన్ని వ్రాయగలుగుతారు. ఇన్షాఅల్లాహ్ మన ప్రయత్నం మనం చేద్దాం!

మనం భౌతిక బానిసత్వం నుండి 1947 ఆగష్టు 15న స్వేచ్ఛ పొందినప్పటికీ, మానసిక బానిసత్వం నుండి మేధావులకు ఇంకా స్వేచ్ఛ లభించలేదు. ఇన్షా అల్లాహ్! ఈ మేధావులకు త్వరలోనే స్వేచ్ఛ లబించ గలదని ఆశిద్దాం.

## కలహాలు

దేశాల మధ్య స్పర్థల గురించి చర్చించేముందు కుటుంబ కలహాల గురించి చెప్పుకుందాం! **మధ్యలో ఈ గోల ఏమిటి?** అని విసుక్కోకండి. కారణం ఉంది. చాలా కుటుంబాలు ఎంతో అన్యోన్యంగా కనిపిస్తాయి, ఎంతవరకూ అంటే ఆ కుటుంబంలోని పిల్లలకు పెళ్లిళ్లు అయ్యేంత వరకూ. అసలు కలహాలు అక్కడి నుండే మొదలవుతాయి. కొత్త కోడలు వస్తుంది. కోడలు తన కొడుకును కంట్రోల్‌లో పెట్టేసు కుంటుందేమో ననే భయం అత్తగారికి పట్టుకుంటుంది. అంతే! అత్తా కోడళ్ల మధ్య **టామ్ అండ్ జెర్రీ** ఆట మొదలవుతుంది. వారిద్దరిలో టామ్ ఎవరో? జెర్రీ ఎవరో? చెప్పలేము.

మరో ప్రక్క నుండి 'తన కూతురు సుఖం కోసమే' అనే టైటిల్‌తో కోడలిగారి తల్లిగారు రంగ ప్రవేశం చేసి, అల్లుడిని అతని కుటుంబం నుండి బయటికి తీసుకు రావడానికి కూతురు ద్వారా రకరకాల ట్రిక్స్ ప్లే చేయిస్తుంది. 'ఇదేమిటి?' అని అడిగితే 'నా కూతురు సుఖం కోసమే' అంటుంది.

అన్ని కుటుంబాలలో జరిగే తంతు ఇదే! కాని చివరికి ఎవరిది పై

చేయి అనేది మాత్రం కుటుంబం కుటుంబానికి మారిపోతుంది. అత్తా కోడళ్ళలో పవర్‌ఫుల్ ఎవరైతే వారి దగ్గరకు కొందరు చేరతారు. వారి కలహాన్ని మరింత ప్రోత్సహిస్తారు. వారి కలహం ద్వారా ప్రయోజనం పొందుతారు.

కోడలు ఏమి చేసినా అత్త దానిని తప్పుపడుతుంది. అలాగే అత్త ఏమి చేసినా కోడలు తప్పుపడుతుంది. ఇక్కడ మంచి చెడు అనే విషయం ఏమాత్రం పట్టించుకోరు. అత్త చేసిన ఒక పనిని 'చెడ్డది' అని చెప్పిన కోడలు, అదే పనిని తాను చేసినప్పుడు మాత్రం తనదే రైటు అంటుంది. ''అదేమిటమ్మా! ఇంతకు ముందు మీ అత్తగారు ఇదే పని చేస్తే తప్పు అన్నావు కదా'' అని అడిగితే ఆ విషయాన్ని తనకు అనుకూలంగా చెప్పుకుంటుంది.

కాని వీరిద్దరి కలహాన్ని దూరం చేసి వారి మధ్య మంచి సంబంధం ఏర్పరచడానికి ప్రయత్నాలు చేసేవారు మాత్రం చాలా అరుదుగా ఉంటారు.

**అత్తాకోడళ్ళకి జ్ఞానోదయం అయ్యి వారు ఏమి నష్టపోయారో తెలుసుకునే సరికి, ఓ జీవితకాలం అయిపోతుంది.**

అదే విధంగా ఆస్తి పంపకాలు. కొన్నింటిలో అయితే సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిరుగుతూ లాయర్లను పోషిస్తారు. కొన్ని చోట్ల ఒకరినొకరు చంపుకుంటారు.

ఇంతవరకూ కుటుంబ స్థాయిలో కలహాల గురించి చెప్పుకున్నాం. **ఇక్కడ వారిని ప్రభావితం చేసేది మంచిగాని లేదా చెడుగాని కాదు.** వారి పంతం, వారి స్వార్థమే అలా చేయమని పురికొల్పుతుంది. ఇరువైపులా ప్రతీ ఒక్కరూ తాము చేసిందే మంచి అనుకుంటారు.

ఇవే కలహాలు దేశాల స్థాయిలో ఎలా ఉంటాయో చూద్దాం!

ఇరాన్ మరియు ఇరాఖ్ దేశాల మధ్య కొన్ని సంవత్సరాల పాటు యుద్ధం జరిగింది. ఇది నాయకుల అహంకారం ఫలితంగా జరిగింది. ఆ రెండు దేశాల ప్రజల మధ్య శతృభావం లేదు. పైగా రెండు దేశాలలో 'ఆయిల్' సంపద ఉంది.

సంపన్న దేశాలు కలహించుకుంటే, అగ్రరాజ్యాల పంట పండు తుంది. ఇంకేముంది ఒక ప్రక్క అమెరికా, మరో ప్రక్క రష్యా చేరిపోయి, వారి ఆయుధాలను అమ్ముకుని శవాల మీద చిల్లర ఏరుకున్నారుగాని, ఆ రెండు దేశాల మధ్య జరిగే యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పాలని మాత్రం ప్రయత్నించ లేదు.

వందల సంవత్సరాలు మన భారతీయుల్ని బానిసలుగా హింసించిన బ్రిటిష్‌వాడు మనదేశాన్ని వదిలిపెడుతూ హిందూ ముస్లిముల మధ్య చిచ్చురేపి వెళ్ళిపోయాడు. ఓ పెద్దదేశం కాస్తా 'ఇండియా మరియు పాకిస్తాన్'లుగా విడిపోయింది. ఆ చిచ్చును ఆర్పడానికి బదులు ఇరువైపులా నాయకులు దానిని మరింత పెంచారు. నీది తప్పు అంటే, నీది తప్పు అని కేకలు వేసుకోవడం తప్పితే పరస్పరం స్నేహాన్ని నెలకొల్పుకో లేకపోయారు.

రష్యా స్నేహాన్ని ఇండియా కోరింది. రష్యాకు ప్రధాన శత్రువైన అమెరికా పాకిస్తాన్‌కు స్నేహ హస్తాన్ని చాపింది. అమెరికాతో స్నేహం చేయడమంటే, పతనానికి సిద్ధపడినట్లే! బ్రిటిష్‌వాడి నుండి స్వేచ్ఛపొంది, అమెరికా వాడి బానిస అయిపోయింది. అంటే పాకిస్తాన్ పరిస్థితి **పెనం నుండి జారి పొయ్యిలో పడినట్లు అయిపోయింది.**

ఇండియాలో గాని, పాకిస్తాన్‌లోగాని ఎక్కువ శాతం ప్రజలు పేదవారే. వారంతా తమ జీవనోపాధి గురించి ఆలోచించేవారేగాని వారికి ఈ టెర్రరిజాలు, యుద్ధాల గురించి ఎటువంటి ఆసక్తి ఉండదు.

కొంతకాలం క్రితం రష్యా పతనమైంది. అదిప్పుడు పేరుకు అగ్రరాజ్యమే గాని శక్తి లేని సింహం. గాండ్రించగలదు గాని వేటాడలేదు. రష్యా పరిస్థితి చూసి అమెరికా రెచ్చిపోవడం ఎక్కువయి పోయింది. ప్రపంచం నలుమూలలా అమెరికా తన స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంది. అమెరికా స్థావరాలు అంటే అవి 'టు ఇన్ వన్' గా ఉంటాయి. అవి యుద్ధస్థావరాలగానూ మరియు ఉగ్రవాద ఫ్యాక్టరీల గానూ పనిచేస్తాయి.

ఆఫ్ఘనిస్తాన్‌తో యుద్ధం చేయాలని అమెరికా అనుకుంటే, పాకిస్తాన్ భూభాగంనుండే యుద్ధం చేస్తుంది. ఈ యుద్ధంలో నాశనమయ్యే భూభాగం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లదే గాని అమెరికా భూభాగం కాదు.

ఇండియా శరవేగంతో అభివృద్ధి చెందుతుంది. చైనా కూడా మనకంటే ముందు ఉంది. మన అభివృద్ధిని నిరోధించాలనే ఉద్దేశ్యంతోనే పాకిస్తాన్ నుండి అమెరికా దాడులు చేయిస్తుందనే అనుమానాలు బలంగా ఉన్నాయి.


భారత్ ముందుకెళ్తే గెలవలేం

సాక్షి *21.02.2010 pg. 3*

పాశ్చాత్యులకు మత దురభిమానం కూడా తీవ్రస్థాయిలోనే ఉంటుంది. ఇప్పుడు ఆ దురభిమానం తారాస్థాయికి చేరి, ఇస్లామ్‌పై భారీ ఎత్తున బురద చల్లుతుంది. ఒకో కాలంలో ఒకో దేశం అగ్రభాగాన ఉండవచ్చు. కాని అహంకారానికి పోయినప్పుడు అది పతనమౌతుంది. హిట్లర్ అహంకారంతో విర్రవీగాడు ఫలితంగా నేలకూలాడు.

> చరిత్రలో మహాసామ్రాజ్యాలుగా వెలిగినవి ఈనాడు మట్టిలో కలిసిపోయాయి. తన పద్ధతి మార్చుకోకపోతే, అమెరికా దేశానికి కూడా అదే గతి పడుతుంది.

### ఉగ్రవాదులు ఎందుకు తయారౌతారు?

ఈ ప్రశ్నకు జవాబు అందరికీ తెలిసినదే!

1. అల్లూరి సీతారామరాజు అన్నీ వదులుకుని మన్యం ప్రజల క్షేమం కోసం అడవిలో ఎందుకు పోరాడారు?
2. అమెరికాలో మొదట రెడ్ ఇండియన్స్ ఉండేవారు. వారిని తరిమేసి

అక్కడ పాశ్చాత్యులు స్థిరపడ్డారు. అక్కడి భూమి పుత్రులు అమెరికాపై ఎందుకు పోరాడారు?

3. ఆఫ్ఘనిస్తాన్ దేశాన్ని రష్యా ఆక్రమించింది. ఆ సమయంలో సౌదీ అరేబియా దేశంలో లాడెన్ కన్‌స్ట్రక్షన్ గ్రూప్‌కు చెందిన కోట్లకు అధిపతి 'ఒసామా బిన్ లాడెన్', తనకున్న అన్ని సౌకర్యాలను వదులుకుని ఆఫ్ఘనిస్తాన్ కొండలమధ్య రష్యాను పారద్రోలడానికి ఎందుకు యుద్ధం చేశాడు?

4. జలియన్ వాలాబాగ్‌లో బ్రిటిష్‌వారు మనభారతీయులపై ఎటువంటి దారుణ మారణకాండ జరిపారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. భగత్‌సింగ్ బ్రిటిష్‌వారిపై తిరగబడ్డారు. ఆయన ఉగ్రవాది ఎందుకయ్యారు?

5. మెనాకిమ్ బెగిన్ 259 తీవ్రవాద దాడులను ఎందుకు చేసినట్లు? ఏ విషయం అతనిని బ్రిటిష్‌వారిచే టెర్రరిస్ట్ అనే ముద్ర వేయించింది?

తెల్లవారి దుర్మార్గం చాలా దేశాలలో విప్లవకారులను తయారు చేసింది. ఆ విప్లవకారులు ఎన్నో దాడులు చేసారు.

## అమెరికాలో జరిగిన (తీవ్రవాద) దాడులు


**1970-1980 మధ్యకాలంలో అమెరికా, బ్రిటన్ లలో జరిగిన దాడులు**

**ప్రపంచంలో జరిగిన మొత్తం దాడులు = 141 అయితే**

(అందుబాటులోనున్న సమాచారం ప్రకారం)




**అమెరికాలో = 31**
**బ్రిటన్‌లో = 24**




**Source :** *Internet [http://en.wikipedia.org/wiki/List_of_terrorist_incidents]*
***Data Analysis & Graphics :*** *Dr. N. Srinivasa Rao*

**అమెరికాలో వివిధ కాలాలలో జరిగిన తీవ్రవాద దాడులు (శాతంలో)**

| | | |
|---|---|---|
| **1800 - 1900** | ⇨ | **17%** |
| **1901 - 1970** | ⇨ | **35%** |
| **1971 - 1980** | ⇨ | **22%** |

| దాడులు జరిగిన కాలం | అమెరికాలో జరిగిన దాడులు | ప్రపంచంలో జరిగిన దాడులు |
|---|---|---|
| 19వ శతాబ్దం | | |
| 1800 - 1900 | 5 | 29 |
| 20వ శతాబ్దం | | |
| 1901 - 1950 | 8 | 26 |
| 1951 - 1960 | 5 | 9 |
| 1961 - 1970 | 5 | 16 |
| 1971 - 1980 | 31 | 141 |
| **Total** | **54** | **221** |

**అమెరికాలో Wallstreet లో జరిగిన బాంబింగ్**
**తేది 16.09.1920**

**చనిపోయినవారు : 38** **గాయపడినవారు : 300**



**Source :** http://en.wikipedia.org

ఇస్లాం ఆవిర్భవించిన దగ్గరనుండి 1940 వరకూ, అమెరికాపై ఏ ఒక్కదాడి కూడా ఏ ముస్లిమూ చేయలేదు.

సెప్టెంబర్ 11 (లేదా 9/11) గురించి పదే పదే చెబుతూ, ఏ సాక్ష్యం లేకుండానే ఇస్లామ్ మతాన్ని అవమానించడానికి ప్రయత్నించే అమెరికన్లు ఓ 80 సంవత్సరాల క్రితం తమ దేశంలో జరిగిన సెప్టెంబర్ 16 (లేదా 9/16)ను కూడా ఓ సారి గుర్తుచేసుకుంటే బావుంటుంది.

తెల్లజాతివారిపై ఎదురు తిరిగిన విప్లవకారులను, ఆయా దేశాల ప్రజలు దేశభక్తులుగా, హీరోలుగా అభిమానిస్తారు. కాని ఈ తెల్లవారు మాత్రం వారిని టెర్రరిస్ట్‌లుగా పరిగణించారు.

ఈ విప్లవకారులు ఎందుకు పోరాడారు? పోరాటంలో నెగ్గితే దేశాన్ని పాలించడం కొరకా? (లేక) ఐశ్వర్యం కోసమా? లేక పేరూ ప్రఖ్యాతల కోసమా? పోరాడిన మెనాకిమ్ బెగిన్ ప్రధానమంత్రి అయ్యాడు గాని, 'ఒసామా బిన్ లాడెన్' ఏ పదవినీ ఆక్రమించలేదు.

అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ వంటివారు విజయం చూడకుండానే బ్రిటిష్‌వారిచే చంపబడ్డారు.

సౌదీ అరేబియా దేశంలో అధునాతన భవంతులలో ఎ.సి. గదులలో సుఖంగా బ్రతక వలసిన, 'ఒసామా బిన్ లాడెన్' ఆఫ్ఘనిస్తాన్ కొండల మధ్య గుహలలో జీవిస్తూ, తోటి ముస్లిముల రాజ్యాన్ని వారికి దక్కించాలనే సంకల్పంతో పోరాటం చేస్తే అతనొక్కడినే ప్రపంచంలో కరడుగట్టిన తీవ్రవాది అన్నారు. ఎందుకని?

**మన భారతీయుల్ని బానిసలుగా చేసుకున్న తెల్ల వాడిని తరిమి కొట్టమని పిలుపునిచ్చి, వారిపై దాడులు చేసిన అల్లూరి సీతారామరాజు గారు హీరో అయినప్పుడు, ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించిన రష్యాను తరిమికొట్టమని పిలుపునిచ్చిన ఒసామా బిన్ లాడెన్ ఎందుకు విలన్ అయ్యాడు?**

బ్రిటిష్‌వారిని తరిమికొట్టిన యూదనాయకుడు మెనాకిమ్ బెగిన్, బ్రిటిష్ వారి దృష్టిలో నెం.1 టెర్రరిస్ట్ అయినప్పటికీ, 'శాంతి బహుమతి'ని ఎలా పొందగలిగాడు? అంటే చేసిన దాడుల సంఖ్య సెంచరీ దాటితే శాంతి బహుమతి ఇస్తారా?

## ఒసామా బిన్ లాడెన్, అమెరికన్ గూఢచార సంస్థ C.I.A. మరియు అల్ ఖైదా

ఆఫ్ఘనిస్తాన్‌లో పోరాటం ఎన్నాళ్లు సాగింది?

9 సంవత్సరాల 50 రోజులు ఆఫ్ఘనిస్తాన్ రష్యా ఆక్రమణలో ఉంది (27 డిశంబర్ 1979 నుండి 15 ఫిబ్రవరి 1989 వరకూ). అక్కడి ప్రభుత్వాన్ని కూల్చి రష్యా సేనలు ఆఫ్ఘనిస్తాన్‌ను ఆక్రమించుకున్నాయి. రష్యా అధ్యక్షుడుగా మిఖాయిల్ గోర్బచెవ్ ఉన్న కాలంలో 15 ఫిబ్రవరి 1989 తేదీన రష్యా సేనలు పూర్తిగా ఆఫ్ఘనిస్తాన్‌ను వదిలాయి.

ఆఫ్ఘన్ ముజాయిదీన్‌లకు రష్యాల సేనలకు మధ్య పోరాటం జరిగింది. అమెరికన్లు వియత్నాంతో చేసిన యుద్ధంతో పోల్చి ఈ యుద్ధాన్ని 'రష్యన్ వియత్నాం యుద్ధం' అని కూడా అంటారు.

అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాల మధ్య విబేధాలకు ఎన్నో దేశాలు మసై పోయాయి.

1979 మధ్యకాలంలో ఆఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ రష్యా ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడే ఆఫ్ఘన్ ముజాహిదీన్‌లకు **అమెరికా కొన్ని వందల మిలియన్ డాలర్లు సాయం చేసింది.** దీనినే **'ఆపరేషన్ సైక్లోన్'** అంటారు. స్థానిక ఆఫ్ఘనిస్తాన్ ముజాహిదీన్‌లతో పాటు, ఇతర దేశాల నుండి వచ్చిన ముస్లిమ్ వాలంటీర్లు కూడా ఉన్నారు. వీరినే 'ఆఫ్ఘన్ అరబ్బులు' అంటారు. వారిలోని ప్రముఖుడే **ఒసామా బిన్ లాడెన్**.

**ఇతనికి శిక్షణ ఇచ్చింది అమెరికా గూఢచారి సంస్థే!**

'Who is Osama bin Laden?' (ఒసామా బిన్ లాడెన్ ఎవరు?) అనే వ్యాసాన్ని 9/11 దాడుల అనంతరం BBC ప్రచురించింది. మిడిల్ ఈస్ట్ విశ్లేషకుడు Hazhir Teimourian చెప్పిన దానిని బట్టి, **CIA** (Central Intelligence Agency, అమెరికా) నుండే ఒసామా బిన్ లాడెన్ ట్రయినింగ్ తీసుకున్నాడని.

2003 సంవత్సరంలో రష్యా పత్రిక Demokratizatsiya కు చెందిన మైఖేల్ పోవెల్‌సన్ చెప్పిన దాని ప్రకారం, **బిన్ లాడెన్ చేసే పనులలో అమెరికా పాత్ర ఏమీ లేదని నమ్మడం కష్టం.** వాస్తవానికి బిన్ లాడెన్ చేసే కార్య కలాపాల గురించి అమెరికాకు బాగా తెలుసు. అంతేకాకుండా అమెరికా తనకు సాధ్యమైనంత సహకారం అందించింది.

2004 సం॥లో '**అల్-ఖైదా మూలాలు మరియు సంబంధాలు**' అనే వ్యాసంలో BBC తెలియజేసింది ఏమిటంటే, సోవియట్‌కి వ్యతిరేకంగా జరిగిన పోరులో **బిన్‌లాడెన్‌కు ఆర్థిక సహాయం చేసింది అమెరికా**. కొంతమంది విశ్లేషకుల అభిప్రాయాన్ని బట్టి, బిన్ లాడెన్ అమెరికా గూఢచారి సంస్థ దగ్గర శిక్షణ తీసుకున్నాడని తెలుస్తుంది.

2007 సం॥లో ప్రచురితమైన Der Spiegel వ్యాసం 'Arming the Middle East' లో, అమెరికా గూఢచారి సంస్థ (**CIA**) యొక్క ఆయుధాల కొనుగోలు చేసే ప్రముఖ కస్టమర్‌లలో బిన్‌లాడెన్ ఒకడని చెప్పడం జరిగింది.

The Independent (ద ఇండిపెండెంట్) వార్తాపత్రిక విలేఖరి ఆండ్రూమార్షల్, బ్రూక్లిన్ (అమెరికా)లోని అల్ కిఫా రెఫ్యూజీ సెంటర్‌ని ఆఫ్ఘనిస్తాన్ కొరకు విదేశీ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడానికి మరియు డబ్బును సేకరించే సెంటర్‌గా వర్ణించారు. ఆఫ్ఘన్ ముజాహిదీన్‌లకు సహకరించడానికి అమెరికా సృష్టి 'ఆపరేషన్ సైక్లోన్'కు ఇది కీలకమైన ప్రాముఖ్యతను సంతరించుకున్న సెంటర్‌గా చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఇక్కడ రిక్రూట్ చేసుకున్న వారిలోని చాలామందికి 1993లో వరల్డ్ ట్రేడ్ సెంటర్ బాంబింగ్‌తో సంబంధాలున్నాయని చెబుతున్నారు.

శరణార్థుల సెంటర్‌ను తీవ్రవాదులకు శిక్షణ ఇచ్చే సెంటర్‌గా అమెరికాయే మార్చింది. ఇప్పుడు కూడా అటువంటి సెంటర్లు అమెరికాలోనూ మరియు ఇతర దేశాలలో అమెరికా ఏర్పరచిన స్థావరాల్లోనూ ఉండవచ్చు. తీవ్రవాదులకు శిక్షణ ఇచ్చే అమెరికా దేశమే స్వయంగా 'పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్' దేశాలను విమర్శించడానికి సిగ్గుపడటం లేదంటే, ఆ దేశం యొక్క స్థాయి ఏమిటో ఈ పాటికే పాఠకులు అర్థం చేసుకుని ఉంటారు.

'www.thetruthseeker.co.uk' వెబ్‌సైట్ ఎడిటర్ నొక్కి వక్కాణించి చెప్పిన మాటలు :

**అల్-ఖైదా పేరుతో ఏదైనా ఇస్లామీయ సైన్యంగాని టెర్రరిస్ట్ సంస్థగాని లేదు. ఇది నిజం. ఈ విషయం ఏ ఇంటెలిజెన్స్ ఆఫీసర్‌కయినా తెలుసు. టి.వి. చూసేవారిని నమ్మించడానికి చేస్తున్న తప్పుడు ప్రచారమిది.**

తీవ్రవాదంపై పోరుకి ఏకైక అంతర్జాతీయ నాయకత్వం అవసరమని

టి.వి. చూసేవాడిని నమ్మించడానికి చేస్తున్న ఈ ప్రచారం వెనుకనున్న దేశమే అమెరికా. 'తీవ్రవాదంపై అమెరికా పోరు'కి లోపాయికారి చర్చలు జరిపేవారు దీని ద్వారా సొమ్ము చేసుకుంటున్నారు.

అంటే ఈ తీవ్రవాదంగాని, తీవ్రవాదంపై పోరుగాని కేవలం డబ్బు కోసమే! అది బయటపడకుండా మతం రంగును పులుముతున్నారు.

ఇంతేకాకుండా, బుష్ పలుకుబడి ఉన్న బ్యాంక్ పేర్లు, వాటినుండి డబ్బు ఎలా గెరిల్లా పోరాటం చేసేవారికి అందుతుందో మొదలైన వివరాలను ఆ వెబ్‌సైట్‌లో ఉంచారు.

మరో వెబ్‌సైట్ (http://english.pravada.ru)లో *Joseph John Hrevnack* ఇలా అంటున్నారు :

## 'అల్-ఖైదా' అనేదే లేదు, అది కేవలం బుష్ ప్రభుత్వం తయారుచేసిన శత్రువే.

సెప్టెంబర్ 11, 2001 కి ముందు సగటు అమెరికన్‌కి అల్-ఖైదా గురించి తెలుసా? జార్జ్ డబ్ల్యు. బుష్ కుటుంబం మరియు ఒసామా బిన్ లాడెన్ మధ్య వ్యాపార సంబంధాలున్నాయని. తీవ్రవాదంపై పోరు ద్వారా వారు ధనాన్ని సంపాదిస్తున్నారని తెలుసా? అని ఆయన ప్రశ్నిస్తున్నారు.

అంతేకాకుండా ఇలా ఆలోచించమంటున్నారు : టెక్నాలజీ పరంగా అంతగా అభివృద్ధి చెందని అల్‌ఖైదా అనే ఓ గ్రూపుకి నిజంగా అంత గొప్ప ఆర్గనైజేషనల్ స్ట్రక్చర్ ఉందా? ఒకవేళ అంత గొప్ప ఆర్గనైజ్డ్ స్ట్రక్చర్ గనుక అల్-ఖైదాకు గనుక ఉంటే, సెప్టెంబర్ 11 తరువాత అమెరికాపై మరలా దాడి చేసి ఉండేది. **అమెరికాలో టెర్రరిస్ట్ సెల్స్ ఎక్కడెక్కడున్నాయి?** బుష్ అధికారంలో ఉండగా అలాంటి ఒక్క టెర్రరిస్ట్ సెల్‌ను కూడా పట్టుకోలేదు.

"తీవ్రవాదం" అంటే ఈ రోజుల్లో "అల్-ఖైదా" లేదా "అల్-ఖైదా" అంటే "తీవ్రవాదం" అనుకునే విధంగా అమెరికా ప్రభుత్వం ప్రపంచ ప్రజలను నమ్మించడంలో విజయం సాధించిందని చెప్పవచ్చు. అమెరికా చరిత్రలో దీనిని అతి గొప్ప విజయంగా చెప్పవచ్చు. ఎందుకంటే వీరు ప్రపంచాన్ని అంత గొప్పగా నమ్మించగలిగారు కాబట్టి.

### అల్-ఖైదా అంటే Database

బ్రిటిష్ ఫారిన్ సెక్రటరీ రాబిన్ కుక్ 'House of Commons'కి ఏమని నివేదించారంటే, "Alqaeda" is not really a terrorist group but a database of international mujaheddin and arms smugglers used by the CIA and Saudis to funnel guerrillas, arms, and money into Soviet occupied Afganisthan."

అల్-ఖైదా అనేది నిజానికి తీవ్రవాద సంస్థ కాదు. సోవియట్ రష్యా ఆక్రమించిన ఆఫ్ఘనిస్తాన్‌లో పోరాడేవారికిఆయుధాలను, డబ్బును సరఫరా చేయడానికి, అంతర్జాతీయ ముజాహిదీన్ మరియు ఆయుధ స్మగ్లర్‌ల యొక్క డేటాబేస్. **ఈ డేటాబేస్‌ని ఏర్పాటుచేసింది అమెరికా గూఢచారి సంస్థ - CIA.**

## తన శత్రుదేశమైన 'రష్యా'కు వ్యతిరేకంగా పోరాడేవారికి సహాయం చేయడానికి 'అల్-ఖైదా'ను తయారుచేసింది అమెరికా ప్రభుత్వమే!

ఫ్రెంచ్ మిలటరీ ఇంటెలిజెన్స్ యొక్క మాజీ ఏజెంట్ 'Pierre Henry Bunel' వ్రాసిన వ్యాసంలో చాలా వివరాలున్నాయి. ఆ వాస్తవాలలోని కొన్నింటిని ఈ సంచికలో మీ ముందుంచుతున్నాం.

ఇంగ్లీష్ పదమైన 'DATABASE'కి సరిపోయే అరబీ పదం 'ఖైదతిల్ ముతియాత్'. కాని అరబ్స్ సాధారణంగా దీనికోసం చిన్న షార్ట్‌పదాన్ని ఉపయోగిస్తారు. అదే 'అల్-ఖైదా'. అంటే 'బేస్' (BASE).

ఒసామాబిన్ లాడెన్ ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికన్ ఏజెంట్‌గా నున్నప్పుడు, అల్-ఖైదా ఇంట్రానెట్ కోడ్ చేయబడిన లేదా రహస్య మెస్సేజ్‌ల ద్వారా గొప్ప సమాచార వ్యవస్థగా ఉండేది.

అల్-ఖైదా అనేది ఓ తీవ్రవాద సంస్థగాని లేదా ఒసామాబిన్ లాడెన్ యొక్క వ్యక్తిగత ఆస్తిగాని కాదు. 2003లో టర్కీలో జరిగిన దాడులు, ప్రాంతీయ దాడులే. ఈ దాడులు టర్కీ గవర్నమెంట్‌ను, ముఖాముఖి బ్రిటన్, ఇస్రాయెల్ వారిని కూడా ఇరకాటంలో పెట్టాయి. ఈ దాడులు నిజానికి అక్కడి ప్రధానమంత్రిని శిక్షించడానికి చేసినవి. ఇవి అంతర్జాతీయ దాడులు కావు.

### ఒసామా బిన్ లాడెన్ తీవ్రవాదా? లేక అమెరికా స్నేహితుడా?

**రష్యాపై పోరు జరుగుతున్న సమయంలో ఒసామా బిన్ లాడెన్ అమెరికాకు స్నేహితుడు. కాబట్టి ఆ కాలంలో ఇతనిని తీవ్రవాది అనలేదు. అప్పుడు కూడా అతడు ముస్లిమే!** తన స్వంత ఐశ్వర్యాన్ని **యుద్ధం కోసం ఖర్చుపెట్టాడు.**

**రచయిత స్టీవ్ కోల్ కూడా అరబ్బులను సైనిక శిక్షణ కోసం చేర్చుకోవడం గురించి CIA యొక్క ముఖ్యపాత్ర గురించి చర్చించారు.** రోబర్ట్ గేట్స్ అనే వ్యక్తి అప్పటి అమెరికా గూఢచారి సంస్థకు అధిపతి. ఆయన చెప్పిన దానిని బట్టి, ఇస్లామాబాద్‌లోని **CIA** ఇస్లామాబాద్ స్టేషన్ చీఫ్ అయిన మిల్ట్ బియర్‌డెన్, **బిన్‌లాడెన్‌ని ప్రశంసించారట**. ఎందుకంటే బిన్‌లాడెన్ తన సంపాదన ఆఫ్ఘనిస్తాన్ యుద్ధం కోసం ఉపయోగిస్తున్నందుకు.

రోబిన్ కుక్ స్టేట్‌మెంట్ చదవండి :

*Robin Cook, former leader of the British House of Commons and Foreign Secretary from 1997-2001, believed the CIA had provided arms to the Arab Mujahideen, including Osama bin Laden, writing, "Bin Laden was, though, a product of a monumental miscalculation by western security agencies. Throughout the 80s he was armed by the CIA and funded by the Saudis to wage jihad against the Russian occupation of Afghanistan.*

Cook, Robin. "The struggle against terrorism cannot be won by military means". Guardian Unlimited. http://www.guardian.co.uk/terrorism/story/0,12780,1523838,00.html. Retrieved 2005-07-08.

# FBI TEN MOST WANTED FUGITIVE

**Murder of U.S. Nationals Outside the United States; Conspiracy to Murder U.S. Nationals Outside the United States; Attack on a Federal Facility Resulting in Death**

## USAMA BIN LADEN



Date of Photograph
Unknown

**Aliases:**
Usama Bin Muhammad Bin Ladin, Shaykh Usama Bin Ladin, the Prince, the Emir, Abu Abdallah, Mujahid Shaykh, Hajj, the Director

### DESCRIPTION

| | | | |
|---|---|---|---|
| **Date(s) of Birth Used:** | 1957 | **Hair:** | Brown |
| **Place of Birth:** | Saudi Arabia | **Eyes:** | Brown |
| **Height:** | 6' 4" to 6' 6" | **Complexion:** | Olive |
| **Weight:** | Approximately 160 pounds | **Sex:** | Male |
| **Build:** | Thin | **Nationality:** | Saudi Arabian |
| **Occupation:** | Unknown | | |

| | |
|---|---|
| **Scars and Marks:** | None known |
| **Remarks:** | Bin Laden is the leader of a terrorist organization known as Al-Qaeda, "The Base". He is left-handed and walks with a cane. |

### CAUTION

Usama Bin Laden is wanted in connection with the August 7, 1998, bombings of the United States Embassies in Dar es Salaam, Tanzania, and Nairobi, Kenya. These attacks killed over 200 people. In addition, Bin Laden is a suspect in other terrorist attacks throughout the world.

### REWARD

The Rewards For Justice Program, United States Department of State, is offering a reward of up to $25 million for information leading directly to the apprehension or conviction of Usama Bin Laden. An additional $2 million is being offered through a program developed and funded by the Airline Pilots Association and the Air Transport Association.

CONSIDERED ARMED AND EXTREMELY DANGEROUS

If you have any information concerning this person, please contact your local FBI office or the nearest American Embassy or Consulate.
June 1999 Poster Revised November 2001

---

**ఆగష్టు 7, 1998వ తేదీన టాంజానియాలోని దారుస్సలామ్ మరియు కెన్యాలోని నైరోబీ లలో ఉన్న అమెరికా ఎంబసీలపై జరిగిన దాడులతో సంబంధముందని మరియు ప్రపంచంలోని ఇతర తీవ్రవాద దాడులలో అనుమానితుడని పై పోస్టర్ ద్వారా తెలుస్తుంది. ఈ పోస్టర్ రివైజ్ చేసిన తేదీకి రెండు నెలల ముందే ట్విన్ టవర్స్ కూలిపోయాయి. వాటి కూల్చివేతలో ఒసామా బిన్ లాడెన్ అనుమానితుడు కాదా?**

మాజీ బ్రిటిష్ డిఫెన్స్ సెక్రటరీ, మైఖేల్ పోర్టిల్లోతో, అప్పటి పాకిస్తాన్ ప్రధానమంత్రి బేనజీర్ భుట్టో సంభాషిస్తూ **'ఒసామా బిన్ లాడెన్' ప్రారంభంలో అమెరికా అభిమాని'** అని చెప్పారు.

మరి **ఇతను తీవ్రవాది ఎప్పుడయ్యాడు?**

అమెరికా కన్ను గల్ఫ్ దేశాలపై పడినప్పుడు. ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యా చేసినటువంటిదే, అమెరికా వాడు గల్ఫ్ దేశాల విషయంలో చేయాలనుకున్నప్పుడు **ఒసామా బిన్ లాడెన్** అమెరికాపై తిరగబడ్డాడు.

**రష్యాపై తిరగబడినప్పుడు తీవ్రవాది కానివాడు, అమెరికాపై తిరగబడటం వలన మాత్రం ప్రపంచలోనే కరడుగట్టిన తీవ్రవాది ఎలా అయిపోతాడు?**

ఒసామా బిన్ లాడెన్ ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాని ఎంతమంది అమెరికన్ల చావుకి కారణమయ్యాడో ఎవరికైనా తెలుసా?

మనదేశంలో సి.బి.ఐ. ఉన్నట్లే అమెరికాలో ఎఫ్.బి.ఐ. ఉంది. వారు ఒసామా బిన్ లాడెన్ వివరాలను తెలియజేస్తూ, అతనిని పట్టించి ఇచ్చినవారికి 25 మిలియన్ డాలర్ల బహుమతిని ఇస్తామని ప్రకటిస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్ వారి వెబ్‌సైట్‌లో ఉంది. ముందు పేజీలో ఆ పోస్టర్‌ను యథాతథంగా అందిస్తున్నాము.

1998వ సంవత్సరంలో టాంజానియా, కెన్యాదేశాలలో ఉన్న అమెరికన్ ఎంబసీలపై దాడిచేసి **200** మంది మరణానికి సంబంధించి ఒసామా బిన్ లాడెన్‌ను వాంటెడ్ లిస్టులో పెట్టారు. ప్రపంచంలో జరిగిన ఇతర దాడులలో అతను కేవలం అనుమానితుడు మాత్రమే! ఎటువంటి సాక్ష్యాలు ఉన్నట్లు ప్రకటించలేదు.

ఆ విధంగా కేవలం రెండు ఎంబసీలపై దాడిచేసి ప్రపంచంలోనే కరడు గట్టిన తీవ్రవాదిగా అమెరికాచేత టైటిల్ పొందాడు. 259 తీవ్రవాద దాడులు చేసిన మెనాకిమ్ బెగిన్ కంటే ఎక్కువ కాదే! జార్జ్ బుష్ లక్షల సంఖ్యలో ముస్లిములను చంపించాడు. అడాల్ఫ్ హిట్లర్ 60 లక్షలమంది యూదులను చంపించాడు. కాని 200 మంది మరణానికి కారకుడని భావిస్తున్న ఒసామా బిన్ లాడెన్‌కే ఎక్కువ వెయిట్ ఇచ్చినట్లు కనిపిస్తుంది. అమెరికన్లకు మానవతా విలువలను నేర్పాలి. ఆ 200 మందిని చంపిన వారిపై పగతీర్చుకోవాలి గాని లక్షల సంఖ్యలోని ప్రజలను హతమారుస్తారా? వీరికి ఖుర్'ఆన్ బోధన వినిపించాలి.

''.....హత్యకు బదులుగా గాని లేదా కల్లోలాన్ని వ్యాపింప జేసినందుకుగాని కాక, మరే కారణం వల్లనైనా **ఒక మానవుణ్ణి చంపినవాడు** సమస్త **మానవులను చంపినట్లే. ఒక మానవుడి ప్రాణాన్ని కాపాడినవాడు మొత్తం మానవుల ప్రాణాలను కాపాడినట్లే ....''** (దివ్య ఖుర్'ఆన్ 5:32)

''ఒకవేళ మీరు ప్రతీకారం చేస్తే కేవలం మీపై దౌర్జన్యం జరిగిన మేరకే ప్రతీకారం చెయ్యండి. కాని **మీరు సహనం చూపితే, అది నిశ్చయంగా సహనం చూపేవారికే మంచిది.''** (దివ్య ఖుర్'ఆన్ 16:126)

ఇస్లామ్ ప్రకారం దౌర్జన్యం జరిగిన మేరకే ప్రతీకారం తీర్చుకోవాలి. లేదా సహనం చూపాలి. కాని అమెరికా వాడు 200మంది మరణానికి లక్షలాది మందిని చంపించాడు.

## నేటి వార్తలలోని విలన్లు - 80'లలో హీరోలు - ఆఫ్ఘనిస్తాన్ స్వాతంత్ర యోధులు

[Forgotten Coverage of Afghan 'Freedom Fighters'. The Villains of Today's News were heroes in the '80s extra January/February 2002, F.A.I.R. (Fairness in Accuracy and Reporting)].

పై వ్యాసంలో డేవిడ్ ఎన్. గిబ్స్ ఇతర ఆధారాల ద్వారా **బిన్‌లాడెన్** కార్యకలాపాలతో **CIA**కు ప్రత్యక్ష సంబంధాలున్నాయని చెబుతున్నారు. బిన్ లాడెన్‌కి మరియు **CIA**కు Bank for Credit and Commerce International (BCCI)లో ఎకౌంట్స్ ఉన్నాయని తెలియజేస్తున్నారు. బిన్ లాడెన్ ప్రత్యేకంగా, గుల్బుద్దీన్ హెక్మత్యార్‌తో చాలా సన్నిహితంగా పనిచేశాడని చెబుతూ గుల్బుద్దీన్‌ను **CIA** యొక్క **అభిమాన ముజాహిదీన్ కమాండర్‌గా** గిబ్స్ వర్ణిస్తున్నాడు. అంతేకాకుండా, 1979లో బిన్‌లాడెన్‌ను **CIA** రిక్రూట్ చేసుకుందని కూడా తెలియజేశారు.

Associated Press ప్రకారం, బిన్‌లాడెన్ యొక్క మాజీ సన్నిహితుడు చెప్పినదానిని బట్టి 1989లో ముజాహిదీన్ వర్గానికి అమెరికా హై పవర్డ్ స్నైపర్ రైఫిల్స్‌ను సరఫరా చేసింది. ముజాహిదీన్ల కొరకు డబ్బును సమకూర్చడంలో బిన్‌లాడెన్ అమెరికా ఏజెంట్లతో చాలా సన్నిహితంగా పనిచేశారని **Jane's Intelligence Review** తెలియజేస్తుంది.

ఐక్యరాజ్య సమితికి 2002-2008 మధ్యకాలంలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి మునీర్ అక్రమ్‌గారి లెటర్‌ని న్యూయార్క్ టైమ్స్‌లో జనవరి 19, 2008లో పబ్లిష్ చేయడం జరిగింది. ఆయన కొన్ని విషయాలను తెలియజేశారు. ఆఫ్ఘన్‌లో సోవియట్ సైనిక జోక్యానికి వ్యతిరేకంగా ఆఫ్ఘన్లకు అమెరికా గూఢచారి సంస్థ, పాకిస్తాన్ గూఢచారి సంస్థలతో సహా ఎన్నో సెక్యూరిటీ ఏజెన్సీలు సహకరించాయి. **సోవియట్ ఆఫ్ఘనిస్తాన్‌ని వదిలి వెళ్ళాక, వేరే దేశాల నుండి సోవియట్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి దిగుమతి చేసుకున్న 40,000 మంది మిలిటెంట్లను అక్కడే వదిలేసి, పాశ్చాత్యులు వెళ్ళిపోయారు. వారి తీవ్రవాదం, డ్రగ్స్, తుపాకులను ఇప్పుడు పాకిస్తాన్ ఎదుర్కోవలసి వస్తుందని చెప్పారు.**

## మీడియావారికి బుర్ర లేదు!

నిజంగా బుర్ర లేదా అంటే, లేదని మా అభిప్రాయం కాదు గాని, నేతి బీరకాయలో 'నెయ్యి' ఎంత ఉంటుందో అంత పరిమాణంలో ఉంటుందని మాత్రం చెప్పగలము.

ఎక్కడైనా ఓ హత్య గాని, ఏదైనా ఓ సంఘటన గాని జరిగితే చాలు. దానిని దగ్గరుండి చూసినట్లుగా ఓ సంచలనమైన స్టోరీ వ్రాసేస్తారు. మీడియా వారు విశ్వసనీయుల నుండి సమాచారం అందింది అంటారు, ప్రజలు చెప్పారు అంటూ నమ్మిస్తారు. నిజానికి చాలా సందర్భాలలో అటువంటిదేమీ ఉండదు.

ఓ రాజకీయ నాయకుడు అతని మనస్సులో ఏమి అనుకుంటున్నాడో

అతని మనస్సులోకి దూరి తెలుసుకున్నట్లు, తమ ఊహలతో పతాక శీర్షికతో కథనాలు వ్రాయగలుగుతారు.

కాని ట్విన్ టవర్స్ కూల్చివేసింది అమెరికా ప్రభుత్వమేనని ఎందరో మేధావులు సాక్ష్యాలతో సహా ఇంటర్‌నెట్‌లో ఉంచారు. లేని విషయాలని వండి వార్చే మీడియాకు ఇవి మాత్రం కాన్స్పిరసీ థీరీలు ఐపోయాయి. మీడియా మాత్రం ఒప్పుకోలేదు.

ఓ నేషనల్ టి.వి. ఛానల్‌లో ఓ ప్రముఖ మహిళా రిపోర్టర్ అవి కాన్స్పిరసీ థీరీలని తేలికగా కొట్టిపారేసారు.

కాన్స్పిరసీ థీరీ అంటే ప్రభుత్వం చెప్పిన వివరణ తప్పని చెబుతూ వ్యతిరేకంగా వివరణ ఇవ్వడం.

ఆ విధంగా చూస్తే రోజూ వీరు ప్రసారం చేసే ఎన్నో కథనాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటాయి. కాని అవి కాన్స్పిరసీ థీరీలుగా వారికి అనిపించవు.

మరి 'వికిలీక్స్' కేబుల్స్‌ను ఎందుకు ప్రచురిస్తున్నారు? అవి అతిపెద్ద కుట్ర కోసం అమెరికాయే ప్రారంభించిన థీరీ అని అనుకోవచ్చు కదా! అసాంజే విశ్వసనీయుడు అవునో కాదో మీకు తెలుసా? ఇదేదో పెద్ద కుట్రని, అమెరికా పథకమేననే నిజం తెలియడానికి ఇంకా ఎంత కాలం పడుతుందో?

**FBI వారు వెబ్‌సైట్‌లో ఒసామా బిన్ లాడెన్‌పై ఉంచిన పోస్టర్‌ను మరోసారి జాగ్రత్తగా గమనించండి.**

FBI వారు ఆ పోస్టర్‌ను ఎప్పుడు రివైజ్ చేశారు?

నవంబర్ 2001లోనే కదా!

అంటే అప్పటికి ట్విన్ టవర్స్ కూలిపోయి 2 నెలలు కావస్తుంది. అల్-ఖైదా కూల్చివేసిందని తన దగ్గర సాక్ష్యాలున్నాయని అమెరికా అధ్యక్షుడు వాదించాడు కదా! ఆ వంకతోనే ఆఫ్ఘనులను మరియు ఇరాఖీయులను 15 లక్షలకు పైగా పొట్టన పెట్టుకున్నాడు.

**మరి అమెరికన్ ఎఫ్.బి.ఐ.వారు తమ పోస్టర్‌లో ట్విన్ టవర్స్ కూల్చివేతలో 'ఒసామా బిన్ లాడెన్'ను కనీసం అనుమానితుడుగా కూడా ఎందుకు ప్రకటించలేదు?**

మేము పై పోస్టర్‌ను క్రిందటి సంవత్సరం (2010)లో అంటే దాదాపు పోస్టర్ ఉంచిన 9 సంవత్సరాలకు వారి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకున్నాము.

కనీసం అనుమానితుడిగా కూడా పరిగణించని వ్యక్తిని ఏ విధంగా ప్రపంచంలో అతిపెద్ద టెర్రరిస్ట్‌గా అభివర్ణించారు?

## ముఖ్రేకర్ రిపోర్ట్

**"ముఖ్రేకర్ రిపోర్ట్"** ఎడిటర్ మరియు వ్యాసకర్త వ్రాసిన వ్యాసం ఇంటర్‌నెట్‌లో ఉంది. ఆయన వ్రాసిన వ్యాసం టైటిల్ : "FBI says, it has "No hard evidence connecting Bin Laden to 9/11". జూన్ 18, 2006 ముఖ్రేకర్ రిపోర్ట్‌లోని కొన్ని ఆసక్తికరమైన ముఖ్యాంశాలను ఇక్కడ అందిస్తున్నాము. 2005 సంవత్సరానికి గాను సివిల్ జస్టిస్ ఫౌండేషన్ అవార్డు గ్రహీత ఐన పాల్ వి. షెరిడన్ ఓ ఈ-మెయిల్ 'ముఖ్రేకర్ రిపోర్ట్'కి పంపించారు. ఆ ఈ-మెయిల్‌లో ఉన్న విషయం - అమెరికా FBI వారి పోస్టర్ గురించే!

**FBI, అమెరికా విడుదల చేసిన 'మోస్ట్ వాంటెడ్' పోస్టర్‌లో 2001 సెప్టెంబర్‌లో అమెరికాలో ట్విన్ టవర్స్‌పై జరిగిన దాడికి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని బిన్‌లాడెన్‌కి సంబంధమున్నట్లు లేదు.**

తేది: జూన్ 5, 2006. FBI హెడ్ క్వార్టర్స్‌ని ముఖ్రేకర్ రిపోర్ట్ వ్యాస కర్త మరియు ఎడిటర్ ఈ విషయమై సంప్రదించారు. FBI యొక్క ఇన్వెస్టిగేటివ్ పబ్లిసిటీ ఛీఫ్ Rex Tombతో మాట్లాడారు. వారు విడుదల చేసిన పోస్టర్‌లో టవర్స్ కూల్చిన ప్రస్తావన ఎందుకు పొందు పరచలేదని ఆయనని అడగడం జరిగింది. **FBI దగ్గర గట్టి సాక్ష్యమేమీ లేదని ఆయన సమాధాన మిచ్చారు.**

అటువంటి విస్మయం కల్గించే స్టేట్‌మెంట్ FBI దగ్గర నుండి రావడంతో ఆశ్చర్యపోయారు. **ఈ విషయం న్యూస్ పేపర్ల మొదటి పేజీలో పెద్ద పెద్ద అక్షరాలతో పతాక శీర్షిక కావాలి.** కాని అలా జరగలేదు. ప్రజల శతృవులలో నంబర్ వన్ 'బిన్ లాడెన్' అని వర్ణించి, దాదాపు 3000 మంది చావుకు ఇతడే కారణమని చెప్పిన బుష్ పాలనా యంత్రాంగం, దాడి జరిగిన 5 సంవత్సరాల తరువాత 'సాక్ష్యం లేదు' అని చెబుతుంది.



సాధారణంగా ఎన్నో అంతస్తులున్న పెద్ద బిల్డింగులను కూల్చివేసి అక్కడ కొత్త బిల్డింగులు కట్టవలసి వచ్చినప్పుడు,చుట్టుప్రక్కల బిల్డింగులకు నష్టం కలుగకుండా వరుస డైనమెట్లు ఉపయోగించి, పాత బిల్డింగులను అంచెలంచెలుగా కూల్చి, ఆ తరువాత అక్కడ కొత్త బిల్డింగ్ కడతారు. దీనినే కంట్రోల్డ్ ఎక్స్‌ప్లోజన్ అంటారు. ఆ విధంగా పాత బిల్డింగులను ఏ విధంగానైతే కూల్చి వేస్తారో, అదే విధంగా వరల్డ్ ట్రేడ్ సెంటర్స్‌ని కూల్చివేయడం జరిగినట్లుగా కొందరు నిపుణులు అభిప్రాయపడ్డారు.







ఉదాహరణకు పైన సీటిల్ కింగ్‌డోమ్‌ను చూడండి. దాని బయటి వ్యాసం 720 అడుగులు. దాని ఎత్తు 250 అడుగులు. బరువు దాదాపు 1,30,000 టన్నులు. 2000 సంవత్సరంలో పై కింగ్‌డోమ్‌ను కంట్రోల్డ్ డిమోలిషింగ్ పద్ధతిలో కూల్చివేసారు. దీనిని ఎలా కూల్చారో చూపించే వీడియో కూడా వెబ్‌సైట్లో ఉంది. శిధిలాలను చూడండి. ఆ శిధిలాల ఎత్తు మొత్తం ఎత్తులో 12వ శాతంగా రిపోర్ట్ చేయడం జరిగింది.

**ఈ టవర్స్ కూలడం పై ఎన్నో అనుమానాలు :**

- స్టీల్ ఫ్రేమ్ బిల్డింగ్ అగ్ని వలన కూలిపోవడం ఇంతకు ముందెన్నడూ జరగలేదు.
- కూలిన తరువాత బిల్డింగ్‌కు వాడిన స్టీల్‌పై పరీక్షలు జరిపితే, ఎటువంటి ప్రేలుడు పదార్ధాలు ఉపయోగించబడ్డాయో తెలిసుండేది. కాని చాలా త్వరగా వాటిని సముద్రాలు దాటించి వేరే చోట కరగింప జేశారు. అంటే Federal Crime Scene Lawsని ఉల్లంఘించారు.
- ఏదైనా విమానంతో సంబంధాలు తెగిపోతే, ఫైటర్ జెట్‌లు వెంటనే 20 నిమిషాలలోపే రంగంలోకి దిగుతాయి. ఇటువంటివి సంవత్సరంలో ఓ వందసార్లైనా జరుగుతాయని సమాచారం. కాని 9/11 రోజున 2 గంటలు గడిచిపోయాయి. అటువంటిదేమీ జరగలేదు.
- 11 దేశాలకు ముందుగానే విమాన ప్రయాణాలు రద్దు చేసుకొమ్మని ముందుస్తుగా చెప్పడం జరిగిందని, పై స్థాయి మిలటరీ అధికార్లకు మరియు సాన్ ఫ్రాన్సిస్కో మేయర్‌కు విమాన ప్రయాణం చేయవద్దని వర్తమానం అందినట్లు సమాచారం.
- ఒక సంవత్సరం ముందు నుండే మిలటరీ అధికారులు ఈ పనిపైనే నిమగ్నమై ఉన్నట్లు కూడా తెలియజేస్తున్నారు.
- విమానంలోని **'ఆత్మాహుతి హైజాకర్లు'** చనిపోయారని ప్రకటించారు. కాని వారిలో బ్రతికి ఉన్నవారి గురించి బిబిసి మరియు గార్డియన్ పత్రికలో వార్తలు వచ్చాయి. హైజాకర్లుగా భావిస్తున్న వారిలో 5 గురు అమెరికా సైనిక స్థావరాలలోనే శిక్షణ పొందారని న్యూస్‌వీక్ మరియు ఇతర సోర్స్‌నుండి తెలుస్తుంది.

  అంటే విమానం హైజాక్ చేయబడలేదు. అంటే ఆ విమానం ప్రయాణీకులను తీసుకెళ్ళేది కాదని మిలటరీ యుద్ధవిమానమని వాదించే వారి అభిప్రాయాన్ని ఇది బలపరుస్తుంది.
- 9/11పై ఇన్వెస్టిగేషన్ కొరకు కమిషన్ వేయకుండా 441 రోజులు బుష్ ప్రభుత్వం నిలిపింది. పెరల్ హార్బర్ వంటి సంఘటనలలో వారం రోజులకే ఇన్వెస్టిగేషన్ కొరకు ఆదేశించడం జరిగింది.

*(Source:* www.ae911truth.org*)*

అంతేకాకుండా పై విషయాలకు సపోర్ట్‌గా శాస్త్రవేత్తలు, ఇంజినీరింగ్ ప్రముఖులు ఎన్నో పరిశోధనలు చేసి, చాలా విషయాలను బయట పెట్టారు. http://drjudywood.com/articles/DEW/StarWarsBeam7.html వెబ్‌సైట్‌లో వెల్లడించిన కొన్ని ముఖ్య విషయాలు :

- **భౌతికశాస్త్రం వివరించ గలిగే దానికంటే చాలా వేగంగా ట్విన్ టవర్స్ కూలిపోయాయి.**
- **అవి గాలిలోనే నలిగిపోయి, నేలను తాకక ముందే ధూళిగా మారిపోయాయి.**

- **ట్విన్ టవర్స్‌కి రక్షణగా నిర్మించిన బాత్‌టబ్‌కి పెద్దగా డామేజ్ ఏమీ జరగలేదు.**
- **కింగ్‌డోమ్‌ను నియంత్రణతో కూల్చినప్పుడు కలిగిన సైస్మిక్ ప్రభావం కంటే, దీని ప్రభావం తక్కువగా ఉంది. సైస్మిక్ ఛార్ట్‌లను వెబ్‌సైట్‌లో ఉంచారు.**
- **టవర్ యొక్క పై 80శాతం భాగం దూళిగా మారిపోయింది.**
- **ఈ కూలిపోవడం చుట్టుప్రక్కల బిల్డింగ్‌లకు గాని, బాత్‌టబ్‌కి గాని పెద్దగా నష్టం వాటిల్లకుండా జరిగింది.**
- **రెండు టవర్ల శిధిలాలు పరిమాణంలో చాలా తక్కువగా ఉన్నాయి.**
- **WTC7 బిల్డింగ్ శిధిలాలయితే చాలా చిన్నవిగా మట్టి దిబ్బగా మిగిలాయి.**

ఇక ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం కార్లు టోస్ట్ కావడం, వ్యక్తులు క్షణంలో కనిపించకపోవడం, వివరించలేని ఏవో తరంగాలు, ఓ విమానం గాలిలో అగ్నిగోళంలా మారిపోవడం మొ॥న విషయాలు కూడా వెబ్‌సైట్‌లో వివరంగా తెలియజేశారు.

ఈ వెబ్‌సైట్‌లో చొట్టలు పడి, కాలిపోయిన టోస్టెడ్ కార్లకు సంబంధించి ఎన్నో ఫొటోలు ఉన్నాయి. ముందు భాగం బాగా దెబ్బతింది గాని, వెనుక భాగం కారు షైనింగ్ అలాగే ఉంది.



హై ఎనర్జీ లేజర్ బీమ్ ఆయుధాలను ఉపయోగించడం వలన ఇరాఖ్‌లో టోస్ట్ అయిన కారు ఫొటోను మరియు 9/11 సంఘటన వలన టోస్ట్ అయిపోయిన కారు ఫొటోతో పోల్చి చూపారు. రెండూ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి.

హై ఎనర్జీ లేజర్ బీమ్ ఆయుధాలను ఉపయోగించి టవర్స్‌ను కూల్చివేసారని చెబుతూ ఎన్నో సైంటిఫిక్ పరిశోధనలను ఈ వెబ్‌సైట్‌లో చూడవచ్చు. చుట్టుప్రక్కల బిల్డింగ్స్‌లో రంధ్రాలు ఏర్పడడం మొ॥వి వీరి మాటలకు బలం చేకూరుస్తున్నాయి.

ఈ కూల్చివేత వెనుక చాలా కుట్ర ఉంది. ఓ పథకం ప్రకారం ఓ సంవత్సరం పాటు అన్నీ సిద్ధం చేసుకుని ఈ టవర్స్‌ను బుష్ ప్రభుత్వం కూల్చివేసిందని స్పష్టమౌతుంది. ఈ కూల్చివేతపై ఓ ఫిల్మ్ కూడా తీశారు. అది కూడా ఇంటర్‌నెట్‌లో ఉంది.

మీడియాకి ఇవి తెలియదంటే ఎవరు నమ్మగలరు? ఓ వార్తతో పాటు విశ్లేషణ కూడా అవసరం.

దాడికి కారకుడు ఒసామా బిన్ లాడెన్ అని చెప్పడానికి అమెరికన్ ఎఫ్.బి.ఐ. దగ్గర ఎటువంటి సాక్ష్యమూ లేదు. తమ దగ్గర వీడియో సాక్ష్యం ఉందని చెప్పిన బుష్‌ను, అతని వీడియోను ఎఫ్.బి.ఐ నమ్మలేదు.

కాని మన దేశంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నమ్మింది. ప్రజలను నమ్మించింది.

## నిజంగా ఒసామా బిన్ లాడెన్ కూల్చాడా?

ఎఫ్.బి.ఐ. వారే స్వయంగా తమ దగ్గర సాక్ష్యం లేదన్నప్పుడు మనకెందుకు అనుమానం? అయితే ఒసామా బిన్ లాడెన్ ఈ విషయంలో ఏమన్నాడు?

ఆ దాడిని తాను చేయలేదని ప్రకటించాడు. ఆ తరువాయి రోజు పాకిస్తాన్ ఉర్దూ డైలీ 'ఔసఫ్'కు పంపిన సందేశంలో 'reaction of a suppressed people against repression'. అమెరికా అణచివేతను మానుకునేదాకా పోరాడతాను అని చెప్పాడు.

"సెప్టెంబర్ 16, 2001 తేదీన ఈ దాడి తాను చేయలేదని రెండవసారి మరలా ఒసామా బిన్ లాడెన్ ప్రకటించాడు. ఆఫ్ఘనిస్తాన్ దేశానికి అధికారిక అతిథిగా ఉన్న ఒసామా బిన్ లాడెన్ తన ప్రకటనలో **'నేను ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్నాను మరియు (విధేయత చూపుతానని) అమీరుల్ మోమినీన్ (ముల్లా ఉమర్)కి వాగ్దానం చేశాను. అతను అటువంటి చర్యలకు (దాడులకు) అనుమతించరు".**

ఈ దాడి అతనే చేసి ఉంటే, తానే చేశానని చెప్పడం వలన అతని లిస్టులో మరో దాడి పెరుగుతుందే గాని ఈ దాడి అతడు చేశాడని నిరూపించ బడినా లేక చేయలేదని నిరూపించబడినా సరే, ఇతను దొరికితే క్రూరమైన అమెరికా ఎలాగూ చంపుతుంది.

అటువంటప్పుడు ఈ దాడి తానే చేశానని ధైర్యంగా, గర్వంగా చెప్పుకుని ఉండేవాడు కదా!

అలా ఎందుకు చెప్పలేదు?

కాని ఈ దాడి తాను చేయలేదనే చెప్పాడు.

బిల్డింగ్ మొత్తం కుప్ప కూలిపోయేటంతగా పవర్‌ఫుల్ బాంబ్ ఉపయోగించి ఉంటే, బిల్డింగ్ శకలాలు గాలిలో అన్నివైపులా వెదజల్లబడి ఉండేవి కదా! అలా ఎందుకు జరగలేదు.

టి.వి.లో చూస్తున్నప్పుడు, విమానం బిల్డింగ్‌లోకి చొచ్చుకు పోగానే, మంటలు వెదజెల్లబడ్డాయి. కాస్సేపటికే బిల్డింగ్ కుప్పలా కూలిపోయింది.

కేవలం కొన్ని నిమిషాల వ్యవధిలోనే 114 అంతస్థుల భవనం కుప్ప కూలిపోతుందా? విమాన తాకిడి వలన మరియు దానితోపాటు మంటల వలన కూలిపోయిందని కొందరు నిపుణులు చెబితే, అలా జరిగే అవకాశమే లేదని చాలామంది నిపుణులు చెప్పారు.

వీటికి కారణాలు ఇప్పటికే చెప్పుకున్నాం. కాబట్టి దాడి ఒసామా బిన్ లాడెన్ చేయలేదని స్పష్టంగా అర్థమౌతుంది.

### కొన్ని ముఖ్య విషయాలు

- **మీడియా అబద్ధపు స్టోరీ ఎందుకు ప్రసారం చేసింది?**

ఆ దాడి జరిగిన వారంలో న్యూస్ పేపర్లలో ప్రచురించిన ప్రతీ విషయాన్ని జాగ్రత్తగా స్టడీ చేయడం వలన కొన్ని విషయాలు గుర్తున్నాయి. కాని సాక్ష్యం కొరకు అప్పటి ఆ పేపర్లు లేవు. కాని అల్లాహ్ దయవలన ఇంటర్‌నెట్‌లో అవన్నీ ఉండబట్టీ, ఈ వ్యాసం వ్రాసేటప్పుడు మరలా వాటిని ఒకసారి చదివి, ధృవీకరించుకోవడం జరిగింది.

అమెరికాలో బాగా పేరు ప్రఖ్యాతలున్న CNN టి.వి. ఛానెల్ వారు ప్రసారం చేసిన ఓ విషయం గురించి ఇక్కడ చెప్పాలి. వరల్డ్ ట్రేడ్ సెంటర్ కూలిపోయిన సందర్భంగా 'పాలస్తీనా'లోని ముస్లిములు స్వీట్లు పంచుకుంటూ విందు చేసుకున్నారని CNN ప్రసారం చేసింది.

వాస్తవానికి ఆ వీడియో 10 సంవత్సరాల క్రితం తీసినది అని, ఇప్పటిది కాదని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు తెలియజేయడం పేపర్లో చదవడం జరిగింది. గత 2 సంవత్సరాలుగా 'శాంతిబాట' మాసపత్రిక కోసం టెర్రరిజం శీర్షికకు సమాచారాన్ని సేకరిస్తుండగా, ఇంటర్‌నెట్‌లో CNN వారు ఈ విషయంపై ఇచ్చిన వివరణ కనబడింది.

అందరికీ వార్తలందించే Reuters వార్తా సంస్థ నుండే CNN వారు కూడా సమాచారాన్ని తీసుకున్నారట, అందులో కుట్ర ఏమీ లేదని CNN ప్రకటన విడుదల చేసింది. ఆ విషయంపై చాలా చర్చలు జరిగాయి.

ఏది నిజమో అల్లాహ్‌కే తెలుసు.

- **ముందుగానే షూటింగ్‌కి రెడీ**

ట్రేడ్ సెంటర్స్ కూలిపోవడానికి ముందే ఆ సెంటర్స్‌కు కెమెరాలను ఎయిమ్ చేస్తూ కొందరు యూద మతానికి చెందిన యువకులు (Jews), కూలిన తరువాత ఆనందంతో డాన్సులు చేసారని కూడా సమాచారం ఉంది. మరి ఆ విషయాలను మీడియా ఎందుకు చూపించలేదని చాలామంది ప్రశ్నించడం జరిగింది.

- **అధిక సంఖ్యలో ఓ మతధర్మానికి చెందినవారు శలవెందుకు పెట్టారు?**

అదే విధంగా, దాడి జరగడానికి ముందురోజే వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో పనిచేసే 4000 మంది యూదులు (Jews) శలవు పెట్టినట్లు కూడా చెబుతున్నారు. ఇది నిజమా? కాదా? లేక ఒకవేళ వారు నిజంగా శలవు పెట్టి ఉంటే అది కాకతాళీయంగా జరిగిందా? లేక నిజంగానే జరిగిందా? వీటికి సంబంధించిన ఆధారాలు ఇంకనూ మాకు లభించలేదు.

పై విషయాలను బట్టి ఇదంతా ఓ పథకం ప్రకారం జరిగిందని, దానిని ముస్లిములపై నెట్టి వేసి, 'ఇస్లామ్'ని ప్రపంచ ప్రజల దృష్టిలో చెడ్డగా చిత్రీకరించడానికే ప్రయత్నాలు జరిగాయనే అనుమానాలకు బలం చేకూరింది.

అమెరికా మీడియా తమ ప్రభుత్వం చెప్పినట్లు నడుచుకుంది. అది ముమ్మాటికీ శిక్షార్హమైనదే అయినా సరే, వారి దేశం గురించి అబద్ధం చెప్పింది అనుకోవచ్చు. మరి మన దేశ మీడియాకు ఏమైంది? వార్తలను విశ్లేషించి చెప్పగల సత్తా ఉన్నవారు మన మీడియాకి లేరా? మరీ ఇంత బరితెగించి అమెరికాకు తొత్తుల్లాగ పనిచేయాలా?

### బిన్ లాడెన్ నిజంగా చనిపోయాడా?

**Bin Laden Already Dead** [http://www.foxmail.com/printer_friendly_story/0,3566,41576,00.html, accessed on 15th October, 2010]

**పై FoxNews రిపోర్ట్‌ను బట్టి ఊపిరితిత్తుల సమస్యతో బిన్ లాడెన్ చనిపోయాడని డిశంబర్ 26, 2001 ప్రచురించిన పై న్యూస్ ఐటమ్ బట్టి తెలుస్తుంది.**

"The coalition troops are engaged in a mad search operation but they would never be able to fulfill their cherished goal of getting Usama alive or dead"

ఉసామా బిన్ లాడెన్‌ను సజీవంగాగాని లేదా నిర్జీవంగాగాని పట్టుకోవడం కోసం సైన్యం వెతుకుతుందని, కాని వారి కోరిక ఎప్పటికీ తీరదని 2001వ సంవత్సరంలోనే రిపోర్ట్ చేయబడింది.

పైన తెలిపిన FoxNews రిపోర్ట్‌లో, అతని 'జనాజా'కి 30 మంది అతని సన్నిహితులు, అతని పర్సనల్ గార్డులు కూడా హాజరయ్యారని, ఆ సందర్భంగా గాలిలోకి గౌరవార్థం కాల్పులు కూడా జరిపారని చెప్పడం జరిగింది.

ఆయన శవాన్ని ఎక్కడ పాతిపెట్టారనేది స్పష్టంగా తెలియలేదు.

బిన్ లాడెన్ చనిపోయిన తేదీ 13 డిశంబర్ 2001 (టవర్స్ కూలిన 3 నెలలకి) లేక 2 మే 2011? వీటిలో ఏ తేదీ నిజమైనది.

బిన్ లాడెన్ చనిపోయి దాదాపు 10 సంవత్సరాలు కావస్తుందా? అయితే ఈ మధ్యనే చంపినట్లు అమెరికా కొత్త డ్రామా ఎందుకు ఆడుతున్నట్లు?


లాడెన్ చిక్కినా.. దాడి చేయని అమెరికా?
సెనెట్ కమిటీ నివేదిక వెల్లడి
SPOT A Page3 Nov.30 sakshi

నవంబర్ 30, 2009 (సాక్షి దినపత్రిక)

**"అమెరికాలో 9/11 దాడుల అనంతరం ఆఫ్ఘనిస్తాన్ తోరాబోరా పర్వత ప్రాంతాల్లో అల్‌కాయిదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌ను అమెరికా బలగాలు చుట్టుముట్టాయి. అతడిని చంపేసే లేదా సజీవంగా బంధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే అమెరికా బలగాలు ఉద్దేశ పూర్వకంగానే అతడిపై దాడికి వెనుకాడాయి".** (అమెరికన్ సెనేట్ కమిటీ నివేదిక)

బిన్‌లాడెన్ కొరకే ఆఫ్ఘనిస్తాన్‌ను సర్వనాశనం చేసేసి, అతనిని ఎందుకు వదిలేసినట్లు? సైన్యం అతనిని ఎందుకు బంధించలేదు?

అమెరికా పార్లమెంట్‌కి సమర్పించిన సెనేట్ నివేదిక నిజమే అయితే, పై ప్రకటనను బట్టి రెండు ముఖ్య విషయాలు తెలుస్తున్నాయి.

1. ఆఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకోవడం కోసం కాదు. ఒసామా బిన్ లాడెన్ చెప్పినట్లు అక్కడ అమెరికా తన మిలటరీ ఎయిర్ బేస్‌ను ఏర్పాటు చేసుకోవడానికే!

2. బిన్ లాడెన్ అప్పటికే మరణించాడు. లేకపోతే అతనిని సజీవంగా పట్టుకుని చూపి తాము హీరోలమని ప్రపంచం ముందు ఫోజు కొట్టి ఉండేవారు.

మొదటిది నిజమైతే, తీవ్రవాదంపై అమెరికా పోరు చేయడం లేదని, తన రాక్షస కార్యక్రమాలను నెరవేర్చుకోవడానికి, మానవత్వంపై యుద్ధం చేస్తూ ప్రపంచం నలుమూలలా తన రాక్షస స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుందని తెలుసుకోవాలి.

ఒకవేళ రెండవది నిజమైతే ఒసామా బిన్ లాడెన్ 2001లోనే మరణించడం నిజమౌతుంది. ఈ మధ్యనే చంపామని, కనీసం శవాన్ని కూడా చూపకుండా, సముద్రంలో పారవేసామని చెప్పడం పూర్తిగా అబద్ధం. ప్రపంచాన్ని అమెరికా ఘోరంగా మోసం చేస్తుందని తెలుసుకోవాలి.

మరి ఈ డ్రామా ఎందుకు ఆడినట్లు?

---

**నన్ను మూర్ఖుడంటున్నారు**

ఒబామా



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒట్టి మూర్ఖుడని రోజుకు ఒకరిద్దరు కాదు ఏకంగా 20 వేల మంది తిడుతున్నారు. అదీ చాటుమాటుగా కాదు, రాతపూర్వకంగా. అధ్యక్షులవారిని ఈ బిరుదుతో సంబోధిస్తూ ఆయనకే అక్షింతల ఉత్తరాలు రాస్తున్నారు. ఒబామా బుధవారం మిస్సోరీలో జరిగిన ర్యాలీలో స్వయంగా ఈ విషయం తెలిపారు. ఆయన అధికార నివాసమైన వైట్‌హౌస్‌కు రోజూ 40 వేల ఉత్తరాలు వస్తున్నాయట. వీటిలో సగం.. ఆయన్ను మూర్ఖుడని తిడుతూ రాసిన వేనట. మొత్తం ఉత్తరాల్లో ఓ పదింటిని వైట్‌హౌస్ సిబ్బంది ఆయనకు అందిస్తున్నారు. అందులో నిందిస్తూ రాసిన ఉత్తరాలూ ఉంటున్నాయి. 'నన్ను

*12.03.2010*

గత మార్చి నెలలో అమెరికా అధ్యక్షున్ని మూర్ఖుడన్న అమెరికన్లు ఒక సంవత్సరం తరువాత ఇప్పుడు ఆదరిస్తున్నారు.

ఇప్పుడు ఆయనకి ప్రజాదరణ 63 శాతం వరకూ పెరిగిందట.

అంటే ఈ డ్రామా కేవలం ప్రజాదరణ పెంచుకోవడానికే అని స్పష్టంగా తెలుస్తుంది.

---

నిజంగా బిన్ లాడెన్ బ్రతికి ఉంటే సైన్యం ఆనాడే పట్టి అప్పగించేవారు కదా! ఎందుకు బంధించలేదో సైన్యం చెప్పకపోతే, ఆ సైన్యాధికారి చేత సత్యం పలికించే శక్తి అమెరికాకు లేదా?

'బిన్ లాడెన్' మాట్లాడు తున్నట్లు చూపించే వీడియోలపై చాలామంది అనుమానం వ్యక్తం చేసారు. **దీనిని బట్టి బిన్ లాడెన్ 2001 సంవత్సరంలోనే మరణించాడన్న విషయం నిజం కావచ్చు.**

**"అమెరికా బలగాలు అతనిని బంధించకుండా వెనుతిరగడంతో అతడు సురక్షితంగా మందీ మార్బలంతో పాక్‌కు చేరుకున్నాడు. ఇప్పటికీ ప్రపంచానికి పెను ప్రమాదంగా పరిణమించాడు" అని కమిటీ అధ్యక్షుడు జాన్ కెర్రీ చెప్పారు.**

**అంటే ప్రపంచానికి పెను ప్రమాదాన్ని ఏర్పరచడానికే అమెరికా అతనిని తప్పించిందా? లేక అమెరికా ఎక్కడ విధ్వంసం సృష్టించాలంటే, అక్కడ లాడెన్ ఉన్నాడన్న వంకతో మారణకాండ కొనసాగించడానికా?**

**'ఒకవేళ లాడెన్‌ను ఆనాడే చంపేసినా, ఉగ్రవాద సమస్య సమసిపోయేది కాదని నివేదిక అభిప్రాయపడింది ............... అతడు తప్పించుకుపోవడం వల్ల పాక్, ఆఫ్ఘనిస్తాన్‌లలో మిలిటెంట్ల చొరబాట్లు దాడులు పెరిగాయని తెలిపింది".**

ప్రపంచంలోనే గొప్ప తీవ్రవాది 'జార్జ్ బుష్' అని ఆ దేశంవారే ఆయనకు బిరుదు ఇచ్చినప్పటికీ, ఆ బిరుదును ఆయన బిన్‌లాడెన్ పైనున్న అభిమానంతో, బిన్‌లాడెన్‌కు ఇచ్చేయడం జరిగింది.

బిన్ లాడెన్ ప్రపంచానికే ప్రమాదకరమని ప్రచారం చేసిన అమెరికా, బిన్ లాడెన్‌ను చంపేసినా సరే ఉగ్రవాద సమస్య సమసిపోయేది కాదని అమెరికన్ సెనేట్ నివేదిక చెబుతుంది.

**ఇది కూడా నిజమే కావచ్చు. తీవ్రవాద దాడులు చేయించేది అమెరికా దేశమే అయినప్పుడు, బిన్ లాడెన్ బ్రతికున్నా, చచ్చిపోయినా ఉగ్రవాదం సమస్య ఎలా సమసిపోతుంది? అని స్వయంగా మనల్ని మనమే ప్రశ్నించుకోవాలేమో!**

జాన్ కెర్రీగారు మరో ప్రశ్న కూడా వేశారు. అదేమిటంటే,

**"నాడు లాడెన్‌ను పట్టుకోవడంలో విఫలమైన అమెరికా నేడు ఆఫ్ఘాన్, పాక్‌లపై నిందారోపణలు చేయడం ఎంతవరకు సబబు?"** అని.

కాబట్టి ఆఫ్ఘనిస్తాన్ మరియు పాకిస్తాన్‌లపై అమెరికా చేసినవి **కేవలం ఆరోపణలేనా?** అని సందేహమొస్తుంది. ఈ మాటలను బట్టి ఆ దేశాల వెనుక ఉండి, **ఉగ్రవాద దాడులు అమెరికాయే చేయిస్తుందనే విషయం వాస్తవం కావచ్చు.**

జాన్ కెర్రీ ప్రకారం బాధ్యులు ఎవరు?

**బిన్ లాడెన్ తప్పించుకోవడం వల్లనే మిలిటెంట్ల చొరబాట్లు, దాడులు పెరిగాయట. అలా తప్పించుకునేలా చేసింది అమెరికా సైన్యమేనని,**

దానికి 'నాటి అమెరికా అధ్యక్షుడు

**జార్జి బుష్,**

రక్షణమంత్రి **డొనాల్డ్ రమ్స్‌ఫెల్డ్,**

మిలటరీ కమాండర్ **జనరల్ టామీ ఫ్రాంక్స్‌లే'**

బాధ్యులని జాన్ కెర్రీ తేల్చి చెప్పారు.

మరి ఆ ముగ్గురుని ఎందుకు శిక్షించలేదు? వారి చేత జాతికి ఎందుకు క్షమాపణలు చెప్పించలేదు? సెనేట్ నివేదిక తెలుసుకోగోరేవారు క్రింది వెబ్‌సైట్‌లో చూడండి.

http://www.msnbc.msn.com/id/34189238/ns/world_news-south_and_central_asia

మాకు బిన్ లాడెన్ స్నేహితుడు కాదు. వాస్తవానికి అమెరికా అధ్యక్షులకు ఆయన స్నేహితుడు. ఎంతో ఐశ్వర్యంతో సుఖంగా బ్రతకవలసిన వ్యక్తి, వాటికి దూరంగా కొండ గుహల్లో తలదాచుకుని, అనారోగ్యానికి లోనై చనిపోతే, అమెరికన్ సైనికులు చంపామని అబద్ధం చెబితే నమ్మదగిన ఎటువంటి సాక్ష్యం లేకుండానే విశ్వసించడానికి కొద్దిగా కూడా మీడియా సిగ్గుపడదా? లేక సిగ్గు పూర్తిగా వదిలేసుకుందా?

ఎ.బి.కె. ప్రసాద్ గారి వంటి కొందరు సీనియర్ పాత్రికేయులు మాత్రమే సరియైన విధంగా విశ్లేషణ చేస్తున్నారు.

ఒకవేళ ఏ యూరప్‌లోనైనా ఇటువంటి పని తమ మతస్థుడు చేసి ఉంటే, అతడిని త్యాగజీవి అని, హీరో అని పైకెత్తేసి ఉండేవారు.

లక్షలమంది ముస్లిములను చంపించిన 'జార్జి బుష్'ను మానవతా విలువలను కాపాడేవాడుగానూ, ఏదైనా దాడికి కారకుడు అవునో కాదో చెప్పడానికి సాక్ష్యాలు కూడాలేని 'ఒసామా బిన్ లాడెన్'ను ప్రపంచంలో కరడుగట్టిన తీవ్రవాది అని చెప్పడం ప్రపంచంలో అతి పెద్ద వింతే అవుతుంది.

ఒకవేళ ముస్లిమ్ కుటుంబంలో పుట్టిన ఏ వ్యక్తి అయినా టెర్రరిజానికి పాల్పడితే, అది ఆ వ్యక్తికి సంబంధించిందే గాని, ఇస్లామ్‌కి ఎటువంటి సంబంధమూ లేదు. మానవత్వాన్ని సరియైన విధంగా బోధించిన ధర్మం - ఇస్లామ్. ఇస్లామ్ అంటే 'శాంతి'.

| |
|---|
| కాయగూరలు అమ్మేవాడు ఏ టెర్రరిస్ట్‌గానో మారిపోతే, కాయగూరల వ్యాపారం మనిషిని టెర్రరిస్టుగా మార్చివేస్తుందని మూర్ఖంగా చెప్పే రోజులు రాకూడదని కోరుకుంటున్నాము. |

చదువుతో పాటు సభ్యతా సంస్కారాలు వస్తాయని ఆశిస్తారు. వాటి వలన మతసహనం అలవడాలి గాని, మత దురభిమానం కాదు.

## ఈ 21వ శతాబ్దంలో మత దురభిమానం ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తుకు ఎదిగిపోయింది. ఎందుకని?

బహుశా కొందరు ప్రఖ్యాత విమర్శకులు మరియు నేతల యొక్క అభిప్రాయాలను చదివి స్వార్థపరులైన దేశ నాయకులు భయపడి ఉంటారు.

**"I hope the time is not far off when I shall be able to unite all the wise and educated men of all the countries and establish a uniform regime based on the principles of Qur'an which alone are true and which alone can lead men to happiness."**

*Napolean Bonaparte as Quoted in Cherfils, 'Bonaparte et Islam,' Paris, France, pp. 105, 125.*

**"అన్ని దేశాలలోని మేధావులను మరియు విద్యావంతులను ఒకటిగా కలిపి ఖుర్'ఆన్ యొక్క ప్రకృతి నియమాల ప్రకారం ఒకేవిధమైన పరిపాలనా విధానాన్ని నేను స్థాపించ గలిగే సమయం ఎంతో దూరంలో లేదని నేను నమ్ముతున్నాను. ఖుర్'ఆన్‌లోని నియమాలు మాత్రమే సత్యమైనవి మరియు అవి మాత్రమే మనిషిని సంతోషం వైపు తీసుకెళతాయి"** - నెపోలియన్ బోనాపార్టే

**ఆలోచించండి!**
**ముస్లిములు శాంతికాముకులని, ఇస్లామ్ (శాంతి ధర్మం) మానవత్వాన్ని బోధిస్తుందని తెలుసుకోండి.**

**అమెరికా వానికి పసందైన ఇడ్లీ - డేవిడ్ హెడ్లీ**

ఈ ఇడ్లీ గురించి, అతనితో పాటు న్యూస్ పేపర్లలో వడ్డించిన సాంబారు గురించి ఇన్షా అల్లాహ్ వచ్చే సంచికలో ఈ వ్యాసం చివరి భాగంలో అందిస్తాము.

- డా. నాగిరెడ్డి శ్రీనివాసరావు, M.Sc., Ph.D.


రమదాన్ నెలలో విడుదల, ఇన్షా అల్లాహ్

# టెర్రరిజం
**(అసలు దోషులెవరు?)**

**ఇస్లామ్‌పై మరియు ముస్లిములపై చేస్తున్న దుష్ప్రచారం**

ముస్లిములను టెర్రరిస్టులని అపోహపడేవారికి ఈ పుస్తకాన్ని ఇస్తే చాలు, ఇన్షా అల్లాహ్ చదివిన తరువాత మరెన్నడూ ముస్లిమ్‌లను టెర్రరిస్టులని చెప్పరని మా విశ్వాసం మీ స్నేహితులకు / మీ కష్టమర్లకు / మీకు పరిచయమున్న అధికారులకు మరియు మీడియావారికి ఉచితంగా పంచండి.

ఇంతవరకూ మా పుస్తకాలను ఉచితంగానే అందించాము. కాని ఓ పత్రికను యాడ్స్ లేకుండా నడుపుతూ, పుస్తకాలను ఉచితంగా అందించడం వలన ఆర్థికంగా మాపై చాలా భారం పడింది. కాబట్టి ప్రింటింగ్ కాస్ట్‌కే ఈ పుస్తకాన్ని అందించాలనుకుంటున్నాము.

ఈ పుస్తకం ఖరీదు రూ. 5 నుండి రూ. 10 మధ్యలో ఉండవచ్చు. (పోస్టల్ / కొరియర్ ఛార్జీలు అదనం)

ఇస్లామ్‌పై ఇతర మతస్థులకున్న అపోహలను దూరం చేయండి.

# పాఠకుల అభిప్రాయాలు

**ఆదమ్(అ) ...**

ఆదమ్(అ)వారి జీవిత చరిత్రకు సంబంధించి ఎన్నో కొత్త విషయాలు తెలిసాయని అభినందించారు. అల్‌హమ్‌దులిల్లాహ్! ఖుర్‌ఆన్‌లో చెప్పబడిన ప్రవక్తలందరి గురించి పిల్లలకు అర్ధమయ్యే విధంగా అందించాలనే సంకల్పంతో, పరిశోధన కొరకు మరియు సమర్పించడం కొరకు ఎక్కువ సమయాన్నే కేటాయిస్తున్నాము. ఇతర భాషలలో ఉండే విషయాలను మక్కీకి మక్కీ అనువాదం చేసి అందిస్తే, దాని వలన ఆశించిన ఫలితం ఉండదు. లభించే ప్రతీ విషయం వ్యాసానికి సరిపోదు. సమాచారాన్ని ఓ క్రమంలో ఉంచి, విశ్లేషణ జరిపి, బాగా చర్చించిన తరువాత దానిని ఆలిమ్ ఆమోదించాకే ప్రింటింగ్‌కి పంపిస్తాము. పిల్లల కొరకు అందించే వ్యాసాలు పెద్దలకు కూడా నచ్చడం సంతోషంగా ఉంది. 4వ తరగతి నుండి 7వ తరగతి వరకూ చదివే పిల్లల చేత ముందుగానే చదివించి, వారి స్పందనను కూడా పరిగణన లోనికి తీసుకుని వ్యాసాన్ని చివరిగా సవరించడం జరుగుతుంది. ఒకవేళ మీ పిల్లలకు వాటిలో అర్థం కాకపోతే మీరు అర్థమయ్యేటట్లు చెబుతారు. అయితే అటువంటి వాటిని మాకు ఓ కార్డుపై వ్రాసి పంపించండి. తదనుగుణంగా మా ప్రెజెంటేషన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాము.

**శాంతిబాట టీమ్ .....**

రెండు, మూడు జిల్లాలకు చెందిన కొందరు సోదరులు సామర్లకోట వచ్చి శాంతిబాట టీమ్ సభ్యులలో కొందరిని కలిసి వెళ్ళారు. టీమ్‌లో ఉన్నవారు తమ జీవనోపాధి గురించి ఏదో ఒక పనిచేసుకుంటూ, తమ తీరిక సమయాల్లో కొంత సమయం శాంతిబాటకు కేటాయించి స్వచ్ఛందంగా సేవ చేయడం చూసారు. శాంతిబాటలో చెప్పే విషయాలనే ఆచరణలో పెడుతున్నారనే వాస్తవాన్ని తెలుసు కున్నారు.

ఈ విధంగా పనిచేయడాన్ని చూచి ఇతర ధర్మాలకు చెందిన కొందరు సోదరులు కూడా టీమ్ సభ్యులను ప్రశంసించారు. అల్‌హమ్‌దులిల్లాహ్! శాంతిబాట టీమ్ కష్టపడి పనిచేసుకుంటూ స్వచ్ఛందంగా పనిచేయడం చూచి మూడు రకాల వ్యక్తులకు మింగుడు పడటం లేదు. వారు : (1) నమాజ్ ఏ విధంగా అయితే చేస్తారో, అదే విధంగా చేయవలసిన దావాను కూడా వృత్తిగా చేసుకుని బ్రతికేవారు (2) దావాను కార్పోరేట్ వ్యాపారంగా చేసుకున్నవారు (3) దావా ముసుగులో ఇస్లామ్‌పై దుష్ప్రచారం చేసేవారు.

మా ఆలిమ్‌గారు కూడా ఏదో తన జీవనోపాధికి సరిపడా ఓ చిన్న వ్యాపారం చేసుకుంటూ, శాంతిబాట నుండి గౌరవ వేతనాన్ని తీసుకోవడానికి బదులు, ఆయనే శాంతిబాటకు ఆర్థికంగా తన వంతు సహకారాన్ని కూడా అందించడం ప్రారంభించారు. ఇది అల్లాహ్ అనుగ్రహం. ఇంతవరకూ ఆయనకు మేము ఎటువంటి వేతనాన్ని ఇవ్వలేదు.

శాంతిబాట టీమ్ ఎవరి ముందూ చేయిచాచలేదు. అయితే అల్లాహ్ అనుగ్రహం వలన మా స్నేహితులు మాకు తోడుగా ఉన్నారు. మేము జకాత్ స్వీకరించము. దానిని తీసుకునే హక్కు మాకు లేదు.

మేము ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ద్వారా దావా గురించి వాస్తవాలను తెలియజేయడం ప్రారంభించాక, కొందరు సోదరులు తమ విధానాలను మార్చుకుని కష్టపడి పనిచేసుకుంటూ, తీరికవేళల్లో సత్యధర్మం గురించి ప్రజలకు తెలియ జేస్తున్నారు. వారిప్పుడు సంతోషంగా ఉన్నామని చెబుతున్నారు. ఎవరితోనూ వారికిప్పుడు ఎటువంటి ఘర్షణలు లేవు. ప్రవక్త(స)వారి విధానం అంత గొప్పది.

'దావా'ను జీవనోపాధిగా చేసుకుని జీవిస్తున్న కొందరు మారడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. కాని కష్టపడి పని చేయకుండా, ఇతరులపై ఆధారపడేవారు మాత్రం తాము డబ్బు తీసుకోవడాన్ని సమర్ధించుకోవడం కొరకు ఎన్నో మాటల గారడీలు చేస్తున్నారు. వేరేవారి చేత ఫోన్‌లు చేయిస్తున్నారు.

'దావా' విషయంపైనే మాట్లాడాలని ఎవరైనా అనుకుంటే, మాకు ఫోన్ చేయవలసిన అవసరం ఎంత మాత్రం లేదు. ఎందుకంటే వీరందరి ప్రశ్నలు, మాటలు ఒక్కటే! వాటన్నింటికీ శాంతిబాటలో సమాధానాలున్నాయి. మరలా అవే విషయాలను మేము ఫోన్‌లో చెప్పి మా సమయాన్ని వృథా చేసుకోదలచుకోలేదు.

శాంతిబాటలో విషయాలు నచ్చితే స్వీకరించవచ్చు. నచ్చకపోతే వదిలేయ వచ్చు.

దాయీలకు నచ్చని విషయాలు కనిపించేసరికి, **మీ ఏరియాలో శాంతిబాటను నడుపుకోండి. ఇక్కడి వరకూ ఎందుకు?** అంటూ హాస్యాస్పదంగా మాట్లాడారు. వారి జ్ఞానపరిధి అంతవరకే ఉంది. ఈ విషయాలు ఇక్కడ ఎందుకు చెబుతున్నామంటే, ఎటువంటి వ్యక్తులు ఇస్లామ్ గురించి మరియు దావా గురించి మాట్లాడుతున్నారో మా పాఠకులు తెలుసుకోవాలని.

దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు, దాయీలు జిల్లాలు పంచుకున్నట్లు మీ ఏరియాలోనే మీరు శాంతిబాట నడుపుకోండి అన్నట్లుంది. మంచిని బోధించడం ఒక ఏరియాకే పరిమితం కాదు. నిజమైన ముస్లిమ్‌కు ప్రపంచమంతా ఒకే ఏరియా. అల్‌హమ్‌దులిల్లాహ్! శాంతిబాట పాఠకులు విదేశాలలో కూడా ఉన్నారు.

**కొందరు మాట్లాడితే వారి వాయిస్ కొంత దూరమే వినిపిస్తుంది. మరికొందరు మాట్లాడితే వారి వాయిస్ ఎక్కువ దూరం వినిపిస్తుంది. ఎవరి శక్తి వారికి ఉంటుంది. మా శక్తిమేర మేము పనిచేస్తాము. ఆ పని కూడా ఏదో మాకిష్టం వచ్చినట్లు కాకుండా, ఇస్లామ్ పరిధిలోనే ఇన్షాఅల్లాహ్ చేస్తాము.**

'శాంతిబాట'ను రాష్ట్రవ్యాప్తంగా పరిచయం చేసినవారు మా పాఠకులు మాత్రమే! మా వాయిస్ కొందరికి వినిపించింది. ఆ వాయిస్‌ని వారు మరికొంత దూరం తీసుకెళ్ళారు. అందుకొరకు వారు మా నుండి ఎటువంటి ప్రతిఫలాన్ని కోరలేదు. ఇన్షాఅల్లాహ్ వారి ప్రతిఫలం అల్లాహ్

**మీ అభిప్రాయాలను, విమర్శలను కార్డుపై వ్రాసి 'వెలుగుబాట ఎడ్యుకేషనల్ సొసైటీ' ఎడ్రస్‌కు గాని లేదా velugubaata@gmail.com కు పంపండి.**

దగ్గర ఉంటుంది. ఆ విధంగా పాఠకుల ద్వారా మన శాంతిబాట మన రాష్ట్రంలోనే కాకుండా, మరో మూడు రాష్ట్రాలకు పంపబడుతుంది.

మా జీవనోపాధిని మేము చూసుకుంటూ, తీరిక సమయంలో ఇస్లామ్‌కి సంబంధించి సామాన్యులకు తెలియని ఎన్నో విషయాలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. ఆ విషయాలు ఎంత దూరం వరకూ వెళ్ళాలో నిర్ణయించేది అల్లాహ్ మాత్రమే!

శాంతిబాటపై వివిధ జమియత్‌ల సోదరులనుండి అందుతున్న అసంఖ్యాకమైన ప్రశంసలను మేము బహిరంగంగా చెప్పుకోవడం లేదు. ఇది కేవలం అల్లాహ్ అనుగ్రహంతోనే నడుస్తుంది. కాబట్టి, ఎటువంటి ప్రశంసకైనా అర్హుడు అల్లాహ్ మాత్రమే!

శాంతిబాట పత్రికను కొనమని మేము ఎవరినీ బలవంతం చేయడం లేదు. పత్రికను బలవంతంగా చదివించే అవసరమూ మాకు లేదు. ఆర్థికంగా బాగా బలపడిన ఎటువంటి సంస్థ యొక్క సహకారం లేకుండా, కేవలం అల్లాహ్ అనుగ్రహంతో నడిచినంత కాలం 'శాంతిబాట' నడుస్తుంది.

అల్లాహ్ అనుగ్రహం వలన పత్రిక ప్రారంభం ముందు నుండి, ప్రారంభమయ్యాక కూడా ఏ జమియత్ కూడా తమ సహకారాన్ని అందించడానికి ముందుకు రాలేదు. అందువలన మాపై ఎవరి ఒత్తిడి ఉండదు. కేవలం ఓ జమియత్ తరపునే ప్రచురించే పత్రికలపైనే ఆ జమియత్ నేతల ఒత్తిడి ఉంటుంది. విషయాలను వారికి అనుగుణంగా ప్రచురించ వలసి ఉంటుంది. మా టీమ్‌ను కంట్రోల్ చేసేవి కేవలం ఖుర్ఆన్ మరియు ముహమ్మద్(స)వారి బోధనలే! **కాబట్టి శాంతిబాట మాసపత్రికను ఏ జమియత్ వారైనా ధైర్యంగా చదువుకోగలరు.**

మంచిని బోధించడం, చెడును నిరోధించడం ప్రతీ ముస్లిమ్‌పైనున్న బాధ్యత. ఆ బాధ్యతను అల్లాహ్ మాకిచ్చిన శక్తిమేర మేము నిర్వహిస్తున్నాము. శాంతిబాట టీమ్‌లో దాయీలు లేరు. అందరూ ముస్లిములే!

### శాంతిబాట పత్రిక సైజు మరియు సమాచారంపై .....

శాంతిబాట ద్వారా అందే సమాచారం చాలా ఎక్కువగా ఉంటుందని, చదవడానికి సమయం సరిపోవడం లేదని, పత్రిక సైజు తగ్గించి, పేజీలు తగ్గించి కొద్ది కొద్దిగా ఇవ్వమని ఓ సోదరుడు అభిప్రాయపడ్డారు. ఇది వ్యాపార పత్రిక కాదని మీకందరికీ తెలిసినదే! ఒక్క ఎడ్వర్‌టైజ్‌మెంట్ లేకుండా పత్రికను నడుపుతున్నాము. పత్రికలో అందించే అక్షరాల ఫార్మాట్‌ని కొద్దిగా మారిస్తే చాలు, ఒక సంచికలో సరిపోయే సమాచారం రెండు సంచికలకు సరిపోతుంది. మాకు తెలిసిన సత్యాన్ని ప్రజలకు ఎంత తొందరగా వీలైతే, అంత తొందరగా అందించాలనేదే మా కోరిక.

### ఆగష్టు మాసం నుండి ప్రతీ నెలా ఒక సంచిక .....

శాంతిబాట మాసపత్రిక 26 ఆగష్టు 2009 తేదీన రమదాన్ నెల మొదటి రోజున ప్రారంభమైంది. ఈ సంవత్సరం ఆగష్టు 26వ తేదీ లోపున, 3 వ సంవత్సరం తొలి సంచికను ఇన్షా అల్లాహ్ అందజేసి, అప్పటి నుండి ప్రతీ నెలా ఒక సంచికను అందజేస్తూ, వచ్చే సంవత్సరం మార్చి నాటికి అందరికీ నెల మొదటి వారంలోనే అందజేయాలని ప్రయత్నాలు ప్రారంభించాము. పత్రిక ఆలస్యం గురించి, శాంతిబాటను చదివే ఏ పాఠకుడు అభ్యంతరం చెప్పలేదు. పత్రికను చదవని వారే అభ్యంతరాలు వ్యక్తం చేసారు.

## సంవత్సర చందా కోరకు మనవి

**గత సంవత్సరం జూలై, 2010 సంచికతో సంవత్సర చందా పూర్తయిన సోదర సోదరీమణులకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశాము. వారు సహృదయంతో వీలు చూచుకుని పంపిస్తామని చెప్పారు. ఇంకనూ చాలామంది నుండి సంవత్సర చందా రావలసి ఉంది. ఈ సంచికతో మరో ఎనిమిది నెలలు కూడా పూర్తయ్యాయి. దయచేసి చందా పంపవలసిన వారు రు. 200 లు M.O. (మనియార్డర్) ద్వారా గాని లేదా క్రింద ఇచ్చిన ఎకౌంట్‌లో డిపాజిట్ చేయమని కోరుతున్నాము. మీ ఫోన్ నెంబర్ తప్పనిసరిగా వ్రాయండి. ఎడ్రస్ మరింత వివరంగా తెలియజేయండి. గత మార్చి మరియు ఏప్రిల్ నెలలలో చందాదారులుగా చేరినవారి చందా కాలం కూడా పూర్తయింది. వారికి కూడా చందా పంపమని విజ్ఞప్తి చేస్తున్నాము. ఆర్థిక స్థోమత బాగున్న సోదరులు ఒకటి కంటే ఎక్కువ వాటికి చందా కట్టి, ఇతరులకు అందించమని లేదా మీ స్నేహితులను, బంధువులను చందాదారులుగా చేర్పించమని కోరుతున్నాము.**

**3గాని అంత కంటే ఎక్కువ వాటికి చందా కట్టేవారు, కట్టవలసిన మొత్తానికి 25రు॥లు అదనంగా కలిపి క్రింది బ్యాంక్ ఎకౌంట్‌లో డిపాజిట్ చేయవచ్చు.**

**SBI, Andhra University Campus Branch, Waltair, Visakhapatnam, A/c No. 10428633092, Nagireddi Srinivasa Rao డిపాజిట్ చేసిన వెంటనే 9491103017కు ఫోన్ చేసి ఎమౌంట్ వివరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము.**

**Printed by** Md. Athaharullah, **Published by** Md. Athaharullah **Owned by** Velugubaata Educational Society (Regd.No. 569/2008), Samalkot and **Printed at** '*Akash Industries*', G-14, Industrial Estate, Samalkot - 533440 and **Published at** 2-8-31, Kota Bazar, Samalkot - 533440, **Editor:** Md. Athaharullah , Phone : 9347046090, Email: velugubaata@gmail.com, RNI Regd. No. APTEL/2009/29650

# దయా గుణాన్ని కలిగి ఉండాలి

అబూహురైరా(రజి) ఉల్లేఖనం. ప్రవక్త(స) చెప్పారు:
"అల్లాహ్ దయాగుణం గలవారు మరియు దయా గుణాన్ని ప్రేమిస్తారు, మరియు దానికి ఆయన ప్రతిఫలాన్నిస్తారు.
ప్రతిఫలాన్ని ఆయన ఇవ్వరు కఠినత్వానికి."
(ఇబ్నెమాజా, సహీహ్, 3688, పుస్తకం 33, అధ్యా.9, సంపుటి 5)

حَدَّثَنَا إِسْمَاعِيلُ بْنُ حفْصٍ الأُبُلِّيُّ : حَدَّثَنَا أَبُو بَكْرِ بْنُ عَيَّاشٍ عَنِ الأَعْمَشِ عَنْ أَبِي صَالِحٍ، عَنْ أَبِي هُرَيْرَةَ عَنِ النَّبِيِّ ﷺ قَالَ : ((إِنَّ اللهَ رَفِيقٌ يُحِبُّ الرِّفْقَ، وَيُعْطِي عَلَيْهِ مَا لا يُعْطِي عَلَى الْعُنْفِ)).

**It was narrated from Abu Hurairah that the Prophet ﷺ said : "ALLAH is Gentle and Loves gentleness, and HE grants reward for it that HE does not grant for harshness."**

# శాంతిని వ్యాపింప జేయాలి

అబూ ఉమామా ఉల్లేఖనం.
మన ప్రవక్త(ముహమ్మద్-స) మనల్ని ఆదేశించారు శాంతి (సలామ్)ని వ్యాపింప జేయమని.
(ఇబ్నెమాజా, సహీహ్, 3693, పుస్తకం 33, అధ్యా.11, సంపుటి 5)

حَدَّثَنَا أَبُو بَكْرِ بْنُ أَبِي شَيْبَةَ : حَدَّثَنَا إِسْمَاعِيلُ بْنُ عَيَّاشٍ، عَنْ مُحَمَّدِ بْنِ زِيَادٍ، عَنْ أَبِي أُمَامَةَ قَالَ : أَمَرَنَا نَبِيُّنَا ﷺ، أَنْ نُفْشِيَ السَّلامَ.

**It was narrated from Abu Umamah : "Our Prophet ﷺ commanded us to spread PEACE"**



**SAANTHIBAATA MONTHLY** *Special Issue* **February - May, 2011** Samalkot-533440 (East Godavari Dist.)
**Registered with Registrar of News Papers for India** **RNI Reg. No. APTEL/2009/29650**
**Postal Concessional Registration No. AP/KD/140/2011-2013**

Visit
**www.saanthibaata.net**

మరియు అల్లాహ్‌ను వదలి వారు ప్రార్థిస్తున్న ఇతరులను మీరు దూషించకండి. ఎందుకంటే, వారు ద్వేషంతో, అజ్ఞానంతో అల్లాహ్‌ను దూషించవచ్చు. ఈ విధంగా మేము ప్రతి జాతికి, వారి కర్మలు వారికి ఆకర్షణీయంగా కనబడేటట్లు చేశాము. తరువాత వారి ప్రభువు వైపునకు వారి మరలింపు ఉంటుంది, అప్పుడు వారికి వారి చేష్టలు తెలుపబడతాయి." (ఖుర్'ఆన్ 6:108)